సంపుటము : V
నెం. : 2

24 ఏప్రిల్, 1998,
శుక్రవారము,
(శక సం. 1920,
వైశాఖ – 4).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

Legislative Assembly Library DEC 2001 Hyderabad.

		పుట నెం.
1.	సభా కార్యక్రమము.	97
	వాయిదా తీర్మానముల అనుమతి గురించి ..	
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు ..	100
3.	ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు ..	139
4.	జీరో అవర్ ..	158
5.	అర్జీల సమర్పణ ..	170
6.	1998–99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక ..	174
	గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదిహేనవరోజు	
	అభ్యర్థన నెం. XLI – గృహనిర్మాణం	
	అభ్యర్థన నెం. XXXVI – గ్రామీణాభివృద్ధి	
	అభ్యర్థన నెం. XXI – పట్టణాభివృద్ధి	
	అభ్యర్థన నెం. XLIX – స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్ సంస్థలకు, నష్టపరిహారాలు, కేటాయింపులు (ప్రతిపాదించబడినవి)	199
7.	అనధికార తీర్మానాలు:	
	1. పెన్నార్ వేటు ఋణ సమస్యలను ఎదుర్కొంటున్న రైతులకు తక్షణ సహాయ చర్యల గురించి.	

(ఉపసంహరించుకోబడినది)

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.

1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	: శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	: శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ పి. చంద్రశేఖర్
	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	శ్రీ కర్రి సుబ్బారెడ్డి
	శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్
	శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	: శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	: శ్రీ ఎస్. డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	: శ్రీ బి. వి. శర్మ
	శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు
ఉప కార్యదర్శులు	: శ్రీ కె. తుల్జానందసింగ్
	శ్రీ అహమద్ అతావుల్లా
	శ్రీమతి టి. అంజనిబాయి
	శ్రీ టి. వి. సత్యనారాయణ
	శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్
సహాయ కార్యదర్శులు	: శ్రీ ఖాజా మొయినుద్దీన్
	శ్రీ ఆర్. భాస్కరన్
	శ్రీ ల్మెకూర్ రెహమాన్ అన్సారి
	శ్రీ ఆర్. అంజయ్య
	శ్రీ సయ్యద్ అహమద్
	శ్రీ ఎస్. వి. రామిరెడ్డి
	శ్రీమతి వి. జయకుమారి
	శ్రీమతి ఇందిరాగాంధీ
	శ్రీ పి. కాశిరాజు
	శ్రీ కె. హరినారాయణరావు
	శ్రీ పి. వెంకటరామారావు
చీఫ్ రిపోర్టర్	: శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక
(పదమూడవ సమావేశము : ఇరవై ఆరవ రోజు)

శుక్రవారం, ఏప్రిల్ 24, 1998.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
(గౌరవ పి.చంద్రశేఖర్ అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల అనుమతి గురించి)

(సి.పి.ఐ., సి.పి.యం), కాంగ్రెస్ పార్టీ గౌరవ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):– 60 రోజుల నుండి ...

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– ఈ ప్రభుత్వానికి ఏమీ లేదు. వారిని పిలిపించి మాట్లాడమనండి. తమరైనా డైరెక్షన్స్ ఇవ్వండి.

(అంతరాయం)

Chairman:– The Adjournment Motion given notice of by S/Sri P.Nageswara Rao, Ch.Rajeshwara Rao, V.Satyanarayana, Ch.Vittal Reddy, K.Subba Raju, K.Ramakrishna, D.China Mallaiah, M.Anjaneyulu, G.Mallesh, G.Yadagiri Reddy, M.B.Chowhan, U.Narayana Rao, V.Abbaiah, G.Demudu, G.M.N.V.Prasad, B.Pullaiah and P.Saraiah with regard to indefinite hunger strike by the Paid Secretaries of Primary Agriculture Co-operative Societies has been disallowed.

Adjournment Motion given notice by S/Sri P.Janardhana Reddy, M.Kodanda Reddy, Gade Venkat Reddy, K.Lakshmi Narayana, J.C.Diwakara Reddy, Dr.D.L.Ravindra Reddy, D.S.Reddya Naik, K.R.Suresh Reddy, D.Nagender, E.Pratap Reddy, T.Jeevan Reddy, N.Varadarajulu Reddy, Y.S. Vivekananda Reddy, M.Sikhamani, Gudibandi Venkat Reddy, N.Venkata Ramaraju, R.Damodar Reddy, G.Muddu Krishnama Naidu, M.Narasimhulu, Kothakota Prakash Reddy, K.Ram Bhupal Reddy, Devineni Rajasekhar, Gade Lingappa with regard to non-payment of salaries, regularisation of services and not solving the demands of Paid Secretaries of Primary Agriculture Co-operative Societies in the State has been disallowed.

Adjournment Motion given notice of by S/Sri P.Ramaiah, Narra Raghava Reddy, K.Narasimha Reddy, S.Venkata Veeraiah, Ch.Raja Reddy, M.A.Gafoor, J.Ranga Reddy, T.Chenchaiah, Kunja Bojji, K.Ramulu, D.Rajagopal, N.Ram Mohan Rao and K.Venkata-narasaiah with regard to the agitation by Paid Secretaries in the Co-operative Department throughout the State which adversely affect the functioning of Co-operative Banks at the lower level has been disallowed.

(అంతరాయం)

ఛైర్మన్ :– దీనిని 304 క్రింద తీసుకురండి· అలా చేస్తాను· దాని మీద డిస్కస్ చేయవచ్చు· డెఫినెట్‌లీ ఎవిల్ కన్సిడర్· డిస్కస్ చేయవచ్చు·

శ్రీ పి·నాగేశ్వరరావు :– వారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి·

ఛైర్మన్:– కలెక్టర్స్ కాన్ఫరెన్స్ జరుగుతోంది· ముఖ్యమంత్రిగారు అక్కడ బిజీగా ఉన్నారు···

శ్రీ పి· నాగేశ్వరరావు:– వారిని పిలిపించి మాట్లాడమనండి· ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది·

(అంతరాయం)

ఛైర్మన్:– మినిస్టర్ ఫర్ కోఆపరేషన్ ఇక్కడ లేరు· వారు వచ్చిన తరువాత చెబుతాము· మీ అందరివీ వచ్చాయి· దానిని బేస్ చేసుకొని వారిని కనుక్కొందాము· అఫ్‌టర్ క్వశ్చన్ అవర్··· ముఖ్యమంత్రిగారిని రానివ్వండి, తరువాత చూద్దాము··· ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఉన్నారు···

శ్రీ పి·నాగేశ్వరరావు:– స్టేట్‌మెంట్ ఇవ్వమనండి···

ఛైర్మన్:– ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఉన్నారు· Even for consideration by the Chief Minister to give a statement, there should be some time available to him.

Sri P.Nageswara Rao:- If he gives a statement, the problem will be solved.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:- తెలుగుదేశం పార్టీ మీటింగులయితే పెడతారు...

ఛైర్మన్:- పార్టీ మీటింగుల సంగతి ఇక్కడ ఎందుకు ?

Sri P.Ashok Gajapathi Raju:- They have given notice under Rule 63. According to my understanding you have disallowed it. There ends the matter.

ఛైర్మన్:- ఈ రోజు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీలవుతుందాఅని వారంతా అడుగుతున్నారు.

Sri P.Ashok Gajapathi Raju:- If they want a statement from the Government, they have to give notice under rule 74. The moment they give it, they will have our statement.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:- మంత్రిగారికి, మీకు మైక్ ఉంది. మాకు కూడా మైక్ ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- స్టేట్‌మెంట్ పెట్టమనండి.

ఛైర్మన్:- ముఖ్యమంత్రిగారిని కన్‌సల్ట్ చేయనివ్వండి, ఆ తరువాత మాద్దాము. ఈరోజు ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో బిజీగా ఉన్నారు. సడన్‌గా స్టేట్‌మెంట్ అంటే ఎలా? ఈనాడు రూల్ 74 క్రింద ఇవ్వండి. రేపటికి పోస్ట్ చేయవచ్చు. 74 క్రింద ఇవ్వండి. రేపు పోస్ట్ చేద్దాము. వేరే ఫార్మ్‌లో తీసుకురండి. రేపటికి పోస్ట్ చేస్తాను...

శ్రీ పి.నాగేశ్వరరావు:- మేము ఆల్‌రెడీ ఇచ్చాము...

శ్రీ పి.రామయ్య (నిడమోలు):- రేపటికి పోస్ట్ చేయండి.

ఛైర్మన్:- రూల్ 74 క్రింద ఇస్తే, రేపటికి పోస్ట్ చేస్తాను. ఉమారో ఎవిల్ పోస్ట్ ఇట్.

(అంతరాయం)

ఉ· 9·10 | ఛైర్మన్:– మీరు ఏ విధంగా నోటీస్ ఇచ్చినా నేను రేపటికి పోస్ట్ చేస్తాను·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:– జీరో అవర్ తరువాత స్పెషల్ మెన్షన్ చేయడానికి అనుమతి ఇవ్వండి·

Chairman:- Tomorrow, I will post it. Let the Minister have the information. Please co-operate with the Chair.

ప్రశ్నలు – వాయిదా సమాధానములు

నల్గొండ జిల్లా, సూర్యాపేటలోని ఔషధ కర్మాగారాల వల్ల కాలుష్యం

241–

*7222– సర్వశ్రీ ఎన్·నరసింహారెడ్డి (నల్గొండ), జె·రంగారెడ్డి (మిర్యాలగుడ), ఎన్·రాఘవరెడ్డి ((నక్రికల్):– అడవులు, పర్యావరణం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా:

(అ) నల్గొండ జిల్లా, సూర్యాపేట పట్టణ శివార్లలోని సువేన్ ఔషధ కర్మాగారం అక్రమంగా వ్యర్థపదార్థాలను విడుదల చేస్తూ, పరిసర ప్రాంతాలలో జల, వాయు కాలుష్యాలను కలుగ చేసి, చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని పశు, పక్ష్యులకు ముప్పు వాటిల్ల చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) అయినచో ఈ విషయంలో తీసుకోనబొతున్న చర్యలేవ్వి?

అడవులు మరియు పర్యావరణశాఖ మంత్రి (శ్రీ ఎన్·రామ్‌కిషన్‌రావు):– (అ) అవునండి·

(ఆ) ఆ పరిశ్రమ ఒక ఎఫ్లూయెంటు ట్రీట్‌మెంట్ ప్లాంటును నిర్మించింది· అది పని ప్రారంభించింది· కానీ ఆ ప్లాంటు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నిర్దిష్ట పరచిన ప్రామాణాల స్థాయికి చేరుకోలేదు· కాలుష్య నియంత్రణ మండలి నిర్దిష్టపరచిన ప్రమాణాల స్థాయికి చేరుకోనందుకు 10–3–1998 తేదీన ఆ పరిశ్రమకు సంజాయిషీ నోటీసును జారిచేయడం జరిగింది· వ్యక్తిగత విచారణకోసం 18–4–1998 తేదీన ఆ కంపెనీ యాజమాన్యాన్ని పిలిచి ఒక నెల లోపల ఎవాపరేటర్లను ఏర్పాటుచేయడం, అడుసును ఘనీభవింపజేసి ల్యాన్డ్ ఫిల్ పాయింట్లలోను లేదా ల్యాన్డ్ బిల్డ్ బ్యాగ్స్‌లలోను నిల్వచేయడంద్వారా వ్యా టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్‌ను ప్రత్యేకంగా వుంచవలసిందిగా ఆదేశించడం జరిగింది· పురోగతిని కాలుష్య నియంత్రణ మండలి సమీక్షిస్తుంది·

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:– అధ్యక్షా, కాలుష్యం ఉందని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ ఫ్యాక్టరీ అక్కడ చాలా కాలం నుడి ఉండడం వల్ల జల, వాయు కాలుష్యం ఏర్పడింది. మంచినీరు కలుషితమై చాలా ఇబ్బందులకు గరౌతున్నాము. ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు పెట్టడం జరిగిందని, అది నిరుపయోగంగా ఉందని చెప్పారు. అసలు ఆది ఎప్పుడు పెట్టారు. అది పాడైపోతే ఇంత కాలం ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను. వ్యర్థ పదార్థములను తీసుకు వొచ్చి నేషనల్ హైవే పైన నల్గొండ దగ్గర వేస్తే అక్కడ తట్టుకోలేని పరిస్థితి ఉంది. హైదరాబాద్ నుండి నల్గొండ వెళుతుంటే కాలుష్యకరమైన పరిశ్రమలు అనేకం ఉన్నాయి. భాస్కరా ఆగ్రో కెమికల్స్, మాఆగ్రో కెమికల్స్, రత్నం ఆగ్రో కెమికల్స్, సిరిమాన్ డ్రగ్స్, తదితర కాలుష్య పరిశ్రమలు కాలుష్యం వెదజల్లుతున్నాయి. నల్గొండలో మేము ఉండలేకపోతున్నాము. ఈ పరిశ్రమలో స్థానికంగా ఉన్నవారికి ఉద్యోగాలు ఏమైనా ఇస్తున్నారా అంటే అది లేదు. కేవలం కాలుష్యాన్నే అనుభవించాల్సి వస్తోంది. పెదదేవరపల్లిలో ఒక చెరువు ఉంది అది అక్కడ ఉన్న గ్లోబ్ ఆర్గానిక్స్, కెమినార్ డ్రగ్స్ తదితర ఫ్యాక్టరీల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలవల్ల కాలుష్యమైపోయింది. దీని ద్వారా మీర్యాలగుడకు మంచినీరు లభించని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసలు పనిచేస్తోందా? పనిచేస్తుంటే ఎందుకోసం పనిచేస్తోంది. శ్రీ రాఘవరెడ్డి గారి గ్రామంలో కూడా ఇదే పరిస్థితులు ఉన్నాయి. మీరు కాలుష్య నియంత్రణను ఎప్పటి లోపు చేస్తారో తెలియజేయండి.

శ్రీ ఎన్. రామ్‌కిషన్‌రావు:– వారు చెప్పింది వాస్తవం అధ్యక్షా. ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు పనిచేయడం లేదు. అది సరిగా పనిచేయకపోవడం వల్ల చుట్టుప్రక్కల గ్రామాలకు కాలుష్యం వస్తోందని దాసాయగూడెం అంబేద్కర్ అసోసియేషన్ వారు కోర్టుకి వెళ్లడం జరిగింది. 1998 జనవరిలో తీర్పు ఇచ్చారు. ఈ ప్లాంటుని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కంట్రోల్ చేసి తగినటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి నడిపించే ప్రయత్నం చేయమని చెప్పారు. దీన్ని ఆధారంగా చేసుకొని ఆ ఇండస్ట్రీకి నోటీసులు ఇవ్వడం జరిగింది. వారిని పర్సనల్‌గా పిలిచి చర్చించాము. అన్ని చర్యలు తీసుకుంటున్నాము. వారు సరైన చర్యలు తీసుకోకపోతే మేము ఆ సంస్థని క్లోజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దాసాయిగూడెంకి మంచి నీరు వేరే భావి నుండి సప్లయి చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రి సమాధానం చెబుతూ, మీరు ప్రశ్న వేసినందుకు కాదు పొల్యూషన్ ఉన్నదని కోర్టు చెప్పింది కనుక క్లోసీడ్ అయినట్లు మంత్రిగారు చెప్పారు. జనవరిలో తీర్పు చెప్పింది. నేడు ఏప్రియల్ నెలలో ఉన్నాము. వారికి టైమ్ ఇచ్చారని కాబట్టి కోర్టు చెప్పినందుకు చేస్తున్నామని మంత్రి చెపుతున్నారు. అసలు ఈ పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ ఎందుకు ఉంది? కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోక నిదురపోతోందా ? వీరు టీతాలు తీసుకోవడం లేదా ? ఈ డిపార్ట్‌మెంట్ ఎందుకు ఉంది ? అడుగరా ? ఎందుకు మీరు మంత్రిగా ఉండడం. పొల్యూషన్ శాఖకు మీరు రాజీనామా చేయండి. లేకపోతే అధికారులను తీసి వేయండి.ప్రజల మాన ప్రాణాలను నాశనము చేయడానికి,ప్రజల ప్రాణాలను తీసివేయడానికా ఈ అధికారులు

ఉంది· కనీసం వారి బాధ్యతను వారు నిర్వర్తించకుండా ఉంటే ఈ డిపార్ట్‌మెంట్ ఎందుకు? ప్రజల డబ్బు తినడానికా ? హాయిగా నిద్రపోడానికా ? ప్రజల నుండి, పరిశ్రమల వారి నుండి డబ్బులు తినడానికా ? అధికారులను మూడు రోజులు అక్కడకి వచ్చి నివాసం చేయమనండి, అక్కడి నీరు త్రాగమనండి తెలుస్తుంది· ఆ డిపార్ట్‌మెంట్‌కి సిగ్గు ఉండాలి·

శ్రీ ఎన్·రామ కిషన్‌రావు:– వాస్తవమే అధ్యక్ష రాఘవరెడ్డిగారు చెప్పింది వాస్తవం· మేము మానిటర్ చేస్తున్నాము· ఇండస్ట్రీ కట్టినప్పుడు పొల్యూషన్ కంట్రోల్ చేయాలంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి నార్మ్స్ ప్రకారంగా కట్టడం జరుగుతోంది· అవి సరిగా పనిచేస్తున్నాయా ? లేదా ? అన్న అంశాలను చూస్తున్నాము· అయినప్పటికీ, ఆ స్టాండర్డ్స్ లేకపోవడం వల్ల దీనిపైన చర్యలు తీసుకొంటున్నాము· కొంత మంది కోర్టుకు వెళ్ళారు· కోర్టు డైరెక్షన్స్ ఇచ్చింది· ఆ స్టాండర్డ్స్ తీసుకు వచ్చి నడిపించండని చెప్పింది· ఆ స్టాండర్డ్స్‌ని ఆ ఇండస్ట్రీవారు మెయిన్‌టేన్ చేయకపోతే మూసి వేస్తాము·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– ఏ ఏ ఫ్యాక్టరీస్‌ని మూసివేశారో చెప్పమనండి·మీరు ప్రజలకు ఉపన్యాసాలు ఇస్తున్నారు· కాలుష్యం పెరుగుతోందని, చెట్లు నాటండని చెపుతున్నారు· మీరు చెట్లు నాటండి మేము కాలుష్యం పెంచుతామని అంటున్నారు· అసలు కాలుష్యం వెదజల్లుతున్న ఎన్ని పరిశ్రమలను మీరు మూసివేశారు ? హైదరాబాద్ చుట్టు ప్రక్కల కూడా కాలుష్యం వెదజల్లుతోంది· నీళ్ళు పాడైపోతున్నాయి నల్గొండలో కూడా ఇదే దుస్థితి ఉంది· మీ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తోంది· ఈ విషయం మీరు చెప్పకుండా ఏదో చెపుతున్నారు·

శ్రీ ఎన్·రామ్‌కిషన్‌రావు:– కొన్ని పరిశ్రమలను మూసి వేశాము. కొన్ని పరిశ్రమలు కొన్ని నిర్ణయాలు తీసుకొని స్టాండర్డ్స్ తీసుకువచ్చి నడిపిస్తున్నారు· స్టాండర్డ్స్ మెయిన్‌టేన్ చేయని పరిశ్రమలను మూసేస్తున్నాము·

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్):– అధ్యక్ష, నల్గొండ జిల్లాలో మంచి నీరు లేదు· ఫ్లోరైడ్ నీరు ఉంది.మందుల ఫ్యాక్టరీలు ఉన్నాయి· అవి కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి·

ఛైర్మన్:– ఇది నల్గొండకి సంబంధించింది కాదు· సూర్యాపేటలో ఉన్న ఇండస్ట్రీకి సంబంధించింది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సూర్యాపేట, నల్గొండ ఒకటే· సూర్యాపేటలో దగ్గర ఉన్న పరిశ్రమల వారు ట్రీట్‌మెంట్ ప్లాంట్స్‌ని ఏర్పాటు చేయడం లేదు· కాలుష్యం పెరుగుతోంది· వ్యర్థ పదార్థాలను చెరువుల్లోనూ, కుంటల్లోనూ వదిలి పెడుతున్నారు· ఈ విషయమ్మై సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు· మీరు వీరిపైన ఏమి చర్యలు తీసుకొన్నారు·

కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొని నడుపుతుంటే ఆ స్టాండింగ్ కౌన్సిల్ ఏమి చేస్తోంది· ఎందుకు వెకేట్ చేయించలేదు· కాలుష్యం నీరు త్రాగుతున్నారు· కాలుష్యంని నివారించడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు· ఫ్యాక్టరీని మూసి వేస్తారా ? లేదా ? చెప్పండి·

శ్రీమతి ఎన్·లక్ష్మి పార్వతి (పాతపట్నం):– అధ్యక్షా, ఈ కాలుష్యం వల్ల చెట్లు, పక్షులు చనిపోతున్నాయి· కాలుష్యం వస్తున్న విషయం ప్రభుత్వ దృష్టిలో ఉందా? లేదా? తీవ్రమైన వాతావరణ కాలుష్యం ఏర్పడినప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి· సూర్యాపేట సమీపంలో ఉన్న డ్రగ్స్ ఫ్యాక్టరీలో కాలుష్యాన్ని వెదజల్లకుండా ఉండడానికి ప్రభుత్వం ఎప్పటిలోపు చర్యలు తీసుకొంటుంది? మంత్రిగారు సమాధానం చెప్పాలి·

ఉ· 9·20 | శ్రీ ఎన్·రామ్‌కిషన్‌రావు:— అధ్యక్షా, గౌరవ సభ్యుల్లు రాఘవరెడ్డిగారు ఎన్ని పరిశ్రమలు మూసి వేశారని అడిగారు· 57 ఇండస్ట్రీస్ మూసివేయడం జరిగింది· అలాగే ఇంకొక 20, 25 ట్రీములో తమ వద్ద వున్న కాలుష్యమును నియంత్రించలేని పరిస్థితులలో వున్న మరి కొన్ని పరిశ్రమలను కూడా మూసివేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను· అంటే ఆయా పరిశ్రమలకు తమ రెక్టిఫికేషన్‌కు 20, 25 రోజుల ట్రీమును యివ్వడం జరిగిందని కూడా తమద్వారా తెలియజేస్తున్నాను·

Chairman:- Question No.242 (6365) is postponed at the request of the Members.

కాకినాడ పట్టణంలో చెట్లను పెంచినందుకు ప్రోత్సాహకాలు

243–

*4353– శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):– అడవులు, పర్యావరణం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాకినాడ పట్టణంలోను, దాని చుట్టు ప్రక్కల ప్రస్తుతమున్న హరిత ప్రాంతం ప్రస్తుత పర్యావరణ అవసరాలకు తగినంతగా వున్నదా;

(ఆ) లేనిపో, ప్రైవేటు వ్యక్తులు చెట్లు పెంచేందుకు ప్రోత్సాహకాలను ఇవ్వాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

శ్రీ ఎన్·రామ్‌కిషన్‌రావు:– (అ) లేదండి·

(ఆ) లేదండీ·

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, కాకినాడ పట్టణంలో ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలోనూ ప్రస్తుతం వున్న పచ్చదనం ఆప్రాంత పర్యావరణ అవసరములను తీర్చేందుకు తగినంతగాలేదు. కారణం ప్రస్తుతం ఆ ప్రాంతంలో అనేక ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా ఇండస్ట్రీస్ పెరుగుతున్నాయి కూడా. అందువల్ల ప్రస్తుతం వున్న పచ్చదనం ఆ ప్రాంత పర్యావరణ అవసరాలను తీర్చలేదు. కనుక మీరు చెట్లను పెంచేందుకు ప్లాంటేషన యాక్షను ఏమి తీసుకున్నారు? గ్రీన్ బెల్ట్ కొరకు ప్రభుత్వం తరపున చెట్లను పెంచేందుకు మీరు తీసుకునే చర్యలేకాకుండా, ప్రయివేటు వారికి గ్రీన్ బెల్ట్ ప్లాంటేషన్‌కు సంబంధించి అవకాశం యిచ్చే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా ?

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– కాకినాడలో ఇండస్ట్రీస్ వస్తున్న మాట నిజం. అందువల్ల ప్రభుత్వం తరపున అక్కడ చెట్లను పెంచేందుకుగాను 500 హెక్టార్స్ భూమిలో ప్లాంటేషన్ చేయడం జరుగుతోంది. 70 ఎకరాలలో ప్రభుత్వం క్యాజురీన్ ఫారెస్ట్, 50 ఎకరాలలో మాంగ్రూవ్ ఫారెస్టు పెంచడానికి నిర్ణయం తీసుకుంది. ప్రయివేటువారు పెంచాలనుకుంటే గ్రూప్ ప్లాంటేషన్ ద్వారా చేయడానికి యివ్వడం జరుగుతుంది తప్ప, ఇండ్లలో పెంచుకునేందుకు ఇవ్వలేమని తమద్వారా తెలియజేస్తున్నాను. పొల్యూషన్ నివారణ నిమిత్తం 2 లక్షల ప్లాంట్స్‌ను పెంచడం జరుగుతోందని కూడా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎ.కోదండరెడ్డి (ముషీరాబాద్):– నల్గొండ జిల్లాలో మందుల ఫ్యాక్టరీలు....

(అంతరాయం)

ఛైర్మన్:– నేను నల్గొండ విషయంలో మాట్లాడమనలేదు. ఆ క్వశ్చన్‌లో మీకు అవకాశం యివ్వడం జరగదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– మీరు నాకు యిస్తానన్నారు. మాటదాటవేశారు. అందువల్లనే నేను నల్గొండ జిల్లాకు సంబంధించి మాట్లాడుతున్నాను.

ఛైర్మన్:– ఆ క్వశ్చన్ అయిపోయింది.

శ్రీ ఎ.జె.పి.బుచ్చి మహేశ్వర రావు (అల్లవరం):– అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెపుతూ, కాకినాడ పరిసర ప్రాంతాలలో పరిశ్రమలు ఎక్కువ అవడంతో పర్యావరణాన్ని రక్షించేందుకుగాను చెట్లను నాటడం గురించి అడిగినప్పుడు, ప్రయివేట్ వ్యక్తులకు అవకాశం యిస్తారా అంటే సరైన విధంగా సమాధానం చెప్పలేదు. రోడ్లను వేయడంలో కొన్ని చెట్లను కొట్టివేయడం జరుగుతున్నది. మరి రోడ్ల ప్రక్కన పెంచడంలో అయినా ప్రయివేటు వ్యక్తులకు అవకాశం యిస్తారని తమ ద్వారా మంత్రిగారిని

ప్రశ్నిస్తున్నాను· అదే కాకుండా మీరు ఈ గ్రోస్ బెల్ట్ కార్యక్రమం క్రింద అరవులలోని మొక్కలను తెచ్చి యిక్కడ వేయడం ద్వారా మా ప్రాంతంలో వున్న కొబ్బరి, మామిడి వంటి పంటలు దెబ్బతినే అవకాశం వుంది· అందువల్ల ఏ ఏరియాకు సంబంధించిన మొక్కలను ఆ ఏరియాలో సరఫరా చేస్తే బాగుంటుందని, అప్పుడే ప్రజలు ముందుకు వచ్చి మొక్కలను పెంచడం జరుగుతుందని తమద్వారా కోరుతున్నాను· అలాగే మా దగ్గర రవ్వా ప్లాంటు వుంది· దాని నుండి ఏర్పడుతున్న కాలుష్యం వల్ల మత్స్య పరిశ్రమకారులు దెబ్బతినే అవకాశం వుంది· కనుక ఈ రవ్వా ప్లాంటు వారిని కూడా గ్రోస్ బెల్ట్ కార్యక్రమం క్రింద కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలను పెంచేవిధంగా ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ గద్దె బాబూరావు (వీపురుపల్లి):– అధ్యక్షా, ఈ చెట్లను నాటే కార్యక్రమం రోడ్లను వెడల్పు చేయడంలో కూడా జరుగుతున్నది· అయితే చెట్లను రోడ్ల వెడల్పు చేయబడిన చోట్ల తిరిగి పెంచవలసిన అవసరం వుంది· కొన్నిసార్లు రోడ్లు వేయడంలో చెట్లను పూర్తిగా తీసి వేస్తున్నారు· అప్పుడు తిరిగి చెట్లను పెంచవలసి వస్తుంది· ఆ సమయంలో అక్కడ చెట్లను పెంచేందుకు ప్రయివేటు వ్యక్తులకు అవకాశం కల్పించి ప్రోత్సాహకాలు యిస్తారా ? చాలా చోట్ల కొండ ప్రాంతాలలో పోరంబోకు ల్యాండ్ వున్నాయి· అవి ఖాళీగా వున్నాయి· అక్కడ కూడా ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తారా అని తెలుపవలసిందిగా కోరుతున్నాను·

ఛైర్మన్:– ఈ ప్రశ్న కొండప్రాంతాలకు సంబంధించిందికాదు·

(అంతరాయం)

శ్రీ టి·ఎన్·ఎల్·నాయకర్ (సంపర):– అధ్యక్షా, నాగార్జునా ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీని కాకినాడ ప్రాంతంలో ఏర్పాటు చేశారు· దానివల్ల ఆ ప్రాంతం అంతా పొల్యూషన్ తీవ్రంగా ఏర్పడింది· అయితే పొల్యూషన్ నియంత్రణ కోసం క్యాజురీన, మాంగ్రూవ్ చెట్లు పెంచుతున్నారని చెపుతున్నారు· It is a false statement. మేరు చెప్పేదంతా తప్పు· అక్కడ కాలుష్య నియంత్రణ కొరకు ఎటువంటి చెట్లు పెంచడంలేదు· మాకు కావలసిన సమాధానం ఏమిటంటే మీరు ఈ గ్రోస్‌బెల్ట్ క్రింద ఎన్ని ఎకరాల భూమిని తీసుకున్నారు ? దానిలో ఎంతలోపు చెట్లను పెంచేకార్యక్రమం పూర్తి చేస్తారు ?

శ్రీ ఎస్·రామకిషన్ రావు:– తీర ప్రాంతాలలో ఈ మంగ్రూవ్ ఫారెస్టులను వేయడం జరుగుతున్నది· ఇవి పొల్యూషన్ ప్రొటెక్షను బాగా చేస్తున్నాయి· అందువల్ల మేము క్యాజురీన సిడ్లింగ్స్ తీరప్రాంతాలలో సరఫరా చేయడం జరుగుతున్నది· ప్రతి సంవత్సరం 2 లక్షల సీడ్స్ యివ్వడం జరుగుతోంది· ఈ సంవత్సరం కూడా కాకినాడ ముట్టుపక్కల ప్రాంతాలలో ఈ చెట్లను యివ్వడం జరిగింది·

వీధి పిల్లల పునరావాసం

244–

*4206– సర్వశ్రీ పి· జనార్ధనరెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), డి·ఎల్·రవీంద్రారెడ్డి (మైదుకూరు), కె·సి·దివాకర రెడ్డి ((తాడిపత్రి), ఎం·కోదండరెడ్డి, కె·ఆర్·సురేష్ రెడ్డి (బాగేపల్లి), డి·నాగేందర్ (జహీరాబాద్): వైద్య–ఆరోగ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) హైదరాబాద్ నగరంలో గత మూడు సంవత్సరాల కాలంలో వీధి పిల్లల సంఖ్య 15,000 కు పెరిగి పోయిందని వారిలో మాదకద్రవ్యాల వినియోగం, లైంగిక అత్యాచారాలు విపరీతంగా ఉన్నాయని మాదక ద్రవ్యాల నియంత్రణ, ఏయిడ్స్ వంటి వ్యాధిగ్రస్థులపై ఎక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన అధ్యయనం బహిర్గత మైనదని విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, హైదరాబాద్‌లోని వీధి పిల్లల పునరావాసానికి, భవిష్యత్తులో పిల్లలు వీధుల పాలయ్యే ధోరణిని అరికట్టుటకు ప్రభుత్వం తీసుకొనుచున్న చర్య ఏమి?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా· ఎన్·జనార్ధనరెడ్డి) (ఆ) 1991లో యునిసెఫ్ చేసిన అంచనాల ప్రకారం సుమారు 40,000 మంది వీధి పిల్లలకు హైదరాబాదు నెలయంగా వున్నదని యుఎన్‌డిసిపి, యుఎన్‌ఐసిఇఎఫ్, డబ్ల్యు·హెచ్·ఓ·, జాతీయ ఎయిడ్స్ నిరోధక సంస్థలతోపాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ శాఖ నిర్వహించిన అధ్యయనంలో నివేదించడం జరిగింది·

(ఆ) వీధి పిల్లలకు పునరావాసం కల్పించడం, ఈ ధోరణిని అరికట్టడం కోసం తీసుకోవలసిన వర్యలను మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ చేపట్టవలసి వుంది· వారి ఆరోగ్య అవసరాలను అందించే పని ఆరోగ్య శాఖకు సంబంధించినది·

శ్రీ పి·జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, ఇది వీధిపిల్లలకు పునరావాసం కల్పించేందుకు సంబంధించిన విషయం· అయితే ఈ పొర్ట్‌ఫోలియో ఆరోగ్యశాఖ మంత్రిగారికి సంబంధించిందో ఎవరికి సంబంధించిందో నాకు తెలియడంలేదు· నేను సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించింది అనుకుంటున్నాను· సార్, మేము మాట్లాడుతూ వుంటే మీరు మైక్ కట్ చేస్తారండి· మైక్ పోని అయినా చేస్తారు· మైకు యివ్వమని ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వండి· అంతా మీచేతుల్లో వుంది·

ఛైర్మన్:– మీరు మైకు క్రిందకు వచ్చి మాట్లాడుతున్నారు·

శ్రీ పి·జనార్ధన రెడ్డి:– వీధి పిల్లలకు సంబంధించి సోషల్ వెల్ఫేర్ మినిష్టరు గారికి బాగాతెలుసు· ఎందుకంటే ఫండ్స్ వారు కేటాయిస్తారు· ఆ డిపార్ట్‌మెంటు అంతా చూస్తుంది· మరి ఇక్కడ హెల్త్ మినిష్టర్ జవాబు యిచ్చారు· నేను పోస్ట్ పోను చేయమంటే మళ్ళీ యిక్కడ ప్రశ్న వచ్చే పరిస్థితి వుండదు· రారు· నేను మనవి చేసేది ఏమిటంటే, హైదరాబాదు నగరంలో ఈ వీధి పిల్లలు 15 వేల మంది వున్నారు· ఇది గత మూడు సంవత్సరాలుగా ఈ సంఖ్య పెరిగిపోయింది· అమాటి నిజమేనా అంటే, 40 వేల మంది కోటి పిల్లలకు హైదరాబాదు నిలయంగా వుంది· యుఎన్‌డిపి, యుఎన్‌వపిఇఫ్, డబ్ల్యు·హెచ్·ఓ·, జాతీయ ఎయిడ్స్ నిరోధక సంస్థలతోపాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ శాఖ నిర్వహించిన అధ్యయనంలో నివేదించబడింది అంటున్నారు· నేను అడిగేదేమంటే ఈ 40 వేలమంది పిల్లలకు హైదరాబాదులో నివసించేందుకు షెల్టర్ ఏర్పాటు చేశారా? మంత్రిగారు యిక్కడ లేరు· ఎక్కడో చూస్తున్నారు·

ఛైర్మన్:– మీరు అటు ఎందుకు చూస్తున్నారు· వాళ్ళెపు చూసి మాట్లాడండి·

శ్రీ పి·జనార్ధన రెడ్డి:– మీరు ఇప్పుడు వాళ్ళను మహిళా, శిశు సంక్షేమ శాఖ చూస్తున్నదంటున్నారు· స్టేట్ గవర్నమెంటు తరఫున కేరికి 1997–98 సంవత్సరంలో 9·30 ఇందునిమిత్తం ఎంత డబ్బు మంజూరు చేశారు? 1997–98లో వీధిపిల్లల ఉ· పునరావాసానికి సంబంధించి ప్రభుత్వం తరఫున ఎంత డబ్బు మంజూరు చేయడం జరిగింది· ఎంత డబ్బు రిలీజ్ చేసినారు· ఎంత డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది· సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫండ్స్ వస్తున్నాయా? ఆరోగ్యశాఖ మంత్రి వెనుక ముందు అవుతున్నారు; వారికి సంబంధం ఉందా? లేక సోషల్‌వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటు నేను కూడా సోషల్ వెల్ఫేర్ మంత్రిగా పనిచేశాను నాకు తెలుసు· ఆరోగ్యశాఖ మంత్రిగారు పాల్గొని చెప్పాలి· వారికి వైద్య సౌకర్యాలు స్పెషల్‌గా ఏర్పాటు చేసినారా? ఇది చాలా ముఖ్యమైన ఇస్యూ· వీధి పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం విధిగా

(అంతరాయం)

నేను మంచి అడిగితే తప్పా, నేను ముఖ్యమంత్రిగారిని తిట్టానా? 40 వేల మంది వీధి పిల్లల గురించి క్వొశ్చన్ వేస్తే అది పాల్గొ మినిష్టర్ గారికి సంబంధమా లేకపోతే సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారికి సంబంధమా లేక ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు సంబంధమా, ముఖ్యమంత్రిగారు వుంటే బాగుండేది· ఆయన పార్టీ కార్యకర్తల సంక్షేమ కార్యక్రమం సమీక్షించడం జరుగుతావుంది· అసెంబ్లీని వదిలి వేసినారు, ప్రజా సమస్యలను వదిలి వేసినారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన రైతుల సమస్యలను వదిలివేసినారు, కార్మికులను వదిలివేసినారు, యువకులను వదలివేసినారు·

(అంతరాయం)

డా·ఎన్·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, 40 వేల మ·ది వీధి పిల్లలు వుంటే దాంట్లో తల్లిదండ్రులతో సంబంధాలు కల్గిన వాళ్ళు దాదాపు 60 ·తం మంది ఉన్నారు· 15, 16 వేల మంది ఫ్యామిలీస్‌తో డిసోసియేట్ ఉన్నారు· ·దాపు 3 స్కూల్సు ప్లాటరాబాదు పట్టణంలో నడపబడుతున్నాయి· వాళ్ళయొక్క ఆరోగ్యాన్ పరీక్ష చేయడంకోసం డాక్టరు వెళ్తున్నారు· వీరియొక్క పునరావాసం ఉమన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటు చూస్తున్నది· వారియొక్క ఆరోగ్యం గురించి అడిగితే తప్పకుండా సమాధానం చెబుతాను·

శ్రీ పి·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు వారు ఉమన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు సంబంధం వుందని చెబుతున్నారు· ముఖ్యమంత్రిగారు వుంటే సరైనటువంటి జవాబు వస్తుంది· ఆయనకు బాగా తెలుసు· ముఖ్యమంత్రిగారిని పిలిపించండి· ఆయన వుంటే బాగా వుంటుంది· ముఖ్యమంత్రిగారిని పిలిపించండి·

(అంతరాయం)

డా·ఎన్·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, క్వొశ్చన్ క్లియర్‌గా వుంటే సమాధానం క్లియర్‌గా వుంటుంది·

ఛైర్మన్:– వీధి పిల్లల పునరావాసం గురించి మీ దగ్గర సమాధానం వుందా?

డా·ఎన్·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఆ సమాచారం గౌరవ సభ్యులకు అందచేస్తాము·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, అందచేయడం కాదు ఈ రోజే ఇవ్వాలి. ఇప్పుడే ఇవ్వాలి· ఈ ప్రభుత్వం వీధి పిల్లల గురించి ఒక్కపైసా ఖర్చు పెట్టలేదు· వీధి పిల్లలకి సహాయం చేయలేని ప్రభుత్వం ఇది ఒక ప్రభుత్వమేనా అని మీద్వారా మనవిచేస్తున్నాను· ఈ ప్రభుత్వం ఎవరి కొరకు ఉన్నది? ఈ ప్రభుత్వం ఎల్.అండ్ టి· వాళ్ళ కొరకే వుందా? డబ్బు గల వాళ్ళకే వుందా? కమీషన్ ఏజెంట్ల కొరకే ఈ ప్రభుత్వం ఉందా? వీధి పిల్లలను అన్యాయం చేస్తారా? ఈ మంత్రిగారికి దమ్మువుంటే చెప్పాలి·

డా·ఎన్·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులను ఒకసారి ప్రశ్న చదువుకోమని చెప్పండి· అవసరంగా ఈ విధంగా మాట్లాడడం సరైనది కాదు·

ఛైర్మన్:– వాట్ ఈజ్ దిస్? దమ్ము అంటారేమి మీరు·

(అంతరాయం)

Sri Kadiam Srihari:- Please allow me to speak Sir. He used un-Parliamentary language....

Chairman:- I will verify the records. Please sit down.

Dr. D.L.Ravindra Reddy:- Sir, "steps for rehabilitation of street children and initiatives for arresting this trend is the responsibility of Women Development and Child Welfare Department. Health Department are concerned with addressing their health needs." అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఇది నో షల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటుకు సంబంధమా? ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటుకు సంబంధమా? హెల్త్ డిపార్ట్‌మెంటుకు సంబంధమా? ఎవేడివ్ ఆన్సర్ ఇస్తే ఎట్లా సర్?

Chairman:- That question requires answer from so many departments. ...

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, వారు ఆ మంత్రితో చర్చించవచ్చు కదా? మీరు మా రెస్క్యూకు రావాలి.

(అంతరాయం)

40వేల మంది వీధి పిల్లల పునరావాసానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?

Chairman:- So many Ministers cannot give answers. One Minister can give. He has submitted his answer.

(Interruptions)

If you want it postponed, I will postpone it. I will ask the Social Welfare Minister to answer. He will give correct answer.

(Interruptions)

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, 40 వేల మంది వీధి పిల్లల పునరావాసం కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది. ఆ చర్యలు ఏమిటి? ఈ 40 వేల మంది పిల్లల్లో హెచ్‌ఐవి పాజిటివ్...

(అంతరాయం)

(At this juncture, Sri S.Chandramohan Reddy rose to speak)

డా·డి·ఎల్·రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, చంద్రమోహన్‌రెడ్డిగారిని ఆన్సర్ చెప్పమనండి What is this nuisance ? దమ్ముంటే చెప్పమనండి ఆన్సర్·

Chairman:– I will verify the record.

డా·డి·ఎల్·రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, చంద్రమోహన్‌రెడ్డికి దమ్ముంటే ఆన్సర్ చెప్పమనండి· చంద్రమోహన్‌రెడ్డిని ఉద్దేశించి "నీకు దమ్ము ఉంటే నీవు చెప్పు"·

(అంతరాయం)

9·40
ఉ·

శ్రీ ఎస్· చంద్రమోహనరెడ్డి:– అధ్యక్షా, ...

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:– సర్, ఆయన ముఖ్యమంత్రిగారి గురించి, మంత్రుల గురించి మాట్లాడారు·

ఛైర్మన్:– జనార్ధనరెడ్డిగారు వారికి వచ్చిన భాష మాట్లాడుతున్నారు· నేను క్లియర్‌గా చెప్పాను· I will verify the records and if there are any unparliamentary words in his speech, I will remove them.

శ్రీ పి·జనార్ధనరెడ్డి:– సర్, నేనేమీ అన్‌పార్లమెంటరీ భాష వాడలేదు·

(శ్రీ ఎస్· చంద్రమోహనరెడ్డి నుండి అంతరాయం)

శ్రీ ఎస్·చంద్రమోహనరెడ్డి:– ముఖ్యమంత్రి, మంత్రుల గురించి వారు మాట్లాడుతుంటే మీరు మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ కడియం శ్రీహరి:– ఆయన మాట్లాడిన ప్రతి మాట రిమూవ్ చేయవలసిందే· మేము మీకు విన్నవించుకునే అవకాశం లేదా?

(శ్రీ ఎ·జి·వి· బుచ్చి మహేశ్వరరావు నుండి అంతరాయం)

శ్రీ ఎ.కె.వి. బుచ్చి మహేశ్వరరావు:– మాకు మాట్లాడటానికి పర్మిషన్ ఇవ్వండి. అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడితే ఎట్లా?

శ్రీ సి హెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యమైనటువంటి ప్రశ్న. హైదరాబాదు నగరంలో 40,000 మంది వీధి బాలబాలికలు ఉన్నారు. కాబట్టి వీరి కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న నివారణ చర్యలు, ఆరోగ్య రక్షణ, పునరావాసం మొదలైన విషయాలను ప్రశ్నించటం జరిగింది. చాలా చాలా బాధ్యతగా సమాధానం చెప్పాలి. కాని ప్రభుత్వం ఏ మాత్రం స్పష్టమైన, ఇదిమిద్దమైన సమాధానం ఇవ్వలేదు. ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నారు, ఏయే పదుపాయాలు కల్పిస్తున్నారు, పునరావాసం ఏవిధంగా కల్పిస్తున్నారు, ఏ పథకం ప్రకారం నడుస్తున్నారు అనే వివరాలు అందివ్వలేదు. అంతర్జాతీయ సంస్థలు, కేంద్ర ప్రభుత్వం వారు నిర్దయించిన లెక్కల ప్రకారం చూస్తే మన పైన గురుతర బాధ్యత ఉంది. సభ్యులు సభకు కోపాలతోనే వచ్చినట్లు ఉన్నారు. కోపతాపాలకు తావులేకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై ఒక సభసంఘాన్ని ఏర్పాటు చేస్తే ఈ సభసంఘం అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి రాష్ట్రప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది. వైద్య, ఆరోగ్యం మరియు సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మొదలగు శాఖలు ఎవరెవరు ఏయే పద్ధతులలో ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలో ఈ సంఘం చక్కగా రిపోర్టులో పేర్కొంటుంది. రిపోర్టు తయారుచేయటానికి కూడా నెల లేక రెండు నెలల కాలం ఇస్తే సరిపోతుంది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– రాజేశ్వరరావుగారు చాలా చక్కగా ఇన్‌ట్రోడక్షన్ మొత్తం చెప్పారు. వారు చెప్పిన దానిపైన ఎవరైనా స్పందించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ క్వశ్చన్‌కు సమాధానం చెప్పే ముందు ఒక విన్న సజషన్ ఇవ్వదలచాను. ఈ పవిత్రమైన అసెంబ్లీలో పార్టీ ప్రయోజనాల కోసం బాతులు తిట్టటమే కార్యక్రమంగా పెట్టుకోవటం మంచిది కాదు. ప్రతి ఒక్కదానికి ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నా రమ్మనడం, ఇది మీకు గౌరవమును పెంచదు ఇకా గౌరవాన్ని దిగజార్చుకుంటారు. మంత్రులకు కూడా రెక్వెస్ట్ చేస్తున్నాను. వారికి ఇష్యూలు లేవు కాబట్టి గిల్లికజ్జాలు పెట్టుకుని దానిని హైలైట్ చేయాలని చూస్తున్నారు. అన్ని విషయాలను టి.వి.లలో ప్రజలు చూస్తున్నారు. మనం మాత్రం సమాధానం చెబుతాము, సబ్జక్ట్ మీద పోదాము. మనం చెప్పేది చెప్పి కూర్చుంటే మంచిది. వారు యాడ్ చేయటానికి ప్రయత్నించినా ప్రశాంతంగా ఉండాలని మంత్రులను కోరుతున్నాను. ఎవరెవరు ఏమి చేస్తున్నారో రాష్ట్రం అంతటా ప్రజలు వాచ్ చేస్తున్నారు కాబట్టి వారే డిస్కస్ చేసుకుంటారు. ఫైనల్‌గా పబ్లిక్ స్క్రుటినే ఉంటుంది కాబట్టి అప్పుడు అన్నీ తెలుస్తాయి. ఈ క్వశ్చన్‌కు సంబంధించి హైదరాబాదులో వీధి బాలబాలికల సమస్య తీవ్రంగా ఉన్నమాట వాస్తవం. మావద్ద ఫిగర్స్ కూడా ఉన్నాయి. దీనిపైన కొన్ని కమిటీలు ఉన్నాయి. మీరు మరలా ఒక సభసంఘాన్ని ఏర్పాటుచేయమన్నారు. సభసంఘాన్ని వేయడానికి మేము ఒప్పుకుంటున్నాము. 30 రోజుల లోపల మీరు రిపోర్ట్ ఇవ్వగలిగితే ఏమేమి చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు మేము తీసుకుంటాము.

(అంతరాయం)

డా· డి·ఎల్·రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, నేను కాంట్రావర్సీలోకి పోను· నేను అడిగేది ఏమంటే that steps the Government has taken to rehabilitate the poor street children in the State. ఈ 40,000 మంది వీధి బాలబాలికలలో హెచ్·ఐ·వి· పాజిటివ్ ఉన్నవారు ఎవరైనా ఉన్నారా? ఇది హెల్త్ మినిష్టర్‌గారికి సంబంధించినది· హెచ్·ఐ·వి· పాజిటివ్ ఉన్నవారు ఎవరైనా ఉన్నారేమో చెప్పమనండి·

Chairman:– The Government has constituted a House Committee and let it enquire into the matter and submit a report.

Dr.D.L.Ravindra Reddy:– The International Aids Control Oranisation has specifically stated that among 40,000 street children living in Hyderabad Twin Cities, there are HIV positive children, and what steps the Government....

ఛైర్మన్:– కమిటీలో డిస్కస్ చేయండి·

డా·ఎన్·జనార్ధన్‌రెడ్డి:– చీఫ్ మినిస్టర్‌గారు హౌస్ కమిటీ వేస్తామన్నారు· అప్పుడు అక్కడ డిస్కస్ చేయవచ్చు·

Sri K.R.Suresh Reddy:– Mr.Chairman, Sir, the International Aids Control Organisation has not only clearly stated in its report that many children are proved HIV positive among the 40,000 street children livin in Hyderabad Twin Cities, their ratio is also growing at an alarming rate. The reply given by the Hon'ble Minister for Medical and Health, clearly indicates how insensitive the Government is on the issue of AIDS. Sir, apart from street children, our State of Andhra Pradesh has the distinction of having the highest number of child labour in India. Since the Hon'ble Chief Minister has agreed to constitute a House Committee on the rehabilitation of street children in Andhra Pradesh, I request that two more important issues viz., child labour and beggars' problems should also be included in the terms of reference of the House Committee.

శ్రీ ఎన్·చంద్రబాబునాయుడు:– నిన్న, మొన్న ఈ సమస్య వచ్చినట్లు, ఈ రెండు, మూడు సంవత్సరాలలోనే ఈ సమస్య వచ్చినట్లు వారు ఉన్నప్పుడు ఏ సమస్యా లేనట్లు చెబుతున్నారు· నేను వాస్తవాలు చెప్పాను, దీనిమీద అజెండ్ కావలసిన అవసరం ఉంది, మొత్తం స్ట్రీట్ చిల్డ్రన్ జీవితాలు నాశనమవుతున్నాయని అన్నారు· వారి ఆరోగ్యం, జీవితం నాశనమవుతుంది కాబట్టి వారిని రిహాబిలిటేట్ చేయాలి· ఐ యామ్ విత్ యు· మీరు 30 రోజులలో రిపోర్ట్ ఇవ్వండి· ఆ సజెషన్స్ తీసుకొని చర్యలు తీసుకుంటాను·

Dr.D.L.Ravindra Reddy:- Chairman, Sir, it is not the question of House Committee. I would like to know as to what steps the Government ...

Chairman:- If there is anything, you please discuss in the House Committee.

Sri Gade Venkat Reddy:- Mr.Chairman Sir, it is a serious problem. It is not the question of blaming this Government or that Government. We are not talking about that. It is a question pertaining to the Congress Party. We are suggesting to the Government to accept. The Hon'ble Chief Minister has agreed to constitute a House Committee. We are not disputing it. ఇది సీరియస్ ప్రాబ్లం. ముఖ్యమంత్రిగారు దీనిపై హౌస్ కమిటీ వేస్తామన్నారు, సంతోషమే. అయితే ముఖ్యమంత్రిగారు లేవి ఆ గవర్నమెంట్, ఈ గవర్నమెంట్ అనడం సరిగా ఉందా? సురేష్‌రెడ్డిగారు కోరినట్లు ఈ కమిటీకి ఛైల్డ్ లేబర్‌ను కూడా యాడ్ చేయాలి. చీఫ్ మినిష్టర్‌గారు, దయచేసి మీరు ప్రతిదానికీ లేవి చూ గవర్నమెంట్, మీ గవర్నమెంట్ అనకండి. I request that as demanded by Sri K.R.Suresh Reddy, two more issues, Child Labour and Beggars' problem should also be added in the terms of reference of the House Committee. The Government is a continuous process.

9.50 | శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ సంఖ్య 1991లో 40 వేలు ఉంది.
ఉ. | ఇప్పటికి అది 60 వేల వరకు ఉండవచ్చు. రెండవది, ప్లాట్‌ఫారాలు వరకే చూస్తే సరిపోదు. విశాఖపట్నం, విజయవాడ ఇటువంటి పట్టణాలలో కూడా చూడవలసిన అవసరముంది. ఇవన్నీ చూడడానికి 30 రోజులు సరిపోదు. గడువు పెంచవలసిన అవసరం కూడా ఉంది. దీనితోపాటు ఛైల్డ్ లేబర్‌ను ముడిపెట్టకూడదు. కొన్ని అసాంఘిక శక్తులు ఇందులో కలుగజేసుకుంటున్నాయి. వీలయినంతవరకు దీనిని అరికట్టవలసిన అవసరముంది. దీనిని సరియైన విధంగా పరిశీలించి సూచనలు ఇవ్వడానికి తగిన సమయం ఇవ్వాలి. ఈ మూడు పట్టణాలే కాకుండా ఇంకా వేరే పట్టణాలుంటే వాటిని కూడా చేర్చడానికి అంగీకరించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక్క ప్లాట్‌ఫారాదే కాదు. ఇంకా కొన్ని టౌన్స్ ఉన్నాయి. వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేయడానికి అభ్యంతరం లేదు. రాష్ట్రంలో ఏదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ఉన్నాయి. అవసరమైతే వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేద్దాము. అయితే లేట్ కాకుండా ఒక పద్ధతి ప్రకారం చేయవలసిన అవసరముంది. కనీసం 45 రోజులలోపల రిపోర్ట్ ఇవ్వాలి. రిపోర్ట్ ఇచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుంటాము. కాబట్టి

దానికోసం 45 రోజుల లోపల ఎడు అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ ఏరియాస్ అన్ని కవర్ చేద్దాము. వెంకటరెడ్డిగారు ఇంతకుముందు మాట్లాడుతూ ఆ గవర్నమెంట్‌లో ఎందుకు చేయలేదని, నేను దానిని రాజకీయం చేశానని అన్నారు. ఏ గవర్నమెంట్ అని కాదు. నేను దానిని రాజకీయం చేయడం లేదు. వాస్తవాలు చెప్పాను.

(అంతరాయం)

Chairman:- What more you want ?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బెగ్గర్స్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేయించండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- దీనికి, దానికి ముడిపెట్టి అన్ని కలిపితే ఏదీ చేయకుండా పోవడం మంచిది కాదు. బెగ్గర్స్ గురించి మీకు ఐడియా వుంటే ఇమ్మీడియట్‌గా ఇంప్లిమెంట్ చేస్తాము.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, హౌస్ కమిటీ అనే మాట కాదు...

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు దయచేసి వినాలి.

(అంతరాయం)

హౌస్ కమిటీవల్ల ఇది తేలేది కాదు.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్:- చంద్రశేఖర్ రెడ్డి గారూ, దయచేసి వినండి. హౌస్ కమిటీ వేశారు కదా. అందులో డిస్కస్ చేయండి.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి:- హౌస్ కమిటీకి సంబంధం లేదు సార్ ఇది. My question is very simple Sir. This is not pertains to House Committee. What I would like to know is that what steps the Government has initiated to rehabilitate the street children in Andhra Pradesh ? It is very simple. Let the Minister answer.

(అంతరాయం)

ఛైర్మన్:– క్వశ్చన్ నెం· 245(4721–ఎ) పోస్ట్‌పోన్ చేయడమైనది·

(అంతరాయం)

శ్రీ పి·జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, చిన్న పిల్లల గురించి 1997–98లో ఎంత ఖర్చు పెట్టారు? అలాగే 1997–98లో కూడా ఎంత ఖర్చు పెట్టారో చెప్పమనండి· బెగ్గర్స్ గురించి కూడా ఎంత ఖర్చు పెట్టారో చెప్పమనండి·

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీరు ఏమీ ఖర్చు పెట్టలేదు·

(అంతరాయం)

ప్రియదర్శిని – జూరాల ప్రాజెక్టు క్రింద భూములకు నష్ట పరిహారం చెల్లింపు

246–

*4407– శ్రీ ఎస్·వి·ని హెచ్· అప్పల నాయుడు (బొబ్బిలి), శ్రీమతి వై·సీతా దేవి (ముదినేపల్లి), పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) మహాబూబ్‌నగర్ జిల్లాలోని ముసలాయి పల్లె, పరేవుల, నందిమళ్ల దీపులలో ప్రియదర్శిని – జూరాల ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూములకు నష్టపరిహారాన్ని చెల్లించిన విషయం వాస్తవమేనా;

(ఆ) మునిగిపోయిన ఆ భూముల యజమానుల నుండి భూ సేకరణ అధికారులు ఎకరాకు రూ·3,000 చొప్పున వసూలు చేసి, ఎకరాకు లక్ష రూపాయల (వడ్డీతో సహా పరిహారాన్ని) చొప్పున 150 ఎకరాలకు చెల్లించినారా;

(ఇ) అయినచో, మునిగిపోయిన భూములకు చెల్లించిన నష్టపరిహారాన్ని తిరిగి రాబట్టుటకు తీసుకున్న చర్యలేవి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ టి·వాగేశ్వరరావు) (ఆ) లేదండి·

(ఆ) లేదండి·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ ఎస్.వి.సి.నాయుడు:– అధ్యక్షా, గౌ.మంత్రిగారు తమ సమాధానంలో ఎ.ప్రశ్నకు, బి.ప్రశ్నకు లేదండి, సి.ప్రశ్నకు తావులేదండి అన్నారు. అంటే అసలు ఆ భూములు ముంపునకు గురి కాలేదా లేక ఆ ముంపు భూములకు కాంపెన్సేషన్ ఇవ్వలేదా? జనవరి 2వ తేదీన ప్రభుత్వానికి కొటిన్నర రూపాయల గండి అని పేపర్లో వచ్చింది. ముంపునకు గురి కానువంటి భూములకు కోటిన్నర రూపాయలు ఖర్చుపెట్టడం దేనికంటలో వచ్చింది. అసలు ఆ భూములు ముంపునకు గురికాలేదా? మరి ముంపునకు గురికాని భూములకు పేమెంటు ఎలా చేశారు?

శ్రీ ఇ.నాగేశ్వరరావు:– అధ్యక్షా, 114 ఎకరాలకు సంబంధించిన భూములు ముంపునకు గురికాబడిన భూమి వాస్తవం. అయితే వాటికి పేమెంట్ చేశారనడం వాస్తవం కాదు. వాటికి పేమెంట్ పడలేదు. ఆ ల్యాండ్ డిస్ప్యూట్‌లో ఉంది. ఆ రైతులు బెంచ్ మార్క్స్ లేసివేసినందువల్ల రెసిస్యూ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి అయిన తరువాత వాస్తవంగా ముంపుకు గురియైన భూములకు నష్టపరిహారం చెల్లింపడం జరుగుతుంది.

శ్రీ ఆర్.వంచ్రశేఖర్ రెడ్డి:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు 1981లో శంఖుస్థాపన చేశారు. 1983లో వర్క్ కమెన్స్ అయింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ని ఎకరాలు ఎక్వయిర్ చేశారు? ఎన్ని ఎకరాలు నీటి ముంపుకు గురయ్యాయి? ఎంత ఏరియా ఎక్వయిర్ చేశారు? How much compensation was paid to the land owners ? What is the exact full reservoir level ? and how many cases are pending in the court with regard to compensation to be paid to the farmers. ఇప్పటికయినా నీరాలు చెబితే ప్రజలకు తెలుస్తాయి. ఏరియాను ఎప్పటికప్పుడు తగ్గిస్తూ ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. A detailed information about these facts should be placed before the House.

శ్రీ టి.నాగేశ్వరరావు:– అధ్యక్షా, జూరాల ప్రాజెక్టుకు మూడు స్టేజీలలో ఎక్వయిరీ చేస్తున్నాము. స్టేజీ–1లో 314 లెవల్ వరకు, 5342 ఎకరాల భూమి అది. కంప్లీట్‌గా ఎక్వయిరీ అయింది. డబ్బుకూడా పే చేశాము. స్టేజీ–2 314 నుండి 317 వరకు. 2347 ఎకరాల భూమి అది. 41 ఎకరాలు పేచీలో ఉంది. ఆ పేచీ తీరిపోయిన తరువాత స్టేజీ–2 కూడా కంప్లీట్ అవుతుంది. ఇక స్టేజీ–3 317 నుండి 318. 516 వరకు. దీనికి 2341 ఎకరాలు ఎక్వయిర్ చేయవలసివుంది. 2 వేల సంవత్సరం లోపల చేస్తాము. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 10,030 ఎకరాలు ఎక్వయిర్ చేయవలసిన అవసరముంది.

శ్రీ కె·దయాకర్ రెడ్డి (అమరచింత):- అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకు ఎక్వయిర్ చేయవలసిన భూమి అంతా నా నియోజకవర్గంలోనే ఉంది· నేను ఎం·ఎల్·ఎ·అయిన తరువాత ముఖ్యమంత్రి గారికి, అందరికీ లేఖలు రాశాను· ఈ ముంపు గ్రామాల విషయంలో ఎఫ్·ఆర్·ఎల్ లెవల్‌కు రాని వాటికి డబ్బు చెల్లించడం, అక్కడ అక్రమ కట్టడాలు కూడా ఉన్న విషయం సభ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది· అప్పుడు గౌరవ మంత్రిగారు స్పందించి ఎక్వయిర్ చేయిస్తామన్నారు· రెండు సంవత్సరాలు గడచినా ఆ ఎంక్వయిరీ ఏమయిందో తెలియదు· ఎఫ్·ఆర్·ఎల్·లెవెల్ విషయంలో గాని, అక్రమ కట్టడాల విషయంలో గాని అప్పుడున్న స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీమతి సునీత గారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం చర్య తీసుకుంటారా? ఆ రిపోర్టును ఇప్పటికయినా బయటపెడతారా? ఆ రిపోర్టులో ఎఫ్·ఆర్·ఐ· లెవెల్ మిస్ అయిందంటూ క్లియర్‌గా పేర్కొన్నారు· ప్రత్యేకంగా ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు రాళ్లు తీసి ప్రక్కకు జరిపారు· లింగారెడ్డి అనే వ్యక్తి బినామీ పేర్లతో అక్రమాలు చేశాడు· అతనికి సెక్రటేరియట్ లెవెల్‌లో మంచి హోల్డ్ ఉంది· సెక్రటేరియట్‌కు నేను వెళ్లినా పలకని అధికారులు ఆయన వెళ్లితే తక్షణమే స్పందిస్తున్నారు· రికార్డులలో కూడా క్లియర్‌గా ఉంది It is also clearly mentioned in the report submitted by the Quality Control Wing of that Department, after its joint inspection, that the correct assessment of the F.R.L. stones has been started by the Deputy Collector. Unfortunately, despite lapse of two years, no works have been carried out. What steps the Government is going to take in this regard? రెండు సంవత్సరాలు అయినా కూడా ఇప్పటిదాకా చర్యలు తీసుకోలేదు· వారి భూములు మునిగిపోకున్నా రాళ్లు ముందుకు పాతారు· 317 లో ఎఫ్·ఆర్·ఎల్· లెవెల్‌కు రాని వాటికి కూడా కాంపెన్సేషన్ ఇచ్చారు· దీని వల్ల ముంపుకు గురికాబడుతున్న పొలాలు గల రైతులు ఇబ్బంది పడుతున్నారు· దీనిని ఎప్పుడు సరిదిద్దుతారో చెప్పండి· దీనిమీద ఎంక్వయిరీ వేస్తే నిజానిజాలు అన్నీ బయటకు వస్తాయి· సర్వే నెం·137 మరియు 138లో కొత్తగా కట్టడాలు కట్టిన దానికి 15 కోట్ల రూపాయలు కాంపెన్సేషన్ క్లెయిం చేశారు· దానికి సంబంధించిన పిటిషన్ ఇప్పుడు గవర్నమెంటు వద్ద ఉంది· దానిని డిస్పోజ్ చేయడానికి అడ్వకేట్ జనరల్ ద్వారా ఇమ్మీడియట్‌గా చర్యలు తీసుకొని న్యాయం జరగడానికి ప్రయత్నం చేస్తారా? అడ్వకేట్ జనరల్ గారు స్వయంగా అప్పియర్ అయితే తప్ప ఆ కేసు డిస్పోజ్ కాదు·

10·00 ఉ· | శ్రీ టి·నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ పేటీ వున్న భూముల విషయంలో కొంత సమయం పడుతుంది ఎందుకంటే అవి కోర్టులో పెండింగ్‌లో వున్నాయి, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అడ్వకేట్ జనరల్‌తో ఈ కేసులను స్పీడప్ చేయించి, వెంటనే న్యాయమయిన భూములకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:– ఈ ప్రాజెక్టుకు సంబంధించి ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం చెల్లించడంలో చాలా మంది మధ్య దళారీలు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ముంపుకు గురైన భూములకు సంబంధించి రైతులకు నేరుగా నష్టపరిహారం చెల్లించేందుకు, ఈ మధ్య దళారీలు లేకుండా, 'లోక్ అదాలత్'ను ఏర్పాటు చేయడానికి మీరు ఏమయినా చర్యలు తీసుకుంటారా? ఈ ప్రాజెక్టుకు సంబంధించే గాకుండా, యితర ప్రాజెక్టుల భూములకు సంబంధించి కూడా మధ్య దళారీలను తొలగించి, నష్టపరిహారం నేరుగా రైతులకు చెల్లించేందుకు 'లోక్ అదాలత్'ను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో వుందా?

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ప్రత్యేకంగా ఈవిధంగా ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం ఒక ఇదమిద్ధమయిన విధానాన్ని అవలంబించడం లేదు. అనేక చోట్ల అనేక విధాలుగా నష్టపరిహారం చెల్లించడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ముంపుకు గురైన భూములకు 10, 20 సంవత్సరాల నుంచి కూడా నష్టపరిహారం ఇవ్వడం లేదు . అయితే కొన్ని చోట్ల భూములు ముంపుకు గురికాకపోయినా వెంటనే నష్టపరిహారాన్ని యిస్తున్నారు. ఒక చోట మూడు వేలు, మరొక చోట లక్ష, రెండు లక్షలు నష్టపరిహారంగా ఇవ్వడం జరుగుతోంది. భూములకు నష్టపరిహారం చెల్లించే విషయానికి సంబంధించి మనం 'ఏలేరు స్కాం'ను మాశాం. కాబట్టి యావదాంధ్రరాష్ట్రంలో భూముల సేకరణ, నష్టపరిహారానికి సంబంధించి ప్రభుత్వం ఒక ఇదమిద్ధమయిన విధానాన్ని నిర్ణయించి, దాని ప్రకారం నష్టపరిహారాన్ని చెల్లించే పద్ధతికి చర్యలు చేపడుతారా?

శ్రీ టి.నాగేశ్వరరావు:– అధ్యక్షా, సురేష్‌రెడ్డి గారు మాట్లాడుతూ, లోక్ అదాలత్‌ను ప్రవేశపెడుతారా అని అడిగారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి 31వేల ఎకరాల విషయం మీద కోర్టుకు వెళ్ళారు. కోర్టు కేసు క్లియర్‌కాగానే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది. మధ్య దళారీలను తొలగించడానికి ఎక్కడ అవసరం అక్కడ లోక్‌అదాలత్‌ను ఏర్పాటు చేసి నష్టపరిహారం నేరుగా రైతులకు చేరేవిధంగా చర్యలు తీసుకుంటాం. అదే విధంగా చినమల్లయ్యగారు మాట్లాడుతూ, ముంపుకు గురైన భూములకు యింకా నష్ట పరిహారం చెల్లించలేదని, ఈ విషయానికి సంబంధించి ఇదమిద్ధమయిన కార్యక్రమాన్ని తీసుకుంటారా అని అడిగారు. తప్పకుండా ఈవిషయం గురించి ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డ్వైనేజీ సెస్ వసూలు

247–

*3599–(బి)– శ్రీమతి వై.సీతాదేవి:– పెద్దతరహా మరియు మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఏ ఏ జిల్లాలలో డ్రెయినేజీ సెస్‌ను వసూలు చేస్తున్నారు; ఆయా జిల్లాలలో వసూలు చేసిన మొత్తాలెంతెంత;

(ఆ) ప్రతి డెల్టా క్రింద‌గల ఆయకట్టు విస్తీర్ణమెంత; ప్రతి డెల్టాలోను డ్రెయినేజీ అభివృద్ధికి కేటాయించిన మొత్తాలెంతెంత;

(ఇ) వార్షిక కేటాయింపులను పనుల వారీగా చేస్తున్నారా లేక డెల్టా వారీగా చేస్తున్నారా;

(ఈ) నిర్వహణా గ్రాంటును క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నారా; అయినచో, ఇప్పటివరకు విడుదల చేసిన గ్రాంటు ఎంత;

(ఉ) వర్తమాన సంవత్సరంలో రైతుల కమిటీలు నిర్వహించిన పనుల బిల్లులను పరిష్కరించని విషయం వాస్తవమేనా?

శ్రీ టి·నాగేశ్వరరావు:– (అ) నుండి (ఉ) వివరణ సభాసమక్షంలో వుంచడమయింది·

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి అ,ఆ,ఇ,ఈ,ఉ (ప్రశ్నలు)లకు సమాధానంతోబాటు కొన్ని అనెక్చర్స్ రూపంలో పూర్తి వివరాలు ఇవ్వడం జరిగింది· దానికి సంబంధించి గౌరవసభ్యులు ఏమయినా యింకా వివరాలు కోరితే చెబుతాను·

(అ) డ్రెయినేజీ సెస్సు, డ్రెయినేజీ నిర్వహణ రుసుమును ఆరు జిల్లాలలో అంటే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో విధించడమయింది· వసూళ్ల వివరాలు 2వ అనుబంధంలో సూచించడమయింది·

(ఆ) 2వ అనుబంధంలో వివరాలు సూచించడమయింది·

(ఇ) కేటాయింపులను సాధారణంగా డెల్టావారీగా చేయడం జరుగుతుంది· అయితే, అవశ్యకతల దృష్ట్యా, పని అవసరాలను దృష్టిలో వుంచుకొని కేటాయింపులు చేయడ మవుతుంది· వివరాలను 3వ అనుబంధంలో సూచించడమయింది·

(ఈ) వివరాలను 4వ అనుబంధంలో సూచించడమయింది·

(ఉ) రెండు జిల్లాలలో కొన్ని పనులను రైతులు/రైతు సంఘాలు 96–97 సంవత్సరంలో చేపట్టాయి· వివరాలను 4వ అనుబంధంలో సూచించడమయింది··

ANNEXURE-I

DETAILS OF DRAINAGE CESS AND DRAINAGE MAINTENANCE FEES COLLECTED

Rs. in lakhs

Sl. No.	District	1993-94(F.1403)			1994-95(F.1404)			1995-96(F.1405)			1996-97(F.1406)			1997-98(F.1407)		
		DC	DMF	Total	DC	DMF	Total	DC	DMF	Total	DC	DMF	Total	DC	DMF	Total
1.	East Godavari	89.87	11.25	101.12	87.14	9.90	97.04	88.43	7.61	96.04	*	*	—	9.13	0.89	10.02
2.	West Godavari	284.60	20.57	305.17	273.53	18.50	354.03	188.90	14t.01	202.91	39.52	2.81	42.33	49.11	3.39	52.50
3.	Krishnaq	367.43	27.16	394.59	251.55	17.48	269.03	253.45	16.66	270.11	145.55	10.29	155.84	80.94	6.64	87.58
4.	Guntur	281.20	18.68	299.88	174.14	13.07	187.21	101.31	9.27	110.58	61.26	5.18	66.44	26.57	2.80	29.37
5.	Prakasham	15.51	1.53	17.06	14.17	1.48	15.65	13.90	1.60	15.50	15.30	1.47	16.85	5.63	0.56	6.19
6.	Nellore	9.97	1.22	11.19	7.91	0.78	8.69	1.37	1.01	2.38	1.74	0.11	1.85	3.13	0.35	3.48
	Total:	1048.58	90.43	1129.01	808.44	61.21	931.65	647.36	50.16	697.52	263.45	19.86	283.31	174.51	14.63	189.14

ANNEXURE-II

Rs.in lakhs

Sl. No.	District	Ayacut in lakh acres.	Allocations made for works only 1995-96	1996-97	1997-98	Remarks
1.	East Godavari	5.2	100.00	67.35	32.51	
2.	West Godavari	4.9	100.00	80.96	75.49	1997-98 allocations include works under regular Drainage & Janmabhoomi
3.	Krishna	7.38	190.00	95.42	119.82	
4.	Guntur	4.86	272.00	55.28	29.03	
5.	Prakasham			24.84	20.15	
6.	Nellore	2.50	100.00	35.08	21.14	
	Total:	24.85	762.00	358.93	298.14	

ANNEXURE - III

STATEMENT SHOWING THE DETAILS OF AYACUT, CESS DEMAND AND EXPENDITURE

Sl. No.		East Godavari	West Godavari	Krishna	Guntur	Prakasham	Nellore	Total
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
1.	Ayacut in lakh acres	5.200	5.42	6.86	3.37	1.50	2.50	24.85
2.	Proportion of Ayacut	20.90	21.80	27.60	13.60	6.00	10.10	100.00
3.	Drainage cess Demand Rs.in lakhs.	156.00	271.00	343.00	134.80	60.00	100.00	1064.80
4.	Proportion of Cess Demand	14.70	25.50	32.20	12.60	5.60	9.40	100.00
5.	Expenditure on works from 1977-78 to 1995-96 Rs. in lakhs.	549.00	1319.00	1126.00	761.00	545.00	78.00	4878.00
6.	Proportion of total expenditure on works.	11.20	37.30	23.10	15.60	11.20	1.60	100.00
7.	Range of expenditure-Minimum and maximum	2.50 to 288.30	11.50 to 54.40	9.60 to 36.40	4.880 to 38.90	1.30 to 49.40	0.40 to 9.40	--
8.	Expenditure on CERP works Rs. in crores.	63.84	81.53	76.93	49.30	12.01	26.92	3100.53
9.	Peoportion of expenditure on CERP works.	20.60	26.30	24.80	15.90	3.80	8.60	100.00

ANNEXURE - IV

Sl. No.	District	L.O.C. Released for maintenance works			
		1994-95	1995-96	1996-97	1997-98
1.	East Godavari	7.208	2.375	2.059	6.00
2.	West Godavari	22.189	4.896	2.178	6.00
3.	Krishna	22.940	6.559	2.763	7.00
4.	Guntur	16.451	2.241	1.000	6.00
5.	Prakasam	5.762	3.321	1.000	5.00
6.	Nellore	0.042	2.740	3.000	6.00
	Total:	74.550	22.132	12.000	36.00

ANNEXURE - V

Work done in 1996-97 Rs.in lakhs

Sl. No.	District	No.of works	Total value of works	Amount paid	Balance to be paid
1.	Krishna	141	31.00	2.00	79.00
2.	Nellore	4	6.07	5.00	1.07

L.O.C. Released

(Rs.in lakhs)

Sl. No.	Name of the Division	1996-97	1997-98	1996-97	1997-98
		Plan		Non-Plan	
1.	East Godavari	9.267	27.80	2.059	6.00
2.	West Godavari	9.585	76.50	2.178	6.00
3.	Krishna	9.995	199.24	2.763	7.00
4.	Guntur	4.702	125.34	1.000	6.00
5.	Prakasam	2.451	90.74	1.000	5.00
6.	Nellore	11.000	14.40	3.000	6.00
	Total:	47.000	533.92	12.000	36.00

శ్రీమతి వై·సీతాదేవి:– స్పీకర్ సార్, మీకు యిచ్చినటువంటి అనెక్చర్‌లో 1997–98 (ఎఫ్·1407)లో డ్రైనేజ్ సెస్ క్రింద రూ·174·51 లక్షలు వసూలు చేసినట్లు చూపబడింది· అయితే వాటర్ యూసర్స్ అసోసియేషన్ వచ్చిన తరువాత యిది సీజ్ అవుతున్నట్లు చెప్పడం జరిగింది· అదేవిధంగా రూ·70లక్షలను నిర్వహణ క్రింద వసూలు చేస్తున్నట్లు చూపించ బడింది· 93–94లో మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి నామినేషన్ల మీద వర్క్స్ ఇవ్వడం జరిగింది· బిల్లులు పేమెంట్ చేయలేదు· ఎప్పుడు పే చేస్తారు? 1989–90కు సంబంధించి ఎఫ్·డి·ఆర్, సి·డి·ఆర్·పనులకు బిల్లులు పే చేయలేదు· ఇంకా పెండింగ్‌లో వున్నాయి· డ్రైనేజ్ పనులకు సంబంధించి, ఆ పనిని టాప్ ప్రయారిటీ మీద వాటర్ యూసర్స్ అసోసియేషన్స్ క్రింద ప్రాజెక్ట్ కమిటీలో తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు· దానికి అధికంగా నిధులు కేటాయించడం జరుగుతుందని కూడా చెప్పడం జరిగింది· డ్రెయిన్స్ ఎక్కువగా వున్నచోట్ల వాటిని ప్రాజెక్ట్ కమిటీలో యిన్‌క్లూడ్ చేయాలని కోరిన విషయం మీదృష్టికి వచ్చిందా? దానికి ఎంత డబ్బులు కేటాయిస్తారు? ఏవిధంగా చేస్తారు? ఎక్కువ నిధులు కేటాయించడానికి ప్రతిపాదనలు ఏమయినా వున్నాయా? కొల్లేరు సరస్సు కలిసే చోట ఛానలైజేషన్ లేకపోతే ఏడు లక్షల ఎకరాలు ముంపుకు గురయ్యే ప్రమాదం వుంది· ఉప్పుటేరు సరస్సును అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టు కమిటీ క్రింద చర్యలు చేపడుతున్నారా? దానికి సంబంధించి మాదగ్గర సమాచారం ఏమీ లేదు· దీని విషయంలో హౌస్ కమిటీ కూడా రికమండ్ చేయడం జరిగింది· గోదావరి కృష్ణా డెల్టాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమయినా ప్రతిపాదనలు వున్నాయా? దయచేసి మంత్రిగారు వివరించాలి·

శ్రీ టి·నాగేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యురాలు సీతాదేవిగారు మాట్లాడుతూ, 97–98 సంవత్సరానికి డ్రెయినేజ్ సెస్‌ను వసూలు చేయడం జరిగిందని అన్నారు· అది ఈ సంవత్సరానికి సంబంధించింది కాదు, ఎరియర్స్‌ను వసూలు చేశాం· పాత బిల్లుల పేమెంట్‌కు సంబంధించి, విడిలెన్స్ ఎంక్వైరీ కంప్లెయింట్స్ వున్నాయి, అందువల్ల లేట్ అయింది· అది క్లియర్ అయితే పేమెంట్ చేయడం జరుగుతుంది· మేజర్ డ్రెయిన్స్‌ను, ఉప్పుటేరు డ్రెయిన్‌ను క్లియర్ చేయడానికి ప్రభుత్వమే కార్యక్రమం చేపడుతుంది, అవసరాన్నిబట్టి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

గంజాయి దొంగరవాణా

248–

*4930–సర్వశ్రీ డి·నాగేందర్, డి·ఎల్·రవీంద్రారెడ్డి, ఎం·శశిధర్ రెడ్డి (సనత్ నగర్), ఇ· ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), కె·రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), జె·సి·దివాకర రెడ్డి:– మధ్య నిషేధ మరియు అబ్కారి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) ప్రకాశం, కర్నూలు జిల్లా సరిహద్దులలో గల నల్లమల అడవులలో దాదాపు 300 నుండి 400 ఎకరాల భూమిలో గంజాయి పెంచుతున్న విషయం, దానిని ఇతర దేశాలకు దొంగ రవాణా చేస్తున్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసుకొనదలచిన చర్య ఏమి?

మధ్యనిషేధం, ఆబ్కారీ శాఖమంత్రి (శ్రీ ఎన్·రఘురాం):-(ఆ) ప్రకాశం, కర్నూలు జిల్లాల సరిహద్దులలోగల నల్లమల అడవులలో అక్కడక్కడ గంజాయిని పెంచుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది· అనుమానిత ప్రాంతాలలో దాడులను నిర్వహించడం జరుగుతున్నది· కర్నూలు జిల్లా ఆత్మకూరు మధ్యనిషేధ, ఆబ్కారీ స్క్వేషను పరిధిలో 64,080 గంజాయి మొక్కలను కనుగొనడం జరిగింది· ఇతర దేశాలకు గంజాయిని దొంగరవాణా చేసిన సందర్భాలేమి లేవు·

(ఆ) ప్రకాశం, కర్నూలు జిల్లాల టాస్కుఫోర్సు, సంచార దళాలు, రెగ్యులరు స్క్వేషను సిబ్బంది నల్లమల అడవులలో దాడులను నిర్వహిస్తూ, ఈ జిల్లాలోని అనుమానిత ప్రదేశాలలో గంజాయి సాగుపై నిరంతర తనిఖీ, నిఘా ఉంచుతున్నాయి·

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము, ఆగర్‌మియాగూడెంనుండి కొంగరకలాన్ గ్రామం వరకు ఇ·ఏ·ఎస్· స్కీములో రోడ్డుచేపట్టి అసంపూర్తిగా వదిలివేసినందుకు నిరసనగా· (మండలలింక్‌రోడ్)

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మంచాల మండలము చాందాన్‌గూడెం గ్రామంనుండి ఆరుట్ల గ్రామంవరకు ఇ.ఏ.ఎస్ స్కీములో రోడ్డువేయటి పూర్తిచేయనందుకు సిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్టన్ నియోజకర్గములోని మంచాలమండలము, ఆరుట్ల గ్రామపంచాయితీ (మధీర) పబ్లిచెర్వు తండా నుండి నల్లగొండజిల్లా లింక్‌రోడ్ ఇ.ఏ.యస్. స్కీములో మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలము తుక్కుగూడా నుండి రావిర్యాల మీదుగా మంగల్‌పల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు పాడ్డపోయి రవాణాసౌకర్యం ఇబ్బందికల్గిస్తున్నా బి.బి. చేయనందుకు సిసనగా. (లింక్‌రోడ్)

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలకేంద్రంనుండి మహబూబ్‌నగర్‌జిల్లా స్టేషన్ తిమ్మాపూర్ వరకు గల రోడ్డు బి.బి. చేసి (రెండు జాల్లాల లింక్‌రోడ్డును) పూర్తిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్‌నుండి నాగన్‌పల్లి, పోల్కంపల్లి, నెర్కెపల్లి వరకు కంకర రోడ్డు బి.బి. చేయనందుకు నిరసనగా.

Sri K.Venkata Narasaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా ఎర్రుపాలేం మండలము గోనవాడు నుండి భీమవరంకు కల్వలేరుపైన కాజ్‌వే నిర్మించుతామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా తల్లాడమండలము బస్వాపురంనుండి తాళ్ళూరి వెంకటాపురం గ్రామాల మధ్యఉన్న వాగుపైన కాజ్‌వే నిర్మించుతామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా బోనకల్ మండలము బోనకల్‌నుండి రాయన్నపేటకు రోడ్డు నిర్మాణం పూర్తిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా తల్లాడ మండలము బిక్కిపాడు పంచాయితినుండి కొత్తవెంకటగిరికి వాగుమీద కాజ్‌వే నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా మధిరపట్టణానికి మొత్తం ప్రజలందరికి మంచినీళ్ళు అందించేందుకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి, స్టేజి పి.డబ్ల్యు.డి రోడ్డు నుంచి గూడూరుకు తారు రోడ్డు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామం నుండి కేశవాపురంకి వెళ్ళే నడిపెల్లి కాజువే నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం నుండి గోపాలపేటకు తారు రోడ్డు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా మధిర మండలం మధిరనుండి నిడానపురం మీదుగా పి.డబ్ల్యు.డి. రోడ్డు విజయవాడకు రోడ్డు నిర్మాణ మెటల్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం బనిగళ్ళపాడు నుండి మెల్లవరంకు పి.ఆర్. డిపార్ట్మెంటు ద్వారా బి.టి. రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం రాజుపాలెం నుండి గాట్ల గొరవం రోడ్డుకి మెటలింగ్ చేస్తామని చెప్పి చేయనందుకు నిరసనగా.

Sri N.Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 72 గ్రామాలలో ఫ్లోరైడ్ అధిక ఫ్లోరైడ్ వుండి ప్రజలు ఫ్లోరసిస్ వ్యాధితో బాధపడుతున్నా నేటికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్యాకేజ్ మంజూరు చేయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

నల్లగొండ [illegible] నియోజకవర్గంలో తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడి త్రాగునీటికి ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. అవసరమైన ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీములు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో దొరెపల్లి కాజువే నిర్మించి అప్రోచ్ పనులు చేయక నిర్మించిన కాజువే ఉపయోగంలోకి రాకపోయినదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో స్పెషల్ ఆర్.ఆర్.యం. క్రింద నల్గొండ-నర్సింగ్‌బట్ల రోడ్డును బి.బి. రోడ్డుగా చేపట్టి నేటికి చేయక ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించుటలో విఫలమయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ ప్రధాన రోడ్డు అయిన డి.వి.కె. రోడ్డు నుండి - దొరెపల్లి ద్వారా కురంపల్లికు, నల్లగొండ - నర్సింగ్‌బట్ల-కురంపల్లి రోడ్డు - నర్సింగ్‌బట్ల వాగుపై కాజువే నిర్మాణం కాంచనపల్లి - అప్పాజిపేట-బి.ఇల్లంల రోడ్డును చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

Sri D.China Mallaiah:- Sir, I beg to move:

గ్రామీణాభివృద్ధిలో భాగంగా ఫ్లోరైడ్‌ను నిరోధించుటకు రక్షిత మంచినీటి పథకాలు ఇందుర్తి నియోజకవర్గంలో 13 కోట్ల రూపాయల మంజూరి చేయించడంలో విఫలం చెందినందుకు, రోడ్ల అభివృద్ధిలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గంలో మంచినీటి కరువు, సాగునీటి కరువు, కరెంటు కొరత తీర్చబడుటలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

బెజ్జంకి మండలం గన్నేరువరం వద్ద లోయర్‌మానేరు డ్యాం నుండి ప్రారంభించిన సి.పి.డబ్ల్యు. మంచినీటి పథకం మూడు సం॥లు గడిచిపోయిన యిప్పటికి పూర్తి కాక ప్రజలకు నీరందించలేక మంచినీటి కరువు నివారించబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గంలో కోహెడ మండలం, వీగురుమామిడి మండలం, హుస్నాబాద్ మండలాల్లో అనేక గ్రామాలలో ఫ్లోరైడ్ వున్నందున చాలాచోట 45 గ్రామాలకు సి.పి.డబ్ల్యు. స్కీములు చాలాచోట 13 కోట్ల రూపాయలతో 5 స్కీములు కేంద్రంలో 3 సం॥లుగా యున్న వాటిని మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri S.Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు రక్షిత మంచినీరు అందివ్వాలన్న ప్రతిపాదన వున్ననూ చేపట్టినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో చెరువుమాయిగూడెం నుండి కాకరవాయి గ్రామంలో నిర్మించిన రోడ్లు అసంపూర్తిగా వున్నాయి. పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా కుసుమంచి, ముడిగొండలలో ఎమ్.డి.వో. కార్యాలయాలు నిర్మించాలనే ప్రతిపాదన వున్నను నిర్మాణం చేపట్టినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గంలో పాలేరు షుగర్ ఫ్యాక్టరీ - సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాల మధ్య రోడ్డు మంజూరు అయి పనులు ప్రారంభించవలసి యున్నను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గంలో మందాజుపల్లి నుండి జక్కపల్లి గ్రామాల మధ్య మంజూరు అయిన రోడ్డు నిర్మాణం మొదలు కావలసి యున్నను లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో బొదలబండ నుండి మండజ్రుపల్లి గ్రామాల మధ్య మంజూరు అయిన రోడ్డు టెండర్లు పూర్తి అయినను పని ప్రారంభించవల్సి వున్నను యింకా ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా సోలాపురం, నల్గొండ జిల్లా కూడలి గ్రామాల మధ్య రెండు జాల్లాలను కలుపుతూ బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాధన వున్నను నిర్మాణంకు చర్యలు చేపట్టినందుకు నిరసనగా.

Smt. P.Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

గ్రామీణ కొరకు అభ్యర్థన.

గుంటూరు జిల్లా, పెద్దమక్కెన నుండి గొర్నెపూడి పంచాయతీరాజ్ రోడ్డు 3 కి.మీ. బి.బి. చేయుని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

గుంటూరు జిల్లా, నుదురుపాడు స్టేషన్, నుండి పునుగుపాడుకు పంచాయత్ రాజ్ రోడ్డును పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి నుండి ఎదురుపాడు స్టేషన్ 6 గ్రామాలకు సంబంధించిన రోడ్డు. ఈ పంచాయతీ రాజ్ రోడ్డును పూర్తి చేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

సత్తెనపల్లి నియోజకవర్గంలోని 36 గ్రామాలను సర్వే చేయించి ఫ్లోరైడ్ గ్రామాలను గుర్తించడం జరిగింది. త్రాగునీటి సరఫరా కొసం రూ.11లు 10 కోట్లు అంచనాతో ఎస్టిమేషన్ వేసి ఆర్.డిబ్ల్యు.ఎస్., పి.ఆర్.కు పంపించటం జరిగింది. ఇంతవరకు పై విషయంపై చర్య తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలోని నీటి ఎద్దడి వున్న అనేక గ్రామాల్లో బోరు వేయనందుకు నిరసనగా

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, పినూరు మండలంలోని నర్సింగ్‌పేట నుండి ప్రవహించే అల్లివాగుకు అడ్డుగా చెరువు నిర్మాణం చేసి 11 గ్రామాలకు సంబంధించి సుమారు 2000 ఎకరాల ఆయకట్టుకు నీరందించమని 12-12-97న ప్రభుత్వానికి వన్నవించినా వెంటనే మంజూరు చేయనందుకు నిరసనగా.

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

గుంటూరి జిల్లా సత్తెనపల్లి ప్రాంతంలో జరిగిన సర్చార్జి నిధుల కుంభకోణంలో సంబంధమున్న పంచాయతీలకు నేడు ల్యాండ్ సెస్సు సర్చార్జి నిధులు జమచేయకపోవడంతో పంచాయితీల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. కాబట్టి పంచాయతీలకు సదరు నిధులు జమ చేయనందుకు నిరసనగా.

Sri N.Rama Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1970,13,07,000/- for Rural Development by Rs. 100/-

మంగళగిరి నియోజకవర్గంలో తుళ్ళూరు మండలంలో వున్న, మల్కాపురం, వెనవోలు గ్రామాలకు తారు రోడ్డు వేయుటకు గ్రాంటు యివ్వనందుకు నిరసనగా.

Sri P.Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

గ్రామాలలో బి.టి. రోడ్లు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

గ్రామాలలోని సివిక్ ఎమినిటీస్ ముఖ్యంగా స్త్రీలకు లెనందుకు నిరసనగా.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

వర్ల మండల కేంద్రం నుండి 15 కి.మీ.ల రోడ్డు మంజూరు అయ్యింది. (వర్ల మండలం – పూచిగువ్వ వరకు) యింతవరకు పని మొదలు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం, లక్ష్మీపురం ఎల్.ఎల్.రోడ్డు 20 కి.మీ. బస్సు తిరుగుతుంది. దానిపై తారు రోడ్డు వేయమని కోరినా, వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని 650 గ్రామాలలో 100 బోర్లు కావాలని కోరగా, కేవలం 20 బోర్లు మాత్రమే కేటాయించారు. మిగతా గ్రామాలకు మంచి నీటి ఎద్దడి వున్నది. వీరికి మంచినీటి సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

Sri D.China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.83,31,75,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions by Rs. 100/-

పంచాయతీరాజ్ ప్రధానంగా హుస్నాబాద్ మండలం ఎం.పి.డి.వో. మండాధ్యక్షులు గారలు శాసనసభ స్పీకర్ మరియు ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా శాసనసభ సమావేశాలు జరుగుచుండగా 23-3-98 తేదీన ఆ మండల జనరల్ బాడి పెట్టడానికి నిరసనగా.

Sri P.Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు ఫక్కా గృహాలు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

హరిజన, గిరిజన, వెనకబడిన వర్గాల వారికి తగిన గృహవసతి కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

గృహాల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

నిర్దేశిత ప్రమాణాలు పాటించకుండా నాసి రకాల్నైనా గృహాలను నిర్మిస్తున్నందుకు నిరసనగా.

Sri D.Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం, తూర్పుపాలెం గ్రామంలో ఇండ్ల స్థలాలు కేటాయించుటకు యాక్విజిషన్ చేయమని అనేక పర్యాయములు కోరిననూ, యింత వరకు ఏవర్య చేపట్టినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం, జగన్నాధపురం గ్రామ పంచాయతీ హరిజనులకు ఇండ్ల స్థలములకు పట్టాలు యిచ్చిన స్థలం మంజూరు చేయమని కోరిననూ యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా ఆచంట మండలం, కొడమంచిలి గ్రామ పంచాయతీ పేద హరిజనపేట ప్రజలకు ఇండ్ల స్థలాల నిమిత్తం ల్యాండ్ ఎక్వరి చేయడానికి చర్యలు చేపట్టమని వివిధ పర్యాయములు కోరిననూ ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం అరటులంకపల్లి గ్రామములో హరిజనులకు ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To red
Sri M.Abdul Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

కర్నూలు జిల్లాలోని దిన్నెదేవరపాడు, పెద్దటేకూరు గ్రామస్థులకు ఇండ్ల స్థలాలు కేటాయించి చాలా కాలమయింది. ప్రజల వద్దకు పాలన సందర్భంగా గృహాలను మంజూరు చేయమని ముఖ్యమంత్రి గారిని కోరినా, యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri J.Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

నల్గొండ జిల్లా, మీర్యాలగూడ నియోజకవర్గంలో జనాభా ప్రాతిపదికనా ఫక్కా గృహాలు మంజూరు చేస్తామని చేయనందుకు నిరసనగా.

Sri N.Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

నల్గొండ పట్టణం పేద, బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి గారు నల్గొండ సందర్శన సమయంలో పదివేలు వందల ఇండ్లు నిర్మిస్తామని చెప్పి 2 సం॥లు అయిన నేటికి ఇండ్లు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri J.Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

నల్లగొండజిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అనేక గ్రామాలలో ఇండ్లు కాలిపోయిన, కూలిపోయిన పేదవారికి ఇ.ఎ.వై క్రింద ఇండ్లు యిస్తామని యివ్వకుండా వున్నందుకు నిరసనగా.

Sri S.Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గం జనాభా లెక్కల ప్రకారం ఇండ్లను కేటాయించనందుకు, నిరసనగా, 97-98 కోటా యింత వరకు మంజూరీ చేయనందుకు నిరసనగా.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.304, 48,36,000/- for Housing by Rs. 100/-

కర్నూలు జిల్లాలోని దిన్నెదేవరపాడు, పెద్దబేకూరు గ్రామాలకు 100 ఇండ్లు (ప్రజల వద్దకు పాలన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారితో) కూటాయించమని కోరగా, కేటాయించనందుకు నిరసనగా.

Chairman:- Cut Motions moved.

12.10 మ. | శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- నిన్న కూడా 304 క్రింద అంశం చర్చకు రాలేదు. నిన్న కూడా వోస్పోన్ అయ్యింది.

ఛైర్మన్:- 304 matters are postponed. నాన్ అఫీషియల్ బిజినెస్ ఈ రోజు ఫిక్స్ చేసుకొన్నాము. At 12.00 noon we have to start non-official business.

(అంతరాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు నిన్న కూడా...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- దేనికైనా సమయం, సందర్భం ఉంది. ఈ ప్రభుత్వం చేసినట్లు ఇంకే ప్రభుత్వం చేయదు. మీరు చూస్తారు కదా. మేము ఛార్జ్‌లో చెప్పినవన్నీ అమలు చేస్తాము. రైతులను ఏ విధంగా ఆదుకొంటామో త్వరలో ముఖ్యమంత్రి చెపుతారు. వేరంతా ఆనందిస్తారని తెలియజేస్తున్నాను.

ఎ ఎన్. రాఘవరెడ్డి:- మీరు ఒక ఆదివారం రండి. నల్గొండని కరువు జిల్లాగా ప్రకటించారు. ఏ రైతులకు ఏమేమి అందాయో మీకే అర్థమౌతుంది. కాగితాలపై అన్ని ఉన్నాయి. వాస్తవంగా రైతులకి అందలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు:- ప్రభుత్వం అనేక రిలీఫ్ ప్యాకేజీలను ప్రకటించింది. వాటిని యింప్లిమెంట్ చేయడానికి ముఖ్యమంత్రిగారు మానిటర్ చేస్తున్నారు. ఆర్.బి.ఐ. ప్యాకేజీని యింప్లిమెంట్ చేయడానికి 'నాబార్డ్' వారితో మాట్లాడడం జరిగింది. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ వారిని రమ్మని చెప్పాము. మేము చెప్పినవన్నీ తూ.చ. తప్పకుండా అమలు చేయడం జరుగుతుంది.

ఛైర్మన్:- రామయ్య గారు మీరు ఇచ్చిన రిజొల్యూషన్‌ని విత్‌డ్రా చేసుకొన్నట్లా.

శ్రీ పి.రామయ్య:- డెత్ రిలీఫ్ యాక్ట్ తేవాలని అనుకున్నాము.

శ్రీ కె.విద్యాధరరావు:- రిజొల్యూషన్ విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ పి.రామయ్య:- చేసుకొంటున్నాము.

అనధికార తీర్మానములు: (1) ప్రైవేటు ఋణ సమస్యలను ఎదుర్కుంటున్న రైతులకు తక్షణ సహాయ చర్యల గురించి.

Sri Jakka Venkaiah:- Sir, with your permission, I beg to move:

"That leave be granted to withdraw the following non-official resolution:"

"This House recommends to the Government to take urgent steps to extent relief to farmers facing severe private debt problems."

Chairman:- Motion moved. The question is :

"That leave be granted to withdraw the following non-official resolution:"

This house recommends to the Government to take urgent steps to extend relief to farmers facing severe private debt problems."

(Pause)

The motion was adopted and the non-official resolution was withdrawn with the leave of the House.

2· బాల కార్మిక వ్యవస్థని రూపుమాపుటకై సంబంధిత చట్టానికి తగు సవరణలు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు సిఫారసు చేయుట గురించి·

Sri K.Subba Raju:- Sir, I beg to move:

"That this House recommends to the Government to pursue with the Central Government to make suitable amendments to the relevant Act to effectively eliminate Child Labour."

Chairman:- Resolution moved.

3· తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసికొనవలసిన చర్యల గురించి · (చర్చ కొనసాగింపు)

శ్రీ ఎన్·నరసింహారెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్ర జనాభా 7 కోట్లకు పైగా ఉంది· నూటికి 80 శాతం తెలుగు భాషను మాట్లాడేవారు ఉన్నారు· ఆ భాషే తప్ప మరో భాష రాని వారు కూడా ఉన్నారు· భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది· నూటికి 880 శాతం మంది తెలుగు వారు ఉన్నా అధికార భాష తెలుగు అని చట్టం తెచ్చినప్పటికీ దానిని క్రమశిక్షణగా అమలు చేయడానికి కృషి చేయని పరిస్థితులు ఉన్నాయి· అన్ని సందర్భాలలో, అన్ని ప్రాంతాలలో తెలుగు భాష వివక్షతకు గురౌతోంది· నూటికి 80 శాతం ప్రజల వాడుకలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం నడపడం ద్వారా, చక్కగా పదువుకోడానికి, ప్రభుత్వ పరిపాలన తీరు అర్థము చేసుకోడానికి అవకాశం ఉంటుంది· ఇప్పటికే అన్ని స్థాయిల్లో అంగ్ల భాషనే, అధికార భాషాస్థాయి స్వరూపము తీసుకురావడం జరిగింది· ఇంగ్లీష్‌లోనే ప్రభుత్వ చట్టాలు, ప్రభుత్వ విధానాలు, భాషకి సంబంధించిన విషయాలు తేబడుతున్నాయి· ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా తెలుగుని అధికార భాషగా తీసుకు వస్తామని చెప్పి కమిటీలు వేసి జిల్లా స్థాయిలో అధికారులను సమావేశపరచినా ఈనాటి వరకు తెలుగు అధికార భాషగా అమలు కాలేదు· సచివాలయంలో ఏ డి·ఓ· చేసినా అది

తెలుగులో రాదు. ఇంగ్లీష్‌లో వస్తుంది. గెజిట్‌లు అన్ని ఇంగ్లీష్‌లో వస్తున్నాయి. శాసన సభలో ప్రవేశ పెట్టిన బిల్లులు కూడా ప్రథమంగా ఇంగ్లీష్‌లో ఉంటే తరువాత తెలుగు వస్తుంది. స్టార్డ్, అన్ స్టార్డ్ క్వశ్చన్స్ వేసిన సందర్భంలో ఇంగ్లీష్‌లో పుస్తకాలు ఇస్తున్నారు. ఇంగ్లీష్ రాని వారు శాసనసభలో ఉండరా? లేక ఇంగ్లీష్ వచ్చిన వారిని వెంట తెచ్చుకోవాలా? శాసనసభలో అనేక చట్టాలు చేసి తెలుగు వాడకంలోకి తీసుకురావాలని అనుకొన్నాము. చట్ట సభలో తెలుగు అమలు గురించి మనం వివరంగా ఆలోచించాలి. తెలుగు అమలు చేయాలని అందరూ చెపుతున్నారు. కానీ దాని గురించి చర్యలు తీసుకోవడం లో విధానం లోపభూయిష్టంగా ఉంది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని తెలిసింది. తెలుగు అభివృద్ధి చేయడానికి ప్రాచ్య కళాశాలలు పెట్టారు. దీంట్లో పిల్లల సంఖ్య లేక మూత పడుతున్నాయి. తెలుగు నేర్చుకోవమ్మ, తెలుగు భాష వాడకపోవడం వల్ల తెలుగు కళాశాలలు మూత పడుతున్నాయి. పాఠశాలలు ఎక్కువగా ఇంగ్లీష్ మీడియంతో ప్రారంభిస్తున్నారు. తెలుగు మీడియం పాఠశాలలు తక్కువగా ఉన్నాయి. తెలుగు మీడియంతో పాఠశాలలు ప్రయివేటు రంగంలో రావడం లేదు. తెలుగు భాషలో చదువుకొన్న వారికి రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు సరిగా లేకపోవడం వల్ల ఇంగ్లీష్ భాషని తీసుకు వస్తున్నారు. ప్రపంచంలో అనేక దేశాల వారు హోం మాతృ భాషను అభివృద్ధి
12.20| చేసుకొంటున్నారు. అవి అభివృద్ధి అయినాయి. రష్యాను తీసుకోండి వాళ్ల ఎంత
మ. | అభివృద్ధిని సాధించినప్పటికీ వాళ్ల మాతృ భాషలోనే శాస్త్ర సాంకేతిక రంగాలలో
కూడా ప్రత్యేక స్థాయిలో అభివృద్ధిని సాధిస్తున్నారు. అలాగే జపాన్ కూడా తమ మాతృభాషలోనే శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించింది. చైనా 120 కోట్ల జనాభా కలిగి వున్నప్పటికీ, తమ మాతృభాషనే వాడాలన్న నిబంధనలనుపెట్టి, తమ మాతృభాషను అభివృద్ధి చేసింది. ప్రపంచంలోని అనేక దేశాలు తమ తమ మాతృభాషను గౌరవించి, మాతృభాషా విస్తృతికి పాటుపడుతున్నాయి. అందులో అభివృద్ధిని సాధించాయి. ఇక మన దేశంలో కూడా ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే తమిళనాడు వాళ్లు తమ భాషకు అత్యంత ప్రాధాన్యం యివ్వడం జరుగుతోంది. వాళ్లు తమ భాషను చాలా ప్రేమిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వంలో కూడా వారి మాతృ భాషను పూర్తిస్థాయిలో వాడుకలోకి తీసుకు వస్తున్నారు. తీసుకు వచ్చారు కూడా. ఇక కర్నాటకను చూసినట్లయితే వారు కూడా కన్నడ భాషను పూర్తి స్థాయిలో వాడటమూ, చట్టాలు తీసుకు రావడం జరుగుతోంది. వారు ప్రతి స్థాయిలోనూ తమ మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యతను యిస్తున్నారు. మన ప్రభుత్వం మాత్రమే తెలుగు భాష విషయంలో వివక్ష చూపుతోంది. ఇన్ని స్థాయిలలోనూ తెలుగును ఉపయోగించే పరిస్థితి లేదు. పై స్థాయి అధికారులెవరూ కూడా తెలుగును ఉపయోగించరు. స్పీకరు స్థాయిలో తమరు ఎప్పుడూ ఇంగ్లీషునే మాట్లాడుతారు. తెలుగు భాషకు ప్రాధాన్యాన్ని యిచ్చి, దానిని వెలుగులోకి తెచ్చేవిధంగా, తెలుగు భాషను ఇనుమడింపజేసే విధంగా చేయడంలేదు. ఇతర భాషలన్నవి బయట ప్రాంతాలకూ వెళ్లినప్పుడో, మరో

దేశానికి వెళ్లినప్పుడో ఉపయోగించుకోవాలి· తెలుగు అందరూ, అన్ని స్థాయిలలో వున్న వారు మాట్లాడినప్పుడే దానిని గౌరవించినవారం అవుతాము· శాసన సభ ప్రొసీడింగ్స్ రాష్ట్ర స్థాయిలో ప్రజలందరికీ తెలయపరచబడాలంటే, స్పీకరు స్థాయిలో తెలుగు మాట్లాడితే బాగుంటుంది· ప్రజలు అర్థం చేసుకుంటారు· తెలుగు విశిష్టతను చాటాలంటే అంతా తెలుగునే వాడవలసి వుంది· తెలుగును అధికార భాషగా పూర్తి స్థాయిలో వాడాలి అంటే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో వున్న అధికార భాషా కమిటీలను పునరుద్ధరించాలి· సచివాలయంలో అన్ని ఫైల్స్, జి·ఓలు, గెజిట్స్ అన్ని తెలుగులో వుండేలా చేయాలి· అప్పుడే మనం తెలుగు భాషను తెలుగులోకి తీసుకు వచ్చి, దాని ప్రాశస్త్యాన్ని పెంచే ఏర్పాట్లు చేసినట్లవుతుంది· ఈ వాసుకు సంబంధించి ప్రొసీడర్స్‌ను తెలుగులోకి తర్జుమా చేయడానికి తగు పుస్తకాలు లేవు· అనేక శాస్త్ర, సాంకేతిక రంగాలలో గల పుస్తకాలను తెలుగులోనికి తీసుకు రాగలిగితే తెలుగును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం వుంటుంది·, తెలుగు అభివృద్ధిస్థాయినీ పేరుకుంటుంది· మన రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం, మన భాష ఆంధ్ర భాష, మనం ఆంధ్రులం కానీ మనం తెలుగును మాట్లాడటం, అభివృద్ధిచేయడం లేదు· తెలుగు భాషను పెద్ద ఎత్తున చాటి చెప్పవలసిన బాధ్యత మనకు వుంది· అధికారంలో వున్న పార్టీ పేరు తెలుగు దేశం అని పెట్టుకున్నారు· దాని మీద అభిమానం వాళ్లకు వుండాలి· ఈ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానీ ఫౌండర్ తెలుగు భాషను అధికార భాషగా అమలు చేస్తామని అన్నారు· ఎన్·టీ·రామారావు గారు తెలుగు భాషా ఔన్నత్యాన్ని చాటి చెప్పారు· వారు సంస్కృతాన్ని వాడినప్పటికీ, తెలుగు భాషకు ప్రాధాన్యం కల్పించారు· ఈనాడు మళ్లీ అది కుంటుపడింది· కనుక మన మాత్య భాషాభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, చట్టాన్ని చేయాలనీ, దానిని అమలు పరచే విధంగా చూడాలని కోరుతూ, దీనిని, ఈ తీర్మానాన్ని సభముందు ప్రవేశపెట్టేందుకు నాకు అవకాశం యిచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్·రాఘవ రెడ్డి:– అధ్యక్షా, 43 సంవత్సరాలుగా భాషా ప్రయుక్త రాష్ట్రాలను చేయడం జరిగింది· మనది ఆంధ్ర ప్రదేశ్· మన మాతృభాష ఆంధరం· మనం ఆంధ్రులం, మనను పరిపాలించే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ· అయినా తెలుగులేదు· ఆంధ్రలో తెలుగులేదు· ఎక్కడ వుంది?

మనను వుంటే మార్గం వున్నట్లుగా ఆంధ్ర భాషను నేర్చుకోవాలి· ఉపయోగించాలంటే అందరూ ఉపయోగించవచ్చు· ఇంగ్లీషు, హిందీ ఇతర భాషలు నేర్చుకోవచ్చు, అయితే అవి అవతలి రాష్ట్రాలకు వెళ్లినప్పుడు కాని, ఇతర దేశాలకు పోదలచుకున్నప్పుడు కానీ అవసరం అవుతాయి· మన రాష్ట్రంలో వున్నవారిలో ఏ 10 శాతం జనులో ఇతర రాష్ట్రాలకు, దేశాలకు పోయి వుండవలసిన పరిస్థితులు వున్నాయి· అలా అవతలికి వెళ్లే వారు 10 శాతం కూడా వుండరు· అసలు మన రాష్ట్రంలో అంతా చేసి చదువు వచ్చిన వారు 50 శాతం కూడా

వుండరు. వున్న వారిలో 50 శాతం మందికి చదువేరాదు. ఆ ఆలు కూడా రావు. మిగిలిన వాళ్ళలో నూటికి, 20, 30 మంది ప్రాథమిక విద్యతోనే సరిపుచ్చుకుంటున్నారు. మరి ఈ విధంగా 80 శాతం జనులు తెలుగు తప్ప మరోటి తెలియకుండా జీవిస్తున్న తరుణంలో, మన పరిపాలనా భాష తెలుగు అయినప్పటికీ దానిని వాడకపోవడంలోని ఔచిత్యం ఏమిటో మాకు అర్థం కావడంలేదు. మరి మంత్రిగారు ఈ విషయంలో ఏమి చెప్పదలచుకున్నారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మన మంత్రిగారు ఆయన లాగానే అందరూ ఇంగ్లాండు, లండనులో చదువుకున్నారనే అపోహలో వుండ వచ్చు. ఎందుకంటే వారి నాయన ఆయనను ఇంగ్లాండులో చదివించారు. కనుక వారు అలా అనుకుని ఉపయోగంలేదు. 50 శాతం చదువురాని వాళ్ళు వున్న మన రాష్ట్రంలో మనం వాళ్ళ కొరకు చట్టాలు చేయాలి. అవి తెలుగులో చేసినట్లయితేనే వారికి ఏ చేస్తే అర్థమయ్యే అవకాశం వుంటుంది. ఇంగ్లీషులో చట్టాలు చేసి, గెజిట్‌లో ప్రకటన వేస్తే జనులకు ఏమి తెలుస్తాయి. ఒకప్పుడు బ్రిటిష్‌వారు బలవంతంగా తాము ప్రజలపై రుద్దదలచిన పనుల కొరకు చట్టాలను ఇంగ్లీషులో చేసేవారు. వాటిని అమలు చేసేవారు. ప్రస్తుతం మీరు కూడా అదేవిధంగా చేస్తున్నారు. చట్టాలు ఇంగ్లీషులో వేస్తారు ఎవరికీ తెలియవు. అసలు ఏ చట్టం తెలుగులో వుందండీ? చట్టాలు తెలియని విధంగా మరో భాషలో వుటే ఏమని మీరు శిక్షలు వేస్తున్నారు? క్రిమినలు, సివిలు ప్రొసీజర్స్ అన్ని ఇంగ్లీషులో వుంటాయి. శిక్ష ఫలానా సెక్షను ప్రకారం అంటారు. అవేవీ ప్రజలకు తెలియవు. వారందరికీ ఏమి తెలుసునని మీరు శిక్షలు వేస్తున్నారు? లా విషయంలో కూడా గమనించండి. కూను విషయంలో 5 వేల రూపాయలు వకీలుకు యివ్వడం జరుగుతుంది. కోర్టుకు వెళ్ళినప్పుడు వకీలు ఏదో ఇంగ్లీషులో చెపుతాడు, ఆయనడుగుతాడు, ఈయన చెపుతాడు, అక్కడ మనకు అర్థంకాని పరిస్థితి. అసలు ఆ వకీలు మన తరపున నిజం చెప్పాడా? ఇంకోతని తరపున వత్తాసు పలికాడన్నది తెలియని స్థితిమనది. మరి ఇలాంటి పరిస్థితులు వుండటం ఎంతవరకు న్యాయమో మీరు చెప్పండి? కావాలంటే మీరు యిక్కడ ఒక సభా కమిటీ వేయండి. దానితో అన్ని రాష్ట్రాలలోని పరిస్థితులను గమనించండి, మీరు ఎక్కడ తిరిగినా మన రాష్ట్రంలో వున్న పరిస్థితులు ఎక్కడా రావని ఖచ్చితంగా చెపుతాను. అలాగనక ఎక్కడైనా జరిగితే నేను తప్పకుండా ఏ శిక్ష వేస్తే దానిని భరిస్తాను. ఏ రాష్ట్రమైనా తన మాతృ భాషపై అభిమానం మాపుతుంది. ఒక్క మనం మాత్రమే అలే చేయడం లేదు. మనకు భాషాభిమానం లేదు. మనది బానిస బుద్ధి. మనకు అది అలవాటు అయిపోయింది. అదే బాగుంది. ఇంతెందుకు జి.ఓలు ఏవి కూడు తెలుగులోరావు. ప్రత్యేకాదేశాల ద్వారా జి.ఓలు తెలుగులో చేయమంటే, సెక్రటేరియట్ అధికారులకు తెలుగురాదు. ఎందుకు రాదండీ? అసలు మీరు ఏమిచేస్తున్నారు? ఐ.ఎ.ఎస్ అధికారులందరికీ ఆదేశాలు యిచ్చి, తెలుగు నేర్చుకోకపోతే వేలుకాదని చెపుతే సాధ్యం కాదంటారా? ఆదేశాలు యిచ్చి సంవత్సరాలు గడచినా తెలుగు నేర్చుకోని అధికారులను అధికారంలో వుండరాదని రూల్స్ పెట్టండి. విచిత్రం ఏమిటంటే మనకు స్వాతంత్ర్యం రాకముందు న్నెజాంలో అంతా ఉర్దూ నాయకత్వం వుండేది. అందరికీ ఉర్దూ వచ్చేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలో అధికారంలో వున్న వారికి ఉర్దూ తప్ప తెలుగు రాని పరిస్థితులుండేవి. అయితే ఆనాడు ప్రభుత్వం 6 నెలలలోపు తెలుగు నేర్చుకోకపోయినట్లయితే పదవినుండి తీసేస్తామని

ఆదేశాలు యిచ్చారు· దానితో అందరూ తెలుగు నేర్చుకోవడం జరిగింది· మరి ఆనాడు 25 శాతం మాత్రమే తెలుగు వచ్చినవారు వుండేవారు· ఒకప్పుడు అంధ్ర మహా సభ జరుగుతూ వుంది· అందులో వ్యక్తులంతా ఉదర్దూలో మాట్లాడుతున్నారట· అప్పుడు ఒక కవి ఇలా అన్నారు· బహుశా కాళోజీ కాబోలు· "అన్న భాషలు నేర్చి ఆంధ్రుండు రాదనుచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా?" అని అన్నారు· మనకసలు భాషాభిమానం లేదు· ప్రేమ లేదు· అందువల్లనే ఇటువంటి దుస్థితి వచ్చింది· నేను 20, 25 సంవత్సరాలుగా శాసన సభ్యునిగా వున్నాను· ప్రతి శాసనసభలోనూ తెలుగు భాషను ఉపయోగించమని పదేపదే చెపుతూనే వున్నాను· ప్రతి సందర్భంలో నేను ఈ తెలుగు భాషను గురించి చెపుతూనే వుంటాను· తప్పకుండా ఈసారి అయినా దీనిని అమలు చేస్తారని ఆశిస్తున్నాను· ఒకప్పుడు తెలుగు టైపురైటర్స్ లేవు అనేవారు· అవి వచ్చాయి, తరువాత షార్ట్ హ్యాండు లేదు అన్నారు· అది వచ్చింది· ఒక విషయం మనం గమనించాలి· నిజాము నిరంకుశ పాలనలో ఉర్దూ రావాలని, లేని పక్షంలో పదవులు వుండవనే, జనులందరిమ్మీనా ఆభాషను రుద్దడం జరిగింది· అంతేకాకుండా ఉర్దూను అన్ని విధాలా అభివృద్ధి చెందివాలనే విషయంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగు, లా, డాక్టరు, తదితర శాస్త్ర, సాంకేతిక పుస్తకాలను కూడా ఉర్దూలో వ్రాయించారు· ప్రజలు ఆ భాషలోనే చదివారు· ఒక విషయం నేను చెప్పేదేమంటే ఉర్దూ భాషాభిమానంతో ఒక నిరంకుశుడు ఈ విధంగా చేయగాలేంది, ఆంధ్రులం అయిన మనం చేయలేమా? అసలు మనకు భాషను అభివృద్ధి పరచాలనే ఆలోచన వుందా? ఏదో ఒకటి చెప్పి కూర్చోపెట్టడం జరుగుతోంది· ఆ మనం వుండేది 4, 5 ఏళ్ల తరువాత ఏమౌతుందో ఏమో అన్నట్లుగా వుంటున్నారు· చట్టం చేయడం, గెజిట్ పెట్టడం వంటివి, బిల్లులు పెట్టడం వంటివి ఇంగ్లీషులోనే చేస్తున్నారు· ఏదో మేము అడగగా బిల్లులో ఒక భాగం తెలుగులో చెపుతున్నారు· పాలనాపరంగా మన మాతృభాషను

12·30 మ· తీర్చిదిద్దేందుకు మనలో ఎవరికీ చిత్తశుద్ధిలేదు· ఇదివరదాకా ఇదే విధానం అమలుజరుపుకొంటూ వచ్చింది· వారు ఇదివరకు చేసిన ఆదేశం ఏమైనది· మళ్లీ వెనక్కు తిరిగి చూసిన నాధుడే లేదు· గ్రాడ్యుయేషన్‌లో తెలుగును ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రిగారు తెలుగు భాషా సమితి దగ్గర ఒప్పుకొని వచ్చారు· ఏమైనా పెట్టారా అంటే లేదు· తెలుగు వచ్చిన వాళ్లకి ఉద్యోగాల్లో వెయిటేజ్ ఇస్తామని ఇదివరకు ప్రభుత్వం ప్రకటించింది· ఏది ఇవ్వలేదే, అది అమలు జరగడం లేదు? ఈ విధంగా ప్రతి ఒక్క దాంట్లో కూడా వివక్షత, తెలుగు నేర్చుకొంటున్నందుకు శిక్షింపబడుతున్నారు· కాన్వెంట్ చదువులలో మోజు పెరుగుతావుంది· అమ్మా అనే బదులు మమ్మీ అంటే చాలని గడవని పరిస్థితి వచ్చింది· నాన్న అనే బదులు డ్యాడి అని అనాల్సిన స్థితి వచ్చింది· కొన్నాళ్లు అయితే రాష్ట్రం నుంచి తెలుగు రాని అంతట అదే పారిపోతుంది· తట్టుకోలేకపోయే పరిణామం వస్తుంది నేను మంత్రిగారికి క్యాబగారికల్‌గా అడుగుతున్నాను· ఈ నాటి నుంచి మీరు చిత్తశుద్ధితో

ప్రమాణం చేసి రాష్ట్రంలో జి.ఓ.లు తెలుగులో వస్తాయని చట్టాలు అన్నీ తెలుగులో ప్రచురిస్తామని చెప్పండి. నేను స్పీకర్‌ని అడుగుతున్నాను మాకు తెలుసుకొనే హక్కు వుంది తెలుగు తప్ప ఇంకో భాష రాదు. మేము ఎట్లా చర్చలో పాల్గొంటాము. ఫలానా చట్టానికి ఎమెండుమెంటు బిల్లు అంటున్నారు. అసలు చట్టంలో ఏమి వుందో తెలియదు నాకు. అన్నీ చట్టాలు తెలుగులోనే ప్రచురించి మాకు సప్లయి చేయండి. ఈ పని చేయడానికి శాసనసభ వ్యవహారాల మంత్రిగారికి ప్రత్యేక బాధ్యత ఉన్నది. అప్పుడు మాత్రమే మేరు తెలుగులో మిరు ఇచ్చిన బిల్లులో చట్టాల్లో ఏమి ఉన్నది చూసుకొని మాట్లాడగల్గుతాము. ఆ చట్టాలను అమ్మకానికి పెడితే ప్రజలందరి దృష్టిలోకి పోవలసిన అంసరం వుంది. మీరు దాని ద్వారా నష్టపోరు తిరిగి మీకు డబ్బు వస్తుంది. కాని సంకల్పం అవసరం వుంది. వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఉగాది నుంచి కోర్టులో కూడా తెలుగు భాష వస్తుందని అన్నారు. నాకు తెలుసు. ప్రతి సంవత్సరం ఉగాది వస్తూనే ఉంటుంది. ప్రతి దుకాణం ముందు రేపు ఉద్వర ఇవాళ నగదు అని బోర్డు వుంటుంది అట్లానే ఉంది మన పరిస్థితి. తెలుగును చిత్తశుద్ధిగా అమలు జరుపుతామని ప్రతిజ్ఞ చేయవలసి వుందని మంత్రిగారిని నేను కోరుతున్నాను. కాలేజీ స్థాయిలో తెలుగు భాష తప్పనిసరిగా ఉండాలి ఐచ్ఛిక భాష ఇతర భాషల్లో ఉండాలి అనేది నా అభిప్రాయం. ఐచ్ఛికంగా ఎవర్నైనా హిందీ నేర్చుకొంటే అభ్యంతరం పెట్ట కూడదు ఇంగ్లీషు నేర్చుకొన్నా అభ్యంతరం పెట్ట కూడదు వారు బలవంతం చేసి దీనిని పెనుకకు పంపేవని మాత్రం వద్దు. చాలా మంది ఇంటర్‌మీడియట్‌లో సంస్కృతానికి మార్కులు ఎక్కువ వస్తాయని సంస్కృతం నేర్చుకొని తెలుగును వదిలి వేస్తున్నారు. ఏమి పద్ధతి అండీ. అసలు ఎక్కడికి పోతున్నాము మనం. మనం చదువుకొన్న తెలుగులో కూడా పాండిత్యం లేదు. ఇంగ్లీష్ రాదు. అట్లాగే ఇతర భాషల్లో కూడా పండితులు కావడం లేదు. మీడి, మిడి జ్ఞానం వచ్చి ఈ సమాజం ఎట్లా తగలపడిపోతా వుంది అనేది గమనించవలసిన అవసరం ఉంది. అందుకని తెలుగు భాషా సంస్కృతి, దీని గురించి పరిజ్ఞానం లేనటువంటి పరిణామం వస్తుంది. తెలుగుదేశం పేరు పెట్టుకొన్నందు కన్నా మీరు దానిని పునరిద్ధరించి చేయండి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చిత్తశుద్ధితో చేశారు, తెలుగుభాష అభివృద్ధికి రామారావుగారు కృషి చేశారు. వారి కాలంలో ప్రతి దానికి తెలుగులో పేరు పెడితే కొంతమంది హేళన కూడా చేశారు. తెలుగు అన్న దాని మీద ఆయనకు చిత్తశుద్ధి వుంది తరువాత దానిని క్రమంగా వదిలివేసినారు. అందుకని దీనిని చివరి వరకూ తీసుకొని వెళ్ళండి అని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, నూటికి 80 మంది తెలుగులో మాట్లాడుతున్నారు. ఇప్పుడు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మాతృ భాషను రోజురోజుకు మరచిపోతున్నాము. ఇంగ్లీష్ వాళ్లు వ్యాపారానికి వచ్చి 200 సంవత్సరాలు పరిపాలించిన తరువాత ఆ చిత్తనాన్ని ఇక్కడే పెట్టిపోయినారు. ఎర్ర బస్సులమీద బోర్డుకూడా ఇంగ్లీష్‌లో పెడుతున్నారు. తెలుగులో బోర్డు ఉండదు 4, 5 తరగతి చదువు కొన్నవాళ్లు బస్సు ఎక్కడికి పోతుందని ప్రతి వారిని అడుగుతున్నారు. తెలుగు భాషలో కూడా నానా రకాలు

ఉంటున్నాయి· కోర్టు వారు ఫలానా తారీఖున నీవు కోర్టులో హాజరు కమ్మ అని నోటీసు పంపితే వారి ఊళ్లో ఇంగ్లీష్ రాని వాళ్లు ఉంటే ఇంకో ఊరుకుపోయి ఇంగ్లీష్ వచ్చిన వారి దగ్గరకు పోయి తెలుసుకోవలసిన పరిస్థితి ఉన్నది· ఏ పనిచేయాలన్నా డబ్బు కావాలని అంటున్నారు కాని ఈ పని చేయడానికి డబ్బుతో పనిలేదు·· ఇది ప్రజలకు అవసరం కదా? అక్షరాలు వ్రాయాలంటే మిషన్ కావాలి దానికి టెన్షు కావాలి ఇది దబ్బు అవుతుంది· ప్రజలకు అనుకూలమైనప్పుడు ఒక కోటి రూపాయలు ఖర్చు అయినా ఏమైనది· ఇప్పుడు 5 పైసలు, 10 పైసలు, 20 పైసలు బిళ్లలు వస్తే ఈ పిచ్చి డబ్బులు ఎందుకు వచ్చాయని అంటున్నారు· నేను చెప్పాను మనమే పిచ్చివాళ్లం, అంకెల్లో 20 పైసల బిళ్ల అని వుంది అంటే అట్లానా అంటున్నారు· 1991 సెన్సెస్ ప్రకారం 41,99,481 మంది గిరిజన జనాభా ఉన్నారు· వాళ్లు రకరకాల భాషలు మాట్లాడుతున్నారు· వాళ్ల అందరిచే అక్షరాలు దిద్దించాలంటే మీకు ఎంతో కష్టం· తెలుగును దిద్దడానికే మీకు కష్టం అవుతుంది అంటే 59 కులాల్లో 59 భాషలు ఉన్నాయి అన్ని భాషలు మీరు ఎట్లా టెన్షు చేయించగల్లుతారు· తెలుగు భాష అందరికి అర్థం అయ్యే భాషా· ఇప్పుడు పిల్లలు మోయలేని బరువుగల పుస్తకాలు మోస్తున్నారు ఏమిటి అని మా పిల్లలను అడిగితే ఇంగ్లీష్ పుస్తకాలు అని చెబుతున్నారు· ఇంగ్లీషు వాళ్లకి రాదు, మాకు రాదు, ఎవరికి రాదు· 80 శాతం మంది తెలుగులోమాట్లాడుతున్నప్పుడు ఇంగ్లీష్ ఏమిటి? భూములు పంచడానికి భూసంస్కరణ చట్టాలు తెచ్చారు దానికి కూడా డబ్బు అవసరం· గిరిజన పొలాలు సర్వే చేయమంటే సర్వేయర్లు లేరు డబ్బు అవుతుందని అన్నారు· అయినా పోరాటం చేస్తే సర్వే చేశారు భూములకు పట్టాలు ఇచ్చారు· అట్లాగే డబ్బు ఖర్చు అయినా ప్రభుత్వం తలమకొని ప్రజలకు అనుకూలమైన భాష తీసుకొచ్చి కలకాలం తెలుగు భాషను ఉపయోగించేటట్లు చేయాలి· నూటికి 90 మంది తెలుగు వచ్చిన వారే· 10 మంది ఆఫీసర్లలో రాని వారు ఉంటే వారు నేర్చుకొంటారు లేకపోతే వెళ్లిపోతారు· ఐ·ఎ·ఎస్ ఆఫీసర్లు ఇక్కడ ఉన్నప్పుడు వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చి మనం పనిచేయించుకోగలం· ప్రతి దాంట్లో మనం తెలుగు తేసుకురావలసిందే· ఆ రకంగా చేయకపోతే మన ప్రజలను మోసం చేసినట్లు అవుతుంది· నేను ఒక పాట పాడుతాను· తెలుగుదేశం తెలుగువెలుగులు తెలుగు తల్లినీ కొలవచేవ్ పాడరా తమ్ముడా అన్నట్లుగా మనం పాడమా తెలుగు వెలుగు తెలుగు తల్లి పాడుదాము· వెంటనే తెలుగు భాషను తీసుకురావలసిన అవసరం ఉన్నది· ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ తెలుగు భాషను తీసుకొని రావలసిన అవసరం ఉంది· ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను·

12·40 మ· | శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– తెలుగు గురించి మాట్లాడాలంటే నాకే అధికారం ఉంది· అసలు ఇక్కడ ప్రధానమైన ఇబ్బంది ఏమంటే ఇంగ్లీష్ కాన్వెంట్‌లో చదువుకొని తెలుగును పూర్తిగా మరిచిపోయినవారే శాసనసభను నిర్వహిస్తున్నారు· వారు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే ఇంగ్లీష్ రాని మాలాంటి వారికి చాలా ఇబ్బంది అవుతుంది· ఈ రోజు ఈ అంశాన్ని ప్రస్తావించటం మంచిదే· తెలుగు భాష మన సౌత్ ఇండియన్ లాంగ్వేజస్ అన్నింటిలో చాలా ప్రధానమైన భాష· దాదాపు 50 అక్షరాలు ఉన్న భాష ఇది·

మిగిలిన భాషలలో 40, 26, 30 అక్షరాలు ఉంటుంటాయి· ఎక్కువ సంఖ్యలో అక్షరాలు ఉన్న భాష మన భాష మాత్రమే· పాశ్చాత్యులు కూడా దీనిని "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని అభివర్ణించారు· అతి ప్రాముఖ్యత కలిగిన భాష ఇది· మళయాలీలు, తమిళులు తమ మాతృ భాషకు, సాంప్రదాయానికి ఇచ్చే ప్రాధాన్యత తెలుగువారిలో కొరవడింది· అందుకే ఎన్·టి·ఆర్·గారు చాలా ఆవేదన చెంది తెలుగు భాష 'సమగ్ర సాహితీ వికాసానికి పాటుపడ్డారు ప్రపంచ భాషలన్నీ సంస్కృతంలోనే పుట్టాయి· అటువంటి సంస్కృతానికి తెలుగు భాషకు తప్పితే ఏ భాషకు అంత సన్నిహిత్యం లేదు· ఒక్క ప్రత్యయాన్ని చేర్చుకుంటే తెలుగు భాష సంస్కృతంతో ఈక్వల్ అయిపోతుంది· మాతృబంధం కంటే మాతృ భాషా బంధం గొప్పదని రాయప్రోలు వారు అన్నారు· అటువంటి మాతృభాషలో సంపూర్ణ వికాసం సాధించలేనివారు ఇతర భాషలలో డెవలప్ కాలేరని శాస్త్రవేత్తలే ఒప్పుకుంటున్నారు· మన అభిప్రాయాలు పిల్లల మీద పడుతున్నాయి· ఇతర భాషల మోజులోపడి తెలుగు భాషను, తల్లి భాషను మర్చిపోతున్నారు· అందుకే ఎన్·టి·ఆర్· గారు ఇంగ్లీష్ మోజు తగ్గించడానికి ప్రయత్నించారు· సెక్రటేరియట్‌లోని బ్లాక్స్‌కు కూడా సుజల, సుఫల వంటి పేర్లు పెట్టారు· అవి వ్యవహారిక భాషలో లేవని, ఎవరూ యూజ్ చేయనటువంటి భాషలో ఉన్నాయని కొందరు అనటం వేరే విషయం· అదేవిధంగా రాఘవరెడ్డిగారు చెప్పింది కూడా అక్షరసత్యం· ప్రతి పాలసీ ప్రకటన కూడా సభలో ఇంగ్లీష్‌లో ఇస్తుండటం వలన అది అనువదించుకొని, అర్థంచేసుకొని దానిని మరల తిరిగి సభలో మాట్లాడగలగాలి· వారిలా మేము ఇంగ్లీష్ కాన్వెంట్‌లలో చదువుకొని రాలేదు· ఇంగ్లీష్ అర్థంచేసుకోవటం ఎంత కష్టమవుతుందో గుర్తించాలి· ఎన్·టి·ఆర్· గారి హయాంలో తెలుగులో తప్పనిసరిగా పాస్ అవ్వాలని రూల్ వచ్చింది· అది ఇప్పుడు ఉందో, లేదో నాకు తెలియదు· స్వయంగా ముఖ్యమంత్రిగారు కూడా ఇంగ్లీష్ సరిగా మాట్లాడలేరు· దీనికి వారు కూడా తమ స్పందన ఇస్తారని అనుకుంటున్నాను· ప్రపంచ దేశాలన్నింటిలోనూ తెలుగు భాషను మాతృ భాషగా కలిగిన వ్యక్తులు అనేక రంగాలలో మేధావంతులుగా గుర్తించబడుతున్నారు· అటువంటి వారు విదేశాలలో ఉండి కూడా అక్కడ స్కూల్స్ పెట్టుకొని వారి పిల్లలకు తెలుగు నేర్పించటానికి ప్రయత్నం చేస్తున్నారు· తెలుగు భాషను మరిచిపోకుండా దాని అభివృద్ధి కొరకు అక్కడ వారు ప్రయత్నం చేస్తుంటే తెలుగునాడులో, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి మనము ఇంగ్లీష్ మోజులో పడుతున్నాము· స్పీకర్‌గారు ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నారు· అలాగే బడ్జెట్ తీసుకున్నప్పుడు కూడా ఇంగ్లీష్‌లోనే మాట్లాడటం జరుగుతోంది· నా ఇబ్బంది ఏమంటే వారి ఇంగ్లీష్‌ను నేను ఫాలో అవ్వలేను· వారు తెలుగులో మాట్లాడితే బాగుంటుంది· అశోక గజపతిరాజుగారి తెలుగు చాలా ముచ్చటగా ఉంటుంది· కానీ వారికి భయం, ఎందుకో వారు మాట్లాడలేరు· అమానుల్లాఖాన్‌గారు ఉర్దూలో మాట్లాడకుండా తెలుగులోనే మాట్లాడతారు· ఇక్కడ సభ్యులు ఇంగ్లీష్‌లో మాట్లాడేటప్పుడు టి·వి·లో వీటిని చూసే లక్షలాది మంది ప్రజలలో ఇంగ్లీష్ రానివారు ఉన్నారు· తెలుగులో మాట్లాడినప్పుడే అటువంటి వారు సమస్యలను అర్థంచేసుకోవటానికి అవకాశం ఉంటుంది· అందువల్ల

అనధికార తీర్మానములు: (3) తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసికొనవలసిన చర్యల గురించి·

ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి తప్పనిసరిగా మన తెలుగు భాషను ఉపయోగించాలి· ఎయిడెడ్ కళాశాలలో సంస్కృత భాషను డెవలెప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎక్కువ మార్కులు ఇస్తున్నారు· రెండు పాయింట్లకు కూడా ఇరవై మార్కులు ఇస్తున్నారు· దానితో కొందరు తెలుగును విడిచి సంస్కృతానికి వెళుతున్నారు· నేను స్వయంగా ఒక లెక్చరర్‌గా ఇది గమనించాను, ఇది నా అనుభవం· స్కూల్స్‌లో చదువుకునే వారు కూడా తెలుగు భాష నేర్చుకోకుండా మరిచిపోతుంటే, తెలుగు భాషకు సరైన ప్రాధాన్యం ఇవ్వకుండా ఉంటుంటే ముందుముందు పరిస్థితులు ఎట్లా ఉంటాయి రాష్ట్ర ప్రభుత్వం అర్థంచేసుకోవాలి· ముఖ్యంగా హైదరాబాదు తెలుగు ఘోరంగా ఉంటుంది· షాపుల ముందుండే బోర్డులు కూడా సక్రమంగా ఉండవు· నేను కారులో పోయేటప్పుడు ఒక బోర్డు చూశాను· అందులో "మాంసాహారం, శాఖాహారంశాల". అని వ్రాసి ఉంది· "హారం" అంటే "హరింపబడి". అని అర్థం· "మాంసాహార, శాఖాహార శాల" అని వ్రాయడానికి వచ్చిన తిప్పలు ఇవన్నీ· విదేశీయులుగాని, తెలుగు భాష అంటే ఇంటెర్‌స్టెడ్ ఉన్నవారు గాని ఎవరైనా ఇక్కడకు వచ్చి బోర్డులు చూస్తే హైదరాబాదు నుండి పారిపోతారు· సి·పి· బ్రౌన్ వంటి వారు తెలుగు భాషకు ప్రాముఖ్యతను ఇచ్చి ఎక్కడో మరుగునపడిన పదాలను తీసి చక్కటి ఒక నిఘంటువు తయారుచేసి ఇచ్చాడు· అటువంటి ఈ భాషను ఎక్స్‌లెంట్ అనుకోండి· పాశ్చాత్యులు మన రాష్ట్రానికి వచ్చి మన భాషను అభివృద్ధి చేస్తే మన భాషను మనం ఎంకరేజ్ చేసుకోవటానికి ఎందుకు వెనుకాడవలసి వస్తోంది? ముఖ్యమంత్రిగారు దీనిని పరిసరాలలోకి తీసుకొని మన భాషా స్వయం ప్రతిపత్తిని, స్వయం వికాసాన్ని గుర్తించి డెవలప్ చేయటానికి ప్రయత్నించాలి· మాతృభాషను గౌరవిస్తే కన్నతల్లిని గౌరవించినట్లే· తెలుగువాడినని చెప్పుకోవటం ఎంత గర్వంగా ఉంటుంది·

డాక్టర్ అబ్దుల్ రెహమాన్·ఎస్· (విశాఖపట్నం-1):- తెలుగు గురించి మాట్లాడుతూ "ఎంకరేజ్, ఎక్సలెంట్" అనే రెండు ఇంగ్లీష్ పదాలు వారు వాడారు·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- తెలుగు భాష ఎప్పుడు సుసంపన్నం అవుతుందంటే ఇతర భాషా పదాలను తనలో చేర్చుకున్నప్పుడు మాత్రమే· భాష ఎప్పుడూ వాదస్థంగా ఉండకూడదు· ఉదాహరణకు టొమాటో (రాముల్కాయ) రెండు అనే పదాలు తెలుగువి కాదు· వొగబండి, రాముల్కాయ అని ఆవిధంగా ఎవరూ ఈనాడు పిలవరు· ఇతర పదాలను మన భాషలోకి చేర్చుకున్నప్పుడే భాష సుసంపన్నం అవుతుంది·

డాక్టర్ అబ్దుల్ రెహమాన్· ఎస్:- మీ అంత తెలుగు నాకు రాదు, కాని I am proud to say that I will speak a very good Telugu.

శ్రీ కడియం శ్రీహరి:- తెలుగు భాష ఏవో భాషలనుండి పదాలను తీసుకోవటంవల్ల సుసంపన్నం కాలేదు, తెలుగు స్వతహాగానే సుసంపన్నమైన భాష · వాడుక భాషలో మనం కొన్ని పదాలను వాడుతున్నాము కాబట్టి సుసంపన్నమైన భాష కాదనటం సరైన విషయం కాదు·

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– మంత్రిగారు దయచేసి వినాలి. మంత్రిగారు లెక్చరర్, తెలుగు భాష స్వతహాగానే సుసంపన్నమైనదని వారు అంటున్నారు. 'కంప్యూటర్' పూర్వం ఉందా? 'కంప్యూటర్' అనే పదం ఇప్పుడు వచ్చింది. దానిని తెలుగులో చేర్చుకోవటానికి ఏమైనా ఇబ్బందా? కాలానుగుణంగా తప్పనిసరిగా కొన్ని పదాలను మన భాషలో చేర్చుకోవాలి. అప్పుడే మన భాష సంపూర్ణంగా సుసంపన్నం అవుతుంది. ఆర్.డి.ఓ.ను "భూ రాజస్వ మండలాధికారి" అని అనాలి. అప్పుడు మండలాధికారికి, భూ రాజస్వ మండలాధికారికి తేడా ప్రజలకు తెలియదు. జనానికి అర్థమయ్యే భాషలో ఉండాలి.

12.50 మ. శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, ఏ పదానికైనా వాడుకలో అందం వస్తుంది. భూ రాజస్వ మండలాధికారి అనే పదానికి ఎంత ప్రాముఖ్యత ఉందో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ అనే పదానికి కూడా అంత ప్రాముఖ్యత వస్తుంది. ఎప్పుడు? మనమందరం అదే పదాన్ని ఉపయోగించినప్పుడు. మీరు వేరే పదానికి అలవాటు పడి జనానికి అర్థం కాదంటే ఎలా?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– భూ రాజస్వ అనే పదం రాజుల కాలంలో ఉపయోగించేవారు. కాని ఈరోజు రాజులు లేరు. తమరు రాజులు కారు. అందుకే భూ రాజస్వ అనే పదాన్ని ఈరోజు వాడవలసిన అవసరం లేదు. రెవిన్యూ అంటే భూమ్యాదాయమని పెట్టాలి. మన నిఘంటువులను వెతికి పూర్వం ఎలా ఉండేదో ఇప్పుడు వెతకనక్కర లేదు.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, పద ఉపయోగంలో దోషముంటే దానిని సవరించుకునే అవకాశం తెలుగుభాషలో స్పష్టంగా ఉంది. తెలుగు భాషలో పదాలు దొరకనప్పుడు ఇతర భాషలకు సంబంధించిన పదాలను ఉపయోగించుకున్నప్పుడు తప్పులేదు కాని వాడుక భాషకు మనము అలవాటు పడ్డామని, తెలుగు భాషలో ఉన్న క్లిష్టమైన పదాలను మేము ఉపయోగించమని ఇదే సరళమైన భాష అంటే తెలుగు భాషకు అది సరియైన నిర్వచనం కాదు. తెలుగు భాషలో అన్ని పదాలకు సంబంధించిన పదకోశం ఉంది. దానిని ఉపయోగించుకోవలసిన అవసరముంది. తద్వారానే తెలుగు భాష సుసంపన్నమవుతుంది. తెలుగు భాషకు అందమొస్తుంది తప్ప ఆ పదాలు లేకనే ఉన్నాయి కాబట్టి వాటినే ఉపయోగించుకుంటామంటే అది సరియైన భాష కాదని రాఘవ రెడ్డి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్:– ప్లీడ్, ప్లీజ్ ఒక్క నిమిషం. లక్ష్మీపార్వతి గారూ, ఒక్క నిమిషం వినండి. మీరు మాతృభాష అన్నారు. మాతృభాష అంటే నాకు అర్థం కాలేదు.

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– మాతృభాష అంటే తల్లి భాష·

ఛైర్మన్:– తల్లి మూగది అయితే?

(సభలో నవ్వులు)

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– తల్లి శరీరం గురించి కాదు సార్ చూడవలసింది· భావనలో తల్లిని చూడండి· మన భావనలో మాతృదేవత ఉంది· భావనలో తల్లిమీద ఉండే ప్రేమ మన మాతృభాష మీద కూడా ఉండాలి· తల్లి గుడ్డిదా, కుంటిదా అనే వాటివల్ల ఉపయోగం ఏమిటి? ఈరోజు చాలా చక్కటి సంభాషణ జరుగుతోంది· (శ్రీ కడియం క్వవారి గారి నుద్దేశించి) వారు కూడా లెక్చరర్‌గా పనిచేశారు· వారు అడిగారు· ఇటువంటి పదాలు తెలుగు భాషలో ఉపయోగించడం సమంజసం కాదన్నారు· ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులను ట్రాన్స్‌లెట్ చేసి పంపిస్తున్నారు·

శ్రీ కడియం శ్రీహరి:– చూడండి· మళ్లీ ట్రాన్స్‌లెట్ అనే ఇంగ్లీషు పదాన్ని ఉపయోగించారు·

(సభలో నవ్వులు)

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– సార్, సార్ ఓ·కె· అనువాదం చేసి పంపిస్తున్నారు· వీటిలో తెలుగు పదాల్నైన అధికరణం లాంటివి తెలుగు తెలిసిన వారికి కూడా ఎంతమందికి అర్థమవుతుంది?

(అంతరాయం)

ఛైర్మన్:– ప్లీజ్, ప్లీజ్···

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– మేము కూడా ఒప్పుకుంటాము· ప్రభుత్వం ఎక్కడ కూడా ఇంగ్లీషులో ఒక్క మాట కూడా ఉపయోగించకుండా అసెంబ్లీలో కూడా ఒక్క ఇంగ్లీషు మాట కూడా ఉపయోగించకూడదని చట్టాన్ని తీసుకువస్తే మేము తప్పనిసరిగా ఆచరిస్తాము· మాకు వచ్చేది అధికార ఇంగ్లీషు· ఒకటీ, అరా ఇంగ్లీషు పదాలు మాట్లాడతాము కాబట్టి మార్చుకోవడానికి ఏమీ ఇబ్బంది లేదు· దానిని తీసుకువస్తే తప్పనిసరిగా ఆచరించవచ్చు· వెనుకటికి రాజుల పరిపాలన ఉండేది· ఇప్పుడు ప్రజలే

రాజులయ్యారు. ప్రభుత్వం వేసినీ ఆదరిస్తుందో ప్రజలు కూడా దానినే తప్పనిసరిగా అనుసరిస్తారు. గతంలో మన తెలుగుదేశాన్ని పరిపాలించిన శాతవాహనులు ఒకప్పుడు సంస్కృతాన్ని మరొకప్పుడు ప్రాకృతాన్ని రెండు భాషలను ఆదరించడం జరిగింది. అందువల్ల ఆ కాలపు ప్రజల సాహిత్యం ఆ భాషల్లో రావడం జరిగింది. అదేవిధంగా ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో మన భాష తెలుగును ఉపయోగించుకోవాలి. ఈ దేశాన్ని అనేకమంది పాలించడం వల్ల ఆ ప్రభావం మన రాష్ట్రంపైన కూడా పడింది. అనేక భాషల ప్రభావం మన రాష్ట్రంలో కూడా ఉంది.

(అంతరాయం)

నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. ప్లీజ్...

ఛైర్మన్:– వినండి.. ప్లీజ్... తప్పేమీ మాట్లాడడం లేదు. సమస్యపైననే మాట్లాడుతున్నారు కదా.. ప్లీజ్... వినండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ఏ భాష అయినా సోదర భాషలను, లేకపోతే హిత భాషలను తనలో విలీనం చేసుకోకపోతే అది మాతృ భాష ఎలా అవుతుంది? అందువల్ల అనేక భాషా పదాలను తనలో ఇముడ్చుకోగలిగితే వ్యవహారికంగా ఆ భాష అందరినీ ఆకట్టుకోవడానికి అవకాశముంటుంది. మన తెలుగు భాషలో మరాఠీ, తమిళ్, హిందీ పదాలు కలిసిపోయివున్నాయి. ఇన్ని పదాలు తెలుగు భాషలో ఎలా ఇమిడిపోయాయంటే అవి పరే భాషా పదాలు అని గుర్తించడానికి కూడా వీలు లేని విధంగా ఉన్నాయి. వాటిపైన మనం అభ్యంతరం పెడితే ఎలా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– స్పీకర్ సర్, ఈ అవధానుల మధ్య చర్చ వినలేకపోతున్నాము. ఇది పాండిత్య ప్రకర్ష కాదు. తెలుగు భాషను వాడుక భాషగా, ప్రభుత్వ భాషగా ఎందుకు వాడడంలేదనేది చర్చనీయాంశం. గతంలో ఇంగ్లీషు వారి కాలంలో, ఇక్కడ హైదరాబాదు స్టేట్‌లో నైజాం కాలంలో రాజులు, మహారాజులు ప్రజలను పరిపాలనలో భాగస్వాములుగా చేయకుండా వారి సొంత భాషను మన నెత్తిపైన రుద్ది మాతృభాషను అణచివేసిన నేపథ్యంలో మనం ఇన్నాళ్ళూ కాలం గడుపుతున్నాము. 50 సంవత్సరాలు అయిపోయింది. పంచాయతీరాజ్ చట్టం వచ్చింది. ప్రజలు అన్ని విషయాలలోనూ భాగస్వాములవుతున్నారు. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలు చేసేటప్పుడు, ఉత్తర్వులు జారీచేసేటప్పుడు ప్రజలందరినీ ఈ భాష ద్వారా భాగస్వాములను ఆరోజుల్లోనే చేయవచ్చును కదా. అలా చేయకపోవడమనేది ప్రభుత్వానికి శ్రద్ధాసక్తులు లేకపోవడమనేది చెప్పకతప్పదు. అలాగే వెనుకటి అలవాట్లకు బానిసమయిపోయాము. అవే అధికారులు, అవే విద్యావిధానాలు, అవే పద్ధతులు. వాటిని పారద్రోలడానికి ఒకసారి బ్రేక్ ఇవ్వాలి. తమిళవాడు తీసుకోండి. అలాగే ప్రక్క రాష్ట్రాలు తీసుకోండి. హిందీ రాష్ట్రాలు తీసుకోండి. వారు

ఖచ్చితంగా, పకడ్బందీగా మాతృభాష తప్ప మరోక భాష వద్దని పోరాడారు. సాధించారు. కాని మనకు సాధ్యం కావడం లేదు. రాఘవరెడ్డి గారు చెప్పినట్లు ఎంత తొందరగా ప్రభుత్వం ఈ తెలుగు భాష ద్వారానే పరిపాలనా యంత్రాంగాన్ని నడిపించడానికి నిర్ణయం తీసుకుంటే మన సమస్య సత్వరంగా పరిష్కారమవుతుంది. ప్రభుత్వం దాని గురించి ఏమైనా ఆలోచిస్తుందా? నిర్ణయం చేస్తుందా? ఎప్పుడు చేస్తారు? దాని గురించి ఆలోచించాలి.

(అంతరాయం)

శ్రీ సి.హెచ్.విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, స్వాతంత్ర్య ఉద్యమం లాగా భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు కూడా ఉద్యమం జరిగింది. వలస సామ్రాజ్యవాదులు మన దేశాన్ని పరిపాలించేటప్పుడు ఒకే భాష మాట్లాడేవాళ్లు ఒకే రాష్ట్రంలో ఉన్నట్లయితే వారు తిరుగుబాటు చేసి, పోరాటం చేస్తారని వారిని చెల్లాచెదురు చేశారు. ఉదాహరణకు ఆంధ్ర ప్రదేశ్‌లో సర్కార్ జిల్లాలు, రాయలసీమ జిల్లాలు మొత్తం మద్రాస్ రాష్ట్రంలో కలిపారు. ఈ తెలుగు భాష మాట్లాడే ప్రజలు సమైక్యంగా ఉన్నట్లయితే వారి మీద పోరాటం చేస్తారని తెలుగు ప్రజలను విడదీయడం జరిగింది. అందుకే భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పెద్ద ఉద్యమం జరిగింది. ఎంతోమంది వీరోచిత పోరాటాలు చేశారు. ఎంతోమంది త్యాగాలు చేశారు. తెలుగుభాష మాట్లాడే ప్రజలందరికీ కలిపి ఒక రాష్ట్రం కావాలని ఉద్యమం తీసుకురావడం జరిగింది. విశాలాంధ్ర కొసం, తెలుగు మాట్లాడే వారంతా ఒకేచోట వుండాలని కమ్యూనిస్ట్‌వాళ్లు ఉద్యమం లేవదీశారు. దాని పర్యవసానంగా సర్కారీ జిల్లాలు, రాయలసీమ జిల్లాలు, తెలంగాణా జిల్లాలన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు కూడా జరుపుకున్నాము. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ ఈనాటివరకు కూడా తెలుగు భాష గురించి పట్టించుకోవడం లేదు. కర్నాటక, హిందీ మాట్లాడే ప్రాంతాలు, తమిళనాడు, మహారాష్ట్ర ఏ ప్రాంతంలో చూసిన వారి మాతృభాషను మాత్రమే మాట్లాడుతారు, వేరే భాషలే తెలిసినప్పటికీ మాతృభాషను నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధి చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని మనం గమనించవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో తెలుగు భాషను 'మిక్సర్ భాష'గా తయారు చేస్తున్నారు. తెలుగు భాషలో కన్నడ, తమిళం, ఇంగ్లీషు మొదలైన ఇతర భాషలను పెట్టి తెలుగును మిక్సర్ భాషగా మారుస్తున్నారు. దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తర్వాత ఈరోజు తెలుగు భాషకు సంబంధించి ఒక తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో ఏ న్యాయశాస్త్ర పుస్తకాలను చూసినా,

1.00 మ.

లేకపోతే ఏ పుస్తకాన్ని చూసిన ఇంగ్లీషులోనే వున్నాయి, చట్టాలు కూడా ఆంగ్లంలోనే చేస్తున్నారు. ఇది చాలా విచార కరమయిన విషయం. తెలుగు భాషాభివృద్ధి కోసం ఈ ప్రభుత్వంకాని, పోయిన ప్రభుత్వాలు గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. ఏ చట్టం చూసినా ఎక్కువ శాతం ఆంగ్లంలోనే కనిపిస్తాయి. మాతృభాషలో వుండడం లేదు. అందుకే ఈనాడు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తెలుగుభాషకు ప్రాముఖ్యతను ఇస్తూ చట్టాలన్నింటినే తెలుగు భాషలోకి అనువాదం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అసెంబ్లీలో కూడా అందరూ 'మిక్చర్ భాష'లోనే మాట్లాడుతున్నారు. పరిశుద్ధమయిన, మధురమైన తెలుగు పదాలున్నాయి. వాటికి అర్థం తెలియకపోతే భాషా ప్రవీణులను పెట్టి అవి అందరికీ అర్థం అయ్యేలా చేయాలి. నేను ప్రత్యేకంగా మనవి చేసేదేమంటే, అన్ని రంగాలలో, అన్ని కార్యక్రమాలలో, అన్ని చట్టాలలో, మాతృభాషకు ప్రాధాన్యతను ఇస్తూ, వాటన్నింటిలో తెలుగు భాషను వాడే విధంగా చర్యలు తీసుకొని దాని అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. వెంకయ్యనాయుడు స్పీచ్ వున్నప్పుడు అందులో కర్ణాటక కూడా కలిసి వుండేది. అయితే కర్ణాటక విడిపోయింది. కర్ణాటక భాష 'కన్నడ' మాట్లాడేవారంతా మననుంచి విడిపోయారు. ఇపుడు వారు వారి భాషను మాత్రమే మాట్లాడుతున్నారు, వారి మాతృభాషను అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా మహారాష్ట్ర కూడా మన నుంచి విడిపోవడం జరిగింది. వారి మాతృభాషను మాట్లాడుతున్నారు, అభివృద్ధి చేసుకుంటున్నారు. కాని మన ఆంధ్ర ప్రదేశ్‌లో మాతృభాష అయిన తెలుగును అభివృద్ధిపరచడం లేదు. రాష్ట్రంలో చాలా మంది తెలుగు మాట్లాడకుండా హిందీ లేకపోతే ఉర్దూను మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను చేయడం జరిగింది. కాని అవి గ్రామీణ ప్రాంతాలలోవున్న పేదప్రజలకు అర్థంకావడం లేదు. అది వారికి అర్థంకాక చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. ఒక చట్టాన్ని తయారుచేసే సందర్భంలో ఆంగ్లమును మొదలుపెట్టి తర్వాత తెలుగుభాషను క్రిందపెడుతున్నారు. అంటే ముందుగా ఆంగ్లంలో ప్రచురించి, తర్వాత తెలుగులో ప్రచురించడం జరుగుతోంది. ఆ తెలుగు అనువాదం కూడా సరిగా లేక పోవడంవల్ల చాలామంది చట్టాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. నేను ప్రత్యేకంగా మనవి చేసేదేమంటే, మన మాతృభాషైన తెలుగును అభివృద్ధి చేయవలసిన బాధ్యత మనపైన వున్నది. అసెంబ్లీలో తెలుగు భాష మాత్రమే మాట్లాడాలని ఎన్నో సార్లు చెప్పినా, తెలుగు వచ్చినప్పటికే ఆంగ్లంలోనే మాట్లాడుతున్నారు. తెలుగు వచ్చిన మంత్రులుకూడా ఆంగ్లంలోనే మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు, మాట్లాడుతున్నారు కూడా. నేను చెప్పేది ఒక్కటే, మన మాతృభాషను అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మనపైన వున్నది. ఇంతవరకు భాషాభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. అందుకే ఈనాడు స్పష్టంగా తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. దాని ప్రకారం రాష్ట్రప్రభుత్వం భాషాభివృద్ధికి వాగ్దానం చేయవలసిందే, తెలుగు భాషను అభివృద్ధి చేయవలసిందే. వాగ్దానం చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది. ఇదివరకున్న ప్రభుత్వాలు కూడా వాగ్దానాలు చేశాయి, వాగ్దానాలు చేయడం కాదు వాటిని అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని, మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

అనధికార తీర్మానములు: (3) తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసికొనవలసిన చర్యల గురించి·

శ్రీ బర్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో 80శాతం మంది మాట్లాడుతున్నటు వంటి తెలుగు భాషకు సంబంధించి, అన్ని చట్టాలను తెలుగులో ముద్రించడానికి, తెలుగు భాషను అధికార భాషగా అమలు చేయడానికి ఈ సభ సిఫారసు చేస్తున్న అనధికార తీర్మానాన్ని మా పార్టీ తరపున నేను బలపరుస్తున్నాను· భాషాపరంగా ఏర్పడిన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి· అయితే ఈనాడు తెలుగు భాష పట్ల శ్రద్ధ చూపించడం లేదు· గతంలో స్వర్గీయ ఎన్·టి·రామారావుగారు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు తెలుగు దేశం పార్టీని స్థాపించానని చెప్పారు, అదేవిధంగా తెలుగు భాషకు ప్రాధాన్యతను యిచ్చారు· అయితే ఇపుడు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా శ్రద్ధ చూపించడం లేదు· తెలుగు భాషపై రానురాను శ్రద్ధ సన్నగిల్లుతోంది· ఇందాక గౌరవసభ్యులు వీరభద్రెడ్డిగారు చెప్పినట్లు మన రాష్ట్రం నుంచి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర మొదలైనవి విడిపోయిన విషయం మనకందరికీ తెలుసు· ఈనాడు కాస్మోపాలిటన్ ఏరియాల్లో చేసేవారు భాషలు మాట్లాడే ప్రజలందరూ ఒకేచోట వున్నారు· ఇతర భాషలను మేము వ్యతిరేకించడం లేదు· ఆంగ్లేయులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో వారి భాష ఆంగ్లంను మన మీద ఒత్తిడి తేసుకొచ్చి రుద్దడం జరిగింది· ఈనాడు అవిధంగా చేయనవసరం లేదు· మన రాష్ట్రాభివృద్ధి కోసం, దేశాభివృద్ధి కోసం, లేకపోతే ప్రపంచంలో వున్నటువంటి ఇతర వాణిజ్య సంస్థలతో పోటీపడి ముందుకు పోవాలంటే ఆంగ్ల భాషను నేర్చుకోవడం లో తప్పులేదు· అయితే ప్రతిదానికి ఇంగ్లీషు భాషను నేర్చుకోమనడం భావ్యం కాదు· ఆంధ్ర దేశంలో మాతృభాష తెలుగును అభివృద్ధి చేయడానికి శ్రద్ధ చూపించకుండా ఇంగ్లీషుపై శ్రద్ధ చూపిస్తున్నారు· కాబట్టి దీన్ని మనం వ్యతిరేకించాలి· వీలైనంతవరకు ఆంగ్లాన్ని తక్కువగా ఉపయోగించడానికి ప్రయత్నం చేయాలి· అవసరం వున్న చోట ఉపయోగించినా, అన్ని వేళలా ఆంగ్ల భాషకు ప్రాధాన్యతను ఇవ్వడానికి వీలులేదు· 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలుగు భాషాభివృద్ధికి ఒక బోర్డును ఏర్పాటు చేశారు· అసలు ఆ బోర్డు వున్నదా, తెలుగు భాషాభివృద్ధి కోసం పరిశోధన గాని లేకపోతే ప్రయత్నాలు చేస్తున్నారంటే, అది అర్థం కాని పరిస్థితి ఈనాడు వున్నది· రాఘవరెడ్డిగారు చెప్పినట్లు సుబ్రహ్మణ్యం కమిటీ సిఫారసుల ప్రకారం తెలుగు భాషా కమిటీని రద్దు చేశారని, రద్దు చేయడానికి అధికారులు సలహా ఇచ్చారేమోనని నేను అనుకుంటున్నాను· ఏ ముఖ్యమంత్రిగారు వచ్చినా ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు విజ్ఞతతో ముఖ్యమంత్రి గారిని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు· మనం ఆ విధంగా తప్పుదోవలో పడకుండా ఉండడానికి శ్రద్ధ చూపాలి· రాఘవరెడ్డిగారు చెప్పినట్లు నిజాం ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని రంగాలలో, డిపార్ట్‌మెంట్లలో తప్పకుండా ఉర్దూ వాడాలని ఉండేది· ఉర్దూ వాడేవారు· అన్ని డిపార్ట్‌మెంట్లలో తెలుగును ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నామో, నాకు చాలా బాధాకరంగా ఉంది· ఈ రోజు తెలుగు చదువుకునే వారిని శుద్ధ దండగగా తయారు చేస్తున్నాము తల్లిదండ్రులు పిల్లలను తెలుగు మీడియమ్‌కు పంపాలంటే···

1·10 | ము·—|

(అంతరాయం)

తెలంగాణాలో ఉన్నాం కాబట్టి కొన్ని ఉర్దూ పదాలు వస్తాయి, కొంతమందికి ఇంగ్లీషు పదాలు వస్తాయి. ఆంధ్రలో ఉన్న వారు ఇంగ్లీషు పదాలతో తెలుగు మాట్లాడతారు. రాయలసీమలో ఉన్న వారు తమిళ భాష కలిపి మాట్లాడుతూ ఉంటారు. మనం తప్పు పట్టకూడదు. సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయాలి. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారిలాగ తెలుగు ప్యూర్‌గా మాట్లాడలేము. వ్యవహారిక భాషలో కొన్ని తప్పులు రావచ్చు. ప్రతి దానికి తప్పులు పట్టవలసిన అవసరం లేదు. అనాడు ఉర్దూ ఉండేది. తెలుగు ఉపయోగించాలనే వత్తిడి ఈ రోజు తగ్గింది. గతంలో కొంత వత్తిడి ఉండేది, కాని ఇప్పుడు లేదు. భాషలలోకెల్లా తెలుగులెస్స అని మనకు తెలుసు. అనాడు తిక్కనగారు మహాభారతాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారు. తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి అనే నానుడి ఉంది. తిక్కన మహాభారతాన్ని తెలుగులో రచించకపోతే, ఈ రోజు మారుమూల ప్రాంతంలో ఉన్న వ్యక్తికి భారతం అర్థం అయ్యేదా? తమిళనాడు వారికి తమిళం, కర్నాటక వారికి కన్నడ, మహారాష్ట్ర వారికి మరాఠీ మాతృభాషగా ఉన్నది. మాతృ భాషలో ప్రావీణ్యం ఉంటే ఏ భాషలో అయినా ప్రతిభను చూపగలరు. ఏ దేశంలో ఎక్కడ ఉన్నా మాతృభాషలో బాగా ప్రావీణ్యం ఉంటే ఎందులో అయినా మాట్లాడగలము. జాతీయభాషగా హిందీ రావడాన్ని వ్యతిరేకించడానికి వీలు లేదు. మన అదృష్టం ఏమిటంటే, మన దగ్గర మంత్రిగా ఉండి, లోక్‌సభకు స్పీకర్‌గా అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు. వారికి హిందీ బాగా వచ్చినట్టయితే పార్లమెంటును చక్కగా నడిపించగలరు. చక్కని అవకాశం వస్తుంది. మనం ప్రజాప్రతినిధులం. మన రాష్ట్రంలో శాసనసభ్యులను ఎమ్.ఎల్.ఎలని అంటారు. మహారాష్ట్రలో ఆమ్‌దార్ అని, ఎమ్.పి.ని కాజ్‌దార్ అని అంటారు. హిందీ భాషలో విదాయక్ అని అంటారు. పార్లమెంటును సన్‌సద్ అని అంటారు. మనం శాసనసభాపతిని స్పీకర్‌గారు అని ఎక్కువగా వాడుతూ ఉంటాము. అధ్యక్షులు అని తక్కువగా వాడతాము. తెలుగును వాడుకభాషలోకూడా అలవరచుకోవాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం అన్ని డిపార్టుమెంట్లలో తెలుగుభాషను ప్రవేశపెట్టడానికి వెనుకంజ వేస్తుందనేది చాలా బాధగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో తెలుగు మీడియమ్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. కాని హైదరాబాదును భాగ్యనగరం అంటే కోపం వస్తుంది. ఈ భాగ్యనగరంలో తెలుగు పాఠశాలలు నడపలేకపోతున్నారు. ఈ రోజు అందరూ తమ పిల్లలను కాన్వెంట్సుకు, పబ్లిక్ స్కూల్స్‌కు పంపుతున్నారు. ఈ రకంగా 90 శాతం మంది ఇంగ్లీషు మీద మోజు పడడానికి కారణం ప్రభుత్వమేనని నా అభిప్రాయం. తెలుగును ప్రోత్సహించడం లేదు. తెలుగుమీడియమ్‌లో టెన్త్, ఇంటర్ పాస్సైన వారు ఇంజనీరింగు, మెడిసెన్‌లో చేరితే ఇంగ్లీషు మీడియమ్‌లోనే ఉంటుంది. గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్‌కు వెళ్ళాలన్నా కూడా అంతే. ఈ మధ్యే కొన్ని తెలుగులో వస్తున్నాయి. తెలుగు మీడియమ్ వారిని చాలా మటుకు ఫెయిల్ చేయడం జరుగుతుంది. సంస్కృతం నుండి తెలుగు పుట్టింది. మన తెలుగులో కొన్ని సంస్కృత పదాలు కూడా ఉన్నాయి. లక్ష్మీపార్వతి గారు చెప్పినట్లు బోర్డులు వ్రాయడంలో తప్పు ఉండవచ్చు. కాని మనం తెలుగులో వ్రాయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ రోజు వైన్ షాప్స్ అని, లిక్కర్ అని

అంటాము· గతంలో దీనిని వారుణి వాహిని అని అనేవారము· ఇటువంటి సందర్భాలలో మనకు కొంత బాధ కలుగవచ్చు· సంస్కృతం మిశితంగా పేరు పెట్టడం వల్ల సచివాలయంలో కూడా ఆ పేర్ల వల్ల ఇబ్బంది పడుతున్నాము· సంస్కృతంలో కొన్ని పదాలు చాలా కఠినంగా ఉంటాయి· తెలుగు భాష కూడా చాలా సులభమైనది, కఠినమైనది· ఎందుకంటే లక్ష్మీపార్వతిగారు చెప్పినట్లు తెలుగులో 56 అక్షరాలున్నాయి· అందువల్ల తెలుగుభాష కఠినమైనదని అర్థం అవుతుంది· మనం తెలుగుదేశంలో, తెలుగు రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాము· తెలుగు పట్ల నిర్లక్ష్యం వహించకూడదు· తెలుగు పట్ల శ్రద్ధ వహించాలి· అన్ని రంగాలలో తెలుగును అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి· చివరకు కోర్టులలో కూడా తెలుగును అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి· మనకు ఉన్న చట్టాలను, జీ·ఓ·లను, ఆంగ్లంలో ముద్రించబడిన పుస్తకాలు కూడా తెలుగులో రావాలని మీ ద్వారా కోరుకుంటూ, చర్చించడానికి ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె·జయరామ్ (సింగనమల):·· అధ్యక్షా, ఈ తీర్మానంపైన చాలా వివరమైన చర్చ జరిగింది· భాషా ప్రయుక్తరాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఏ భాష మాట్లాడే వారికి, ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసినదే· ప్రభుత్వం పరంగా ఏదైనా ఒక పని జరిగితే వేరే భాషలో ఉన్నట్లయితే, దాని గురించి అర్థం తెలవక అనర్థాలు జరగవచ్చునని, ఏ భాష బాట్లాడేవారికి అనుగుణంగా, వారికి రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది· తెలుగు ఎక్కువ మాట్లాడేవారున్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయడం జరిగింది· చాలావరకు ఇంగ్లీషులో ఉన్న చట్టాలను అర్థం చేసుకోవడం కష్టం అవుతుంది· రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా గెజిట్‌లో ప్రజలందరికి తెలుస్తుందనే భావం ఉంది· అది తెలవక పోతే తప్పు కాదని, తెలుసుకోవడం మీ విధి అనడం భావ్యం కాదని కూడా ఒక భావం ఉంది· అందువల్ల మనకు తెలిసిన భాషలో ప్రభుత్వం పరమైన నిర్ణయాలున్నట్లయితే, అందరికీ తెలుసుకొనటానికి వీలుంటుంది· అప్పుడు కూడా తెలియదంటే క్షంతవ్యం కాదు· తెలుగును అధికార భాషగా చేయాలి· ఈ విధంగా ఉన్న సమయంలో, మనం జరుపుతున్న ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులో ఉండడం వల్ల చాలా సౌకర్యంగా ఉంటుందనే వినయం అందరికీ తెలిసినదే, ఇదివరకు పున్న
1·20 చట్టాలన్నింటిని తెలుగులోకి అనువదించి వాటిని అమలు పరచాలనేది ఈ తీర్మానం·
మ· ఈ తీర్మానం బలపరచ దగిందే అయినా అన్ని చట్టాలనూ వెంటనే తెలుగులోకి అనువదించాలంటే కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు వున్నాయనేది అందరికి తెలిసిన విషయమే· క్రమేపీ వాటిని అనువదించి తెలుగును అధికార భాషగా అందరికీ అర్థమయ్యేరీతిలో తీర్చిదిద్దితే బాగుంటుందని నా అభిప్రాయం· అయితే ఈనాడు కొన్ని ఇంగ్లీషు పదాలను శాసనసభలో ఎంత ధీగా వాడతామో పల్లెటూళ్లలోనూ అంతే

యథేచ్ఛగా ఇంగ్లీషు పదాలను వాడడం జరుగుతోంది. పల్లెటూళ్ళలో కొన్ని తెలుగు పదాలను ఉపయోగిస్తే అవి అర్థంకాని పరిస్థితి కూడా వుంది. అందువల్ల ఈ పరిష్కితివి దృష్టిలో పెట్టుకొని సరళమైన తెలుగులో – అంటే వేమన గారి పద్యాలు విషిధంగా వున్నాయో ఆ రీతిలో పామరులకు కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో తెలుగులోనికి చట్టాలను అనువదిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇకపోతే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చేవారి గురించి కూడా చెప్పడం జరిగింది. పొరుగు రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి ఎవరైనా వచ్చినప్పుడు వారికి తెలుగు రావాలనే సిద్ధాంతం లేదు. ఈ భాష రాదు కూడా. కాబట్టి ఇంగ్లీషు అనుసంధాన భాషగా ఉండాలి. అప్పుడు పొరుగు రాష్ట్రాలనుంచి వచ్చినవారికి ఇబ్బంది వుండదు. ఇక్కడ వున్న బోర్డులు తెలుగులో లేవని గౌరవ సభ్యులు చెప్పారు. అయితే ఇక్కడ వున్న అధ్వాన్నమైన పరిస్థితి ఏమిటంటే హైదరాబాదులో మన్న బోర్డులన్నీ తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ వున్నా వాటిపై వాల్ పోస్టర్స్‌ను వేస్తూ చేయడం వల్ల బోర్డులు కనిపించడంలేదు. వాటినితొలగిస్తే బాగుంటుంది. ఇది అసెంబ్లీకిపోయేదారి, ఇది సెక్రటేరియట్‌కు పోయే దారి అని స్పష్టంగా వ్రాశారు. కానీ దురదృష్టవశాత్తూ వాటిపై సినిమా పోస్టర్సో లేక పార్టీల పోస్టర్సో అంటించడం వల్ల బోర్డులన్నీ చీం వ్రాసింది కనిపించడంలేదు. కాబట్టి ప్రభుత్వం పోస్టర్లను తొలగించి బోర్డులు స్పష్టంగా కనపడేట్టు చేస్తే బాగుంటుంది. ఇక అశోక్ గజపతి రాజుగారి తెలుగుపై కామెంట్ చేశారు. కానీ మాట్లాడే తీరు ఒక రకంగా వుండవచ్చు కానీ వారు మాట్లాడే తెలుగు భాష చాలా చక్కగా వుంటుంది. వారి భాష చాల చక్కగా వుంటుంది. అశోక్ గజపతిరాజుగారు తెలుగు భాషను నేర్చుకొనేందుకు చేసిన కృషి ప్రతి ఒక్కరూ చేస్తే చాలా చక్కటి తెలుగును మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. ఆ విధంగా కృషిచేస్తే అసెంబ్లీలో చక్కటి తెలుగును మాట్లాడవచ్చు. అందువల్ల ప్రతిఒక్కరూ అందుకు ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. అట్లాగే కొంత మంది రామారావుగారు తెలుగుదేశం పార్టీని ఏర్పాటుచేసింది తెలుగు భాషను అభివృద్ధి చేయడానికే అని చెప్పారు. రామారావుగారు ఎప్పుడైనా తెలుగు భాష గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు –

"తెలుగదేల యన్న దేశంబు తెలుగు
వీను తెలుగు వల్లభుండ తెలుగొకండ
ఎల్ల నృపులు గొలువ ఎఱుగవే బాసాడి
దేవ భాషలందు తెలుగు లెస్స".

అని మొట్టమొదట చెప్పి ఇతర విషయాలు చెప్పేవారు. వారు చాలా డిగ్నిఫైడ్‌గా, అర్థవంతంగా చెప్పేవారు. తెలుగుయొక్క మర్యాదను కాపాడాలని స్ఫురించే విధంగా వారు మాట్లాడేవారు. అందువల్ల నేను మనవిచేసేది ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి – ఎంతమే

సాధ్యంకాకపోవచ్చు కాని సాధ్యమైనంత త్వరలో ఈ చట్టాలను తెలుగులో వ్రాయిస్తే బాగుంటుందన్న అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను· ఆ ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎం· రంగారెడ్డి:– అధ్యక్షా, నేను ఫైనాన్స్ మినిస్టరుగారిని చూడగానే ఆయన నవ్వారు· ఎందుకంటే ఫైనాన్స్ మినిస్టరుగారి తెలుగు గురించి ఒకసారి చెప్పాలని నాకు ముందే ఉండింది· మన రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో, తెలంగాణాలో, రాయలసీమలో– ఇట్టా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క తీరుగా తెలుగు భాషను మాట్లాడడం జరుగుతోంది· అయితే ఈ మూడు ప్రాంతాలలోని భాషకంటే భిన్నంగా అసెంబ్లీలో ఫైనాన్స్ మినిస్టరుగారు మాట్లాడే భాష మాత్రం చాలా బ్రిహ్మాండంగా ఉంటుంది· ఆయన ఇంగ్లీషులో మాట్లాడుతుంటే గోల జరిగితే తెలుగులోకి పడేసరికి హౌజ్ అంతా స్మైలెంట్‌గా అయ్యే స్థాయిలో ఫైనాన్స్ మినిస్టరుగారి తెలుగు భాష వుంటుంది· వారు అంత బ్రిహ్మాండంగా మాట్లాడతారు· వారు ఇప్పుడు జవాబు చెప్పేది వుంది కాబట్టి తెలుగు భాషను తప్పకుండా అమలు చేస్తామని వారు చెప్పాలనే నేను ఈ విషయం చెపుతున్నాను· ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో 80 శాతం ప్రజానీకం తెలుగు మాట్లాడేవారు ఉన్నారు· ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషలోనే వ్యవహారాలు జరగాలని కోరేవారు ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కువ మంది వున్నారు కాబట్టి తప్పకుండా తెలుగు భాషను అమలు చేయాలని మీద్వారా కోరుతున్నాను· ఇకపోతే ఈనాడు మనకు కంప్యూటర్ యుగం వచ్చింది· గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వపరంగా నడిపే పాఠశాలలలో విద్యార్థులకు తెలుగులోనే విద్యను బోధిస్తున్నాం· అదే పట్టణాల విషయానికి వస్తే పిల్లలంతా కాన్వెంట్ స్కూళ్లలోనే చదువుతుంటే కనీసం తెలుగు పేపర్ కూడా చదవలేని పరిస్థితి ఈనాడు ఉంది· అది కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది· ఈనాడు విద్యపై ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి పాఠశాలల్ని నిర్వహిస్తున్నప్పుడు పరిపాలనా భాషగా తెలుగును అమలుచేయడానికి పూనుకోవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా ఈనాడు కంప్యూటర్స్ వచ్చాయి· అయితే కంప్యూటర్ కార్యక్రమాలను ఇంగ్లీషులోనే నిర్వహించడం జరుగుతోంది· అట్టా కాకుండా కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను అన్ని శాఖలలో కంప్యూటరైజేషన్ రావాలి, అన్ని కార్యక్రమాలకు కంప్యూటర్లను వాడితే బాగుంటుందని మనం ఆలోచిస్తున్నాం· అందువల్ల కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను తెలుగులో తేవడానికి ప్రయత్నం చేయాలి· ఈరోజున నూటికి 80 శాతం గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రజానీకానికి ఇంగ్లీషు రాని పరిస్థితి ఉంది· అందువల్ల ప్రభుత్వ కార్యకలాపాలన్నీ తెలుగులోనే నిర్వహించాలి· అట్లాగే ఆర్·టి·సి· బస్సులమీదగాని, ఆరోగ్య కేంద్రాలను సూచించే బోర్డులుగానీ తెలుగులో వుండాలి· అయితే ఈనాడు హైదరాబాదులో పరిస్థితి చూస్తే రహదారులను సూచించే బోర్డులుగాని, కాలనీలను సూచించే బోర్డులుగాని ఇంగ్లీషు భాషలోనే వున్న పరిస్థితి ఉంది· హైదరాబాదు నగరంలో వున్న వారు వాటిని చదువుకొంటారు, ఎట్లాగూ వారికి ఇంగ్లీషు వస్తుంది, అయితే రాష్ట్రంలోని వలుమూలలనుంచి ఇక్కడికి వచ్చే ప్రజానీకానికి ఇబ్బంది కలగకుండా ఇంగ్లీషు భాషతోపాటు తెలుగు భాషలోనూ బోర్డులను వ్రాయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను·

1·30 మ· | అయితే ఈనాడు ముఖ్యంగా ఎందుకు అంటున్నాను అంటే హైదరాబాదు నగరానికి ఒక ప్రత్యేకత ఉంది. దానిని దృష్టిలోపెట్టుకుని, మంత్రిగారు తెలుగును తప్పకుండా రాష్ట్రమంతటా కూడా అధికార భాషగా అమలు జరిగేట్లు చూడాలి. పేపర్ మీదనే కాకుండా, వాస్తవంగా అమలు జరిగే విధంగా చర్య తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్ (తెనాలి):- అధ్యక్షా, అనధికార తీర్మానం తెలుగు భాష గురించి చర్చస్తున్నందుకు చాలా సంతోషం. అధికార భాషగా తెలుగు ఉండాలని కోరే వారిలో నేనూ ఒకడినే. అయితే ఇది ఒక్కసారిగా మార్పు చేస్తే కొన్ని ఇబ్బందులు వస్తాయి. వాటిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఉదాహరణకి బోధనా భాషగా తెలుగును పెట్టాలని చాలా మంది కోరారు. అమలు జరుగుతోంది. వాస్తవంగా ఆచరణలో ఈ బోధనా భాష, తెలుగులో డిగ్రీలు పొందితే, అందరికి మన రాష్ట్రంలో ఉద్యోగాలు ఇచ్చే స్థితిలో మనం ఉన్నామా? దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. తెలుగులో డిగ్రీ తెచ్చుకుని, ఇక్కడ ఉద్యోగం దొరకక, బయట రాష్ట్రానికి పోతే అక్కడి భాష రాక, భావి తరం వారు ఇబ్బంది పడితే, వారికి అన్యాయం చేసిన వారం అవుతాము. తెలుగు బోధనా భాషగా ఉండవచ్చును. జాతీయ భాషగా పిండీ, అనుసంధాన భాషగా ఇంగ్లీషును ప్రోత్సహించ వలసిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆదేశాలు వస్తాయి. ఉదాహరణకు నేను మునిసిపల్ ఛైర్మన్‌గా ఉండగా మునిసిపల్, అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఒక తాఖీదు వచ్చింది. The entire transaction shall be in Telugu language only. అని ఇంగ్లీషులో వచ్చింది దానిని బట్టి ఎంతవరకూ ఆచరణ సాధ్యమో ఆలోచించాలి. రంగారెడ్డి గారు చెప్పారు. ప్రాంతానికి, ప్రాంతానికి భాష తేడా ఉంది. ఉదాహరణకి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ జనార్థన్‌రెడ్డిగారి తెలుగు అర్థం చేసుకోవాలంటే...

(ఇంటరప్షన్)

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- ఫ్లోర్ లీడర్ పేరు ఎందుకు? చెప్పేది చెప్పమనండి.

శ్రీ ఆర్. రవీంద్ర నాథ్:- ప్రాంతానికీ, ప్రాంతానికీ తేడా ఉంది. ఒప్పుకుంటాము. అశోక్‌గారు మాట్లాడతారు. అయితే రెండిటికీ తేడా ఉంది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- ముఖ్యమంత్రిగారి భాషలో కూడా తేడా ఉంది.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్:- దానిని తెలుగు కాదు అనలేము. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది తెలుగు భాష అభివృద్ధి కోసం, తెలుగు జాతి అభివృద్ధి కోసం అనేది

సమగ్రవంతం. లోక్‌సభ సభ్యులు తెలుగులో మాట్లాడతారు. ఎటువంటి అరమరికలు లేకుండా తప్పులు లేకుండా, స్పష్టంగా మాట్లాడుతారు. క్రమేణా దీనిని పాలనాపరంగా అధికార భాషగా తేవాలి. ఒక్కసారిగా దీని ఉపయోగం కంటే అనర్థాలే ఎక్కువ ఉంటాయని భావిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.సాంబయ్య:– అధ్యక్షా, తెలుగు భాష ప్రభుత్వ కార్యకలాపాలు, అసెంబ్లీలో చర్చలతో ప్రముఖంగా ఉండాలనేది చాలా ముఖ్యమయినది. ఇది చాలా అవసరం కూడా. భాష యొక్క ప్రాధాన్యత ఏమంటే, భాష మన యొక్క, ప్రజల యొక్క మనోగతాన్ని, అభిప్రాయాలను మరొకరికి తెలియచేసేది. అది మాతృభాష అయితే సులువుగా ఉంటుంది. కన అభిప్రాయాలను నిష్కర్షగా, నిక్కచ్చిగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. పరాయి భాషలో అయితే ఇది సాధ్య పడదు. మాతృభాషలోనే సాధ్యపడుతుంది. అటువంటిది కొన్ని మందికే రెస్ట్రిక్ట్ చేసి, ప్రభుత్వ కార్యకలాపాలలో కాని అసెంబ్లీ డిస్కషన్స్‌లో కాని కొన్ని మంది ఇంగ్లీష్ వచ్చిన వారికే పరిమితం చెయ్యడం ధర్మం కాదు. ఇక్కడ ఏం మాట్లాడినా, ప్రభుత్వ ఆర్డర్స్ ఎట్నా వచ్చినా, కామన్ మ్యాన్‌కి, తెలిసే భాషలో మార్చించడం చాలా అవసరం. ఏం చేసినా ఇంగ్లీషులోనే చేసి, సరిగ్గా సమాధానం చెప్పలేదు అంటే చెప్పే పరిస్థితి కాదు. మాతృభాషలో చెబితే, ఆర్డర్స్ తెలుగులో ఉండే వ్యుయించే అవకాశం ఉంటుంది. భాషకు అవధులు లేవు. ఫారిన్ వర్డ్స్ ఉన్నాయి అనడానికి కేలు లేదు. భాష ఎప్పుడయినా అనేక భాషల నుంచి బారో చేస్తే, భాషకు రిచ్‌నెస్ ఉంటుంది. ఈ రోజు ఇంగ్లీషు భాష అగ్ర భాషగా నిలిచింది. ప్రపంచ భాషలలో కలవని మాటలు లేవు. మన దేశంలో 15 అఫిషియల్ లాంగ్వేజెస్ ఉన్నాయి. మన తెలుగులో ఉండే మాటలు కూడా ఇంగ్లీషులో చేరుస్తున్నాను. బండిట్ అనేది ఉంది. రకరకాల పదాలు ఇంగ్లీషులో చేర్చుడ్డాయి. 21వ శతాబ్దంలో ఎంటర్ కాబోయే ముందు వాక్ ఆఫ్ మీనింగ్స్ ఎక్స్‌ప్రెస్ చేసే భాష ఇంగ్లీషు. ఇంగ్లీష్ పింటున్నాము. అదంతా ఇంగ్లీష్ అనుకుంటే మన భ్రమ. ఇంగ్లీష్ వేరు, లాటిన్ ఉంది గ్రీకు ఉంది. అరిస్టాటిల్ నుంచి తీసుకుంటే ఫిలాసఫీ, మెడిసిన్ వేస చెప్పిన మాటలు లాటిన్, గ్రీకు మాటలు పింటాము. అది అంతా ఇంగ్లీషు అని అనుకుంటాము. కాని కాదు. ఈ రోజు 11 ఎ.ఎం. అంటాం, 2 పి.ఎం అంటాం. అది ఇంగ్లీషు అనుకుంటాము కాని అది లాటిన్. ఎ.ఎం. అంటే యాంటీ మెరిడియమ్. బిఫోర్ మెరిడియమ్. పి.ఎం. అంటే పోస్ట్ మెరిడియమ్. దానిని మామూలు ఇంగ్లీషుగా అనుకుంటాము. కాబే లాటిన్ లాంగ్వేజ్. తెలుగు పిన్న వారికి, తెలుగు ఒక్క అక్షరం రాకపోయినా, వినడానికి చాలా ఇంపుగా ఉంటుంది. అందుకే ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అంటారు. ఒపెరా ఎండింగ్ ఉండేది ఇటాలియన్, తెలుగులోనే. తెలుగు అంటే ఎంతో స్వీట్‌గా ఉంటుంది. మాట్లాడేటప్పుడు బాగుంటుందని అంటుంటే వింటాము. తెలుగు, తమిళం వంటి మాతృ భాషలలో అయితేనే మనోభావాలను నిక్కచ్చిగా, షేడ్స్ ఆఫ్ మీనింగ్స్‌ను ఎక్స్‌ప్రెస్ చేసే అవకాశం ఉంటుంది. మరొక ఎక్స్‌ర్డ్ లాంగ్వేజీలో అటువంటి దానికి అవకాశం లేదు. మన అసెంబ్లీలో కాని, గవర్నమెంట్ ఆర్డర్స్‌లో ఖచ్చితంగా తెలుగులో ఉంటేనే న్యాయం చేసిన వారం అవుతాము. తెలుగులోనే ఉండాలని ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

1.40

ము. శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్ష, మన భారతదేశంలోనే విభాజా తెలుగు మరి రాష్ట్రానికి సంబంధించిన భాష అయినప్పటికి కూడా తెలుగు భాషకు ప్రత్యేకమైన విశిష్టత ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంది అన్నది మనం గమనించవలసిన అవసరం ఉంది. హిందీ తరువాత మన తెలుగు భాషకు ప్రత్యేకత ఉంది. అలాగే తెలుగు భాషకు ఒక గౌరవం కల్పించే దానిలో గతం నుంచి ఉన్నప్పటికీ స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ప్రవేశ పెట్టిన అనేక చర్యల కారణంగా దేశ వ్యాప్తంగా తెలుగు భాషకు తెలుగు వాడికి ఒక ప్రత్యేకత వచ్చిందన్నది దృష్టిలో పెట్టుకోవాలి. తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి అనేక రకాలైన చర్యలు గత ప్రభుత్వంలో కూడా చేపట్టాయి. గౌరవ సభ్యులు అనధికార తీర్మానం ప్రవేశ పెట్టినప్పటికీ ఇటువంటి ఆలోచనా, ఇటువంటి నిర్ణయాలు గత ప్రభుత్వాలు చేపట్టాయి. కాని ఆచరణలో అమలు జరగని పరిస్థితిలో గత్యంతరం లేని పరిస్థితిలో తిరిగి అనధికార తీర్మానం ప్రవేశపెట్టవలసి వచ్చింది. ఇప్పటికైనా చేస్తారా, లేదా అన్న సందేహంలో ఉండగా ఈ పర్వ రావడం చాలా సంతోషం. అధికార భాషా సంఘం ఉంది కాని అది ఏ మేరకు పని చేస్తున్నదో, ఆ సంఘం ఇచ్చిన నిర్ణయాలు ఏమిటో, సిఫారసులు ఏమిటో అవి ఏ మేరకు ప్రభుత్వం సేకరించిందో, స్వీకరించిందో అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది.

తెలుగు భాషకు సంబంధించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. యాక్సిస్, జి.ఓలు తెలుగులో రావలసిన అవసరం ఉంది. ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా తెలుగులో రావాలని చెప్పుకుంటున్నాము. అయినా అమలు జరగని పరిస్థితి ఉంది. చట్టాలకు సంబంధించి సామాన్య ప్రజానీకం తెలుగులో కోరాలంటే తెలుగులో ఉంటే ఎక్కువ ఉపయోగకరం అని ప్రకటన చేసినప్పటికీ లేబర్‌కి సంబంధించి తప్ప మిగిలిన చాలా వాటిలో అమలు జరగడం లేదు. చట్టాలకు సంబంధించి అమలు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మన తెలుగు భాషను ఉద్ధరించడానికి తెలుగు మహాసభలు జరుగుతున్నాయి జాతీయ మహాసభలు, అంతర్జాతీయ ప్రపంచ తెలుగు మహా సభలు జరుగుతున్నాయి. నాకున్న ఇంటరెస్టును కొద్ది నేను కూడా తెలుగు బి.ఎ చేశాను. అంతర్జాతీయ మహాసభలకు యునైటెడ్ స్టేట్స్‌లో అటెండ్ అయ్యాను. తెలుగు మహాసభలలో కూడా ఉపన్యాసాలు అవి అంగ్లంలో జరిగాయి. భవిష్యత్తులో ఇదలాంటివి కొనసాగకుండా కొన్ని చర్యలు తీసుకోవాలి. ఇవి ఖచ్చితంగా అవసరం. వాస్తవ దృక్పథంతో ఆలోచిస్తే కొన్ని పదాలకు అర్థాలు విరుద్ధంగా ఉండవచ్చు. మాట్లాడడానికి, ఉచ్ఛరించడానికి వీలుగా ఉండవు. అలాంటప్పుడు ఆ మాటల గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. వాస్తవంగా తెలుగు భాషను ముందుకు తీసుకు వెళ్లడానికి చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషకు సంబంధించి తెలుగు బ్రెష్ నేర్చుకున్న వారికి కంపల్సరీగా ఉద్యోగాలు లభిస్తాయన్న గ్యారంటీ ఉండేలాగ ప్రోత్సాహకాలు ఉండేలా చర్యలు చేపట్టాలి.

కోర్టులో జరిగే వాద ప్రతివాదాలు కూడా ఇదే దుర్భరమైన పరిస్థితి. సాక్షులు తప్ప న్యాయవాదులు తెలుగు మాట్లాడే పరిస్థితి లేదు. విచారకరమైన విషయం. సాక్షులు తెలుగులో మాట్లాడిన దానిని, న్యాయవాది తెలుగు వాడైనా తెలుగు తెలిసినా కూడా దానిని ట్రాన్స్‌లేట్ చేయించడానికి గంటల తరబడి, రోజుల తరబడి తీసుకుంటున్న పరిస్థితి ఉంది. నానా రకాలైన ఇబ్బందులున్నాయి. తెలుగును ఉద్ధరించడానికి దేశా వ్యాప్తంగా కృషి చేయాలి. తెలుగుకు ఉన్న గౌరవాన్ని పెంచేలాగ చర్యలు తీసుకోవాలి. సామాన్య ప్రజలు అర్థం చేసుకునేలాగ తెలుగును ఉద్ధరించాలి.

గుజరాత్ రాష్ట్రంలో గుజరాతీ భాషను ముందుకు తీసుకువెళ్లడానికి ఆ ప్రభుత్వం పెద్ద ఎత్తున వెచ్చించింది. అంతర్జాతీయంగా యున్నైటెడ స్టేట్స్‌లో, లండన్‌లో ఇతర ప్రాంతాలలో కూడా గుజరాత్ భాషకు సంబంధించి ప్రత్యేకమైన సంస్థల ద్వారా అక్కడ స్థిరపడిన ఎన్.ఆర్.ఐ లు వారి భాషను మర్చిపోకుండా ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు వారు యున్నైటెడ్ స్టేట్స్ నుంచి ఆంధ్ర రాష్ట్రానికి వస్తే తల్లిదండ్రులు కావచ్చు, తాతా మనవళ్లు కావచ్చు తెలుగు మాట్లాడితే వారేమి మాట్లాడుతున్నారో తెలుసుకోలేని దౌర్భాగ్య పరిస్థితి. ఇటువంటి పరిస్థితి రాకుండా చేయాలి. ప్రభుత్వం ఇప్పటికైనా నిర్దుష్టమైన ప్రణాళికలు వేసుకొని అవి అమలు చేయడానికి కావలసిన పద్ధతులు తీసుకోవాలి. ఆ విధంగా అమలు జరగకపోతే దానికి ఒక వర్గ ఉంటుందనే భయాన్ని కలుగజేసేలాగా చర్యలు చేయడం ద్వారా తప్ప తెలుగు మాట్లాడే, తెలుగును గౌరవించే సరిస్థితి లేదు. ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్, ఐ.పి.ఎస్ ఆఫీసర్స్ ఇద్దరు, ముగ్గుర్ని ఇంటర్వ్యూకి పిలిస్తే తెలుగులో మాట్లాడేవారిని గౌరవించరు. ఇంగ్లీషు మాట్లాడే వారికి గౌరవాన్ని ఇస్తున్నారు. వారిని కూర్చోబెట్టి మాట్లాడతారు. ఇటువంటి పద్ధతిలో కాకుండా తెలుగును గౌరవించే పద్ధతిలో ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. ఈ తీర్మానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:– అధ్యక్షా, ఈరోజు బుజ్జిగారు ఒక తీర్మానాన్ని పెట్టడం జరిగింది. ఆ తీర్మానం భావన గురించి ఎవరికీ బేదాభిప్రాయం లేదు. నేను తెలుగులో మాట్లాడడానికే ప్రయత్నం చేస్తున్నాను. అయితే నన్ను కొందరు ప్రోత్సహిస్తున్నారు. ఫర్వాలేదు అశోక్ తెలుగు మాట్లాడగలుగుతున్నాడని అంటున్నారు. అలా అంటున్నప్పుడు నాకు చాలా సంతోషం అవుతుంది. కాని కొందరు మాత్రం నేను ఏమి మాట్లాడినా నేను మాట్లాడే భాష తెలుగు కాదని భావించే మిత్రులున్నారు. అది కూడా ఒక పక్క ఉంది. తెలుగుమ మన రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా అమలు చేయడంలో క్రోనోలాజికల్ సంఘటనలు చేస్తే కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం అవుతాయి. చట్టం మనం చేసింది. ఆ యాక్ట్ ఎన్‌ఫోర్స్ అయింది 1996 లో. అప్పుడు తాలూకా స్థాయిలో, గ్రామ స్థాయిలో 1966లో తెలుగుని అమలు పరచే ప్రయత్నం జరగడం 1968 లో దీనికి ఇద్దరు అడిషనేస్ కలెక్టర్స్‌తో రెండు విభాగాలుగా విస్తరించడం జరిగింది. 1971 నుంచి 1973 వరకు దేవాదాయశాఖ, విద్యాశాఖ, పశుసంవర్థకశాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీ రాజ్‌కు ఆ సంవత్సరాలలో విస్తరించడం జరిగింది. 1976లో జిల్లా స్థాయిలో విస్తరించడం జరిగింది. 19883 లోనే మన రాష్ట్ర స్థాయిలో సచివాలయంలో తీసుకురావడం జరిగింది.

1.50 మ. | 1987లో మన బిల్స్, సవరణలు కూడా తెలుగులో ప్రవేశపెట్టడం అయింది. 1988లో అధికారికంగా ఉన్న ప్రతి కరస్పాండెన్స్ మొత్తం అంతా తెలుగులోనే ఉండాలని తీసుకురావడం జరిగింది. 1992లో ఆర్డినెన్స్‌లు, గవర్నమెంట్ నోటిఫికేషన్స్ కూడా తెలుగులోనే ప్రచురించాలని నిర్ణయం తీసుకోవడం అయింది. అక్కడి నుంచి చూస్తే మన చట్టాలలో కానీ సెంట్రల్ యాక్ట్స్‌లో కానీ మాపే 129 ఇప్పటికే తెలుగులో ప్రచురించడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అప్రూవ్ చేసింది. 129 ట్రాన్స్‌లేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం అమోదించింది. కేంద్ర చట్టాలలో 49 తెలుగులో ప్రచురించడం జరిగింది. ప్రింటింగ్‌ప్రెస్ వద్ద ప్రచురణకు ఉన్నవి 37. ఇంకొక 43 చట్టాలను ట్రాన్స్‌లేట్ చెయ్యాలని. ప్రచురించాలని ఉంది. వేరియస్ స్టేజెస్‌లో అప్రూవల్ కోసం ఉన్నాయి అని తమరి ద్వారా మనవి చేస్తున్నాము. రాష్ట్ర చట్టాలకు వచ్చేసరికి, 82 చట్టాలు ఇప్పటికే తెలుగులో ప్రచురించడం అయింది. 193 చట్టాలు రెడి అయి, ప్రింటింగ్ ప్రెస్‌లో పబ్లికేషన్ కావడానికి ఉన్నాయి.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అవన్నీ ఒక్కొక్క సెట్ చొప్పున ఎం.ఎల్.ఎ లందరికీ ఇప్పించండి.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:– పర్టిక్యులర్‌గా రాఘవరెడ్డిగారికి కావాలంటే ఒకటి ఇస్తాము. అందరికీ ఉచితంగా ఇప్పించాలంటే నావల్ల కాదు. కావాలంటే కొనుక్కోడానికి ఉన్నాయి. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– డబ్బు డబ్బు అంటారు మంత్రిగారు ప్రతిదానికి. ఫ్రీగా ఎందుకు ఇవ్వరు?

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:– చిక్కు ఒకటి ఉంటుంది. ఇతరత్రా ప్రాబ్లమ్ రాలేదు. ప్రాబ్లమ్ ఎక్కడ ఉందంటే మన శాసన సభ రూల్స్‌లో ఉంది. శాసన సభ రూల్స్‌లోగల ప్రాబ్లమ్‌ని ఈ తీర్మానం ద్వారా మనం పరిష్కారం చెయ్యగలమని నేను అనుకోవడం లేదు. ఆ రూల్ ఎమంటే, ఇతర రాష్ట్రాలలో వారు బ్యూ కాపీస్, చట్టం అయిన తదుపరి ఉండేవి, ఆ కవీస్ స్పీకర్‌గారి సంతకంతో వెళ్లేవి ఇంగ్లీషు భాషలో ఉన్నాయి. దాని వల్ల గవర్నరు గారు తెలుగు భాష చట్టాలు అప్రూవ్ చెయ్యడం లేదు. మళ్లీ ట్రాన్స్‌లేట్ చేయడం అవుతోంది. రూల్స్ మార్చుకోవాలి. మన చట్టాలు అన్ని ఇక్కడి తీర్మానం ప్రకారం తెలుగులోనే ఉండాలని గౌరవ సభ్యులు చెబుతున్నారు. వారి భావంతో నేను ఎకీభవిస్తున్నాము. భేదాభిప్రాయం లేదు. కాని రూల్స్ మార్చాలి. దానికి ఈ తీర్మానం వల్ల సాధ్యం కాదు కనుక అందరూ అంగీకరింస్తున్నారు కనుక స్పీకర్‌గారు రాగానే రూల్స్ మార్చడానికి అడిగి, మార్పించుదాము. ఇతర రాష్ట్రాలలో వారి భాషలో ఎట్లా పంపుతారో ఆ విధంగా పంపడానికి హామీ ఇస్తున్నాము, తెలుగులో అందరి సహకారంతో చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులు కొడ్డి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– ఎకగ్రీవంగా దీనిని ఆమోదిస్తే అందరికీ విశ్వాసం కలుగుతుంది·

శ్రీ పి· అశోక్ గజపతి రాజు:– ఒ·కె· అయితే నా అభిప్రాయం ఏమంటే, ఈ తీర్మానం ఉద్దేశం తెలుగులో రావాలని అని· నా ఉద్దేశం కూడా అదే· ఎట్లా మార్చి తెలగులో తేవాలి అనేది ఉంది· తీర్మానం చేసి, అది చెయ్యడం మానేసినా, ఎన్ని తీర్మానాలు చేసినా అమలు కాదు· ఈ తీర్మానం చేశామా లేదా అనేది కాదు అమలు మాత్రం ఖచ్చితంగా చెయ్యాలి· లేకపోతే వృధా అవుతుంది అనేది నా భావన· లిటరరీ పాయింట్ కాదు· లిటరరీ పాయింట్ గురించి మాట్లాడారు· అవన్నీ నాకు సరిగ్గా తెలీదు· నాకు ఒకటే తెలుసు· చాలా డైలెక్ట్స్‌తో ప్రతి భాషా ఉంది· ప్రాంతాలను బట్టి వేరియేషన్స్ ఉన్నాయి· దాని వల్ల రిచ్‌నెస్ ఉంది· శ్రీకాకుళం తెలుగు ఒక రకంగా, నెల్లూరు తెలుగు మరొక రకంగా ఉంటుంది ఉచ్చారణ తేడా ఉంటుంది· రంగారెడ్డిగారి తెలుగుకు, ఇనాక్షన్‌రెడ్డిగారి తెలుగుకు తేడా ఉంది· ఏ జిల్లానో నాకు తెలియదు కాని· బొజ్జ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను· అయన చెబితే సరిపోతుంది·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు అంటున్నారు· తీర్మానం ఉపసంహరించుకోమన్నారు· 80 శాతం ప్రజలు పూర్తిగా ఆధారపడి ఉన్న భాష తెలుగు· అన్ని ప్రభుత్వ చట్టాలలో అమలు చెయ్యడానికి, అధికార భాషగా అమలు చెయ్యడానికి వెంటనే చర్య తీసుకోవలసిందిగా ఈ సభ సిఫారసు చేస్తుంది, అనేది ఈ తీర్మానం· దీనిని అమలు చెయ్యాలని, అన్ని చట్టాలు తెలుగులో చెయ్యాలని అంటున్నాము· చట్టం, నియమ నిబంధనలు అన్ని తెలుగులో అమలు చెయ్యాలి· తెలుగును పూర్తిస్థాయిలో అమలు చెయ్యండి అని మాత్రమే సభ కోరుతోంది· దీని వల్ల మీకు నష్టం లేదు· ఏకగ్రీవంగా దీనిని ఆమోదిస్తే, ప్రభుత్వానికి ప్రయోజనం ఉంటుంది· మీ అభిప్రాయానికి బలం ఉంటుంది· ఎట్లాగూ మీరు అమలు చేస్తామనే అంటున్నారు· కొన్ని లెక్కలు చెబుతున్నారు· చట్టాలు తెలుగులో వచ్చాయి అన్నారు· అవి ఎక్కడ దొరుకుతాయో చెప్పండి· ప్రజలకు మాత్రం ఈ సంగతి తెలీదు· రేపే ఒక ప్రకటన ఇవ్వండి· ఫలానా చోట చట్టాలు,, రూల్స్ తెలుగులో కాపీలు దొరుకుతాయి అని చెప్పండి· తప్పకుండా అక్కడ కొనుక్కుంటారు· మంత్రిగారికి డబ్బు భయం ఉంది· శాసన సభ్యులకు అన్నా ఇవ్వండి· లైబ్రరీలో కూడా తెలుగు కాపీలు లేవు· అది ఇబ్బంది· దయచేసి మాకు సప్లయ్ చేయ్యాలని అడుగుతున్నాము· చేస్తారా? దయచేసి ఇవ్వండి· మనం పెట్టే ఖర్చులో ఒక్క శాతం ఉంటుంది· ఇదేం వృధా కాదు వారికి అన్నీ పీఠాలుగా మేము సహకరిస్తాము· చట్టాలు తెలుగులో చేసి ఇవ్వండి· ప్రజలకు అందుబాటులో ఉంచండి· అప్పుడే ప్రజలకి మీ పరిపాలన అర్థం అవుతుంది· లేకపోతే కాగితాల మీదనే ఉంటుంది తప్ప, ఆచరణకి ఉండదు·

2.00 | శ్రీ పి.అశోక్ గజపతిరాజు:– అధ్యక్షా, మేము తెలుగు భాషను కాంప్రహెన్సివ్‌గా
మ. | చేయదలచుకోలేదు. ఎందుకు వారు వేస్తున్నారో అర్థం కావడంలేదు. వాకు ప్రిసేజ్ ఏమీ లేదు ఈ విషయంలో హౌస్ పాస్ చేస్తే చేయవచ్చు. It is left to the wisdom of the House. దానిగురించి అసలు మాట్లాడడంలేదు. నేను తెలుగు భాషను కాంప్రహెన్సివ్‌లోగా చేయదలచుకోలేదు. వాకు సరిగా రాకపోయినా ఫరవాలేదు. నేను ఏమా అంటున్నానంటే, జబ్బు ఒక చోటవుంది. మందు మరొక చోట పెడితే జబ్బు మాయం అవుతుందంటే నేను నమ్మను అని అంటున్నాను. I have no objection if this is passed unanimously also. But I have a duty.. గౌరవసభ్యులు బొడ్డిగారికి చెప్పడం నా ధర్మం. అవన్నీ ఎలాగూ చేస్తాము. ఈ తీర్మానాన్ని ఆమోదించినా దాని వల్ల నష్టం లేకపోయినా, పెద్దగా లాభం కూడా లేదు. అందరూ ఐక్యంగా వున్నారు ఆ వాదం చెప్పన. There is not a single member who will dispute now. అందుకని రిక్వెస్ట్ చేశాము. కారు, కూడదు, పాస్ కావాలంటే యూనానిమస్‌గా పాస్ చేద్దాము.

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, ఈ అనధికార తీర్మానాన్ని పాస్ చేసే విషయంలో ప్రభుత్వం క్లియర్‌గా వుందని మంత్రిగారు చెప్పారు. వారు తీసుకోదోయే కాంక్రీట్ స్టెప్స్ గురించి తెలిపారు.

(ఇంటరప్షన్స్)

వారు చెప్పింది మేము రెండు గంటలు విన్నాము. మేమందరం మాట్లాడకుండా వోటికి ప్లాస్టర్ వేసుకున్నట్లుగా కూర్చున్నాము. ఈ రిజల్యూషన్ మీద యెస్ డెఫ్‌గా వెళ్లాలంటే మేము కూడా మాట్లాడతాము. నేను లెక్చరర్ని, పండితుడిని కాదు. కాని సభ్యులందరూ మాట్లాడాలి. అనధికార తీర్మానం కనుక వారు మాట్లాడితే గౌరవంగా వుంటుందని భావించి మేము అవకాశం అడగలేదు. బయటకు వేరే మెసేజ్ పోయే అవకాశం వుంది. వారు మాట్లాడారు, వీరు మాట్లాడలేదనే మెసేజ్ బయటకు పోయే అవకాశం వుంది. అందువల్ల మాకు కూడా మాట్లాడే అవకాశం యివ్వండి. వచ్చే శుక్రవారం మేము కూడా మాట్లాడుతాము.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:– దానికి నాకు అభ్యంతరం లేదు. వచ్చే శుక్రవారం కూడా పాస్ చేయవచ్చు. నాకు ప్రిజ్డిం లేదు. ఇంకా ఎక్కువమంది గౌరవసభ్యులు మాట్లాడతామంటే అంతకంటే సంతోషదాయకమైన విషయం ఏమి వుంది. మాకు అభ్యంతరం లేదు. గౌరవసభ్యులు తెలుగులో మాట్లాడితే చాలా సంతోషం. అంతకంటే చెప్పడానికి ఏమి వుంది?

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి:– ఈ తీర్మానాన్ని మరింత లోతుగా మనం చర్చిద్దాము. ఈ తీర్మానాన్ని ఫర్‌దర్ యిన్‌ఫ్లూవ్ చేసి యింకా మెరుగైన తీర్మానం పెడదాము. వచ్చే ఫ్రైడే మేము మాట్లాడతాము. మరింత మంచి పదజాలం పెట్టి తీర్మానంలో పార్టిసిపేట్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– సభను సాయంత్రం 5.00 గంటకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి సాయంత్రం 5.00 గంటలకు సమావేశమగుటకు గాను, మధ్యాహ్నం 2.03 గంటలకు వాయిదా పడింది)

(సభ తిరిగి సాయంత్రం 5 గంటలకు సమావేశమయింది)
(శ్రీమతి కె.ప్రతిభా భారతి అధ్యక్ష స్థానం వహించారు)

ప్రభుత్వ బిల్లు:
1998 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ సవరణబిల్లు (ఎల్.ఎ.బిల్లు 5/1998).

Dr. Kodela Sivaprasada Rao:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 1998 be taken into consideration."

Chairperson:- Motion moved.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, క్లుప్తంగా చెప్పాలంటే, ఈ బిల్లు జె.ఆర్.వై. నిధులకు సంబంధించినది. మన రాష్ట్రానికి చెందిన గ్రామీణ ప్రాంతాలలో చెపట్టే అభివృద్ధి పనులకు జె.ఆర్.వై క్రింద కూటాయించే నిధులను ట్రెజరీలలో ఉంచడం జరుగుతూ వచ్చింది. సెంట్రల్ గవర్నమెంట్ 80 శాతం నిధులిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులను ఇంతవరకు ఇస్తూ వచ్చాం. అభివృద్ధి కార్యక్రమాలకోసం గ్రామ పంచాయితీలకు 70 శాతం ఆఫ్ ది టోటల్ అమౌంట్, 15 శాతం మండలాలకు, 15 శాతం జిల్లా ప్రజా పరిషత్‌లకు ఇవ్వడం జరుగుతుంది. అయితే సదరు నిధుల్ని ట్రెజరీలలో కాకుండా నెషనల్‌ైజ్డ్ బ్యాంకుల్లో పెట్టాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలివ్వడం జరిగింది. ఆ మేరకు ఆర్డినెన్స్ తీసుకొని వచ్చి, క్యాబినెట్ ఆమోదం పొందిన తరువాత ఈ రోజు ఈ బిల్లును తీసుకొనిరావడం జరిగింది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం, 1994కు అమెండ్ చేసి, ఈ బిల్లును చట్టం రూపంలో తీసుకొనిరావడానికి బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ప్రభుత్వ బిల్లు – 1998 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ సవరణబిల్లు
(ఎల్·ఎ·బిల్లు 5/1998)

24 ఏప్రిల్, 1998

శ్రీ టి·జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, కేంద్రంలో శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ పంచాయితీలకు కేవలం ఎన్నికలు జరిపిస్తేనే సరిపోదు, దానికి తోడుగా వాటికి వనరులు సమకూర్చాలని, అప్పుడు మాత్రమే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం అభిస్తుందనే భావనతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్రం నుండి ప్రత్యక్షంగా నిధులు కేటాయించేందుకు జవహర్ రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది· ఈ పథకం క్రింద సంబంధిత నిధులను కేంద్రం నుండి గ్రామ పంచాయితీలకు, మండల ప్రజా పరిషత్‌లకు, జిల్లా ప్రజా పరిషత్‌లకు ప్రత్యక్షంగా నిధులు కేటాయించే విధంగా జె·ఆర్·వై· కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది· తదుపరి, శ్రీ పి·వి· నరసింహారావు ప్రధానమంత్రిగా ఉండగా, గ్రామీన ప్రాంతాలలో ఉండే వ్యవసాయ కూలీలకు కానివ్వండి· రైతు కుటుంబాలకు కానివ్వండి వారికి వ్యవసాయ పనులు లేని సమయంలో పని కల్పించాలనే భావనతో ప్రత్యేకంగా ఉపాధి హామీ పథకం, పనికి ఆహార పథకం అనే రెండు పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది· ఈ రెండు పథకాలకు కేటాయించబడిన నిధుల్ని స్టేట్ ట్రెజరీలలో ఉంచడం జరిగింది· అయితే ఆ నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళింపు చేయడం, లేదా గ్రామ పంచాయితీలు వేరే కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం, లేదా జె·ఆర్·వై· పథకం క్రింద గ్రామ పంచాయితీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నా, ఖర్చు పెట్టలేని పరిస్థితిని కల్పించే విధంగా ఆంక్షలు పెట్టడం జరిగింది· కేంద్రప్రభుత్వం వీటన్నింటిని కూలంకషంగా పరిశీలించి కేంద్రప్రభుత్వం విడుదలచేసే నిధులపై రాష్ట్రప్రభుత్వాల ఆధిపత్యం ఉండకూడదు, అందుకని నిధుల్ని జాతీయ బ్యాంకుల్లోగాని, సహకార బ్యాంకుల్లోగాని, పోస్టాఫీసుల్లో గాని పెట్టి ప్రత్యక్షంగా గ్రామ పంచాయితీలు నిధుల్ని ఖర్చు పెట్టుకునే విధంగా కొన్ని సూచనల్ని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగింది· ఒక విధంగా చెప్పాలంటే ఇది హర్షించదగిన మార్పు· అయితే రాష్ట్ర ప్రభుత్వం తమ స్టేట్ ట్రెజరీలలోనే నిధులు ఉంచడాన్ని కంటిన్యూ చేసే విధంగా అనుమతించాలని కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం జరిగింది· కాని సంతోషకరమైనది ఏమిటంటే, కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఇంటరెస్టును గ్రహించి, రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉండే ఆర్థిక ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని, నిధుల మళ్ళింపుకే అవకాశం కల్పించకూడదనే ఆలోచనతో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వపు రిక్వెస్టును రిజెక్ట్ చేసింది· పంచాయితీరాజ్ వ్యవస్థకు ఆయువు పట్టు అయిన గ్రామ, మండల, జిల్లా ప్రజాపరిషత్‌లు నేరుగా నిధుల్ని ఖర్చు పెట్టుకోవడానికి ఆ విధంగా అవకాశం కేంద్రం కల్పించింది· దానితో తప్పనిసరిగా ఆర్డినెన్స్ తేకొనివలసి వచ్చింది· తప్పనిసరి పరిస్థితుల్లో అయినా రాష్ట్ర ప్రభుత్వం మంచి పని చేస్తున్నందున నేను సంపూర్ణంగా బలపుస్తున్నాను· ఇక ముందు ఈ బిల్లుల ద్వారానే కాకుండా మీ యొక్క అభిప్రాయాల్ని కూడా మార్చుకోండి· ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయితీల అభివృద్ధికి కూటాయించిన నిధులు కూటాయించకుండా, కేంద్ర ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన నిధుల్ని ఇతర కార్యక్రమాలకు మళ్ళింపు చేయాలనే ఆలోచన సరైనది కాదు·

మీకు తెలియంది కాదు మేడమ్ స్పీకర్. పనికి ఆహార పథకం; ఉపాధి హామీ పథకాలకు కేటాయించిన నిధుల్ని జన్మభూమికి మళ్ళింపు చేయడం జరుగుతున్నది. ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో చేస్తే వేరే విధంగా ఉంటుంది. ఇప్పుడు పంచాయితీరాజ్ మినిస్టర్‌గారు ఏమంటున్నారంటే కాంట్రిబ్యూషన్ కలెక్ట్ చేసే హక్కు గురించి చెపుతున్నారు. ఆ హక్కు మీకు ఉండవచ్చు. అంతే గాని, అది మ్యాన్‌డేటర్ కాకూడదు. ఉన్నత వర్గాల వారు పనికి ఆహార పథకం క్రింద అదనంగా నిధులు సమకూర్చుకోవాలంటే సమకూర్చుకోండి. అయితే ఇ.ఆర్.జె. నిధుల్ని మాత్రం జన్మభూమికి మళ్ళింపు చేయడం సరైనది కాదు. ఇది కేంద్రప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాలకు విరుద్ధం...

Dr. Kodela Siva Prasada Rao:- I request the Member not to twist the issue and mislead the House. We are encouraging the people to participate in the Janma Bhoomi.

నేమ ఇంతకుముందే చెప్పాము. జన్మభూమితో ట్వి-అప్ చేయడం లేదు. నేను చెప్పినప్పటికీ మళ్ళీ మళ్ళీ చెప్పడంలో అర్థం లేదు.

ఛైర్‌పర్సన్:- మీరు సబ్జెక్ట్ వైన మాట్లాడండి కేవన్‌రెడ్డిగారూ ..

శ్రీ టి.కేవన్‌రెడ్డి:- రాజకీయం ఎవరు చేస్తున్నారో యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకెనికి తెలుసు. గతంలో ఏమి జరిగిందో మీరు ఆత్మవిమర్శ చేసుకోండి. ఈ రోజు హైదరాబాద్‌లో కలెక్చర్లు కాన్ఫరెన్స్ జరుగుతున్నది. ఇప్పటికైనా మీరు కలెక్టర్లకు ఖచ్చితమైన ఆదేశాలివ్వండి. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్, పనికి ఆహార పథకం క్రింద కూలి పైసలు నిధులకు వివరాలు వసూలు చేయడం ఏదయితే ఉందో అది తప్పనిసరి కాదు. ఇది మాండేటరీ కాదు. ఏ ప్రాంతంలో అయితే వివరాలు చెల్లించడానికి ముందుకు వస్తారో అక్కడ తీసుకోండి. ఎందుకంటే ఈరోజు రాష్ట్రంలో 1100 మండలాలలో 900 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. రాష్ట్రం యావత్తు కరువుతో తల్లడిల్లుతోంది. అటువంటి పరిస్థితులలో మీరు ఎంకరేజ్ చేయడానికి తగినవత్ నిధులు కేటాయించండి. వ్యవసాయ కూలీలకు, రైతాంగానికి పని కల్పించడం కోసం కరువు నిధులు కల్పించండి. ఆ విధంగా కాకుండా మీరు పనికి హామీ ఉపాధి పథకం కొరకు కేటాయించిన నిధులను జన్మభూమికి...

5-10 పా.

Chairperson:- I am sorry Jeevan Reddy Garu, you cannot speak as you like.

Sri T.Jeevan Reddy:- We are supporting the Bill. We are not against the Bill. But at the same time we are cautioning the Government. We are exposing the intentions of the Government. నేను మంత్రిగారిని, రాష్ట్రప్రభుత్వాన్ని కోరేది, యింతవరకు ఏమి జరిగిందని కాదు; దయవుంచి యికముందు అయినా 1 నుంచి 7వ తేదీ వరకూ వెహబ్‌బోయే జన్మభూమి కార్యక్రమంలో పనికి పోమ్...

ఛైయిర్‌పర్సన్:- మీరు సబ్జెక్టు మాట్లాడండి. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- మంచి ఆలోచన చెబితే కూడా వినకపోతే ఎట్లా? ఈ బిల్లును మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాము. కాని మీరు గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కేటాయించబడిన నిధులను మళ్లింపు చేయాలనే ఆలోచన విరమించుకోవాలంటున్నాను.

శ్రీ డి.చినమల్లయ్య:- మేడమ్ స్పీకర్. పంచాయతీరాజ్ మినిస్టర్ గారు ప్రవేశ పెట్టిన బిల్లును మేము మాపార్టీ తరపున బలపరుస్తున్నాము. ఎందుకంటే ఈ డబ్బును దుర్వినియోగం కాకుండా జీతీయబ్యాంకులలో పెట్టినందువల్ల తిరిగి జాతికి ఉపయోగపడే విధంగా తర్వాత మన అవసరాలకు సమయాన్ని బట్టి తీసుకోడానికి ఈ పద్ధతిబాగుంటుంది. అందువల్ల దీనిని మేము బలపరుస్తున్నాము. ఇదివరకు జరిగిన దుబారా యిప్పుడు జరగకుండా యిది ఉపయోగపడుతుంది. ఈ సందర్భంలో సమయం కాకున్నా ఒక విషయం ఉటంకించాల్సిన అవసరం వుంది. పంచాయతీరాజ్ వ్యవస్థ మనకు ఈ రాష్ట్రంలో, దేశంలో గ్రామీణాభివృద్ధికి ఉపయోగపడే వ్యవస్థగా, పరిపాలన వికేంద్రీకరణ జరగాలంటే యిది అల్టర్‌నేటివ్‌గా ప్రజల చేత పాలించబడే, ప్రజా సంక్షేమానికి ఉపయోగపడి, గ్రామాలు బాగుపడి గ్రామ స్వరాజ్యం ఏర్పాటయి, జాతిపిత గాంధీజీ, పండిట్ నెహ్రూలు కలలు గన్న విధంగా వాటిని పూర్తిచేయాల్సిన విధిలో 50 సంవత్సరాలలో ఎటువెళ్లామో ఆలోచించుకోవాలి. నిధులు వుంటే కదా బ్యాంకులలో వేసేది. వచ్చిన నిధులు, కూడా దుబారా అయ్యేలా ఉపక్రమిస్తున్నారే తప్ప వాటిని సక్రమైన విధానంలో గ్రామపంచాయితీలకు ఉపయోగపడేలా అభివృద్ధిచెప్పు పురోగమించడం లేదు. పురోగమించి, యింకా ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. జన్మభూమి కార్యక్రమాలు తీసుకున్న, మరో కార్యక్రమం తీసుకున్నా యిదంతా గ్రామీణ వ్యవస్థను బాగుచేసే ఉద్దేశంతో 50 సంవత్సరాలు తటపటాయించాము. అనేకసార్లు కమీటీలు వేయడం జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ గారు 1957లో బల్వంతరాయ్ కమిటీ వేశారు. వేసి పంచాయతీరాజ్‌కు తూపకల్పన చేశారు. నేను 1957 నుంచి 1977 వరకూ సర్పంచిగా ఏకగ్రీవంగా 20 సంవత్సరాలు వున్నాను. 77వ

సంవత్సరం వరకూ ఏదో ఆసక్తితో, గ్రామరాజ్యాన్ని స్థాపించుదామని వున్నాం. కాని జవహర్లాల్ నెహ్రూ మరణించేక పరిపాలన సౌలభ్యత పేరిట అవలంభించడం జరుగుతోంది. 1977 లో మురార్జీదేశాయ్ గారు ప్రధానమంత్రి అయినాక యిది పూర్తిగా కుంచించుకు పోతోందని పరిపాలన విధానం మృగ్యం అయిపోయి, నిధులు లేక, విధాన నిర్వహణ లేక, పంచాయితీరాజ్ వెనక్కుపోతోందని అశోక్‌మెహతా కమిటీ వేశారు. చాలా పరిశోధనలు చేసిందా కమిటీ. 1985లో అధికారంలోకి వచ్చేక యిందిరాగాంధీ గారు ఒక కమిటీ వేశారు. అది జి.వి.కె.రావు గారి కమిటీ. ఆ తర్వాత 1986లో సింఘ్వీ కమిటీ వేశారు. ఎందుకు చెబుతున్నానంటే, ఈ కమిటీలన్నీ కూడా తృతీయశక్తిగా దీనిని అభివృద్ధి చేయాలని, గ్రామీణవ్యవస్థను బలోపేతం చేయాలని, డబ్బు సమకూర్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మోరీలు, రోడ్లు నీర్మించి, వృద్ధి చేయాలని యిన్ని కమిటీలు వేస్తే అవి అనేక పరిశోధనలు చేశాక ఒక మాట చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులు జె.ఆర్.వై నుంచి, యిళ్ల పన్నుల నుంచి, సేల్స్‌టాక్సు, ఇన్‌కంటాక్సు పన్నులు ఈ రూపంలో మనకు యిచ్చే డబ్బు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు యివ్వడానికే సరిపోతే ఎట్లా? తెల్లవారకుండావచ్చి, దాదాపు 12 గంటలు పనిచేసే సఫాయి పనివారికి జీతం యివ్వాలంటే ఆదాయం 30 శాతం వుండాలి. 30 శాతం వుండే పంచాయితీలు మాత్రం రూ.30, 50, 80 యిస్తూ, అటువంటి వారిచేత పనిచేయించుకునే పరిస్థితి వుంది. అంటే వ్యవస్థ ఎటునడుపుతున్నాము? వచ్చిన డబ్బు దుబారా కాకుండా బ్యాంకులలో పెట్టడం మాత్రమే కాదు ఆ డబ్బుతో ప్రతిపత్తి కల్పించి బలాన్ని సమకూర్చి గ్రామీణ వ్యవస్థను బాగుచేసే విధంగా దుర్వినియోగం కాకుండా మాడవలసిన ఏర్పాటు చేయడంలో మాత్రం వైఫల్యం చెందాము. 1991లో 72వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. 72వ సవరణ తర్వాత చాలా బాగుంటుందన్నారు. పరిస్థితి ఏమిటంటే, ఎంపిటిసి, సర్పంచి, జెడ్‌పిటిసి, జిల్లా పరిషత్తులు వచ్చాయి. సర్పంచికి మండలానికి సంబంధం లేదు. మండలంలో వుండే ఎంపిటిసి గ్రామ పంచాయితీలకు పోయి నిధులు యివ్వడం వంటి వాటికి సంబంధం లేదు. ఎంపిటిసికి, జెడ్‌పిటిసికి సంబంధం లేదు. నిధులు ఎక్కడ వున్నాయి? వీళ్ల పంపకాల కోసం విధినిర్వహణలో 3 అడుగులు ముందుకుపోయి, 4 అడుగులు వెనక్కి పోతున్నారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రి గారికి రిప్రజెంట్ చేశాము. రికమెండేషను చేశాం. ఎం.పి.పి జీపు ఎక్కి పోవాలంటే, జీపు కిరాయి రూ.275 మాత్రమే తీసుకోవాలి. రూ.275కి ఎక్కడ వస్తుంది? రూ.500 వుంటేగీని జీపు రాదు. రూ.200 డీసెలుకు కావాలి. బత్తా కావాలి. రూ.800 వుంటే గాని కాదు. మరి రూ.275 మాత్రమే తీసుకోమంటే ఎట్లా? డబ్బు ఎక్కడ తెస్తాడు? దొంగతనం చేయాలి, లంచం తీసుకోవాలి. ఆ విధంగా నిర్వహిస్తే అగమ్యగోచరం కాదా? ఉద్యోగెకరలేనిది స్వర్గానికి ఎగిరినట్లు పంచాయితీరాజ్ నడుస్తోంది. 3 అంచెల వ్యవస్థలో ఒకరికి ఒకరికి సంబంధం లేదు. పంచాయితీ విధానం అమలు చేసే పద్ధతులలో అరకోరలు సాగుతున్నాయి. అభివృద్ధి కుంటుపడుతోంది. దీనికి జెడ్‌పిల్లు, జెడ్‌పిటిసిలు, శాసనసభ్యులు యివన్నీ కూడా నేరుగా పంచాయితీల ద్వారా ఖర్చు చేసేలా టేకప్ చేయాలి. లేకపోతే ఈ ఎమ్మెల్యేలు, ఎంపీల

విధానం ఎందుకు? గ్రామాలు, మండలాలు, జడ్పీలు బాగుపడాలంటే నేరుగా ఈ వ్యవస్థ అంతా గ్రామీణ వ్యవస్థకు ఉపయోగపడే విధంగా రబ్బు హుషారుగా యిచ్చి దుబారా కాకుండా మానిటరింగ్ తో సడిపిస్తే తప్ప మరి కాదు. తప్పు చేసిన వాడిని శిక్షించాలి. పంచాయితీ డిమాండు వస్తే మాట్లాడదామనుకున్నాం, కానీ దురదృష్టవశాత్తు ఆ డిమాండులన్నీ కూడా పోతున్నాయి. నిధులు దుబారా కాకుండా వుండే పద్ధతులలో అమలు చేస్తూ, కృషి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఈ పంచాయితీరాజ్ బిల్లును మేము బలపరుస్తున్నాము. ఇదివరకు జె.ఆర్.వై., ఇ.ఎ.ఎస్ నిధులు ట్రెజరీ కంట్రోల్‌లో వుండే వాటిని తీసివేసి, గ్రామ పంచాయితీలు, మండల పరిధి, జెడ్పీ పరిధిలో షెడ్యూల్డ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులలో పెట్టేందుకు తెస్తున్నారు. గతంలో మాదిరిగా ట్రెజరీల వుంటే స్థానిక సంస్థలకు అవసరమైనపుడు యిబ్బంది వుండేది. ఆ యిబ్బంది ఈ సందర్భంగా తొలగుతుంది. అయితే జె.ఆర్.వై., ఇఏఎస్‌లలో కొన్ని 5.20 అవకతవకలు జరిగాయి. పర్సన్ నెరవేరని పరిస్థితి ఉంది. ఈ నిధుల ద్వారా జడ్పీలలో సా. ఏ ఉపాధి హామీ కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామో దానికి కొన్ని సందర్భాలలో ఆటంకం జరుగుతోంది. నాకంటే ముందు మాట్లాడిన మీత్రులు కూడా చెప్పారు. జన్మ భూమిలో జెఆర్వై, ఇఎఎస్ పథకాలు పెట్టడం వలన ఏ ప్రాంతాలలో 30 శాతం కడుతున్నారో ఆ ప్రాంతాలకే ఈ నిధులు ఖర్చుచేయడం వలన ప్రయారిటీ పర్సన్ ఏ సెక్టారుకు ఇస్తున్నారో దానిని నెరవేర్చే క్రమం దెబ్బతింటోంది. ఉదాహరణకు ఒక సంప్ర ప్రాంతానికి వారు 30 శాతం నిధులు కట్టడం ద్వారా రోడ్లు వేయడం జరిగింది. ఎంప్లాయిమెంట్ జనరేషన్ పర్సన్ క్రింద పని దొరకని వారి మెషినరీని వాడుకొని పర్సన్ నెరవేరని పరిస్థితి ఉంది. జడ్పీలలో ఇఏఎస్, జెఆర్వై కూడా జన్మభూమి బేకప్ చేసిన తరువాత స్థానికసంస్థలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. మండల పరిషత్ పరిస్థితి మాత్రం చాలా అధ్వాన్నంగా ఉంది. 5 శాతం గ్రాంట్లు ఎంప్లాయీస్ జీతాలకు పోతుంది. జె.ఆర్.వై., ఇఎఎస్ జన్మభూమి క్రిందకు వెళ్లేప్పటికి మండల పరిషత్‌లు ప్రజావసరాలు తీర్చలేక అత్యవసరం పనులు కావాలంటే డబ్బు లేనందున బేకప్ చేసే పరిస్థితి లేదు. స్థానిక సంస్థలు స్ట్రెంగ్థెన్ చేయడానికి చట్టం తేవాలని భావిస్తున్నాము. దీనివలన అవి నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. ఎంపిటిసి సభ్యులు, జెడ్పిటిసి సభ్యులు ప్రతి మీటింగ్‌కు హాజరై పరిస్థితిని రెవ్యూ చేసి వెళ్లడం తప్ప కేంద్ర నుండి వచ్చే నిధులు మంజూరు చేసే అవకాశం తేకపోవడం వలన స్థానిక సంస్థల ప్రాముఖ్యం తగ్గిపోయే అవకాశం ఉంది. జన్మభూమికి డబ్బు ఇవ్వండి కానీ ఈ రెండు పథకాలను నిర్వీర్యం చేయవద్దు. అదే విధంగా ఇఎఎస్ ను వేరే పర్సన్‌కు మళ్లించారు. ఆ విధంగా చేయడం వలన ఇబ్బంది కలుగుతోంది.

డా. కోడెల శివప్రసాదరావు:- ఎన్నిసార్లు చెప్పినా మీపాట మీదే అంటే చెప్పేది ఏముంది? జన్మభూమి కార్యక్రమంలో ఇఎఎస్ గ్రేడ్‌లేన్స్‌ను చేర్చడం జరిగింది. దానిని ప్రోత్సహించడానికే తప్ప అది కంపల్సరీ కాదు. ఇతర అవసరాలయిన స్కేక్లాన్, డ్రాట్, మైగ్రేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఉంటే అక్కడ ఇవన్నీ లేకుండా ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇస్తాము. దీనివలన ఎక్కువ పనులు జరగాలని మా ఉద్దేశ్యం. డెవలప్‌మెంట్ వద్దని చెప్పమనండి.

శ్రీ ఎన్.నరసింహా రెడ్డి:- బడ్జెట్‌లో మాట్లాడే అవకాశం లేదు. బిల్లుల సందర్భంలో అయినా జెఆర్‌వై ఏవిధంగా వాడుతున్నారో తెలయజేస్తున్నాఉ. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, కేంద్రప్రభుత్వం 80 శాతం ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుతవ్వం ఇచ్చే సందర్భంలో ఆలస్యం జరిగితే ఎడ్జస్ట్‌మెంట్‌లో ఆలస్యం అవుతోంది. నిన్నటి వరకు టెక్నికల్ కంట్రోల్‌లో వుండడం వలన ఆలస్యం జరిగింది. రెండవది జరిగితే లోకల్ బాడీస్ డబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నాను. జెఆర్‌వై, ఇఎఎస్ 100 శాతం పేదలకు ఉపయోగపడకుండా సంపన్నులకు ఉపయోగపడే పరిస్థితి. ఈ జన్మభూమి కార్యక్రమం వలన జరుగుతోంది. ఆలోచించండి.

ప్రాక్టికల్‌గా చూసినప్పుడు జిల్లా కలక్టరు గ్రేడ్‌లెన్స్ పక్కకుపెట్టి జన్మభూమికి ఎక్కువగా కేటాయిస్తున్నారు. నా నియోజకవర్గంలో 70 శాతం ఇఎఎస్, జెఆర్‌వై నిధులు మళ్ళించారు. జెడ్‌పిలకు శాక్షన్ లేదు. మండలాలకు శాంక్షన్ లేదు. జెడ్‌పిటిసికి అత్యవసర పనులకు కూడా నిధులు లేవు. ఈ పథకాల ప్రయారిటీకి ఆటంకం కలుగుతోంది. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఈ బిల్లులో ఆ స్పిరిట్ ఉన్నప్పుడు ఇది విజయవంతం అవుతుంది. జన్మభూమి వద్దని అనడంలేదు. దానికి కావలసిన నిధులు ఇవ్వండి. అప్పుడు సంపన్నులు వాడుకోవచ్చు అందరూ వాడుకోవచ్చు. ఈ రెండిటినీ కలపడం వలన పర్పస్ డిఫీట్ అవుతున్నది. ఈ బిల్ తేవడం మంచిదే, దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ సంచాయతీరాజ్ సవరణ బిల్లును మాపార్టీ తరఫును బలపరుస్తూనానము. ఇంతవరకు టెక్నికలకు జమ కట్టే వారు ఇప్పుడు బ్యాంకుల ద్వారా, సొసైటీల ద్వారా పోస్టాఫీసుల ద్వారా జమ చేయడానికి ప్రభుత్వం ఈ బిల్ తీసుకొని రావడం జరిగింది. ఇది మంచిదే. ఇప్పుడు ఉన్న జెఆర్‌వై, ఉపాధి హామీ పథకం క్రింద గానో బడ్జెట్‌ను మనం సద్వినియోగం చేసుకొంటున్నామో అనే విషయం అనుమానం రేకెత్తుతోంది. మనం గత 2 సంవత్సరాల నుండి చూస్తున్నాము. ఈ రెండు పథకాలకు వచ్చిన డబ్బు ఇతర్ డిపార్‌మెంట్స్‌కు తరలించడం జరిగింది. దుర్వినియోగం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పై నిందారోపణ వచ్చింది. దీనికి కారణం మన ఖజానాకు

జమకట్టుకున్నాము కాబట్టి మన ఇష్టానుసారంగా ఖర్చుచేశాము· ఈ డబ్బు మనకు సర్దిన సమయంలో ఇవ్వకపోగా చాలా కాలయాపన చేసి బెదిరించి డబ్బు తీసుకోడానికి ప్రయత్నం చేశాము· ఇతర డిపార్టమెంట్స్ ఆ డబ్బు వాడుకొన్న తరువాత ఇమీడియట్‌గా కావాలంటే ఇవ్వలేకపోయారు· అటువంటి పరిస్థితి వచ్చినందున ప్రభుత్వం కళ్ళు తెరిచి బ్యాంకులో పెడతామనే సదుద్దేశ్యంతో ఈ బిల్లు తెచ్చారు· పరిపాలనా సంస్కరణలు తేవడం చాలా మంచి ఉద్దేశ్యమే· కాదనడానికి వీలులేదు· జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామసీమలు అన్నీ రామరాజ్యం కావాలని అన్నారు· గ్రామసీమలు పట్టణసీమలు కావాలని కోరుకొన్నారు· గ్రామసీమలు అభివృద్ధి చేశాము అంటే ఈనాడు మనం ఆలోచించవలసిన పరిస్థితి వచ్చింది· ఇప్పటికి 50 సంవత్సరాలు అయింది· స్వర్ణజయంతి ఉత్సవాలు జరుపుకొంటున్న ఈ సందర్భంలో తినడానికి తిండి లేదు· కట్టడానికి బట్టలేదు· ఉండడానికి ఇల్లు లేదు· చేయడానిక పని లేదు· గ్రామీణ ప్రాంతాలలో పనికి పథకం అనే కార్యక్రమం తీసుకొన్నాము· 20 సంవత్సరాల క్రితం ఎమర్జన్సీ తరువాత దేశంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చాక పనికి ఆహార పథకం రూపొందించడం జరిగింది· పనిలేని వారికి పని కల్పించడానికి, రోడ్లు లేని చోట రోడ్లు వేయించడానికి, చెరువులు త్రవ్వకం పనులు, కాలువల పూడికలు, ఎలక్ట్రిసిటీ వంటి పనులు కల్పించారు· పని కల్పించాలని ఉద్దేశ్యం ఉంది కాబట్టి తిండిగింజలు ఇచ్చారు· ఈరోజు తిరిగి కరువు వచ్చింది· గత రెండు మూడు సంవత్సరాల నుండి చూస్తున్నాము· గ్రామీణ ప్రాంతాలలో వేద్దామన్నా ప్రజలకు పని లేని పరిస్థితి ఉంది· జన్మభూమి కార్యక్రమం తీసుకొన్నాము· జన్మభూమి కార్యక్రమం పుణ్యభూమి కార్యక్రమమే కావచ్చు· కానీ దుర్వినియోగం జరుగుతోంది· ఈ కార్యక్రమం ఎంత దిగజారి పోయిందంటే ఈ కార్యక్రమం పేరు చెప్పుకొని కంట్రిబ్యూషన్ లేకుండా ఒక లక్ష రూపాయలు ఎస్టిమేట్ చేయవలసి ఉంటే 2 లక్షలు చేసుకొని, పని లేకుండా డబ్బులు తీసుకొన్నారు· ఇది ఈ విధంగా దుర్వినియోగం జరుగుతోంది· ఇది ప్రజలు ముందుకు వచ్చి ప్రోత్సహించవలసిన కార్యక్రమం· దానిని నీరుకార్చడం/ జరిగింది కాబట్టి అనుమాన పడవలసిన అవసరం కలుగుతున్నది· ఏ సంస్కరణలు చేసినా వీరు చెప్పింది ఒకటి చేసేది ఒకటి అనే అనుమానం కలుగుతున్నది· ఇది మంచిది కాదు· ఇటువంటి వాటికి తావు లేకుండా చూడవలసిన బాధ్యత ఉంది· ఎందుగురించి అడుగుతున్నానంటే మనం ఈ దేశాన్ని

5·30 సా·

అభివృద్ధి చేసుకోడానికి పంచవర్ష ప్రణాళికలను రూపొందించుకున్నాము· అయితే ప్రతి పంచవర్ష ప్రణాళికలో ప్రధానం గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రు·2,500· కోట్లు ఖర్చు పెట్టుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నిర్ణయం తీసుకున్నాము· ఆ నాటినుండి ఈనాటి వరకూ రూ·2,500 కోట్లే కాదు, రు·5,000 కోట్లు ఖర్చుపెట్టినా గ్రామాలను ఎంత బాగు చేశామో అనేది అర్థం చేసుకోవాలి· కాబట్టి ఏ పథకాలు తీసుకొచ్చినా, గ్రామీణ ప్రాంతాల వారికి అవకాశం కల్పించడానికి, అభివృద్ధి పనులకు డబ్బులుతీసుకొచ్చినా,

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 80 శాతం నిధులు, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కంట్రిబ్యూషన్ 20 శాతం విషయంలో కూడా అప్పుడప్పుడు మనకు కోట్ల రూపాయలు వచ్చే పథకాలను మనం వీర్వర్యం చేసుకుంటున్నాము.

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేకపోవడంవల్ల, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బుకు జతగా మనం 20 శాతం కట్టలేని పరిస్థితిలో ఆ పథకాలను మనం వినియోగించుకోలేకపోతున్నాము. అందువల్ల మనకు నష్టం వస్తున్నది. ఈ రోజు ఆర్థికంగా బరగ కూడదని నేను కోరుకుంటున్నాను. ఉదాహరణకు హైదరాబాదు సిటీలో ఒ.డి.ఎ. ఫండ్స్‌నుంచి రు.45.00 కోట్లు ఇస్తామంటే, 20 శాతం నిధులను కట్టమంటే గతంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు మున్సిపుడు ఆయనను కలిసి చెప్పడం జరిగింది. ఈనాడు భారతీయ జనతా పార్టీ వచ్చింది, బండారు దత్తాత్రేయ గారున్నారు – నేను చెబుతూ వస్తున్నాను.

మన కంట్రిబ్యూషను ఇవ్వకపోవడంవల్ల మనకు వచ్చే డబ్బు రావడం లేదు. అందువల్ల మన అభివృద్ధి కుంటుపడుతున్నది. సంస్కరణలు తెస్తున్నపుడు మనం కొన్ని సూచనలు ఇవ్వడం మంచిది. చేయడానికి పనిలేనప్పుడు ఈ పథకాలను రూపొందించుకుంటున్నాము. జె.ఆర్.వై. పథకం కావి, పనికి ఆహారం పథకం కాని, హోమీ పథకం కావీ రూపొందించుకున్నప్పుడు కేంద్రమిచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకోమంటున్నాము. షెడ్యూల్డ్ క్లిమ్‌లో కంట్రిబ్యూషన్ కట్టాలంటున్నాము. అది కట్టక పోవడంవల్ల ఈనాడు ఇచ్చే ఇబ్బందులు వీర్వడుతున్నాయి. ఖజానా నుండి బ్యాంకులకు మన డబ్బులను డిపాజిట్ చేస్తున్నందుకు అభినందిస్తూ మన కంట్రిబ్యూషన్ సరియైన సమయంలో కడతారని భావిస్తూ మాట్లాడటం ముగించుకుంటున్నాము.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్కాజ్‌గిరి):– మేడమ్ స్పీకర్:– ఈరోజు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఈ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలో జె.ఆర్.వై., ఉపాధి హామీ పథకం క్రింద ఇచ్చే నిధులను బ్యాంకుల నుండి షెడ్యూల్డ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు, అదే విధంగా జాతీయ బ్యాంకులో నిధులను పెట్టడం కోసం సవరణ చట్టం తీసుకురావడాన్ని మేము బలపరుస్తున్నాము.

ఇప్పటివరకు కూడా ఈ జె.ఆర్.వై. నిధులు అన్ని కూడా బ్యాంకులలో వుంచడంవల్ల వేరుగా పంచాయతీల సర్పంచులు వాటిని పని చేసినా, పని చేయకపోయినా డైరెక్టుగా తీసుకునే నిధులు దుర్వినియోగం చేసిన సంఘటనలు చాలా చోట్ల వున్నాయి. అందుకని ఈ రోజు ఈ ప్రభుత్వం, మన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా ఈ నిధులు దుర్వినియోగం కాకూడదు, వాటిని మనం పేద ప్రజానీకానికి, అట్టడుగున వున్న ప్రజానీకానికి మంచి ప్రోగ్రామ్‌గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి, వీటిని

హూర్తిగా పేద వర్గాలకు, రెక్కాడితే కాని డొక్కాడని వారందరికీ అందించాలి, అందరికీ సమానంగా అందాలి అని తీసుకున్న నిర్ణయం ఈ జె.ఆర్.వై పథకం ఉపాధి పథకం క్రింద ఇచ్చే ఫండ్స్ అన్నిటినీ నేరుగా బ్యాంకులలో పెట్టడానికి ఈ రోజు తీసుకొచ్చిన సవరణ బిల్లును నేను బలపరుస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, పంచాయతీరాజ్ చట్టం, సెక్షన్ 74 అంటే గ్రామ పంచాయతీలకు సంబంధించిన వ్యవహారమన్న మాట. అట్లాగే సెక్షన్ 171 మండలాలకు సంబంధించిన సెక్షనన్న మాట. 197 డిల్లా పరిషత్తులకు సంబంధించిన సెక్షన్.

నేను ఈ సందర్భంగా ఒక్కమాట మనవి చేయాలి దీనికి ఎన్ని ఎమెండ్‌మెంట్స్ తీసుకొచ్చారు? 1994లో చట్టం పాస్‌చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం మండివచ్చే జె.ఆర్.వై. ఫండ్స్ కాని, ఇఎ, ఫండ్స్ కాని other wage earning sectors కాని, వీటి గురించి ఏమైతే వస్తున్నాయో కేంద్ర ప్రభుత్వం నుంచి, ఈ నిధులను ఇంతవరకూ బ్యాంకులలో పెట్టడం జరుగుతోంది. వీటిని ఈనాడు కేంద్ర ప్రభుత్వం యొక్క పలుపోరకు దీనిని మనం అర్థం చేసుకోవద్దు మనకు వున్న సిస్టమ్ ప్రకారంగా లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి బ్యాంకులో పెట్టడం భావ్యం కాదు. కేంద్ర ఖజానా నుంచి రాష్ట్ర ఖజానాకు వచ్చేటప్పుడు ఏ ఉద్దేశ్యంతో ఈ స్కీములను అమలు పరుస్తున్నామో గైడ్‌లైన్స్ వున్నాయో, వాటిని థిన్నంగా నడిచే అవకాశం వుంది, పాలిటిలిటీస్ వున్నాయి, కంప్లయింట్స్ వున్నాయి, దీనిని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించడంలేదు అనే పద్ధతిలో నేషనలైజ్డ్ బ్యాంకులు కాని, కోపరేటివ్ సొసైటీలలో కాని, పోస్టాఫీసులలో కాని పెట్టి సద్వినియోగం చేయడానికి అవకాశం కల్పించే విధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టింది అనే మాటను మనవి చేస్తున్నాను.

యాక్ట్‌లో సెక్షన్ 74 ప్రకారం ఎంప్లాయిమెంట్ అస్యూరెన్సుకు సంబంధించిన ఫండ్స్ గ్రామ పంచాయతీలకు సంబంధంలేదు. ఇవి డైరెక్టుగా డి.ఆర్.డి.ఎ కంట్రోలులో వుంటాయి. అలా వున్నపుడు నేరుగా పంచాయతీలకువోవు. జె.ఆర్.వై.ఫండ్స్ మటుకు నేరుగా పంచాయతీలకు పోవడానికి అవకాశం వుంది. అమెండ్‌మెంట్‌లో ఈ ప్రొవిజన్ ప్రొవైడ్ చేశారు. "Provided, the amounts received from J.R.Y." గ్రామ పంచాయతీలకు సంబంధించినంత వరకూ, గ్రామ పంచాయతీలకు వచ్చే ఫండ్స్ లేవు ఈ స్కీముల క్రింద. అందువల్ల వున్న నెససిటీస్ రోజ్‌గార్ ఫండ్స్ వరకు పరిమితం చేయాలి కాబట్టి ఎంప్లాయిమెంట్ అస్యూరెన్సు క్రింద కాని అదర్ వేజెస్ ఎంప్లాయిమెంట్ అస్యూరెన్సు క్రింద కాని గ్రామ పంచాయతీలకు వచ్చే అవకాశం లేదు. కాబట్టి అవకాశం వుంటే దీనిని క్లారిఫై చేసి, There is no necessity to have this proviso to Section 74 relating to Gram Panchayat.

ఇంతవరకూ గ్రామ పంచాయత్‌లకు డైరెక్ట్‌గా ఫండ్స్ వచ్చేవి. 80 శాతం డి.ఆర్.వై అనేది 1-4-1989 నుంచి ప్రారంభమైన స్కీము. ఇన్టెన్షన్ ఎందుకు పెట్టినలని వచ్చింది, రాజీవ్‌గాంధీ గారు డైరెక్ట్‌గా ఇవ్వాలని సంకల్పించారు అనేటటువంటివి.. I do not want to go into details. ఈ 80 శాతం ఫండ్స్‌లో మీకందరికీ తెలుసు మండలాలు వున్నాయి. దేశంమొత్తం మీద బ్లాకులున్నాయి. 80 శాతం గ్రామ పంచాయత్‌లకు పోవాలి, 20 శాతం జడ్.పి.లకు వెళ్ళాలి. దీనిని తగ్గించి పారేసి 15 శాతం మండలాలకు ఇచ్చారు. The very intention of the scheme of the Government of India was to provide finance to Gram Panchayats. ఇది తక్కువ అయిపోయిందనేమాట నేను మనవి చేస్తున్నాను. మీరు ఫండ్స్ ఇవ్వరలచుకుంటే ఇవ్వండి కాని గ్రామ పంచాయత్‌లకు ఇచ్చేడబ్బులో తగ్గించి 15 శాతం మండల ప్రజా పరిషత్తులకు ఇవ్వడం భావ్యం కాదని భావిస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇతర రాష్ట్రాలు అన్నిటిలో నేరుగా 20 శాతం పోతూ వుంటే మండలాలకు, మన రాష్ట్రంలో దానిని 15 శాతానికి తగ్గించడం భావ్యంగా లేదు. I do not want to enter into controversy on Employment Assurance Scheme. It is not a continuous scheme throught the year. అంటే ఇది లీన్ పీరియడ్ అన్న మాట. ఉపాధి కల్పన పథకం ప్రకారం ఎక్కడైతే పని లేదో అప్పుడు పని కల్పించాలి. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్సు పథకం క్రింద 100 రోజులు పని కల్పించాలి. ఏదైతే డైవర్షన్ అంటున్నారో, దానిని తరువాత చూద్దాము, నేను అనేది జన్మభూమి కార్యక్రమం క్రింద డైవర్ట్ చేయడం న్యాయం అనే పద్ధతితో మాట్లాడుతున్నారు.

5.40 సా. | అసలు కంప్లయింట్స్ సెంట్రల్ గవర్నమెంట్‌కి వెళ్ళడం ఏమిటి? బ్యూరోలో తీసుకుంటున్నారు. వాడుకుంటున్నారు. ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్నారు అని కంప్లయింట్ ఉంది. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌లో వంద రోజులు పని చూపించాలి. రోజువారీ కూలి ఇవ్వాలి. జన్మభూమి అనేది అన్నింటికి అంటే డీందాతిలిస్మాత్ లాగాకాదు. ఇది ఆది కాదు. ఆలోచించాలని కోరుతున్నాను. సమర్థించుకుంటే సమర్థించుకోవచ్చు. ఇంకో విషయం మనవిచేయదలచాలను, ఏదో కాంట్రిబ్యూషన్ కోసం ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్ ఉందని అంటున్నారు. నేను అంతా చదివాను. వారు ఏమి అన్నారు అంటే. The assets that have been created under ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ ప్రోగ్రామ్ ఏవయితే ఉన్నాయో, వాటిని సేఫ్‌గార్డ్ చేయడానికి ప్రజలవద్ద నుండి విరాళాలు వసూలు అన్నారు. వాట్ దిస్ టైప్ ఆఫ్ కాంట్రిబ్యూషన్. నేను అంతా చదివాను. స్కూల్ బిల్డింగ్ కట్టించాము, కమ్యూనిటీహాలు కట్టించాము, ప్లాటెక్కులు కట్టించాము, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టాము, చెరువు రిపేర్లు మొదలైన వాటి మెయింటినెన్స్‌కి ప్రజల నుండి కాంట్రిబ్యూషన్ వేసుకోవచ్చునని ఎక్స్‌ప్లనేషన్‌లో ఉంది.

For the assets that will be created under EAS programme you can take contribution but not for the purpose of Janma Bhoomi. దేనినీ పరిశీలించవలసిన అవసరం ఉంది. అధికారులు ఏమీ చెబుతున్నారో నాకు తెలియదు. నేను అది చదివాను. అందువల్ల ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌కి సంబంధించి 2-10-96న వచ్చింది. ఇందులో 50 శాతం వాటర్ షెడ్ ప్రోగ్రామ్ క్రింద ఖర్చు పెట్టాలి. ఇది మంచి స్కీమ్. ఖచ్చితంగా ఖర్చు పెట్టాలి. తక్కిన 20 శాతం రోడ్లకి, ఇరిగేషన్ పర్పస్‌కి, తక్కిన 10 శాతం సోషల్ ఫారెస్ట్రీకి. అందువల్ల ఈ రకమయిన స్కీమ్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వీటన్నింటినీ సక్రమంగా పద్ధతిలో చేయాలి. మేము గ్యారంటీ తెప్పించాము, ఎన్నో కార్యక్రమాలు సాధించాము. త్యాగునీరు తెప్పించాము అని అంటున్నారు. కరువు మండలాలలో ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ పథకం క్రింద ఎన్ని కోట్లు వస్తున్నాయి, ఎంత వినియోగించుకుంటున్నాము అనేది చూడాలి. ఇంతవరకూ అన్‌స్పెంట్ బ్యాలెన్స్ చాలా ఉంది. కరువు మండలాలు ఎక్కడయితే ఉన్నాయో అక్కడ సామాన్య పేద ప్రజానీకము, వ్యవసాయ కూలీలు మొదల్నెనవారికి వినియోగించాలి. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ క్రింద ఇవ్వమనండి. జన్మభూమి పెడితే ఏమి వస్తుంది. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ పథకం క్రింద అన్ని పనులు చేపట్టమనండి. కరువు మండలాలలో చేయమనండి. జన్మభూమికి వేరే ఫండ్స్ పెట్టుకోమనండి. అలా చేసుకోమనండి. ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ పథకాన్ని 890 మండలాలకు ప్రకటించండి. వ్యవసాయ కూలీలకు జీవనాధారమ్నెన పనులు కల్పించండి. త్యాగునీరు మొడల్నెనవాటి గురించి ఆలోచించాలి. అసలు ఈ విషయంలో క్విటిసిజమ్ ఎందుకు వచ్చిందంటే, 300 కోట్ల రూపాయలు మార్కెటింగ్ సెస్ క్రింద ఉంటే, దానిని బ్యాంకరీలో పెట్టారు. ఫ్యెనాన్షియల్ సెంటీటీ, డిఫికల్ట్ వేస్ అండ్ మీన్స్ పోజిషన్ అన్ని చూడాలి. ఏదయితే కార్యక్రమాలు చేయాలని ఉందో వాటిని చేయాలి. ప్రజల నుండి వసూలు చేసే సెస్‌లు ఏ కార్యక్రమాల కోసం వసూలు చేస్తున్నామో వాటికే ఖర్చు పెట్టాలి. ఆ పద్ధతి ప్రకారంగా ప్రభుత్వం నడిస్తే ప్రజలకు ఉపయోగం అవుతుంది. It is a welcome measure to deposit all these funds in the Nationalised Banks or co-operative Banks. వేరే పర్పస్‌కి వినియోగించకుండా మంచి కార్యక్రమానికి వినియోగిస్తున్నారు. మంచిది. బ్యాంకరీలో పెట్టినట్లయితే అన్నింటికి పనికి వస్తుంది. ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం డబ్బులు బ్యాంకరీలో వేస్తామన్నారు. అందువల్ల ఆ విషయం మనవిచేస్తున్నాను. It is a good measure. Even though our Government opposed this move, the Government of India has given instructions to deposit the funds in the Nationalised Banks or Post Offices. These are all schemes sponsored by the Government of India. We should not forget it.

శ్రీ ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు:– పంచాయితీరాజ్ మినిస్ట్రర్ సెక్షన్ 171, 197 మార్చువేయడానికి ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్పిస్తున్నాను. జవహర్ రోజ్‌గార్‌యోజన 1989 నుండి అమలు జరుగుతున్న పరిస్థితి, అక్టోబరు 2, 1993 నుండి ఎంప్లాయిమెంట్ అష్యూరెన్స్ స్కీమ్ ప్రోగ్రామ్‌ని ఈ స్థానిక సంస్థలలో అమలుజరుపుతున్నప్పుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులమ సెంట్రల్ గవర్నమెంట్ దృష్టికి తేసుకువెళ్లిన తరువాత, మినిస్ట్రీ అఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌వారి ఆదేశాలమేరకు ఈ సెక్షన్స్ మార్పు చేయవలసి వచ్చినది. వచ్చిన సొమ్మును 80 శాతం, 20 శాతం ఏదయితే ఉందో దానిని బ్రిజరీలో వేసుకొని, గ్రామ సంచాయితీలు, మండలాలు, జిల్లా పరిషత్తులు త్వరగా తేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వాకి కోర్కెల మేరకు సెంట్రల్ గవర్నమెంట్, రూరల్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ ఇచ్చిన ఆదేశాలమేరకు ఈ సెక్షన్ మార్చడానికి తేసుకొన్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. అభివృద్ధి చెందిన ప్రాంతాలు, అట్టడుగున ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఈ జె.ఆర్.వై నిధులు వెంటనే తేసుకొని ఉపయోగించుకొనే అవకాశం ఉంది. ఇ.ఎ.ఎస్.క్రింద పేదవర్గాలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో ఇది చేయబడింది. ఇదివరకు వెంటనే వారికి ఇచ్చే పరిస్థితి లేక కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉండేవి. అది దృష్టిలో పెట్టుకుని పంచాయితీలు, మండలాలు, జిల్లాపరిషత్తులు దగ్గరలో ఉన్న ఈ నేషనల్సైడ్ బ్యాంకుల్లో నిధులు పొదుపు చేసుకోవడానికి ఇది చాలా సంతోషదాయకంగా ఉంది. స్థానిక సంస్థలను అభివృద్ధి చేయాలని వాటికి మంచి పట్టు ఉండాలని ముఖ్యమంత్రి చక్కని నిర్ణయం చేసారు. ప్లాటిక్‌లా అంత త్వరగా ఆయన ఈ నిర్ణయం వక్కగా ఉంది. అందువల్ల వారిని సమర్థించవలసిన పరిస్థితి ఉంది. దురదృష్టవశాత్తూ ఇదివరలో ఇటువంటి పరిస్థితి లేదు. ఇది త్వరలో వచ్చే ఏర్పాటు మంత్రిగారు చేయాలని కోరుతున్నాను. ఇ.ఎ.ఎస్ వర్క్స్ అలాట్‌మెంట్ చేస్తున్నారు. అందులో ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అక్కడ మున్సిపాలిటీలు ఉండడంవల్ల అంటే నా 'అల్లవరం'. నియోజకవర్గంలో ఈ డబ్బు వచ్చే పరిస్థితి తక్కువయి రు.50-00 లక్షలు మాత్రమే వచ్చిన పరిస్థితి ఉంది. కాబట్టి మున్సిపాలిటీలు వేరే. పూర్వం ఎప్పుడో పెట్టిన బ్యాంకులు పరిగణనలో తీసుకొని ఈ ఇ.ఎ.ఎస్ అలాట్‌మెంట్ చేయడంవల్ల అన్యాయం జరుగుతోంది. కాబట్టి మళ్లీ బ్యాంకుల నిర్ణయం చేయాలని కోరుతూ, ఈ బిల్లుని సమర్థిస్తూ, ఇటువంటి బిల్లు ఉండడంవల్ల అట్టడుగున ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చునని తెల్పుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– జె.ఆర్.వై నిధులు, నేషనల్సైడ్ బ్యాంకుల్లో, కోఆపరేటివ్ బ్యాంకుల్లో పోస్ట్ ఆఫీసుల్లో వేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడానికి ఉద్దేశించిన ఈ అమెండ్‌మెంట్ బిల్లు సందర్భంగా నాకు ఆశ్చర్యం కలుగుతోంది. జె.ఆర్.వై కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్రంలో దుర్వినియోగం అవుతున్నాయనే విధంగా మాట్లాడుతున్నారు. 1981లో నేను నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్.ఆర్.ఇ.పి మరియు

ఆర్.ఎల్.ఇ.జి.పి రెండు స్కీములు ఉన్నాయి. రూరల్ ల్యాండ్‌లెస్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్, నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్. ఈ రెండూ కలిపి జె.ఆర్.వై వచ్చింది. దీనిలో ఫ్రెష్‌గా ఇండమయినది క్రొత్తది ఏమీ లేదు. ఆర్.ఎల్.ఇ.జి.పి అనే స్కీమ్‌కి కేంద్రప్రభుత్వం నిధులు ఇచ్చింది. రెండూ కలిపి జె.ఆర్.వై ప్రోగ్రామ్‌అని పెట్టారు. లేబుల్ మార్చారు. అందరికీ తెలిసినదే. కేంద్ర నిధులు అంటే అది బయటి నిధులు కావు, కేంద్రానికి సెపరేట్‌గా బెరిటరీ లేదు. రాష్ట్రంలో వసూలు చేసే పన్నుల ద్వారా కేంద్రంలో డబ్బు వస్తుంది. న్యాయంగా మనకు రావలసినది. ఇది మన హక్కు, అవసర మయితే వాడుకునే ప్రతిపాదన ఉంది. ఖర్చు పెట్టే అవకాశం లేకుండా ఈ విధంగా నియంత్రణకు పోయి దానిని సమర్థించే స్థాయికి పోయాము. సిన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో డిపాజిట్స్ విషయం చర్చకు వచ్చింది. జాయింట్ కమిటీదాకా మనం వెళ్ళాము. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమికి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని అంటే అది పార్టీ ప్రోగ్రామ్ కాదు. పీపుల్స్ ప్రోగ్రామ్. దీంట్లో ఇ.ఎ.ఎస్.లో కాంట్రిబ్యూషన్ ఆక్సెప్ట్ చేసే ప్రొసీజర్ ఉంది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రం కోసం ఈ నిబంధన తీసుకువచ్చిందంటే డిఫరెంట్‌గా ఉండేది. దేశవ్యాప్తముగా దీనిని పెడుతున్నారు. కాబట్టి ఎమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారు. మొత్తం దుర్వినియోగం చేస్తుంటే పైనుంచి నియంత్రిస్తున్న ధోరణిలో వారు మాట్లాడారు. కాబట్టి నేను ఈ రీతిలో మాట్లాడడానికి అవకాశం తీసుకొన్నాను. మన రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రానికి పంపే ప్రతి కాగితానికి క్లూన్ చిట మన రాష్ట్రానికి వచ్చిన మంత్రులు పత్రికలు ఇస్తున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతముగా నిధులను వినియోగించుకొంటోందనీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకొంటున్న రీతిలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవడం లేదని ఇతర ప్రభుత్వాలు, మంత్రులు చెప్పారు. ఇఎఎస్ నిధులను జన్మభూమి నిధులతో మ్యాచ్ అప్ చేయడంలో తప్పేమీ లేదు. పబ్లిక్ కాంట్రిబ్యూషన్‌ని ఉపయోగించుకోమనీ ఉంది. జె.ఆర్.వై విషయంలో గ్రామ పంచాయితీలు నేరుగా జమచేయడంలో కేంద్రం ఆదేశాలు ఉంటాయి. రాష్ట్రాల ద్వారా వచ్చిన డబ్బు కేంద్రంలో జమ అవుతుంది. రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన డబ్బు వివిధ లేబుల్స్‌గా మారి మనకు వస్తున్నాయి. క్రొత్తదనమేమీలేదు. ఇక్కడకు వచ్చిన నిధులను వినియోగించుకోవడంలో ఇన్ని కండిషన్స్ పెట్టి ఇక్కడ ఏదో దొంగతనాలు జరుగుతున్నాయని కేంద్రంలో ఉన్న వారే పునీతంగా పనులు కొనసాగిస్తున్నారంటే...

5.50 సా.

(అంతరాయం)

చాలా సంఘటనలు చూస్తున్నాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. సిన్న మొన్న ఇ.ఎ.ఎస్. మూడవ ఇన్‌స్టాల్‌మెంట్ తీసుకువచ్చింది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా తీసుకువచ్చిందా? అడుగుతున్నాను. కేంద్రప్రభుత్వం అక్కడ ఉన్న ఆదేశాల ప్రకారంగా అమెండ్‌మెంట్ ప్రతిపాదించమన్నారు. దాని ద్వారా ఈ రోజు ప్రతిపాదించారు. ఏదో దుర్వినియోగమౌతోందని ప్రతిపాదించలేదు. దీనిని నేను సమర్థిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, వాస్తవంగా ఇది ఆంధ్రప్రదేశ్‌కే ఈ డైరెక్షన్ వచ్చిందనుకొని మన చీఫ్ విప్ గారు కంగారు ఉపన్యాసం చేశారు. ఇది భారత దేశం అంతటా వచ్చింది. అన్ని రాష్ట్రాలకు వర్తింప చేసే డైరెక్షన్ ఇది. దీనిని మనం హర్షించాలి.

శ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి:– అదే నేనూ చెప్పాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– దాని గురించి వేరే డౌట్స్ పెట్టుకోలేదు. ఈ డైరెక్షన్‌లో ఒక లోసుగు ఉంది. డి.ఆర్.వై ఇతర ఫండ్స్ కానీ నేషనల్‌వైజ్డ్ బ్యాంకులో పెట్టడం న్యాయం. కానీ, కో–ఆపరేటివ్ బ్యాంకులో పెట్టమనీ చెప్పడం కొంచెం ఆలోచించాల్సిన విషయం. ఈ కో–ఆపరేటివ్ బ్యాంకుల విషయమ్మై 'హౌస్ కమిటీ' ఫంక్షన్ చేస్తోంది. కొన్ని కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది. మొన్న ఇంకో కేసునీ కూడా ఈ కమిటీకే రెఫర్ చేయడం జరిగింది. కో–ఆపరేటివ్ బ్యాంకులో పెడితే మిస్‌యూజ్ కావడానికి అవకాశం ఉంటుంది. జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయండలో భద్రత ఉంది. కో–ఆపరేటివ్ బ్యాంకులో పెడితే మిస్‌యూజ్ జరిగి ఇలానే కమిటీలు వేయాల్సి వస్తుంది. జాతీయ బ్యాంకులో డైరెక్ట్‌గా వేయడం వల్ల సక్రమంగా వినియోగమౌతాయి. ఆ విధంగా ప్రభుత్వం అమెండ్‌మెంట్ తీసుకువస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ విధానం వల్ల పంచాయితీలకు కొంత చెసలు బాటు వస్తుంది. నిధులను వారంత వారు స్వతంత్రముగా తెచ్చుకొనే అవకాశం ఏర్పడుతుందని ఈ అమెండ్‌మెంట్ ఉద్దేశ్యం ఇది అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది. చీఫ్‌విప్ గారు మాట్లాడుతూ కేంద్రానికి బెరిబెరీ ఎక్కడ ఉందని దానికి వేరే పరిధి లేదనీ, రాష్ట్రాలకు లేకపోతే కేంద్ర ఎక్కడ ఉందనీ, కేంద్ర ఇచ్చేది అంతా రాష్ట్రానిదే కదా అని అన్నారు. కేంద్ర మనకు ఏదో దానం ఇస్తోందన్నది కాదు. మన రాష్ట్రం నుండి వసూలు చేసిన డబ్బు నుండి కొంత భాగం ఇస్తున్నది. అది గమనించాల్సి ఉంది. అవసరమ్మైన పనులు మనం కల్పించాలి. వారికి (కేంద్రం) ఉన్న బాధ్యత దేశ రక్షణ, రెండవది విదేశాంగ విధానం. ఇవి ప్రధానమ్మైనవి. మనం చేస్తామా లేదా అని వారు అజమాయిషీ చేయవమ్మ. అయ్యా చీఫ్ విప్ గారు, మునిసిపాలిటీలు, పంచాయితీలు లేకపోతే మనకు (రాష్ట్రానికి) వేరే బెరిబెరీ ఎక్కడ ఉంది. మనం ఇచ్చే మొత్తం వారి ద్వారా చేస్తే ఉపయోగపడుతుంది మరింత వారికి స్వతంత్ర్యం ఇచ్చి వారి అవసరాలు వారు పూర్తి చేసుకొనే విధంగా చేసుకొనేట్లు చేయాలి. మనకు వేరే బెరిబెరీ లేదు. మనము క్షేత్రానిని గుర్తించి వారికి స్వాతంత్ర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. మన బ్యూరోక్రసీ ద్వారా నిధులను ఖర్చు పెట్టించే కంటే, మంచి చెడో వారికే ఇస్తే ఇంత డబ్బు వచ్చింది ఏమి చేశారని ప్రజలు వారిని అడిగే అవకాశం ఉంటుంది. మీరు వీరిపై ఎటువంటి కంప్లయింట్ వచ్చినా ఒక నెల లోపు విచారణ జరిపించడానికి, శిక్ష మరియు డబ్బు రికవరీ చేయించడానికి ఒకరిద్దరు

మంచి అధికారులను పెట్టి చేయండి. లకపతి సంఘాలు దుర్వినియోగమౌతాయి. మొన్న ఒక సంఘటన మీ దృష్టికి తీసుకువచ్చాను. ఒక పంచాయితీలో 4 లక్షల 20 వేల రూపాయలు తిన్నారని మంత్రిగారు కూడా ఒప్పుకొన్నారు. అయినా ఏమీ చేయలేమని కూడా చెప్పారు. అసలు అంత మొత్తం తినే వరకూ మీరు ఎందుకు ఊరికే కూర్చొన్నారు? దీని విషయమ్మై ఆ సమయంలోనే పంచాయతీరాజ్ శాఖ మంత్రిగార్కి చెప్పాము. అలాగే 14 మంది మెంబర్స్‌కి గాను 13 మందిమి వెళ్ళి కమీషనర్ గార్కి రిప్రజంటేషన్ ఇచ్చినా దిక్కులేని పరిస్థితి ఉంది. ఆయన కోర్టుకి వెళ్ళి స్టే తెచ్చుకొనే వరకూ మీరు నోటీసులు ఇవ్వకొంటూ కూర్చొన్నారు. ఆయనకు ఏమీ కాలేదు. అది చూసి మిగతా వారు కూడా చేస్తున్నారు. మీరు వెంటనే యాక్షన్ తీసుకొన్నట్లయితే బాగుండేది కదా. తగిన పద్ధతిని మీరు ఆలోచించండి. అది ఒకటి చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. నిధులు దుర్వినియోగం కాకుండా కఠినముగా మీరు వ్యవహరించండి. అలా చేసినప్పుడే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లుని మేము బలపరుస్తున్నాము.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు 10 మంది ఈ బిల్లుపైన మాట్లాడి ఏకగ్రీవంగా బలపరిచారు. అందుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి గారు బిల్లుని బలపరుస్తూ మాట్లాడిన మాటల్లో అంతర్లీనంగా ఏదో తప్పు పట్టాలన్న కోరికతో మాట్లాడినట్లు కనిపించింది. ఈ రోజున డె.ఆర్.వై.కి జన్మభూమి కార్యక్రమానికి ఎటువంటి సంబంధం లేదు. ఇ.ఎ.ఎస్., జన్మభూమి కార్యక్రమానికి ప్రోత్సాహం ఇచ్చే విధంగా తీర్చిదిద్దడం జరిగింది. గౌరవ సభ్యుల్లో నూటికి 90 శాతం మంది సభ్యులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని అమలు చేసిన వారే అనుకొంటున్నాను. కాబట్టి అది మంచి కార్యక్రమం. దీనిని ప్రోత్సహించి ప్రోగ్రాం ఎక్స్‌పాండ్ చేయడంలో తప్పులేదనుకొంటున్నాను. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం-కేవలం గ్రామ స్వరాజ్యం వచ్చింది కాబట్టి...

(అంతరాయం)

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్నా నూటికి ముప్పై మందికి సంతకాలు చేయడం రాదు. పైగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాము. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పాలిస్తున్నా మూడు వంతుల జనాభా ఉన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంది. నిధులు ఖర్చుచేయాల్సి ఉంది. వాటి ఫలితాలు వారికి అందేట్లు చూడాలి.
6.00 సా. | అందులో 1985–89 సంవత్సరాలలో ఈ డె.ఆర్.వై. ప్రోగ్రాము రాజీవ్ గాంధీగారు పెడుతూ, ఆరోజు డబ్బులు నేరుగా గ్రామ పంచాయితీలకు తీసుకు వెళ్ళడం జరుగుతుందనీ, దానికి మంత్రులు ఎవరూ జవాబుదారీ లేదని అన్నారు.

మధ్యలో రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకోవలసిన అవసరం లేదన్నారు. కేంద్రం నేరుగా గ్రామాలను అభివృద్ధి చేయడానికి యత్నించడం అన్నది మంచి ఉద్దేశ్యమేకాని, ఎటువంటి అంచనాలు, అధికారాలు లేకుండా, ఆ డబ్బు సవ్యంగా అనుకున్న కార్యక్రమాలకు ఖర్చు పెట్టబడినాయా లేదాన్న అజమాయిషీ లేకుండా పోయింది. యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ లేక ఇవి ఖర్చులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించవలసి రావడం అన్నది ఇవాళ మీరు ఎందుకు ఆలోచించలేదు. నిజానికి ఎవర్నైనా సరే ఇకరినొకరు గౌరవించుకోవాలి. రాష్ట్రాలను కేంద్రం గౌరవించాలి. రాష్ట్రం స్థానిక సంస్థలను గౌరవించాలి. అప్పుడే స్థానిక పరిపాలన బలపడుతుంది. మరి మీరు ఆ విషయాన్ని ఆ రోజు ఎందుకు ఆలోచించలేదని అడుగుతున్నాను. మీరు చేసినా చేయకపోయినా మేము మాత్రం ఈ విధంగా చేస్తున్నామని, మనవి చేస్తున్నాను.

అలాగే వినమల్లయ్యగారు చెప్పారు. డి.ఆర్.డి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని. వాటిని ట్రెజరీలో పెట్టారు తప్ప ఎటువంటి దుర్వినియోగం జరగలేదని, ప్లెస, ప్లెసకూ సంవత్సరానికి దేనికి ఎంత ఎలకేట్ చేయడం జరగాలో అవి అలాగే ఖర్చు పెట్టడం జరుగుతోంది, అన్నీ కూడా ఆయా విషయాలకు సక్రమంగా పంపిణీ చేయబడుతున్నాయని తెలియజేస్తున్నాను.

రాఘవరెడ్డిగారన్నారు, గ్రామాలలో కొంత దుర్వినియోగం జరుగుతున్నదని వారి మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. కొంత మంది సర్పంచుల అలసత్వం, అమాయకత్వం వల్ల, అధికారుల అలసత్వం వల్ల ఫండ్స్ లేట్‌గా వస్తున్నాయి తప్ప దుర్వినియోగం కావడంలేదని తెలుపుతున్నాను. ఆవిధంగా ఆలస్యం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. రాఘవ రెడ్డిగారన్నట్లు ఈ ఆలస్యం జరుగకుండా తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఇక త్రీ టైర్ సిస్టంవల్ల గ్రామాలలో సక్రమంగా పనులు జరగడంలేదని 6 టైర్ సిస్టం పెట్టడం జరిగింది. దీనిలో గ్రామ పంచాయితీలు, ఎం.పి.టి.సీలు, జడ్.పి.టి.సీలు, ఎం.ఎం.పీలు, జిల్లా పరిషత్తులు అన్నీ అభివృద్ధి చేయడంలో అందరికీ కో ఆర్డినేషన్ వుంటుందని అనుకున్నాముగానీ, వారిలో క్లాషెస్ వచ్చాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు సమావేశంలో ప్రధానమంత్రితో చెప్పడం జరిగింది. దీని వల్ల వికృత పరిణామాలు ఏర్పడ్డాయని వారికి తెలిపారు. వారందరికి అధికారం తప్ప బాధ్యత లేకపోవడంతో ఈ పరిణామాలు ఏర్పడటం జరిగిందని, అభివృద్ధి కుంటుపడిందని తెలియజేశారు. అందువల్ల రాష్ట్రాలలో ఈ త్రీ టైర్ సిస్టంను పెడితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కనుక గౌరవ సభ్యులందరూ ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తే, దీనిని మనం ప్రత్యేక అంశంగా తీసుకుని ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి అవకాశం వుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఫుడ్‌ఫర్ వర్క్ అని అందులో ముక్కిపోయిన బియ్యం, పురుగులు పట్టిన గోధుమలు యివ్వడంతో తినడానికి తిండిలేక ప్రజలు బాధ పడ్డారు. అక్కడ నిధులు మాత్రం దుర్వినియోగం అయ్యాయి అని చెప్పారు.

ఈ రోజు ఇ.ఎ.ఎస్ కార్యక్రమాలను గూర్చి చెప్పాలంటే మొత్తం దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానాన్ని ఈ స్కీము క్రింద సాధించిందని చెప్పకతప్పదు.

(అంతరాయం)

ఛైర్ పర్సన్:– వారిని చెప్పనీయండి. Let him say.

డా. కోడెల శివప్రసాదరావు:– రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో విజయవంతంగా నిర్వహించాము. దేశం మొత్తంలోనే మొట్టమొదటి స్థానాన్ని పొందడం జరిగింది. రెగ్యులర్‌గా సంవత్సరానికి వచ్చే రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ కాకుండా 105 కోట్ల రూపాయలు అదనంగా తెచ్చుకోవడం జరిగిందని తెలుపుతున్నాను. అంతేకాకుండా ఇదివరకు 300 సమితులు వుంటే రెండువందల సమితులకు కూడా ఈ ఇ-ఏ-ఎస్ స్కీములు అమలు జరుపబడలేదు. కాని నేడు మొత్తం 300 సమితులకు ఈ స్కీము అమలు చేయబడి, గ్రామీణాభివృద్ధిని త్వరితగతిని పూర్తిచేయాలని తీవ్రమైన కృషి చేయడం జరుగుతోందని కూడా మనవి చేస్తున్నాను. నాలుగింట మూడు వంతుల జనాభాకు అంకితమై పనిచేస్తున్నామని కూడా తెలియజేస్తున్నాను.

వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ఇదివరకు 80:20 యిచ్చేవారనే, ఇప్పుడు దానిని తగ్గించారని అన్నారు. నిజమే గ్రామ పంచాయితీలకు తగ్గించడం జరిగింది. అదంతా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం మూడు వ్యవస్థలకు డబ్బు యివ్వడం జరపాలని ఆదేశాలు యివ్వబడ్డాయి. వారు యిచ్చిన ఆదేశాల ప్రకారం 70 శాతం గ్రామ పంచాయితీలకు, 15 శాతం మండలాలకు, 15 శాతం జిల్లా పరిషత్తులకు ఎలకేట్ చేయడం జరిగింది. ఇది ప్రత్యేకంగా మేము తీసుకుని చేసిన చర్యకాదు. అన్నీ కూడా as per the guidelines of the Government of India. చేస్తున్నామనీ, అవకాశం వస్తే నేరుగా ఇ.ఏ.ఎస్.లకు పెట్టేందుకు ప్రొవిజను వస్తే తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను. మీకు ఒక విషయం చెబుతాను. ఈరోజు ట్రెజరీలలో డబ్బులు పెట్టడం అన్నది నిధులు డైవర్ట్ చేయడానికి, దుర్వినియోగం చేయడానికి కాదని గుర్తించాలి.

అయినా ఈ యాక్ట్ 1994తో మీరు తెచ్చారు. అనాడు దీని గూర్చి మీరు ఆలోచన చేసి వుంటే బాగుండేది. ఊరికే మమ్ములను విమర్శించడం కాదు, ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోండి. ఆరోజు గవర్నమెంటాఫ్ ఇండియా చెప్పిన ప్రకారం కమర్షియల్ బ్యాంకులలో

గానీ, కోఆపరేటివ్ బ్యాంకులలోగానీ, పోస్టాఫీసులలోగానీ పెట్టవచ్చునీ, ఎక్కడికక్కడ నిధులు దుర్వినియోగం కాకుండా గవర్నమెంటాఫ్ ఇండియా కొన్ని గైడ్‌లైన్స్ ఆయా బ్యాంకులకు జారీచేసింది. ఆ రూల్స్ ప్రకారం నిధులు దుర్వినియోగం కాకుండా కోపరేటివ్ సంస్థలలో పెట్టే విధానం రూపొందించడం జరిగిందని తమద్వారా తెలియజేస్తున్నాను. ఈ రోజు మేము అదే విధానాన్ని అవలంభిస్తూ, నిధులు సక్రమంగా అమలు జరిగేలా సరైన చర్యలు చేపడుతున్నామని తెలియకేసుకుంటున్నాము. అందువల్ల ఈ బిల్లును మీరంతా ఏకగ్రీవంగా ఆమెదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri K.R.Suresh Reddy:- Mr. Chairman Sir, in the Clause 3 of the Bill, it is mentioned that "Provided that the amounts received as funds under the Jawahar Rozgar Yojana, Employment Assurance Scheme or other wage Employment Schemes shall be lodged in nearby Nationalised Banks or Co-operative Banks or Post Offices in such manner as may be prescribed" లేకపోతే ఆదేశాలు ఫై నుంచి యిస్తారా అన్నది ఒక క్లారిఫికేషన్ కావాలి. This has to be clarified. ఈ రోజులలో రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి అనేక కార్యక్రమాలు వున్నాయి. సి.ఎ.ర్.డి.గార్డియోజన, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ వంటి వాటిని బ్యాంక్స్ గ్యారంటు చేయలేక స్కీమ్స్ అన్నీ ఆగిపోయాయి. Now you have got an opportunity because till today, we don't have any right over the Banks. But, today you can stress on them, and the Government can utilise those funds to implement various schemes at village and mandal levels.

ఈ డబ్బులు ఏద్నెతే బ్యాంకుల దగ్గర పెడుతున్నారో, అది గతంలో రూరల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలను పూర్తి చేసేందుకు వినియోగించిన దానికి యిస్తారా?

6.10 సా. | శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, బ్యాంకు, బ్యాంకు మధ్య వడ్డీ రేట్సులో తేడా వుంది. నిధులు కాపాడుతూ ఎక్కువ వడ్డీ ఇచ్చేటటువంటి బ్యాంక్సుకు ప్రయారిటీ ఇస్తారా? ఈ మధ్య బ్యాంక్సులో డిపాజిట్ చేసేటటువంటి దాంట్లో దుర్వినియోగం అవుతున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ఎక్కువ వడ్డీ ఇచ్చేటటువంటి వాటికి ప్రయారిటీ ఇస్తే బుగుంటుంది.

శ్రీ డి.రాజగోపాల్:- అధ్యక్షా, ఎంప్లాయిమెంటు ఎస్యూరెన్స్ స్కీమ్ క్రింద జన్మ భూమి లింక్‌అప్ లేదని చెప్పారు. ప్రాక్టికల్‌గా గోపాలకృష్ణారెడ్డిగారు పశ్చిమ గోదావరి జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా, ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా వారి జిల్లా కలెక్టరుగారు

ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీమ్ జన్మభూమితో లింక్అప్ చేశారు. ఇప్పుడు ఈ సభ ద్వారా అయినా జన్మభూమికి ఇ.ఎ.ఎస్ లింక్అప్ చేయమన్ని జిల్లా కలక్టరుకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇస్తారా?

శ్రీ వి.దొరస్వామిరాజు (నగరి):– అధ్యక్షా, వచ్చేటటువంటి నిధులు నేషనలైజ్డ్ బ్యాంక్సులో కాని కోపరేటివ్ బ్యాంక్సులో కాని డిపాజిట్ చేయాలని అంటున్నారు. డిపాజిట్ చేసేటటువంటి అధికారం సర్పంచి కాని మండల ప్రజాపరిషత్తుకు, జిల్లా పరిషత్తుకు అధికారాలు ఉంటాయి. అధికారాలు వుంటే కరెంటు ఎకౌంటులో డిపాజిట్ చేయాలా? సేవింగ్సు ఎకౌంటులో డిపాజిట్ చేయాలా? అలా కాకపోతే 15, 30, 60 రోజుల్లో కానియండి ఫిక్సుడు డిపాజిట్ చేస్తే నేషనలైజ్డ్ బ్యాంక్సులో ఇంటరెస్టు ఇస్తారు. వేరియస్ బ్యాంక్సులో డిపాజిట్ చేసి అక్కడ ఉన్నటువంటి గ్రామ పంచాయితీ, మండల ప్రజా పరిషత్తు, జిల్లా పరిషత్తుకు ఎటువంటి అధికారాలు ఇస్తున్నారు. వారు స్వతంత్రంగా వ్యవహరించేటటువంటి అధికారం వారికి ఉందా?

శ్రీ ఎ.కె.వి. బుచ్చిమహేశ్వరరావు:– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో ఇ.ఎ.ఎస్ స్కీమ్ క్రింద వచ్చేటటువంటి డబ్బు అన్నీ బ్యాంక్సులో సమానంగా శాంక్షన్ కావడం లేదు. అమలాపురం బ్యాంక్‌లో 50 లక్షల రూపాయలు వస్తే ఆ బ్యాంక్‌లో రెండు నియోజకవర్గాలు వుంటే ఒక్కొక్క దానికి 25 లక్షల రూపాయలు వచ్చే పరిస్థితి ఉంది. ఒక నియోజక వర్గంలో కోటి రూపాయలు నేరుగా వెళుతున్న పరిస్థితి ఉన్నది. అది ఏకంగా విభజించమన్నారు మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కలక్టరు ఆదేశాలు ప్రకారంగా డబ్బు రిలీజ్ అయ్యే పరిస్థితి వుంది. ఇప్పుడు కోపరేటివ్ బ్యాంక్సు జాతీయ బ్యాంక్సులో లోన్ఫాళీసులో వేసుకొన్నప్పుడు మళ్లీ తిరిగి కలక్టరుగారు ఆదేశాలు ఇవ్వాలా దీనిని క్లారిఫై చేయవల్సిందిగా కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు చెప్పారు. జె.ఆర్.వై ఫిక్సుడు ఎమౌంటు 194 కోట్ల రూపాయలు సంవత్సరానికి రెండు ఇన్స్టాల్‌మెంట్సు రెగ్యులర్‌గా వస్తుంది. రెగ్యులర్‌గా ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ఇ.ఎ.ఎస్. డిమాండు డ్రైవ్ మనం ఎక్కువగా ఖర్చు పెట్టి యుటిలైజేషన్ సర్టిఫికెటు, ఆడిట్ రిపోర్టు, ఎకౌంట్సు సక్రమంగా మైమకి ఇచ్చినట్లయితే మనం బెటర్ వర్క్సు చేయించడం ద్వారా అదనంగా తెచ్చుకొనే అవకాశం ఉంటుంది. 1996–97, 97–98లో అదనంగా ఇక ఇన్స్టాల్‌మెంట్ తీసుకొచ్చాము. ఆ విధంగా 350 కోట్లు రూపాయలు తీసుకొచ్చాము. మిలియన్ వెల్సు వోగ్రామ్ క్రింద 1997–98లో 43 కోట్ల రూపాయలు తీసుకోవడం జరిగింది. బ్యాంక్సులో సేవింగ్సు ఎకౌంట్సులో మాత్రమే పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఏ బ్యాంక్సులో పెడితే ఎక్కువ వడ్డీ వస్తుందో అన్నది రూల్స్‌లో ఫ్రేమ్ చేసేటప్పుడు దీనిని కూడా పరిగణనలోకి తీసుకొంటామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మొత్తం డబ్బు ఫ్రీజ్

ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వెళితే జిల్లా పరిషత్తువాళ్లు 15 శాతం తీసుకొంటారు 70 శాతం గ్రామ పంచాయితీలకు, 15 శాతం మండలాలకు వెళుతుంది. ఇ.ఎ.ఎస్. జన్మభూమితో లింక్‌అప్ చేయమని చెప్పలేరు కంపల్సరీ కాదు అని మాత్రమే చెబుతున్నాను. ప్రాక్టీస్ పెంచాము అని చెప్పి ఇంకా ఎన్ని సార్లు చెప్పాలి రాజగోపాల్ గారికి.

Chairperson:- The question is "That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 1998 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Chairperson:- There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is "That the Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula, and Long Title were added to the Bill.

Dr.Kodela Sivaprasada Rao:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 1998 be passed."

Chairperson:- Motion moved. The question is "That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 1998 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

చర్చించిన తీర్మానము

1998 హైదరాబాద్ నగరపాలక సంస్థల (సవరణ) ఆర్డినెన్స్‌ను నిరాకరించుట గురించి

Sri M.Kodanda Reddy:- Madam, I beg to move:

"That this House disapproves the Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No.2 of 1998) promulgated by the Governor on 24th February, 1998".

Chairperson:-Motion moved.

ప్రభుత్వ బిల్లులు

(2) 1998, హైదరాబాద్ నగరపాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 12/1998)

(3) 1998 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 13/1998)

Sri B.Satyanarayana Murthy:- Madam, I beg to move:

"That the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1998 be taken into consideration".

Chairperson:- Motion moved. Now discussion on the Bill.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనందున 1991 నుంచి ప్రత్యేక అధికారి వస్తున్నారు. గత 6 1/2 సంవత్సరాల క్రిందటి వరకు మనకు ఇంతవరకు ఉన్నది, 30-9-97 కాలం అయిపోయిన తరువాత 6 మాసాలు కొరకు ఎమెండుమెంటు ఇచ్చి అప్పుడు లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మళ్ళీ ఒక 6 మాసాలు పొడిగించాము. 7 1/2 సంవత్సరాలు పొడిగించడం కోసం అంటే ఒక సంవత్సరం కాల పరిమితిని పెంచి మొత్తం 7 1/2 సంవత్సరాల కాలానికి స్పెషల్ ఆఫీసర్ కాల పరిమితిని పెంచడం కొరకు ఈ బిల్లు ప్రతిపాదించాము. వాస్తవానికి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ విషయంలో 1-4-91 నుంచి ఇన్ను అయిపోయింది. ఆనాటి నుంచి ఈ నాటి వరకు ఎన్నికలు జరగలేదు. 1995లో ఎన్నికలు నిర్వహించాలని అనుకొంటే హైద్రాబాదు మట్టు పక్కల ఉన్న మునిసిపాలిటీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి అన్ని కలిపి ఆ రోజు ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాదు చేయాలని సంకల్పించాము. తదనుగుణంగా ఆ రోజు ఎన్నికలు జరుగకపోవడం దాని పర్యవసానమే నేటివరకు ఎన్నికలు జరగలేదు. హైదరాబాదు మట్టుపక్కల 9 మునిసిపాలిటీలలో అక్కడ

సిబ్బంది లేకపోవడం పోలీసు యాజమాన్యంలో కార్పొరేషన్‌లో అర్బన్ ఎస్.పి. రూరల్ ఏరియాలో ఒక ఎస్.పి. ఇద్దరి మధ్య కోఆర్డినేషన్, అవగాహన లేకపోవడం అధికారుల వల్ల కూడా కొన్ని ఇబ్బందులు ఎదురయినాయి. అదే రకంగా వాటర్ వర్క్సు కూడా గతంలో కేవలం కార్పొరేషన్‌కే పరిమితమై ఉండేది. ఈ రోజు 9 మున్సిపాలిటీలను కలిపి కూడా వ్యాధరాబాదు మెట్రోపాలిటన్ ఏరియా విస్తరించింది. అదే విధంగా రోడ్డు వ్యెడనింగ్ కార్యక్రమం. కార్పొరేషన్ మున్సిపాలిటీలు కలుపుకొని ఇవాళ రోడ్సు తీసుకొంటున్నాము. కార్పొరేషన్ స్థాయిలో కలసిపోయిన గడ్డిన్నారం గ్రామ పంచాయితీ కూడా వుంది. ఈ రకంగా ఇవి అన్నీ కలుపుకొని చేయడంకోసం ఒక ఆలోచనతో ఈ రోజు ఎన్నికల గడువును పొడిగించమని స్పెషల్ ఆఫీసర్ కాలపరిమితిని పొడిగించమని చెప్పి మీ ద్వారా సభను అమోదించమని కోరుతూ ఈ బిల్లు ప్రతిపాదించడం జరిగింది అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

6.20 సా. | శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడమ్ స్పీకర్, వ్యాదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక గ్రహణంపట్టింది, రోగం ఒక్కటే.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- మేడమ్, రెండవ బిల్ కూడా ఉంది. రెండూ కలిపి ఒకేసారి మూవ్ చేస్తే గౌరవసభ్యులకు కాలం కలసివస్తుంది.

Chairperson:- You move the second Bill.

Sri B.Satyanarayana Murthy:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1998 be taken into consideration."

Chairperson:- Motion moved. Discussion.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, రాజేంద్రనగర్, కాప్రా, ఎల్.బి.నగర్, కూకట్‌పల్లి, అల్వాల్ మొదలగు తొమ్మిది మున్సిపాలిటీలను వ్యాదరాబాదులో కలపాలని మరియూ తిరుపతిని బాలాజీనగర్‌గా మార్పు చేయాలని, రాజమండ్రిని కార్పొరేషన్ చేయాలని ప్రయత్నం చేయటం జరిగింది. హిందూపూర్‌లో కొన్ని కోర్టు సమస్యలవల్ల ఎన్నికలు జరగలేదు. ముఖ్యంగా ప్రత్యేక అధికారి పదవీకాలం పొడిగించటం కోసం ఈ బిల్లును ప్రతిపాదించటం జరిగింది.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, మీ ద్వారా నేను మనవిచేసేది ఏమంటే ఈ రెండు బిల్లులను మంచిగా చూపించుటకు మంత్రిగారు చాలా ప్రయత్నం చేశారు. ఇందులో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి, ఎందుకు స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం పొడగించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందనేవిషయాలు చెప్పేటప్పుడు యధార్థమైన విషయాలు వెలుగులోకి రాలేదు. దీనికి నేను వివరిస్తున్నాను. 1995లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నగర పాలిక బిల్లు వచ్చింది. అనాడు రాష్ట్రంలో లోకల్ బాడీస్‌కు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. వీటికి కూడా అనాడే ఎన్నికలు జరపాల్సింది. కాని అనాడు ప్రభుత్వం ఒక దురుద్దేశ్యంతో ఎన్నికలు జరుపలేదు, భయపడింది. ఈ రోజు కూడా భయపడుతుంది. ఈ హైదరాబాదు కార్పొరేషన్‌కు, హైదరాబాదుకు మట్టు ప్రక్కల ఉన్న రంగారెడ్డి జిల్లాలో ఉన్న తొమ్మిది మున్సిపాలిటీలకు కలిపి ఒకే స్పెషల్ ఆఫీసర్ పనిచేయడం లేదు. అక్కడ ఒక స్పెషల్ ఆఫీసర్ పని చేస్తున్నాడు, ఇక్కడ ఒక స్పెషల్ ఆఫీసర్ పనిచేస్తున్నాడు, ఒక ఆర్.డి.ఓ. అక్కడ వసూలు పనిచేయాలి, అదనంగా ఇక్కడ కూడా పనిచేయాల్సి వస్తోంది. ఇట్లా మూడు సంవత్సరాల నుండి అంటే 1995 నుండి జరుగుతూ వస్తోంది. స్పెషల్ ఆఫీసర్ కాలపరిమితిని కూడా ఆరోజు నుండి ఈరోజు వరకు పొడిగిస్తూవస్తూండటం జరుగుతోంది. కాన్‌స్టిట్యూషన్ ప్రకారంగా చట్టం చేసుకున్న తరువాత మూడు సంవత్సరాల నుండి ఈ రోజు వరకు అనేక సమయాలలో ఎన్నికలు జరిపించడానికి అవకాశం ఉన్నప్పటికి కూడా ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేకపోవటం వలననే ఈ విధంగా జరిగింది. ఈనాడు పార్లమెంట్ ఎన్నికలతో సహా అన్ని ఎన్నికలు అయిపోయాయి. మరలా ఈ రోజు ప్రభుత్వానికి ఈ ఉద్దేశ్యం వచ్చిందో నాకు అర్థం కావటంలేదు. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో తొమ్మిది మున్సిపాలిటీలు కలిపి గ్రేటర్ హైదరాబాదుగా రూపకల్పన చేయాలని తలంచుతున్నామని గౌరవ మంత్రిగారు అన్నారు. ఇది అసాధ్యమైన పని, ఇది సాధ్యం కాదు. ఎందుకు సాధ్యం కాదో చాలా సందర్భాలలో చాలా వివరంగా మేము చెప్పటం జరిగింది. నాతోపాటు ప్రధాన ప్రతిపక్షాలన్నీ తమతమ అభిప్రాయాలు చెప్పాయి. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు హైదరాబాదు నగరాన్ని మెగాసిటీ చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న తరువాత, కేంద్రం నుండి నిధులు వచ్చిన తరువాత ఎందుకో తెలుగుదేశం ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాదు చేయాలనే ఆలోచన వచ్చింది. హైదరాబాదుకు పోలీసు శాఖ పరంగా కమీషనర్‌గారు, రంగారెడ్డి జిల్లాకు ఎస్.పి. గారు ఉన్నారు. హైదరాబాదులో కార్పొరేషన్, మెట్రో వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మొదలైన డిపార్ట్‌మెంట్‌లు ఎన్నో ఉన్నాయి. పరిపాలనా పరంగా చూసినా, వివిధంగా చూసినా ఇది సాధ్యపడే పనికాదు. మినిస్టర్‌గారు ఇది చాలా సున్నితమైన సమస్యని అర్థంచేసుకోవాలి. మాజీ పురపాలకశాఖ మంత్రిగారు మోహనరెడ్డిగారు మంత్రిగా ఉన్న సమయంలో కూడా సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధానంగా 1969–72 మధ్య కాలంలో వచ్చిన యాడిటేషన్స్ తరువాత రాజ్యాంగపరంగా రాష్ట్రపతి ఆమోదంతో సిక్స్ పాయింట్స్ ఫార్ములా ప్రవేశపెట్టడం జరిగింది. జోన్లు పబ్లిష్ చేయటం కూడా జరిగింది. ఈ జోన్లలో హైదరాబాదు 3జోన్ క్రిందికి, రంగారెడ్డి జిల్లా ఆరవ జోన్ క్రిందకు వస్తుంది. రాష్ట్రపతి ఆమోదం తరువాత,

కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న తరువాత, రెండు ఉద్యమాల తరువాత ఇక్కడి ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆ నిర్ణయం తీసుకోవటం జరిగింది. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు సుమారు 100 మంది కార్పొరేటర్లు ఉంటారు. అటువంటప్పుడు రంగారెడ్డి జిల్లా ప్రాంతాన్ని మీరు ఏవిధంగా కలుపుకోగలుగుతారు అక్కడ క్రింజ్ స్థాయి నుండి పెస్థాయి వరకు పనిచేసే యంత్రాంగం ఉంది. ఉద్యోగుల భర్తీ, ప్రమోషన్ల విషయాన్ని ఏవిధంగా పరిష్కరించగలరు? ఫ్రీజోన్‌ను, ఆరవ జోన్‌ను కలపటానికి అవకాశములేదు. ఆరోజు ప్రభుత్వానికి ఈ విషయాలన్నీ తెలియచేశాము. ఇది సాధ్యమయ్యే పని కాదని అనాడు ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవటం జరిగింది. అయితే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1997 ఆగస్ట్‌లో ఎన్నికలు జరపటానికి నిర్ణయం తీసుకుని స్టేట్ ఎలక్షన్ కమీషనర్‌కు లెటర్ వ్రాయటం కూడా జరిగింది. ఏయే తేదీలలో ఎలక్షన్స్ జరపాలో కూడా నిర్ణయం చేసి ప్రకటన చేశారు. 6-1-98 తేదీన స్టేట్ ఎలక్షన్ కమీషనర్‌కు ఒక లెటర్ వ్రాస్తూ మే, 1998 ఎన్నికలకు అనుగుణంగా ఉంటుంది కాబట్టి అప్పుడు ఎన్నికలు జరపండని ముఖ్యమంత్రిగారు స్వయంగా కేబినెట్ మంత్రులతో కూర్చుని ఒక నిర్ణయం చేశారు. హైదరాబాదు మున్సిపల్‌కార్పొరేషన్‌కు, రంగారెడ్డి జిల్లాలో ఉన్న తొమ్మిది మున్సిపాలిటీలకు, వీటితోపాటు ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి 1200 పంచాయతీలకు, అదేవిధంగా రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయి ఉన్నటువంటి 1594 పంచాయతీలకు, 52 మండలాలకు, 2 జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు జరపడానికి జిల్లాలోనే ఒక ప్రకటన చేశారు. 29-5-95న ఒక నోటిఫికేషన్ జారీచేయటానికి నిర్ణయం తీసుకున్నారు. 30-6-97న కౌంటింగ్ చేయాలని కూడా నిర్ణయం గ్కొన్నారు. అంతేకాదు కోడ్ ఆఫ్ కండక్ట్ మీద అన్ని రాజకీయ పక్షాలతో స్టేట్ ఎలక్షన్ కమిషనర్ ఒక మీటింగ్ కూడా నిర్వహించారు. ఆ మీటింగ్‌కు మా పార్టీతోపాటు తెలుగుదేశం పార్టీ తరపున కూడా ఒక రిప్రజెంటేటివ్ పోజరు కావటం జరిగింది. గ్రేటర్ హైదరాబాదు సాధ్యపడే విషయం కాదని గతంలో మీ ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్న తరువాత, అధికారులు కూడా కాన్‌స్టిట్యూషనల్ పరంగా ఇబ్బంది వీర్పడుతుందని చెప్పిన తరువాత, ముఖ్యమంత్రిగారే స్వయంగా కేబినెట్ మీటింగ్ పెట్టి ఎలక్షన్ డేట్స్ నిర్ణయించటానికి ప్రయత్నాలు జరిపిన తరువాత మరలా ఇప్పుడు ఈ విధంగా చేస్తున్నారు. దీనిలో ప్రభుత్వానికి ఒక ఉద్దేశ్యం ఉందని వాకసివిస్తోంది. ఏమంటే మొన్న పార్లమెంటరీ ఎన్నికలలో రాష్ట్రంలో అందునా ప్రధానంగా హైదరాబాదు నగరంలో, రంగారెడ్డి జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ బాగా వెనుకపడిపోయింది, మూడవ స్థానంలోకి వెళ్ళింది. కనుక ఈ సమయంలో హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎనికలు జరిపితే ఇటీవల ఎలక్షన్లలో జరిగిన కథే పునరావృత్తం అవుతుందన్న ఆలోచనతో అదరాబాదరగా కేబినెట్ మీటింగ్ పెట్టి మరలా పాతపాటనే పాడుతూ గ్రేటర్ హైదరాబాదు చేయాలని చెబుతున్నారు. అది సాధ్యమైన పని కాదు. నిర్ణయం ఉపసంహరించుకోకపోతే, మీరు దీని విషయంలో పట్టుదలగా ఉంటే మీకు చాలా చిక్కులు వస్తాయి. ఇది ఎవరూ కూడా హర్షించరు, ఎవరూ కూడా ఇష్టపడరు, ప్రజలలో ఉద్యమం వస్తుంది, వచ్చే ఆ ఉద్యమాన్ని ఒక్కసారి గుర్తుచేసుకోండి.

6-30 సా. ఇందులో ప్రధానంగా రెండు విషయాలు చెప్పాలి. హైదరాబాదుల్లో మూడు సంవత్సరాల నుండి కూడా ప్రత్యేకాధికారి ఆధీనంలో ఉండడం వల్ల ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. బొంబాయి మహా నగరాన్ని తీసుకుంటే అక్కడ ఒక కోటి జనాభా ఉంది. మన హైదరాబాదులో 40 లక్షలు దాటింది. ఒక కోటి జనాభా ఉన్న బొంబాయి నగరంలో మూడు కార్పొరేషన్లు ఉన్నాయి. అక్కడ మూడు కార్పొరేషన్లు ఉండడమే గాక చుట్టుపక్కల, శివారు ప్రాంతాలను కూడా కార్పొరేషన్లు పెట్టారు. మీకు కూడా అలాంటి మంచి ఆలోచన ఉంటే ఎల్.బి.నగర్, కూకట్‌పల్లి లాంటి మునిసిపాలిటీలను విభజించి చిన్న చిన్న కార్పొరేషన్లు చేస్తే బాగుంటుంది. దానివల్ల సమస్యలు పరిష్కారమవుతాయి. ఆ ప్రాంతాలలోని ప్రజలకు సివిక్ అమెనిటీస్ అందించడానికి అవకాశముంటుంది. మీరు ఈ విధంగా ఎన్నికలు పెడితే ఓడిపోతామనే ఉద్దేశంతో చేయడం మంచిది కాదు. బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్లో వాటర్ సప్లయ్, ట్రాన్స్‌పోర్ట్, సివరేజ్, ఎడ్యుకేషన్ కూడా చక్కగా కలిగిస్తున్నారు. అదే హైదరాబాదుకు వస్తే మూడు, నాలుగు డిపార్ట్‌మెంట్లు ఉన్నా కూడా ఒకరికి, ఒకరికి కోఆర్డినేషన్ లేదు. దీనివల్ల ఎక్కడ పడితే అక్కడ సమస్యలు చాలా క్లిష్టంగా వస్తున్నాయి. ట్రాఫిక్‌నీటికి కటకటగా ఉంది. కరెంట్ సరిగా ఉండదు. మురుగునీరు రోడ్లమీద పారుతున్నది. వాటర్ పొల్యూట్ అవుతున్నది. ఎక్కడా పరిస్థితి బాగాలేదు. మూడు సంవత్సరాలుగా అధికారులు పరిపాలనలో ఉండడం వల్ల ప్రజా సమస్యలు తీర్చలేకపోతున్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులు గానీ, వరల్డ్ బ్యాంకు నుండి వచ్చే నిధులు గానీ ఖర్చు పెట్టడానికి అధికారుల నిర్ణయానికే వదిలిపెడుతున్నారు. హైదరాబాదులోని మెట్రో వాటర్ సప్లయ్ బోర్డుకు ముఖ్యమంత్రి గారే ఛైర్మన్. కేంద్ర ప్రభుత్వ నిధులు, వరల్డ్ బ్యాంక్ నిధులు ఖర్చు పెట్టడానికి కీలకమైన నిర్ణయాలు మీరు తీసుకోకుండా, ప్రజా ప్రతినిధులు లేకుండా అధికారుల నిర్ణయానికి వదిలేస్తే వారు తమ ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెడతామంటే అది ప్రజాస్వామ్య స్ఫూర్తికి భంగం కలిగిస్తుంది, నష్టం కలిగిస్తుంది. సిక్స్‌పాయింట్ ఫార్ములా ఇన్‌వాల్వ్ అయిన సున్నితమైన సమస్యను మీరు అర్థం చేసుకోకుండా, అవగాహన చేసుకోకుండా కేవలం ఓడిపోతామనే భయంతో ఎన్నికలు జరుపకపోవడం ఈ ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. మీరు బొంబాయిని ఎగ్జాంపుల్‌గా తీసుకోండి. ఆ రకంగా కాన్స్టిట్యూషన్ పరిధిలో ఎన్నికలు జరుపడానికి సమాయత్తం కావాలి. గ్రేటర్ హైదరాబాదు అనేది కేవలం ఒక కుంటిసాకు. దీనితో కాలయాపన చేయకండి. స్వతంత్ర అధికారాలున్న ఎలక్షన్ కమీషన్‌ను వెళ్ళిపోతూ పెట్టుకొని ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా అడ్డుపడడం మంచిది కాదు. దీనికి మా సభ్యుల మద్దతు ఉండదు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు వెంటనే ఎన్నికల తేదీలు ప్రకటించాలి. కొమ్మిది మునిసిపాలిటీలతో పాటు గడ్డి అన్నారంను ప్రత్యేకంగా మునిసిపాలిటీ చేస్తారో లేక ఎల్.బి.నగర్‌లో కలుపుతారో ఆలోచించుకోండి. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్లో వంద మంది కార్పొరేటర్లు ఉంటే ఈ శివారు మునిసిపాలిటీలను కూడా కలిపితే కార్పొరేటర్ల సంఖ్య 200కు పెరిగితే సభ్యుల ఆలోచన వివిధంగా ఉంటుందో, వివిధంగా నిర్ణయాలు తీసుకుంటారో, వివిధమైన సమస్యలు వస్తాయో దీనిని ఆలోచన చేయాలి. ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బరాజు:– అధ్యక్షా, గౌ.మంత్రివర్యులు హైదరాబాదు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలాన్ని పొడిగించడానికి, అలాగే రాష్ట్రంలో ఉన్న మునిసిపాలిటీలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని పొడిగించడానికి ప్రవేశపెట్టిన ఈ బిల్లును, ఇందులోని అంశాలను మా పార్టీ తరఫున మా యొక్క తీవ్రమైన నిరసనను తెలియజేస్తూ వ్యతిరేకిస్తున్నాము. అలాగే హైదరాబాదు నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పదవి కాలాన్ని పొడిగించడానికి సంబంధించిన అంశం ఇంతకుముందు అనేక సందర్భాలలో శాసన సభలో చర్చకు రావడం, ఆయా సందర్భాలలో ప్రభుత్వం ఎన్నికలకు సంబంధించి ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావలసిన అవసరం కూడా ఉంది. సంవత్సరాలుగా పొడిగించుకుంటూ వస్తున్న స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలం మళ్లీ మరొక ఏడాది పొడిగించడం ఈ బిల్లు ఉద్దేశం. ఈ ఉద్దేశాన్ని చూసిన తరువాత ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుజరగని పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగంలోని 73, 74 అధికరణలకు సవరణల ద్వారా మనం స్థానిక సంస్థలకు సాధించుకున్న లక్ష్యాలు ఈ ప్రభుత్వం యొక్క ఆలోచనల కారణంగా దెబ్బ తింటున్నాయి. గత అనేక సంవత్సరాలుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపడానికి రాజకీయపరమైన ఇబ్బందులు, అడ్డంకులు కొనసాగినా ఎలక్షన్ కమీషన్ ఏర్పడిన తరువాత ఆ ఎలక్షన్ కమీషన్ ఎన్నికలు జరిపాలని చేసిన నిర్ణయానికి భిన్నంగా ప్రభుత్వం ఆలోచించడం దురదృష్టకరం. భారతదేశంలో అనేక నగరాలు ఉన్నాయి. చెన్నయ్ లాంటి నగరాలలో కూడా ఎన్నికలు జరిపి ప్రజాప్రతినిధుల పరిపాలన తీసుకువచ్చినా మన రాజధాని నగరానికి ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన లేని పరిస్థితి ఉంది. ఇంతకుముందు ఇచ్చిన హామీలే అమలుకాకుండా ఉండగా ఈ ఎన్నికలకు సంబంధించి చెబుతున్న అంశం గ్రేటర్ హైదరాబాదు కావడం, తొమ్మిది మునిసిపాలిటీలను కలిపే అంశం కావడం ఇవన్నీ పాతవే. కొత్తగా వచ్చిన అంశాలు కాదు. ఎన్నికలు జరపడానికి మేము సంసిద్ధంగా ఉన్నామని ఎన్నికల కమీషన్ చెప్పినా, ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలలో వచ్చిన ఫలితాలను చూసిన తరువాత వెనుకంజవేయడం స్పష్టంగా ఈ ప్రభుత్వానికి ఎన్నికలు అంటే జడుపు అని అర్థమవుతుంది. ఈ రెండు మూడు సంవత్సరాలలో జరిగిన తీవ్రమైన మార్పులు లేవు. ఎన్నికల కమీషన్ ప్రకటించిన తేదీలను ప్రభుత్వం మార్చడానికి ప్రయత్నించడం, అలా మార్చకపోతే అవసరమైతే కోర్టుకు వెళ్లాలనే ఆలోచనతో ఉండడం ప్రజాస్వామ్యం పట్ల, స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వానికి విరకమైన అభిప్రాయం ఉందో స్పష్టంగా కనబడుతున్నది. ఇకనైనా ఈ స్పెషల్ ఆఫీసర్ల పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. హైదరాబాదు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పదవీకాలాన్ని 1997 సెప్టెంబర్ 30వ తేదీన ముగిసిన తరువాత, ఫిబ్రవరి, 1998వ సంవత్సరం 24వ తేదీన గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా పొడిగించారు. అంటే పదవీకాలం ముగిసిన ఐదు మాసాల తరువాత ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. ఈ ఐదు మాసాల కాలంలో స్పెషల్ ఆఫీసర్ ఉన్నారా, లేరా? ఈ ఐదు మాసాల కాలంలో చేసిన కార్యకలాపాలు, ఇచ్చిన ఉత్తర్వులకు చట్టబద్ధత ఉందా అని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

6.40 సా. | ఈ కార్పొరేషన్‌లో ప్రతి నిత్యం తీవ్రమైన సమస్యలు ఉన్నాయి తరుణంలో, కేవలం ఆఫీసర్ల మీద వదిలి పెట్టే పద్ధతిని విడిచి పెట్టాలి, దానికి సంబంధించి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆలోచన చూస్తే స్పెషల్ ఆఫీసర్ల మీద, కమీషనర్ల మీద ఉన్న అసక్తి, లక్షలాదిమంది ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల మీద, వారికి కనీసమైన అధికారాలు ఇచ్చే విషయంలో లేదు. నేను ఒక బిల్లు ప్రవేశ పెడితే, దానిమీద చర్చ జరిగిన తరువాత, ఛైర్మన్లకు, మేయర్లకు అధికారం ఇస్తామని, అవసరమైతే ఒక బిల్లు తెస్తామని గౌరవ మంత్రివర్యులు చెప్పి సంవత్సర కాలం అయింది. ఛైర్మన్స్, మేయర్స్ ఆందోళన జరిపితే, ఇక్కడ ఉన్న అన్ని పక్షాల వారు, ఆందోళనను విరమింప చేసి, వారి సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. కనీసం అధికారాలు పెంచే పద్ధతిలో, ప్రయివేటు బిల్లులో పేర్కొన్న అంశాలతో బిల్లు తెచ్చే విషయంలో కూడా ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతూ, జాప్యం చేస్తూ ఉన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అధికారం, గౌరవం కల్పించడానికి రాజ్యాంగబద్ధంగా స్థానికసంస్థలు పొందే వాటికి చట్టబద్ధత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హైదరాబాదు నగరపాలక సంస్థకు జాప్యం లేకుండా ఎన్నికలు జరిపించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి. 1974 నుంచి ఇప్పటివరకూ 25 సంవత్సరాల కాలంలో కేవలం 5 సంవత్సరాలు మాత్రమే ప్రజా ప్రతినిధులు ఉన్నారు. అంటే 20 సంవత్సరాలు ప్రజాప్రతినిధులు లేకుండా ఇటువంటి అధికారులతో నగరపాలక సంస్థ కొనసాగుతుంది. దీని మీద వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్:- మేడమ్ స్పీకర్, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధముగా ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లును మాపార్టీ తరపున మేము వ్యతిరేకిస్తున్నాము. గతంలో ఈ బిల్లు మీద చర్చ జరిగినప్పుడు మా అభిప్రాయం స్పష్టంగా చెప్పాము. హైదరాబాదులో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపి, ప్రజా స్వామ్యాన్ని గౌరవించండి. లేదు, ఈ ఒకసారి అవకాశం ఇస్తే, తప్పనిసరిగా ఎన్నికలు జరుపుతామని పోయిన సంవత్సరం ప్రభుత్వం తరపున వాగ్దానం చేశారు. యథాస్థితిలో మరొక సంవత్సరం అవకాశం ఇవ్వమనే పద్ధతిలో శాసనసభ ముందు పెడుతున్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చెప్పడానికి ఇంకో ఉదాహరణ చెప్పదలచుకున్నాను. సుబ్బరాజుగారు చెప్పినట్లుగా సెప్టెంబర్ 30నాటికి స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం పూర్తి అయింది. ఆర్డినెన్సు ఇచ్చామని చెబుతారనుకుంటున్నాను. దీనిలో ఆర్డినెన్సు లేదు. మాకు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం వీటిలో ఆర్డినెన్సు ఇచ్చారు. అంతకుముందు ఉన్న కాలం సంగతి ఏమిటి? ఆ రకంగా పరిపాలించడానికి చట్టబద్ధమైన అధికారం అవుతుందా? అతను చేసిన చర్యలను రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో సరి చేసే కార్యక్రమం ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? ఆర్డినెన్సు గురించి కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్ ఉంది. అత్యవసరమైన పరిస్థితిలో ఆర్డినెన్సు జారీ చేసిన మరుక్షణం, శాసనసభ ఎప్పుడు సమావేశమైతే అప్పుడు

శాసనసభ ముందు పెట్టాలి. సెప్టెంబరులో పదవీకాలం పూర్తి అయిన తరువాత, ఆర్డినెన్సు లేకుండా పరిపాలన జరిపితే, ఇది అక్రమ, చట్టవ్యతిరేక పరిపాలన అవుతుంది. ఆర్డినెన్సు ఇచ్చామంటే, శాసనసభ నవంబరులో సమావేశం అయింది. అప్పుడు దానికి ఎందుకు చట్టం రూపం తేసుకురాలేదు? మీకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు. ఆర్డినెన్సులతో, స్పెషల్ ఆఫీసర్లతో పరిపాలించాలనుకుంటున్నారు. ప్రజాస్వామ్యం మీద ఆధారపడి ఎన్నిక అయిన సభలో చర్చకు రాకుండాచేయడం చాలా అన్యాయమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నియంతృత్వ పోకడలతోపోయే, ఏ ప్రభుత్వం ప్రజల మద్దతు తేసుకోలేదు. హైదరాబాదులో సరియైన పాలన చేయాలి. స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన కాదు. హైదరాబాదులో మురికివాడలు పెరుగుతున్నాయి. శాసనసభ సందర్భంగా హైదరాబాదులో ఉంటున్నాము. లోకల్ ఎడిషన్సులో నీళ్ల కోసం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మాస్తున్నాము. వీకటి వీధులలో ఉంటున్నారు. మ్యాన్‌హోల్స్‌లో పిల్లలు పడుతున్నారు. ఈ నగరం దుర్గంధ భూయిష్టంగా మారుతుంది. నగరానికి సంబంధించి చాలా సందర్భాలలో ఈ సభలో చర్చకు తీసుకువచ్చారు. దోమల బాధ చాలా తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితిలో స్పెషల్ ఆఫీసర్ల మీద ఆధారపడితే సమస్యలు పరిష్కారం అవుతాయా? ప్రజాప్రతినిధులకు బాధ్యతలు, అధికారం అప్పజెప్పాలి. దీనిలో వాలిడేషన్ క్లాజ్ క్రింద 30, సెప్టెంబరు నుండి స్పెషల్ ఆఫీసరు వేసిన అన్ని కార్యక్రమాలకు చట్టబద్ధత కల్పించాలని అంటున్నారు. ఇది ఏ రకంగా సమంజసం. ఈ రకంగా 8, 9, 10 నెలల వరకు వారు చేసిన మంచి, చెడు అన్ని పనులకు సంబంధించి శాసనసభలో పర్మిషన్ తేసుకుంటున్నారనే ఒక ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను. ఈ కార్పొరేషన్‌కు సంబంధించి, ఎన్నికలలో ముఖ్యమైన కేసులు, తగాదాలు పరిష్కరించడానికి, ప్రభుత్వం ఒక ట్రిబ్యునల్‌ను కాన్‌స్టిట్యూట్ చేసింది. మా కర్నూలుకు సంబంధించి ఒక కేసు మూడు సంవత్సరాలు జరిగింది. వివరలో తీర్పు చెప్పబోయే ముందు, మార్చి, 30 నాటికి ట్రిబ్యునల్ ఆఫీసర్ టైము అయిపోతుందని, ఆయన 15 రోజుల ముందు ప్రభుత్వానికి వ్రాశాడు. ఆ ఆఫీసరు 3 సంవత్సరాల నుండి ఈ కేసు విచారిస్తున్నానని, తుది దశలో ఉందని, కావున మరొక వారం రోజుల సమయం ఇస్తే జడ్జిమెంటు ఇస్తానని, క్రింద ఉన్న రిటర్నింగు అధికారి సహకరించకపోవడం వల్ల, ఈ విధంగా జరిగిందని ప్రభుత్వానికి వ్రాశాడు. కాని ప్రభుత్వం ఉలకలేదు, పలకలేదు. వివరికి 6వ తేదీన, హైకోర్టు డైరెక్షన్సు మేరకు ట్రిబ్యునల్ ఛైర్మన్ 6వ తేదీ మధ్యాహ్నం జడ్జిమెంట్‌పై నోన్సు వేస్తే, 6వ తేదీ సాయంత్రానికి గవర్నమెంటు మెమో ఇచ్చింది. 30వ తేదీ నాటికి నీ పదవి అయిపోయింది. నీ జడ్జిమెంటుకు చట్టబద్ధత లేదని, మీకు అనుకూలంగా ఉంటే 10, 12 నెలలలోన చేసిన అన్ని మంచి చెడ్డ పనులను సర్టిఫై చేస్తారు. మీకు అనుకూలంగా లేకుంటే న్యాయం, చట్టం, ప్రజాస్వామ్యం అనే మాటలకు ఈ సభలో విలువ ఉంది అంటారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. చట్టాన్ని ధిక్కరిస్తున్నారు. చట్టవ్యతిరేక పరిపాలనను ప్రజల మీద రుద్దాలని చూస్తున్నారు. మెజారిటీ ఉంది పాస్ చేసుకుంటామంటే, పాస్ చేసుకోండి. పాస్ కావచ్చు కాని ఇది చరిత్రలో నిలిచిపోతుంది. ఇటువంటివి ప్రజలు ఒప్పరు. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి.

ఎన్నికలు జరుపబోతున్నామని అంటే గౌరవం ఉంటుంది. ఆవిధంగా ముందుకు రావాలి. ఈ ఎన్నికల కమీషన్ మీద కోర్టుకు వెళ్ళడం ఏమీ న్యాయం? ఎన్నికల కమీషన్ స్వతంత్రంగా పని చేయాలి. హైదరాబాదులో ఎన్నికలు జరపాలంటే, మేము జరపమని ఏదో ఒక సాకు చూపిస్తున్నారు. ఎన్నికల తేదీ ప్రకటించండి. ఏపార్టీ కాని, ఎవరినైనా గెలవనివ్వండి. నగరాన్ని పరిపాలించే పద్ధతిలో ప్రభుత్వం ముందుకు రావాలని, ఈ 2 బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు కార్పొరేషన్‌కు ఎన్నికల కమీషన్, ఎన్నికలు జరపడానికి డేట్ ఇచ్చినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఎన్నికలు జరుపడంలేదనే విషయాన్ని అందరి దృష్టికి తెస్తున్నాను. 1991లో కార్పొరేషన్‌కు ఎన్నికలు పూర్తి అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు జరుపకపోవడం చాలా బాధాకరం. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకొని, షెడ్యూల్ ప్రకారం జరుపుకోవలసి ఉంది. అసెంబ్లీ ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఏవిధంగా జరుపుకుంటున్నామో, కార్పొరేషన్‌కు కూడా 5 సంవత్సరాలకు ఎన్నికలు జరిపే రీతి కలిగించాలి. ఆనాడు తెలంగాణా ఉద్యమం పేరుతో 1970లో కార్పొరేషన్ డిసాల్వ్ అయిపోతే, 1986లో ఎలక్షన్లు అయ్యాయి. కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది కాబట్టి ఎన్నికలు పెట్టాలని పెట్టింది. ఆనాడు కోర్టులు 6.50 జోక్యం చేసుకొని ఎన్నికలు పెట్టమంటే పెట్టలేదు. ఎన్నికలు 15 సంవత్సరాల సా. తరువాత కూడా జరుపకున్నా ఎప్పటికయినా ఈ ఎన్నికలు సక్రమంగా 5 సంవత్సరాలు ఒకసారి జరుపుతారా అంటే దురదృష్టం జరగటం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఈ కార్పొరేషన్ ఎన్నికలు జరపడానికి జంకుతూనే ఉన్నాయి. ఆనాడు కాంగ్రెస్ పార్టీ, ఈనాడు తెలుగుదేశం పార్టీ ఎవరూ ఎన్నికలు జరపలేదు. దీనికి కుంటిసాకులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాదు తీసుకువస్తామని అన్నారు. ఇక్కడ ఉన్న సరౌండింగ్ మున్సిపాలిటీలను కలుపుతామని చెబుతున్నారు. ఇది కొత్తగా చెప్పేది కాదు. మొదటి నుండి చెబుతున్నారు.

కాబట్టి గ్రేటర్ హైదరాబాదు విషయంలో ఆలోచించాలి. ఈ విషయాన్ని మరొకసారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 9 మున్సిపాలిటీలలో సిక్స్ పాయింట్ ఫార్ములాకు ఏ విధంగా అన్యాయం జరగకుండా ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతో అప్పుడూ సూచించాము. ఇప్పుడూ చెప్పాము. ఈ రోజు గ్రేటర్ హైదరాబాదుకి మేము వ్యతిరేకించడం లేదు. 9 మున్సిపాలిటీలు కలుపుతామంటే వ్యతిరేకించడం లేదు. 1994 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ గ్రేటర్ హైదరాబాదు భూతు వచ్చింది. మేము స్పష్టంగా చెప్పాము. 9 మున్సిపాలిటీలు కలపండని 150, 200 డివిజన్లు వేస్తారా మీ ఇష్టం అని అన్నాము. ఒక్కొక్క డివిజన్‌లో ఉన్న ఓటరు సక్రమంగా సగటుగా ఉండాలని అన్నాము. రేషియో తప్పకుండా పాటించాలని అన్నాము.

ఒక్కసారి గతంలో ఉన్న కార్పొరేషన్ ఎన్నికలని చూసినట్లయితే, ఒక డివిజన్‌లో 10,000 మంది ఉంటే, మరొక డివిజన్‌లో 30,000 మంది ఉన్నారు. ఒక డివిజన్‌లో 8,000 మంది ఉంటే మరొక డివిజన్‌లో 40,000 మంది ఉన్నారు. ఈ విధంగా ఐదింతలు, ఆరింతలు ఓటర్లు పెరిగారు. కాబట్టి డివిజన్లలో ఓటర్లు సక్రమంగా ఉండేలా చేయాలి. మొన్న జరిగిన ఎన్నికలకు కోర్టు ఉత్తర్వులు ఇస్తే పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయని తప్పుకొన్నాము. నిజం చెప్పాలంటే, ఈ రోజు జరుపవలసిన ఎన్నికలు అంటే సెప్టెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసికొనవలసి ఉండింది. అప్పుడు ఎన్నికలు జరుపకుండా పార్లమెంట్ ఎన్నికలు మధ్యలో వచ్చాయని ఈ ఎన్నికల తేదీని పొడిగించడం జరిగింది. ఆ విధంగా స్పెషల్ ఆఫీసర్ పదవీకాలాన్ని ఏ విధంగా పొడిగించడం జరిగిందో 6 నెలల గురించి మళ్లీ 1 సంవత్సరం గడువు అడుగుతున్నారు. ఈ డివిజన్స్ విషయం 6 నెలల నుండి అంటే సెప్టెంబరు 97 నుండి ఏప్రిల్ 98 వరకూ చేసుకోవలసిన అవసరం ఉండింది. డివిజన్లు ఏ విధంగా చేశారని అంటే అక్కడ ఉన్న ఒక వార్డు, బ్లాక్‌లో ఉన్న ఓటర్లని వీందరవందరగా చేశారు. ఒక పద్ధతి ప్రకారంగా చేయలేదు. కార్పొరేషన్‌వారు ఇష్టం వచ్చినట్లు చెలాయించుకోవాలని చేశారు. కేవలం ఒక వర్గానికి భయపడి చేస్తున్నారు. వారికి ఎందుకు భయపడవలసిన అవసరం ఉంది? ఈ రోజు కార్పొరేషన్‌కి ఎన్నికలు జరపకుండా డివిజన్లలో అవకతవకలు చేస్తూ, ఓటర్ల లిస్టు అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా చూసినట్లయితే ఒక్కొక్క నియోజకవర్గంలో 50,000 నుండి లక్ష మంది వరకూ దొంగ ఓటర్ల పేర్లు నమోదు చేసుకొని ఉన్నారు. 1991లో కార్పొరేషన్ రిటర్నింగ్ అధికారి 'కుట్టీ' గారు ఉన్నారు. కార్పొరేషనలో ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోంది. దొంగ ఓట్లు ఉన్నాయి. ప్రక్షాళన చేయాలి. కట్టుదిట్టం చేయాలని అంటే ఈనాటివరకూ చేయలేదు.

ఈ విషయంలో కోర్టు ఉత్తర్వు ఇచ్చినా ఈ బౌండరీస్ విషయంలో అవకతవకలు ఉన్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గం 'కార్వాన్'ని తీసుకున్నట్లయితే అసెంబ్లీ సెగ్మెంట్ ఏరియాలో ఇప్పటివరకూ బౌండరీస్‌ని కనుకొనలేకపోయారు. 1991లో కోర్టు ఉత్తర్వులు ఇస్తే ఇప్పటివరకూ చేయలేదు. ఇష్టంవచ్చినట్లు నడుస్తోంది. పాత పట్టణంలో ఒక వర్గంలో ఉన్నవారు డామినేట్ చేస్తే, వారి చెప్పుచేతల్లో ఉండడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఎన్నికలు జరపడం లేదు. ఈనాడు కార్పొరేషన్ ఎన్నికలు జరిపినట్లయితే మేము సిద్ధంగా ఉన్నాము. పోటీలో పాల్గొంటాము. గ్రేటర్ హైదరాబాదుకు వ్యతిరేకించడం లేదు. రంగారెడ్డిజిల్లాలో సిక్స్ పాయింట్ ఫార్ములావల్ల ఉద్యోగుల, అక్కడి ప్రజల హక్కులకు భంగం కలగకుండా ఎన్నికలు కల్పించమంటున్నాము.

గత 20 సంవత్సరాల నుండి అంటే 1978 నుండి చూసినట్లయితే, ముఖ్యంగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విషయంలో చూస్తే, ఉన్నటువంటి అర్బన్ లిమిట్స్ పెరిగాయి. ఒప్పుకుంటున్నాము. కార్పొరేషన్ లిమిట్స్‌కి ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఈనాడు జనాభా 1,30,000 మంది ఉండవచ్చు. ఈ సరౌండింగ్ మున్సిపాలిటీలన్నింటిని కలిపినట్లయితే 50,00,000 మంది వరకూ ఉండవచ్చును. అందరినీ కలిపి ఎన్నికలుజరుపవద్దు అనేదానికి వ్యతిరేకించడం లేదు. కాని ఎందుకు చేయలేకపోతున్నారని అడుగుతున్నాను.

ఎన్నికలు జరిపే సమయంలో ఎన్నికలు జరపకుండా ఈ విధంగా దాటవేయడం బాగా లేదు. కాబట్టి ఈ రోజు స్పష్టంగా చెప్పమనండి. ఈ ఎన్నికలు కాకుండా సమయం పొడిగించడానికి, అసలు ఎన్నికలు జరుపకపోవడానికి కారణాలు ఏమిటి? ఈ విషయాలు వివరణలో వివరంగా ఇవ్వలేదు. కేవలం సంవత్సరం పొడిగిస్తామని చెబుతున్నారు; 7 సంవత్సరాల నుండి పొడిగిస్తున్నారు. ప్రజలకు నమ్మకం లేకుండా పోతోంది. ఎన్నికలు ఎప్పుడు పెడతారు; పార్లమెంట్ ఎన్నికలు అయిన తరువాత అసెంబ్లీ సమావేశాల తరువాత మే, జూన్ నెలల్లో ఎన్నికలు అవుతాయని అనుకున్నాము. కాని నవంబరు/డిసెంబరు నెలల్లో ఎన్నికలు పెడతామని అంటున్నారు.

కాని ఇదంతా చూస్తూ ఉంటే, అప్పుడు కూడా ఎన్నికలు పెడతారనే నమ్మకం లేదు. ఎందుకంటే డివిజన్స్ ఎన్ని చెప్పలేదు. గ్రేటర్ హైదరాబాద్ విధానం స్పష్టంగా చెప్పలేదు. మున్సిపాలిటీలను కలుపుతారో లేదో చెప్పలేదు. ఇప్పుడు ఉన్న 100 డివిజన్లని పున:విభజన చేసేది చెప్పలేదు. ఇందులో ఓటర్లకు సంబంధించి సక్రమంగా రేషియో ప్రకారంగా విభజన చేశారోలేదో చెప్పలేదు. స్పెషల్ ఆఫీసర్ పదవి పొడిగింపు అంటున్నారు. ఈనాడు కార్పొరేషన్‌లో చూసినట్లయితే అక్కడున్న అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్స్, చీఫ్ ఇంజనీర్స్, చీఫ్ సిటీ ప్లానర్స్, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్ అంతాకూడా రిటైర్ అవుతున్నారు. ఆ పదవులు భర్తీ చేయాలి. ఒకవైపు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్స్ నుండి ఇంజనీర్లను తీసుకురావాలి. డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ నుండి చీఫ్ సిటీ ప్లానర్‌ను తీసుకురావాలి. ఈ విధంగా అధికారుల అవసరం ఎంతయినా ఉంది.

ఈనాడు కార్పొరేషన్‌లో ఎన్నో పనులు పూర్తిచేయనివి ఉన్నాయి. ఎలక్ట్రిసిటికి సంబంధించి ఎన్నో పనులు ఆగిపోయాయి. కార్పొరేషన్‌ని ఎలక్ట్రిసిటి బోర్డుకి అప్పగించే ఈనాడు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినప్పటికి మారుమూల స్లమ్ ప్రాంతాలలో వీధి దీపాలు లేవు. ఇవన్నీ చూస్తూ ఉంటే ఈనాడు కార్పొరేషన్ పనులు చక్కగా సాగుతున్నాయని ఎలా అనుకోవాలి. శానిటేషన్ విషయంలోమాస్తే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ 'క్లీన్ సిటి, గ్రీన్ సిటి' అని చెబుతూఉంటారు. ఈనాడు అర్బన్ ఏరియాస్ మొదల్నైన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి విదేశాల నుండి, వరల్డ్‌బ్యాంక్, ఇతరత్రా కోట్లాది రూపాయల నిధులు వస్తున్నాయి. అవి సద్వినియోగం అవుతున్నాయా? అసలు అధికారులే లేనప్పుడు ఏ విధంగా అవి సద్వినియోగం అవుతాయి. కొంత దుర్వినియోగం అవుతోంది.

రోడ్ల వైడెనింగ్ విషయానికివస్తే మనమంతా చూస్తున్నాము. దశాబ్దాల నుండి అవి పెండింగ్‌లో ఉన్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గంలో కుల్‌కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటి 1985లో పురానాపూల్ నుండి లంగర్‌హౌజ్ కి 100 ఫీట్ రోడ్ వైడనింగ్ ఈ రోజు వరకూ పూర్తి కాలేదు. చార్మినార్ నుండి ఫలక్‌నూమా రోడ్ వైడనింగ్ 1985లో ప్రారంభమయినది. ఇప్పటివరకూ పూర్తి కాలేదు. ఈ రోజు పనులు జరగడంలో జాప్యానికి కారణం ప్రజాప్రతినిధులు లేకపోవడమే. స్థానికంగా ప్రజాప్రతినిధులు ఉంటే తప్పకుండా పనులు చేయడానికి అధికారులపై వత్తిడి తీసుకువస్తారు. పోరాడి చేయించుకుంటారు. వారికి ఆ హక్కు ఉంది.

ఈవాడు మురికివాడలు పెరుగుతున్నాయి. ఒకనాడు హైదరాబాదులో 650 మురికివాడలు ఉండేవి. ఈవాడు ఎన్నికలు జరగనందువల్ల దాదాపు 1200 నుండి 1300 మురికివాడలు ఏర్పడ్డాయి. ఈ రకంగా మురికివాడలు ఏర్పడిన వాటి వాళ్లకు మనం కనీస సౌకర్యాలు యివ్వలేకపోతున్నాము. వాళ్లకు డ్రింకింగ్ వాటర్ సప్లయ్, స్కూల్ లెట్రిన్ వాళ్లకి లేదు, శానిటేషన్‌లో శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇవాళ మురికివాడలలో చెత్త, మొరం కుప్పలుకుప్పలుగా అక్కడి మనుషులు పశువులకంటే హీనాతి హీనంగా బ్రతుకుతున్నారు. ఈ రకంగా మనుషులు అక్కడ బ్రతుకుతున్నప్పుడు ప్రభుత్వం చేస్తున్న సేవ ఏమిటి? ప్రతి రోజు మన ముఖ్యమంత్రిగారు సర్వేక్షణ్ విడిట్ చేస్తున్నారు. ఆ విషయం నేను ఒప్పుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి తిరగని విధంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు 20 సార్లకంటే ఎక్కువ విడిట్ చేశారు. మరి డెవలప్‌మెంట్ ఏమయినా అయిందా అంటే శూన్యం. కుల్ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీకి గౌరవ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి ప్రభుత్వంలో నాలుగున్నర కోట్ల రూపాయలు కంటిన్యూయస్‌గా ఇస్తూ వుంటే ఇవాళ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 50 లక్షల రూపాయలో, ఒక కోటి రూపాయలో ఇచ్చింది. ఇక్కడ ఏమో స్పెషల్ ఆఫీసర్స్ వుంటారు. కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ బోర్డులో అడ్మినిస్ట్రేటర్ వుండరు. అందులో ఇంకా ఫిలప్ కావలసి పోస్టులు ఈ రోజుకు కూడా వున్నాయి. ఈనాడు కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంక్ నుంచి ముఖ్యమంత్రిగారు తీసుకువస్తూ వుంటే మరి ఆ డబ్బును సద్వినియోగపరచాలంటే అక్కడున్న స్టాఫ్‌ని పెంచాలి. ఇంజనీర్ పోస్టులు ఫిలప్ చేయాలి. చీఫ్ ఇంజనీర్‌ను పెట్టాలి. అక్కడ చీఫ్ సిటీ ప్లానర్ వుండాలి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ వుండాలి. అడ్మినిస్ట్రేటర్ వుండాలి. కుల్‌కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీకి వీళ్లందరి ఆధిపత్యం తెచ్చినప్పుడే ఈ రోజు మనకు సమస్యలు ఇరగడం లేదు. కాబట్టి మేము మా పార్టీ తరపున డిమాండ్ చేసేది ఏమిటంటే కార్పొరేషన్ ఎన్నికలు అయినా లేకపోతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు అయినా పెట్టండి. మేము దానికి వ్యతిరేకించడం లేదు. కానీ వాళ్ల హక్కులను కొల్లగొట్టకుండా ఆరు నూరైనా పద్ధతిని రక్షించండి. మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi:- Madam, this Bill to amend the Hyderabad Municipal Corporation Act, is a device used by the Government to deprive the people of Hyderabad to have their own elected representatives.

Madam, since this Government has come into power, in every Assembly Session, this kind of Bill is always brought into an extend the term of Special Officer of Hyderabad Municipal Corporation. Madam, the last Municipal Elections were held in 1986, that too after a gap of 17 years, on the direction of the High Court.

Madam, in the statement of objects and reasons it was said that the State Election Commission has informed that it has decided to conduct the elections but in view of the ensuing Lok Sabha Elections at that time the Commission was requested to postpone the same till April or May. As the Hon'ble Member from the Congress Party has rightly pointed out that on the 18th of this month, the State Election Commission had called a meeting to elicit opinions of all political parties. In that meeting an agends was given to us in which all the dates, including as to when the notification will be issued, when the election will be held, when the counting will take place etc., were mentioned. A copy of Code of Conduct was also made available to us. After doing all this exercise, now, to our utter surprise, this Bill is brought before this August House to extend the term of Special Officer. Madam, one of the important reasons given by the Government to extend the term is that delimitation work has not yet been completed, Madam, here it is pertinent to mention that, our MIM Party had already gone to High Court and got an Interim Order, which says that Municipal Wards should be constituted according to the proporation of population. The Municipal Commissioner of Hyderabad, Sri Deepak Kumar Panwar had given a press statement on 10th of this month, stating that the Municipal Corporation had completed the delimitation work of Municipal Wards. He had gone on record and said that in Secunderabad Wards, the voters will be in between twenty six to twenty seven thousand and for

Hyderabad it wouold be around thirty one thousand. inspite of all these things, I do not know the reason why the Government is not coming forward to conduct the elections.

Madam Speaker, unless and until the people are not given an opportunity to elect their own local representatives, their civil problems will not be solved. We all know that Hyderabad city has a plethora of civic problems and in that the problem of drinking water occupies the first place. The second important problem is with regard to age old drainage system. Madam, the existing drainage system in Hyderabad had completed nearly 50 years of service and is in a dilapidated condition. That is the reason why, every day-in-and-day-out, we will see pollution of drinking water in Hyderabad. In addition to this, electricity problem and other such civic problems are there. All these problems would only be solved by the local elected representatives.

Madam Speaker, Government is contemplating of merging surrounding nine municipalities to create greater Hyderabad. Such a move is against the Six Point Formula. The Presidential Order is there with regard to the same. So, you cannot merge these municipalities with Hyderabad and if you do that anybody can go to a court of law and can stop such an effort. Madam, this Government thinks that high concentration of their particular voters in the surrounding nine municipalities would increase their vote bank. I can challenge this Government and confidently say that the same is not going to materialise. In the last municipal elections the ruling party had got 25 seats. This time, if elections would be conducted, they would not get even two seats. That is the reason why the Government is running away from conducting municipal elections. They know very well that they will be wipedout. They are also aware of the fact that it do have its impact on the coming Assembly Elections. But I think this is inevitable and is anyhow going to happen.

Madam, the Chief Minister, so far made 21 trips to Old City. He has gone everywhere and personally seen every problem, but we will not get any funds. Only suspensions would take place, and I pity the Municipal Officials and Water Board Officials who are suspended by our Hon'ble Chief Minister. Whenever, the Chief Minister finds a problem, immediately he will suspend the official. That is not going to solve our problems.

Madam, when I was in School, I heard a small story, There used to be singer in a king's darbar. It so happened that one day he started singing and the king who was so impressed ammounced a reward of 10 gold coins. He went on singing and the king announced fifty more gold coins. At the end, the king owed to the singed one hundred gold coins and two jageers. When the singer asked for his reward the king told "by singing you made me happy and by mere announcing the reward I made you happy." This example, I think perfectly suits the situation. Whenever the Hon'ble Chief Minister make his trip to Old City, he often tells the people that he would give one crore, two crores and 5 crores of rupees, as if he owns the World Bank. I am sure, the erstwhile Nizam of Hyderabad, who was considered as one of the richest person in the world, at his time, would have felt ashamed by seeing the extent of announcements, if you would have been alive today. But unfortunately, not even a single announcement has so far materialised. The main reason is that the Government very well know that they cannot win these elections. I can challenge the Government that eventhough if they openly align with the BJP Party also, they will not win the elections. I am sure that a secular party will win the election and a secular Mayor will be elected for the city of Hyderabad.

Ma'amd, coming back to the subject of merging of nine municipalities, previously, the House Committee constituted with regard to Nagara Palika Bill, went into this aspect and made some recommendations. The Committee was against the merging of these 9 municipalities. I will advice the Government to go through that report. In that so many problems were referred to by the Select Committee. Basically, what is the reason for not holding these elections. The Government cannot dictate terms to State Election Commission, which is an independent body. The Chief Minister thinks that by inaugurating the 17 flyovers in the city, he can get people in his favour. It is not so. it is not going to have any impact on the people. The ship is sinking and it is going to sink. The Titanic, or whatever name you give, it is going to sink. You cannot stop that inevitable. Due to not holding of elections, the people are deprived of their civic amenities. There are so many problems in the City, which need immediate solutions. There is every need to elect local representatives to solve these problems. Si, I am totally against this Bill.

7.10 రా. | శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును సమర్థిస్తూ ఇందులో స్పెషల్ ఆఫీసర్ కాలాన్ని ఒక సంవత్సరంపాటు పొడిగించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ బిల్‌లో చెప్పడం జరిగింది.

కోర్టుశేషులు నందమూరి తారకరామారావుగారు 1986లో 17 సంవత్సరాల తరువాత కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు జరిపించడం మనం చూశాము. అయితే ఆ ఎన్నికల్లో కూడా నేను కార్పొరేటర్‌గా ఎన్నికయ్యాను. హైదరాబాదు నగర పాలక సంస్థలో 100 డివిజన్స్ ఉన్నాయి. హడావిడిగా డివిజన్స్‌లో ఒక బస్తి నుంచి ఇంకో బస్తి వివయితే లిమిటేషన్స్ ఉన్నాయో ఆ డివిజన్స్‌ను సరిగా చూసుకోకుండా ఎన్నికలు జరిగాయని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అంతే కాకుండా ఆరోజు ఉన్న పరిస్థితిలో మొలారగడ్డ డివిజన్ తీసుకుంటే 11 వేల వోటర్స్ ఉన్నారు. రియాసత్‌నగర్ డివిజన్‌లో 55 వేల మంది 60 వేల వోట్లు ఉన్నాయి. ఈ విధంగా ఉన్న పరిస్థితిలో ఈరోజు డివిజన్స్‌ను పునర్‌వ్యవస్థీకరించవలసిన అవసరం ఉంది. ఏవయితే పెద్ద డివిజన్స్ ఉన్నాయో, చిన్న డివిజన్స్ ఉన్నాయో వాటిని అన్నిటిని పునర్‌వ్యవస్థీకరించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇంకో విషయం ఈరోజు ఇంటి నగరాల్లో మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మునిసిపాలిటీస్ ఉన్నాయి. ఈరోజు మునిసిపాలిటీస్ మాస్కుంటే దిల్‌షుక్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ క్రిందకు వస్తే గడ్డిఅన్నారం పంచాయత్ క్రిందకు వస్తుంది. ఎక్కువ దూరం కూడా లేదు, ఈ హైదరాబాదు మెయిన్ సిటీ కంటే ఎక్కువ మెజర్ పంచాయత్ ఉంది. అలాగే ఎల్.బి.నగర్ మునిసిపాలిటీ ఉంది. తార్నాక ఉండే ప్రాంతం మునిసిపల్ కార్పొరేషన్ క్రింద వస్తుంది. హబ్సిగూడ, కీసర మునిసిపాలిటీ పరిధిలో ఏవయితే కొన్ని కాలనీస్ ఉన్నాయో అవి ఉప్పల్ మునిసిపాలిటీ క్రింద పోతున్నాయి. ఎర్రగడ్డ బోర్డరీ ఏరియాలో ఉన్నదో మున్సిపాలిటీ లిమిట్స్‌లోకి వస్తుంది. మూసాపేట కూకట్‌పల్లిలోకి వస్తుంది. బాలానగర్ కూకట్‌పల్లి మునిసిపాలిటీలోకి వస్తుంది. లింగంపల్లి మునిసిపాలిటీలోకి వస్తుంది. గ్రేటర్ హైదరాబాదు అన్నది గతం 2 సంవత్సరాల క్రితం చర్చకు రావడం జరిగింది. అప్పుడు గ్రేటర్ హైదరాబాదు వెయాలా, వద్దా అన్నది చర్చకు రావడం జరిగింది. చాలా మంది సభ్యులు వారి అభిప్రాయాలు, వారి పార్టీ అభిప్రాయాలు తెలియచెప్పారు. ఎన్నికలు జరుపకూడదని కాదు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపవలసిందే. గత 86 కంటే ముందు కూడా లేనిది 17 సంవత్సరాల తరువాత ఎన్నికలు జరిపించాము. ఈరోజు దానిని రాజకీయం చెయకూడదు. 1986 నుంచి 1991 వరకు కార్పొరేటర్స్ ఉండేవారు. 1991 నుంచి 94 వరకు ఎందుకు ఎన్నికలు జరిపించలేదు. ఆ విషయాన్ని మీ దృష్టికి తేసుకు వస్తున్నాను. మూడు సంవత్సరాలు పరిపాలనలో ఉన్నారు. మీ యొక్క ప్రభుత్వం ఉంది. ఎందుకు ఎన్నికలు జరిపించలేదో అది కూడా ఆలోచించాలి. ఇప్పుడు 1998 లో ఉన్నా కూడా వోస నెంబర్స్ ఏవిధంగా ఉన్నాయో చూడండి. 2-2-181/4/1/24/ఎ/1 ఈ విధంగా నెంబర్స్ ఉన్నాయి. కనుక డోర్ నెంబర్స్ క్రమబద్ధీకరణ చేయవలసిన అవసరం ఉంది. డివిజన్స్‌ను పునర్‌వ్యవస్థీకరించవలసిన అవసరం ఉంది. నేను ఒక ఎక్జాంపుల్ చెబుతున్నాను. మా యొక్క నియోజకవర్గ ప్రాంతంలో అంబర్‌పేట డివిజన్ ఉంది. అక్కడ సుమారు 50 వేల ఓట్లు ఉన్నాయి. మొన్న పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అదే విధంగా కాచిగూడ డివిజన్ ఉంది. 45 నుంచి 50 వేల ఓట్లు ఉన్నాయి. దానిని ఏ విధంగా క్రమబద్ధీకరణ చేయాలి, ఏ విధంగా అన్ని డివిజన్స్‌ను యూనిఫారమ్‌గా తేసుకు రావాలనేది ఆ ఆలోచన అధికారులకు ఉండాలి. ఈ బిల్లులో పొందుపరచవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తేసుకు వస్తున్నాను. ఈ రోజు మునిసిపాలిటీలను కలుపకుండా హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలు జరిపించలేము. సూక్ష్మమైన ఆలోచనతో ఉండవలసిన అవసరం ఉందని ఈ సభ దృష్టికి మీ ద్వారా తేసుకు వస్తున్నాను. ఈ మునిసిపాలిటీ డివిజన్‌లలో విభజన చేయడం జరిగిందని పేపర్లలో రావడం జరిగింది. అది వాస్తవమో కాదో చెప్పవలసిన అవసరం ఉంది. ఎవరు గెలిచినా, ఎవరు ఓడిపోయినా ఎన్నికలు జరగాలి. ఎన్నికలు జరిపించాలని మేము కూడా కోరుకుంటున్నాము. ప్రజాప్రతినిధులు లేక కార్యక్రమాలు జరగడం లేదని మాకు కూడా విజ్ఞప్తులు వస్తున్నాయి. ఎక్కడికక్కడ మేము కూడా ఆలోచన చేస్తున్నాము. ఈ మునిసిపాలిటీలలో ఉన్న కొన్ని టెక్నికల్ ఇబ్బందులను చెప్పడం జరిగింది. 6 పాయింట్ ఫార్ములా అన్నారు. కాన్‌స్టిట్యూషనల్

ఇబ్బందులున్నాయని చెప్పడం జరిగింది. వాటిని అన్నిటిని కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు జంటనగరాలలో కార్పొరేషన్‌లో ఉన్న భూముల విలువ తీసుకొండి, మునిసిపాలిటీలో ఉండే భూముల విలువ తీసుకొండి, ఇక్కడి కంటే ఎక్కువ శాతం వ్యాపారం జరుగుతోంది. కమర్షియల్ బిల్డింగ్స్ ఉన్నాయి. భూమి విలువ కూడా ఎక్కువ ఉంది. ఈ విధంగా కొంత హ్యాదరాబాదు కార్పొరేషన్ వారికి మునిసిపాలిటికి కొద్దిగా తేడా ఉన్న విషయాన్ని చూస్తూన్నాము, ప్రతి రోజు అదే ప్రాంతాల నుంచి వస్తూన్నాము, ఒకవేళ మునిసిపల్ కార్పొరేషన్‌లో గ్రేటర్ హ్యాదరాబాదు అన్న ప్రతిపాదన ఉంటే దానికి డివిజన్స్ ఏరకంగా వేస్తారనే విషయాన్ని కుప్పలంగా చెప్పవలసిన అవసరం ఉంది. 33 శాతం రిజర్వేషన్, వెనుకబడిన తరగతుల వారు కాని ఎస్.సి., ఎస్.టి కాని, మ్మెనారిటీ రిజర్వేషన్స్ కాని చేయవలసిన అవసరం ఉంది. వీటికి అన్నిటికి సమయం కావాలి, ఆరోజు హడావిడిగా ఎన్నికలు జరిపించాము, ఎన్నో ఇబ్బందులు పడ్డాము, 5 సంవత్సరాల పాటు మీకు కూడా తెలుసు, స్పెషల్ ఆఫీసర్ పాలన మూడు సంవత్సరాల నుంచి కొనసాగుతోందని ఏదయితే చెప్పారో దానిని పూర్తిగా ఏకీభవించడం లేదు, వారు కూడా మూడు సంవత్సరాలున్నారు, వారు ఎందుకు ఎన్నికలు జరిపించలేదు, రాజకీయంగా మేరెందుకు జరివించలేదు, మేమెందుకు జరివించలేదు అని కాదు, ఎన్నికలు కావాలని మేము అడుగుతున్నాము, ఎన్నికలు జరిపించవలసిందే,

టెక్నికల్ ఇబ్బందులున్నాయి. డివిజన్స్ , విభజన కావలసిన అవసరం ఉంది, రిజర్వేషన్స్ కూడా పాటించవలసిన అవసరం ఉంది, ఈరోజు దొంగ వోటర్స్ ఉన్నారు, నాకు హ్యాదరాబాదులో వోటు ఉంది, సికింద్రాబాదుకు వచ్చాను, అక్కడ వోటు ఉంది, ఎక్కడ చూసేవారు, చెసేవారు లేరు, కార్పొరేషన్‌లో ఉన్న ఎలక్షన్ డిపార్ట్‌మెంట్ ఏమీ పని చేస్తున్నదో అన్న విషయాన్ని మంత్రి గారిని అడుగుతున్నాను, ఈ జంటనగరాలలో ఉన్న హోలింగ బూత్స మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటున్నాయి, ఎం.ఎల్.ఏ అయిన తరువాత మూడు సంవత్సరాల నుంచి అధికారుల దృష్టికి, స్టేట్ ఎలక్షన్ కమీషన్ దృష్టికి, ఎలక్షన్ కమీషనర్ ఆఫ్ ఇండియా దృష్టికి లెటరు రూపంలో వ్రాశాను, మొన్న పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి, ఎంతో అవస్థ పడ్డారు, వీటిని అన్నిటిని చూసుకోవలసిన అవసరం ఉంది, ఈ రోజున 3, 4 కి.మీ హోయి వృద్ధులు కాని ఎవరు కాని వోటు వేయాలంటే ఎలా వస్తారు? కాబట్టి వీటిని అన్నిటిని చూసుకోవలసిన అవసరం ఉంది, డివిజన్స్ విభజన చేయవలసిన అవసరం ఉంది. గడ్డిఅన్నారం మేజర్ పంచాయితీ వున్నది. మొన్న ముఖ్యమంత్రిగారి పర్యటన సందర్భంలో అక్కడ క్లియర్‌గా చెప్పడం జరిగింది. గడ్డి అన్నారం మేజర్ పంచాయతీని మున్సిపాలిటీలో కలపమని ఆదేశాలు యివ్వడం జరిగింది. మరి ఆ ఆదేశాలు ఏమి అయ్యాయి? ఆ మేజర్ పంచాయతీని మున్సిపాలిటీలో కలిపారా, లేదు? అలా కలిపితే పరిసర ప్రాంతాలలో వుండే మున్సిపాలిటీలను కార్పొరేషన్ పరిధిలోకి తీసుకువచ్చి ఏ

7.20 రా.

విధంగా ఎన్నికలు జరిపిస్తారనేది కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పవలసిన అవసరం వున్నది. దీనికి ఒక క్లైమ్ బౌండ్ హోగ్యామ్ పెట్టవలసిన అవసరం వున్నది. మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ ఈ డివిజన్పై విభజన కాని, దూరంగా వున్న పోలింగ్ బూతుల విషయం దృష్టిలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను; హౌస్ నెంబరు ప్రధానంగా ఒకే లైన్లో బ్లాక్, బ్లాక్ టు, బ్లాక్ లెవెన్, బ్లాక్ హండ్రెడ్ పీటన్నిటిని కలుపబద్ధం చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు? వీటన్నిటికి ఎన్నికలు జరిపించాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.నాగేందర్:– మేడమ్ స్పీకర్, మున్సిపల్ శాఖామాత్యులుగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను; ప్రత్యేకంగా జంటనగరాల ప్రజలు రోజు రోజుకు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితులలో ఎన్నో సార్లు ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది; కాని దురదృష్టం ఏమిటంటే జంట నగరాల ప్రజలు పడుతున్న బాధల విషయంలో ముఖ్యమంత్రి ముందు, మంత్రుల ముందు మేము ఎన్ని చెప్పినా అవి 'బెవికి వాడి ముందు శంఖం ఊదినట్లుగా' వున్నది. గతంలోకూడా ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ ఎక్స్టెన్షన్ విషయంలో ఇంకొకసారి ఇవ్వము, ఈ సంవత్సరం కాని, వచ్చే సంవత్సరం కాని తప్పకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని చెప్పడం జరిగింది. స్థానిక సంస్థల సభ్యులు లేనందు వలన హైదరాబాదు సిటీ ప్రజలకు ప్రజా ప్రతినిధులతో కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడుతున్నదని అందుచేత తప్పకుండా రాబోయే రోజులలో ఈ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని గతంలో వున్న మంత్రులు, ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది; ముఖ్యమంత్రి గారు హైదరాబాద్ సిటీలో సుమారు 23, లేక 24 సార్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది; జంట నగరాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్నోసార్లు పత్రికల ద్వారా చెప్పడం జరిగింది. జంట నగరాలలో స్థానిక సంస్థల సభ్యులు లేనందువల్లనే ప్రత్యేకంగా ప్రజలలో సమన్వయం లేనందువలన ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారనే చెప్పారు; ఆ విషయంలో ఎంతో బాధపడుతున్నాను అని ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది; కాని ప్రతి సంవత్సరం ఇదే రకమైన సమస్యలు మన మందుకు వస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ వాడుపుడి పెట్టిందని కృష్ణాయాదవ్ గారు చెబుతున్నారు. అధ్యక్షా, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ ధైర్యంగా, సాహసంగా ప్రజలకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో వుండాలనే ఉద్దేశంతో ఎన్-టీ. రామారావుగారు స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టినందుననే కృష్ణాయాదవ్ గారు కార్పొరేటర్గా ఎన్నుకో బడ్డారు. ఆ తరువాతనే ఆయనకు గుర్తింపు వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. బ్యూరో క్రాట్స్ను పెంచాలనే ఉద్దేశ్యంతో స్పెషల్ ఆఫీసర్లను వేయడం వల్ల ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయి. హైదరాబాదు సిటీలో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా తక్కువగా ఉంటుందని వేరే ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్వేచ్ఛగా, హాయిగా బ్రతకవచ్చునే పరిస్థితి

ఉన్న హైదరాబాదు సిటీకి ఈ రోజు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు రావాలంటే భయపడుతున్నారు. ప్రత్యేకంగా మంత్రిగారినీ కోరేది ఏమిటంటే ఈ హైదరాబాదు సిటీలో ఎన్నో స్లమ్ ఏరియాలు వున్నాయి. ఆ స్లమ్ ఏరియాల విషయంలో గతంలో ముగ్గురు మంత్రులు కూడా చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా మన ముఖ్యమంత్రిగారు హైనాన్స్ మంత్రిగా ఉన్నప్పుడు ఇదే హౌస్‌లో ఒక వాగ్దానం చెయ్యడం జరిగింది. వారు బాంబే నగరానికి వెళ్ళినప్పుడు అక్కడి స్లమ్ ఏరియాల విషయంలో ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా కాని, లేకపోతే ప్రయివేట్ బిల్డర్ల ద్వారా కాని స్లమ్ క్లియరెన్స్ హౌగ్రామ్ క్రింద ఇవన్నీ తీసివేసి పక్కా గృహాలు కట్టివ్వాలనే ఆలోచన బాంబే ప్రభుత్వానికి వున్నట్లు తెలిసినందున అదే ఇక్కడ కూడా తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తామని హైనాన్స్ మినిష్టర్‌గా ఉండగా చెప్పడం జరిగింది. కాని ఎప్పుడయితే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారో అప్పుడే ముందు చేసిన వాగ్దానాలు మరిచారు. పదవి లేనప్పుడు పెద్ద, పెద్ద వాగ్దానాలు చేస్తే పదవి వచ్చిన తరువాత సిలబెట్టుకునే విధంగా ఉండాలి. మన దురదృష్టమో ఏమో కాని ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అలాంటి సమస్యల గురించి ఈ రోజు వరకూ కూడా మాట్లాడలేదు. ప్రత్యేకంగా నా నియోజక వర్గం వార్డ్ ఆఫ్ ది సిటీలో వున్నది. ఈ అసెంబ్లీ హాలు కూడా నా నియోజక వర్గంలో ఉంది. నా నియోజక వర్గంలో ప్రత్యేకంగా 70 స్లమ్స్ ఉన్నాయి. స్లమ్ ఏరియా ఫూల్‌బాగ్‌కు ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది. మురళీధర్‌బాగ్‌కు కూడా ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది. వార్డ్ ఆఫ్ ది సిటీ లో ఇంత పెద్ద స్లమ్ ఏమిటి? బొంబే నగరంలో లాగా పక్కా హౌసెస్ స్కీము తెసుకువచ్చి తప్పకుండా ఈ ఫూల్‌బాగ్‌ను నందనవనంగా తీర్చిదిద్దుతానని వారు వాగ్దానం చెయ్యడం జరిగింది. మురళీధర్‌బాగ్ విషయంలో కూడా ఇలాగే చెప్పడం జరిగింది. ఈ ఇంట నగరాలలో ఎన్నో రకాల సమస్యలతో ఎంతో మంది బాధలు పడుతున్నారు. ఇవన్నీ కమీషనర్‌గారి దృష్టికి తెసుకురావడం జరిగింది. అదే విధంగా ఎం.డి. వాటర్ వర్క్స్ దృష్టికి ఎన్నో సమస్యలు తెసుకురావడం జరిగింది. కేవలం మనం ఏదో కాలయాపన చేయాలనే ఉద్దేశ్యంతో అధికారులకు ఈ రకంగా ఎక్స్‌టెన్షన్లు ఇచ్చుకుంటూ పోతూ వుంటే అర్థం ఏమి వున్నది. ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది ఒకటని మనవిచేస్తున్నాను. నేను ఎక్కువ సమయం తెసుకోకుండా మంత్రిగారిని కోరేది ఈ బిల్లును పాస్ చేయకముందే ఆలోచించి ఫిక్స్ చేసుకుని మరల దీర్ఘంగా చర్చించిన తరువాత ఒక ఆలోచనకువచ్చి రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకంగా ఇంట నగరాల ప్రజలకు అనుకూలంగా వుండే విధంగా ఎన్నికలు పెట్టే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఇంకా ఎన్నో సమస్యల గురించి కృష్ణయాదవ్‌గారు చెప్పడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో వాటర్ విషయంలో కృష్ణయాదవ్ గారు పాయింటవుట్ చేసే ముందే మా మిత్రుడు అసదుద్దీన్ ఓవైసీ కూడా చెప్పడం జరిగింది. కమిషనర్‌గారే స్పెషల్ ఆఫీసర్‌గా త్వరలోనే ఎన్నికలు పెడతామని చెప్పడం జరిగింది. మాతో కూడా ఎన్నో సందర్భాలలో కరస్పాన్డెన్స్ చేయడం జరిగింది. మేము కూడా రిప్లయి పంపడం జరిగింది. వారు కూడా ఆలోచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపినట్లయితే ఇంతవరకు ప్రజలకు ఏర్పడిన కమ్యూనికేషన్ గ్యాప్ దూరం అవుతుందని, ప్రజా సమస్యలు వెంట వెంటనే క్లియర్ అవుతాయనే ఆలోచన వున్నది. రాష్ట్రం యొక్క పరిస్థితి ఒక్కసారి చూసినట్లయితే గార్బెజ్ విషయం చూస్తే ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా రాత్రి వేళల్లో నోర్టరీమణులతో స్వీపింగ్ చేయిస్తున్నాము.

7:30 రా. | అర్ధరాత్రి వేళ స్త్రీలతో పని చేయించుకుంటున్నాం, కాని దురదృష్టం ఏమిటంటే ఇంతవరకు వారికి సొలరలేదు. మాకు ఈ విషయంలో రిప్రజెంటేషన్స్ వస్తున్నాయి, సిటీలోవున్న అందరు ఎం.ఎల్.ఏ.లకు కూడా ఈ విషయంలో రిప్రజెంటేషన్స్ వచ్చాయనే నేను అనుకుంటున్నాను. అదేవిధంగా గార్బెజ్ లిఫ్టింగ్ విషయంలో కూడా మేము చెప్పడం జరిగింది. గార్బెజ్ లిఫ్టింగ్ ప్రివేటు వాళ్లకు ఇవ్వడం జరిగింది. ఏ ఇబ్బందులు వున్న చెప్పుకొనడానికి ప్రజా ప్రతినిధులు లేకుంటే కమ్యునికేషన్ గ్యాప్ వుండి ఇబ్బందులు ఏర్పడతాయి. అందువల్ల కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిపితే మీకు మంచిది, మాకు మంచిది, ప్రజలతో వున్న కమ్యునికేషన్ గ్యాప్ కూడా దూరమౌతుందని కాబట్టి ఈ బిల్లును వీటిడ్రా చేసుకొని కార్పొరేషన్ ఎన్నికలు జరపాలని మా పార్టీ తరఫున మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు:– మెడమ్ స్పీకర్, ఈ బిల్లు చిన్నదిగానే కనపడుతున్నా ఇది అప్రజాస్వామికమైన బిల్లు అని నాకంటే ముందు మాట్లాడినవారు చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మాత్రం ఇలాంటి బిల్లు రావడం ఆశ్చర్యకరమైంది. మీరు ప్రజల వద్దకు పాలన అని, జన్మభూమి కార్యక్రమం అని అనేక కార్యక్రమాలు చెపుతారు. ప్రజలే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని, అది సముచితమైందని, ఆ దిశగా ప్రజలను తీసుకువెడుతున్నామని చెపుతున్నారు. కాని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ పరిస్థితి చూస్తే ఎక్కువగా బ్యూరోక్రాట్స్‌పై ఆధారపడుతున్నామనేది స్పష్టమౌతోంది. నేను ఎం.ఎల్.ఏ.ల గురించి మాట్లాడడం లేదు, కాని కార్పొరేషన్ల పరిపాలన కార్పొరేటర్ల ద్వారా కాకుండా ప్రభుత్వాధికారుల ద్వారా జరుగుతున్నది. శాసన సభ్యుల సంగతి మాత్రం ఏమిటి? ఈ ప్రభుత్వం అనేక సందర్భాలలో ఎక్కువగా అధికార యంత్రాంగం మీదనే ఆధారపడుతున్నది. ప్రజా ప్రతినిధుల మీద మాత్రం కాదు అనేది చెప్పడానికి అనేక ఘటనలు కనపడుతున్నాయి. ఈవేళ ఇది వైఎస్ఆర్ కార్పొరేషన్‌కు సంబంధించింది, ఇక్కడి కార్పొరేటర్లకు సంబంధించింది అని అనుకుంటే మాత్రం చాలా ప్రమాదంలోకి పోతాం. ఈవేళ చాలా వొరపాటు ధోరణులు ఎందుకు వచ్చాయో నాకు తెలియదు అసలు తెలుగుదేశం పార్టీ ప్రజల మీద ఆధారపడ్డ పార్టీ. కాని ఈవేళ ప్రజలతో సంబంధం లేకుండా ఎక్కువగా టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నాం, అయితే ప్రతివారూ బ్యూరోక్రాస్ మీద ఆధారపడే ధోరణి ఈ ప్రభుత్వంలో వచ్చిందని మీద్వారా మనవిచేస్తున్నాను. విధానాలను రూపొందించవలసిన ప్రజా ప్రతినిధులు ఈవేళ అధికారులు విధానాలను రూపొందిస్తే అవి ఎట్లా అమలు జరుగుతున్నాయో పర్యవేక్షించే స్థితికి ప్రజా ప్రతినిధులు దిగజార్చ బడుతున్నారు. ఎందుకంటే ఈవేళ జన్మభూమి కార్యక్రమంగాని, ఏ కార్యక్రమం తీసుకున్నా ప్రజా ప్రతినిధులు వెళ్ళి రోడ్లమీద పనిచేయడం తప్పు అని నేను అనను కాని ప్రజా విధానాలను రూపొందించవలసింది ప్రజా ప్రతినిధులైతే వాటిని అమలు చేయవలసింది అధికారులు. కాని ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించడం, ప్రజా ప్రతినిధులు విధానాలను నిర్ణయిస్తే వాటిని అమలుచేయవలసిన అధికారులు విధానాలను రూపొందించడం వంటి పద్ధతి ఈవేళ కొనసాగుతున్నది. కేవలం బ్యూరోక్రసి మీదనే ప్రభుత్వం ఆధారపడే పరిస్థితి ఏ రంగం తీసుకొన్నా

అధికారులన్నె ఆధారపడే ధోరణి చాలా ప్రమాదకరమైన ధోరణి. స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలం అయిపోయిన తరువాత 5, 6 నెలలపాటు కూడా ఆర్డినెన్సు తెకుండా వుండడం అనేది అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నది. పదవీ కాలం ముగిసే 1, 2 నెలల ముందే ప్రభుత్వాన్ని పేల్కొలపలసిందిపోయి ఈ రకంగా వ్యవహరించారు. ఈ నిర్లక్ష్యాన్ని సహించడం సర్వింది కాదు. తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్య పద్ధతులలో వ్యవహరించాలని, ఈ రకమైన ధోరణిని విడనాడవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్ష, నేను 30 ఏళ్లనుంచి చూస్తున్నాను, ఈ 30 ఏళ్లలో 5 ఏళ్లపాటే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్లో పరిపాలన సాగించారు, మిగతా కాలమంతా ఏదో ఒక కారణం మీద ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు కూడా ఎవర్నైనా భ్రమపడితే అది పట్టిదే అని చెప్పదలచుకొన్నాను. ఎందుకంటే అందరికీ ఇది అలవాటైపోయింది. అనేక సంవత్సరాలుగా ఎన్నికలను వాయిదావేస్తూ వస్తున్నారు, అసలు తెలంగాణా ఎజిటేషన్తోనే పోయింది హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్. పరుసగా 17, 18 ఏళ్ల పాటు వాయిదా వేస్తూ వచ్చారు. ఆ తరువాత అంజయ్యగారి కాలంలో కాదు, 1986 లో రామారావుగారి కాలంలో వచ్చింది. రామారావుగారి కాలంలో ఎన్నికలు జరిగితే అధికారం వారికి వస్తుందని ఆశించారు, అటు వారికి రాలేదు, ఇటు వీరికి రాలేదు, వేరే ఇద్దరిపైన్నింది కార్పొరేషన్. వేరెవారి పాలయ్యేసరికి అటు వారికి భయమే, ఇటు వీరికి భయమే, (కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీలవారికి). అందువల్ల ఎన్నికల తెరువు వొకుండా వుండడం జరిగింది. ఇట్లా అయితే స్పెషల్ ఆఫీసర్ ద్వారా పరిపాలించుకోవచ్చు అన్న ఆలోచన మొదలైంది. అది తప్ప ఇంకో కారణం ఏమీ లేదు. గతంలో ఈ బిల్లును మొట్టమొదటిసారి తెచ్చినప్పుడు సెలక్ట్ కమిటీకి వేశారు, అందులో నేను ఉన్నాను. అప్పుడు నరసింహారెడ్డిగారు మంత్రిగారు. అప్పుడు మేము ఎన్నికలు జరపాలని వాదించాం. అయితే వారు ఎనమన్నారంటే హైదరాబాదు మెగాసిటీ కాబోతున్నది, నగరం అభివృద్ధి కాబోతున్నది, 200 కోట్ల రూపాయలతో ఈ నగరం అభివృద్ధి కాబోతున్నది, అందువల్ల ఆరు నెలల తరువాత ఎన్నికలు జరుపుతామన్నారు. ఈలోపల వారు వొయారు, మీరు వచ్చారు. మీరు వచ్చిన తరువాత వొందరగా ఎన్నికలు జరుపుతామన్నారు, కాని జరపలేదు. ఇప్పుడు కృష్ణా యాదవ్గారు ఏమన్నారంటే ఇంటి నెంబర్లు తప్పు ఉన్నాయట, వార్డులు బాగా లెవట. మీరు వచ్చి మూడున్నర ఏళ్లు అయింది, ఈ మూడున్నర ఏళ్లలో చేయలేని పనిని మూడు నెలల్లో చేస్తామని చెపితే అమాయకులెవర్నైనా నమ్ముతారేమో తప్ప అసలు ఇది వాస్తవమేనా చెప్పండి. ఇంకొకరు చెప్పారు, ఇక్కడ భూముల ధరలు లేవు పెరిగాయట, మెగాసిటీ చేస్తే భూముల ధరలు తరుగుతాయట. భూముల ధరలు ఎట్లా తగ్గుతాయో నాకు అర్థం కావటం లేదు. చెప్పేదానికైనా కొంత అర్థంపర్థం వుండాలి. మోగాసిటీ చేయడానికి 5 ఏళ్లు చాలవా? ఎంత కాలం కావాలి? పోనే మీరు వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది కదా, ఈ మూడున్నర సంవత్సరాలలో ఇంత చేశాం, ఇంత మిగిలింది అని ఏమైనా చెప్పగలుగుతారా? అట్లాంటిదేమిలేదు, ఎక్కడిదక్కడే పెట్టుకొని కూర్చున్నారు. ఓటర్లకు

కార్యులు ఇస్తామన్నారు, కొంత మందికి ఇచ్చారు, ఆ తరువాత వున్నవాటిని కూడా ఉపసంహరించుకొన్నారు. ఎన్నికలను పోస్ట్‌పోన్ చేస్తుండడం తప్ప మీరు చేస్తున్నది ఏమీలేదు. రాజ్యాంగం మార్చినా మనకు ఎన్నికలు రాకపోయె. ఇట్లా అయినా జరుపుతారేమో అంటే దానికి పంగనామాలు పెట్టారు. రాజ్యాంగ సవరణకు మరో యాసిడ్ పూసి పంగనామాలు పెట్టారు. ఎదో ఒక కారణం చెప్పి ఎన్నికలను వాయిదా వేయడం అలవాటు అయిపోయింది తప్ప ఇంకోటి కాదు. అసలు ప్రజాస్వామ్యం మీద ఎంత నమ్మకం ఉందో దీనిని బట్టి అర్థమవుతున్నది. మనకు అధికారం వచ్చేంతవరకే ప్రజాస్వామ్యం కావాలి, కాని ఇంకొకరికి ఇచ్చేకాడ మాత్రం వద్దు అనే ధోరణి ఏర్పడింది. అది క్రమేణా బలిసి రాలక్షణికి వస్తున్నది తప్ప ఇంకేమీలేదు. గడువు ముగిసినప్పటికే ఆర్డినెన్స్‌లేకుండా, ఏమీ లేకుండా ఆ అధికారి 6, 7 నెలలపాటు అధికారంలో ఎలా వుండగలిగారో మంత్రిగారిని చెప్పమనండి. ఆ అధికారి ఏ అధికారంతో ఉన్నాడండే? 97 సెప్టెంబర్‌కే టెన్యూ అయిపోయింది. టెన్యూ అయిపోయినా మీరు ఏమి వర్య తీసుకొన్నారండి? మూడు మాసాల తరువాత తీసుకొనివచ్చారు. ఆ మూడు మాసాలు ఆ ఆఫీసర్ ఎట్లా ఉన్నాడండి? అసలు అధికార యంత్రాంగంపై ఆధారపడటం ఏమిటండే? అలాగే పంచాయితీ ఎన్నికల విషయంలో కూడా ఇదే పద్ధతి. ఈ రెండు బిల్లులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. కాబట్టి ఈ బిల్లులను మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

7.40 p.m.

(శ్రీ టి.భద్రయ్య నుండి అంతరాయం)

భద్రయ్యగారూ, మీరు ఎంత మీసాలు మెలివేసినా, ఎన్నికలు జరిపితే వీరభద్రయ్యవి, లేకపోతే వట్టి భద్రయ్యవే అని చెపుతూ కూర్చొంటున్నాను.

శ్రీ ఎం.రంగారెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు గౌ. మున్సిపల్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బిల్లులను సమర్థిస్తున్నాను. హైదరాబాద్ నగరం గతంలో ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి అందరి శాసనసభ్యులు పోల్చి చూసుకొంటే హైదరాబాద్ నగరం ఎలా అభివృద్ధి చెందిందో తెలుస్తుంది. అస్తవ్యస్థ పరిస్థితుల్లో ఉన్న హైదరాబాద్ నగరాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దాని రూపురేఖలే మార్చివేసింది. కాబట్టి శాసనసభ్యులందరూ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి మున్సిపల్ ఎలక్షన్స్ జరపాలనే కోరిక మీ అందరి కంటే కూడా మాకు ఎక్కువుగా ఉంది. 1987 కు ముందు 16 సంవత్సరాలుగా ఎన్నికలు జరపకపోతే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1987లో ఎన్నికలు

జరిపించిన మాటను మనమందరం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని తెలియపరచు కొంటున్నాను. మనం ఒకసారి ఆలోచిస్తే, హైదరాబాద్ నగరం రూపురేఖలు ఎలా ఉండాలో ఆలోచించినటువంటి ఏకైక ముఖ్యమంత్రి మన చంద్రబాబునాయుడుగారే అని మనవి చేసుకొంటున్నాను. ఈ రోజు హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కాని, క్లీనింగ్ విషయంలో గాని, రోడ్ల వైడనింగ్‌లో కాని ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని తొలిగించేందుకుగాను - హైదరాబాద్ నగరం మూల మూలల కాంగ్రెస్, బీజేపి, కమ్యూనిస్టు పార్టీల ఎం.ఎల్.ఏలు ముఖ్యమంత్రితో కలిసి తిరిగి అక్కడ పరిస్థితులను చూసి, ప్రజలకు ఏ విధంగా సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి సమస్యలు ఏమిటి? ప్రజలకు కావలసిన వసతులు ఎలా కల్పించాలని ప్రభుత్వం అన్ని కోణాల నుండి ఆలోచించి, చర్యలు తీసుకోవడమే కాకుండా, వాటిని ఎప్పటికప్పుడు ఇంప్లిమెంటేషన్‌లో ఎలా జరుగుతున్నాయో పరిశీలించడం జరుగుతున్నది. ఈ 50 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఏ పనులు కూడా ఎప్పటికప్పుడు జరిగిన సందర్భాలు లేవు. కాని ఈ మూడు సంవత్సరాల్లో అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. మేము కూడా అడుగుతున్నాం - హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిపిస్తే బాగుంటుందని. కాని రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల ఉన్న 9 పురపాలక సంఘాల్ని కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొని వచ్చే ఆలోచన ఉన్నందున ఎన్నికలు వాయిదా వేయవలసి వస్తున్నదనే విషయాన్ని గౌ.సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. ఆదరాబాదరాగా ఎన్నికలు జరిపితే కొన్ని వికృతులు ఏర్పడుతాయనే భ్రమాదం ఉంది. అదే విధంగా రంగారెడ్డిజిల్లా రూపురేఖలు దీనివల్ల మారే పరిస్థితి ఉంది. అదే విధంగా వార్డులు విభజన చేయవలసి ఉంది. ఈ అన్ని విషయాల్ని ప్రభుత్వం అన్ని కోణాల నుంచి ఆలోచించి చర్యలు చేపట్టవలసి ఉంది. కాబట్టి సిక్స్ పాయింట్ ఫార్ములా విషయంలో కాని, రంగారెడ్డి జిల్లా ప్రజల, ఉద్యోగస్తుల విషయంలో కాని చర్చించేందుకు మరొకసారి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల శాసనసభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి అన్ని కోణాల నుండి ఆలోచించిన తరువాత, వార్డుల పున: విభజన జరిగిన తరువాత సక్రమంగా ఎన్నికలు జరిపితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఎన్నికలు నిర్వహించడం లేదు. కొద్దిగా లేట్ అయినా సరైన పద్ధతులలో ఎన్నికలు జరిపితే బాగుంటుందనే ఉద్దేశ్యంతోనే ఎన్నికలు వాయిదా వేయడం జరుగుతున్నది.

అదే విధంగా ముఖ్యంగా నా నియోజకవర్గంలోని గడ్డి అన్నారం గ్రామ పంచాయితీని కూడా ప్రక్కన ఉన్న ఎల్.బి.నగర్ మున్సిపాలిటీలో వీలీనం చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు అక్కడి పరిస్థితులను చూసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి పద్ధతుల్ని, అక్కడి డివిజన్స్ యొక్క పరిస్థితుల్ని అర్థం చేసుకొని, ఆ నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకొవడం జరిగింది. ఎమ్మెనా ఈ హైదరాబాద్ నగరాన్ని అన్ని విషయాల్లో అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నదని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:– మేడమ్, స్పీకర్, ఈ రోజు మున్సిపల్ కార్పొరేషన్స్ బిల్లులు 12, 13 గురించి గౌ.సభ్యులు కోదండరెడ్డిగారూ, సుబ్బరాజు, గఫూర్, బద్దం బాల్‌రెడ్డి, ఓవైసీ, కృష్ణాయాదవ్, నాగేందర్, ఆంజనేయులు, రాఘవరెడ్డి, రంగారెడ్డిగార్లు వారి వారి సలహాలిచ్చారు. అదే విధంగా కొన్ని సందేహాలు వ్యక్తం చేశారు. అయితే అధ్యక్షా, నాకు పెంతో ఆశ్చర్యం వేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఈవేళ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు...

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

అధ్యక్షా, ప్రత్యేక అధికారి పరిపాలనో ఎం.సి.హెచ్.లో 1967 నుండి 72 వరకు, 1972 నుండి 81 వరకు మళ్లీ 1981 నుండి 1986 వరకు కొనసాగింది. 1986లో మొట్టమొదటి సారిగా మా ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించారు. ఎన్నికలప్పైన, ప్రజాస్వామ్యంప్పైన నమ్మకం ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎప్పుడూ కూడా ఎన్నికలకు భయపడలేదు. ప్రజల తీర్పుకొరకు మేము ఎప్పుడూ ముందే వుంటాం. చాలా మంది గౌరవ సభ్యులు మున్సిపల్ ఎన్నికలు గురించి చెప్పారు. మున్సిపాల్టీలకు ఎన్నికలు జరిపించడానికి మేము భయపడటం లేదు; మేము సిద్ధంగా ఉన్నాం. రేపు త్వరలో ఎన్నికలకు వెళ్లబోతున్నాం. 7:50 రా. రాజమండ్రి, తిరుపతి, కొందూపూరు, రామగుండం, కొత్తగూడెం, మందమర్రి మునిసిపాలిటీలతో పాటు అనేక మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగబోతున్నాయి; మరి, మహానగరంగా హైదరాబాదు ప్రసిద్ధమైనది; మన ముఖ్యమంత్రిగారు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దాలని ప్రత్యేకమైన ఆలోచనతో ఉన్నారని మనకు తెలిసినవిషయమే. ఏ ముఖ్యమంత్రి ఇంత శ్రద్ధ వహించలేదు. చంద్రబాబునాయుడు మాకు గాని, అధికార్లకు గాని ఏవి వార్డుల్లో ఏవి సమస్యలున్నాయో తెలియకపోయినా వారికి హార్డ్‌గా తెలుసు. ఆ దృక్పథంతో హైదరాబాదు నగరాన్ని ఒక మంచి నగరంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఆరోజు స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు 1994 డిసెంబరు 23న ఒకమంచి ఆలోచనతో గ్రేటర్ హైదరాబాదును తేసుకువచ్చారు. ఆరోజు గ్రేటర్ హైదరాబాదు ఆలోచనను, అనేక దృక్పథాలతో, కోణాలతో చూడటం జరిగింది. హైదరాబాదుకు మంచినీటి సమస్య తీర్చడానికి మెట్రోవాటర్ వర్క్సు బోర్డు కానిస్టిట్యూట్ అయినప్పటి నుంచి వాటర్ యిస్తున్నాము. సరౌండింగ్ 9 మునిసిపాలిటీలకు వాటర్ యిస్తూ మెట్రోవాటర్ వర్క్సు బేకప్ చేస్తున్నాము. దానిని ఒక అంశం చేయాల్సివుంది. ఆ రకంగా పరిపాలనా విధానంలో ఈ 9 మునిసిపాలిటీలను కలిపి ఒక కార్యక్రమంగా తీసుకురావలసిన అవసరం వుంది. ఇందాకా రంగారెడ్డిగారు చెప్పారు, హైదరాబాదు మునిసిపల్ మీటింగుల్లో హాజరు కావాలని, రంగారెడ్డి మున్సిపల్ మీటింగుల్లో హాజరుకావాలని, జిల్లా పరిషత్తు సమావేశాలలో హాజరుకావాలని హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను ఈ రకంగా అస్తవ్యస్తంగా

అనేక అధికారాలతో జరుగుతోంది· ఈ దృక్పథంతో ఒక మంచి పద్ధతిలో చేయాలని ఆలోచిస్తున్నాము గౌరవసభ్యులు కోదండరెడ్డి గారు చెప్పారు – సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రాబ్లెం వస్తుందని· ఎట్టి సమయంలోనూ ఆ సమస్య రాదు· ఎస్·పి·ఎఫ్·ను కాపాడుతూనే ఈ పరిపాలనా విధానాన్ని గ్రేటర్ హైదరాబాదుగా తీసుకురాబోతున్నామని తమద్వారా మనవి చేస్తున్నాను·

సుబ్బరాజు గారు చెబుతూ ఛైర్‌పర్సన్స్ సమస్య వస్తుందని చెప్పారు· క్యాబినెట్‌లో పెట్టాం· ఛైర్‌పర్సన్స్‌కు విస్తృతంగా అధికారాలు యిచ్చి న్యాయం చేయాలనే ఆలోచన చేస్తున్నాము· వీలైతే ఈ సమావేశాలలో ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయడానికి ఆలోచిస్తున్నారు· గౌరవ సభ్యులు సహకరిస్తే రెండు మూడు రోజులలో చైర్మన్ పర్సన్ను గురించి చెబుతాము·

గఫూర్ గారు మాట్లాడుతూ ఆర్డినెన్సు యిచ్చారు, మధ్యలో ఉన్న కాలం గురించి అడిగేరు· మధ్యకాలంలో స్పెషల్ ఆఫీసర్సుకు పవర్సు యిచ్చి ఆర్డినెన్సును తీసుకురావడం జరిగిందని మనవి చేస్తున్నాను·

బద్దం బాల్‌రెడ్డిగారు మార్కులు, డివిజన్ను గురించి ఏం చేస్తారని అడిగేరు· హైదరాబాదులో 100 వార్డులున్నాయి· వాటిని కలపడం గాని, గౌరవ సభ్యుల సహకారంతో ఎమెండుమెంటు తీసుకువచ్చి ఎక్కువ వార్డులు అయినప్పటికీ, ఆరోజు లెక్క ప్రకారం 134 వచ్చాయని చెప్పారు, ఈ 134 వార్డులనూ అవసరమైతే ఎమెండుమెంటు తెచ్చి తీసుకువస్తామని చెప్పడం జరిగింది· బాల్‌రెడ్డిగారికి మనవి చేస్తున్నాను·

ఇంజనీరింగు డిపార్ట్‌మెంటులో వేకన్సీస్ వున్నాయని చెప్పారు· ఈరోజు సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది· మెన్న మా అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లారు· సుప్రీం కోర్టు నుంచి క్లియరెన్సు రాగానే సిబ్బందిని పిలిపిస్తామని చెబుతున్నాను·

ఓవైసీగారు మాట్లాడుతూ, కృష్ణావాటర్ గురించి అడిగేరు· అనేక ప్రభుత్వాలు వచ్చాయి· హైదరాబాదుకు నీళ్లు యిస్తామన్నారు· కాని ఏ ప్రభుత్వమూ చిత్తశుద్ధితో పనిచేయలేదు· మన ముఖ్యమంత్రిగారు వరల్డ్‌బ్యాంకుతో చర్చలు జరుపుతున్నారు· త్వరలోనే దీనికి ఒక రూపకల్పన చేసి తీసుకువస్తామని మనవి చేస్తున్నాను·

కృష్ణాయాదవ్ గారు ఎన్నికల జాబితాలలో అవకతవకలు జరిగేయన్నారు· ఎలక్టొరల్ లిస్టులు తయారుచేసేటప్పుడు పరిశీలనలు, అభ్యంతరాలు తీసుకోవడం జరుగుతుంది· మీరు కూడా తగిన సలహాలు యివ్వాల్సిందిగా కోరుతున్నాను·

నాగేందర్‌గారు చెప్పారు, ఏమీ పట్టించుకోవడం లేదని. ఈరోజు గ్రేటర్ హైదరాబాదు చేస్తున్నాము. హైదరాబాదు మహానగరం కోసం ఫ్లైఓవర్లు కడుతున్నాం. నందనవనం కోసం రూ.4 కోట్ల 70 లక్షలు యివ్వడం జరిగింది. ఈ రకంగా ప్రతి కార్పొరేషన్‌లోనూ ఒక ఫ్లైఓవరును కట్టడం, డ్రింకింగ్ వాటర్, క్లీన్‌సిటీగా చేయడం, రోడ్లు వేయడం, రోడ్లు వెడెనింగు చేయడం వంటి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు రిలీజు చేసోంది తెలుగుదేశం ప్రభుత్వం.

ఆంజనేయులు గారు ప్రజాస్వామ్యం అన్నారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుండబట్టే కార్పొరేషన్లకు ఎన్నికలు జరుపుతున్నాము.

రాఘవరెడ్డిగారు ఫండ్సు వచ్చాయా అని అడిగేరు. ఫండ్సు వచ్చాయి. కొన్ని మెట్రోవాటర్‌కు, కొన్ని హుడాకు, కొన్ని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు యిచ్చాము.

రంగారెడ్డిగారు కోరినట్లు ఎమ్మెల్యేల సలహాలు తీసుకున్నాకనే చట్టం తయారేచేసే ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను. ఒక మంచి ఆలోచనతో ఈవేళ కొన్ని మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపి, ఆరోజు ఎన్.టి.రామారావు గారు కన్న కల ఫలించేలా అందరికోసం చట్టం చేస్తున్నాము. మంచి ఆలోచనతో దీనిని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు అందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్:– అధ్యక్షా, మేము ధర్మసంకటంలో పడ్డాము. పార్టీల భేదం లేకుండా అన్ని పార్టీల వారమూ మంత్రిగారిని అడగటం జరిగింది, జంటనగరాలు కాకుండా రాష్ట్రంలో యితర స్థానిక సంస్థలన్నింటికీ ఎన్నికలు జరిగే విధంగా చూడమని, ప్రత్యేకంగా హైదరాబాదు సిటీ గురించి కోరడం జరిగింది. సత్యనారాయణ కథ చెప్పే పంతులు లాగా చెప్పుకు పోతున్నారు. కరెక్టుగా ప్రజలకు అర్థం అయ్యే విధంగా చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– ఫలానా తారీఖు లోపల ఎన్నికలు జరిపిస్తామని చెప్పమనండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– కొన్ని విషయాలు శాసనసభ ముందు చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే నేను అడిగినది మంత్రిగారు ప్రస్తావించలేదు. మంత్రిగారికి మనవి చేస్తున్నాను, హైకోర్టు చెప్పింది, వెంటనే ఎన్నికలు జరపమని. హైకోర్టు యిచ్చిన ఆదేశం ఏమిటి? దాని వివరాలు ఏమిటి? దయచేసి చెప్పండి. రెండవది, తేదీ 6–1–98న మునిసిపల్ కార్పొరేషను ముఖ్యమంత్రిగారితో సంప్రదించేక ఎన్నికలు జరపమని ఒక లేఖ వ్రాసింది. అది వాస్తవమా కాదా? మళ్లీ తేదీ 4–4–98న మళ్లీ ఒక లేఖ వ్రాశారు. మీరు

మాట్లాడేటప్పుడు రాజకీయ ఉపన్యాసాలు చేశారని, ఎన్నికలు మేము జరిపేము, మీరు చేయలేదని అన్నిరు. రాజకీయ ఉపన్యాసాలు మేము చేయడం లేదు. మీకు పరిస్థితులు తెలియవు. పూర్వాపరాలు లోపలకు పోతే తెలుస్తాయి. అవి చెప్పే సమయం లేదు. మంత్రిగారు చాలా రాజకీయాలు మాట్లాడేరు. హైదరాబాదును గ్రేటర్ హైదరాబాదుగా తీర్చి దిద్దడానికి, ప్రపంచంలోనే ఒక పెద్ద నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఒకవేళ ఆ విధంగా తీర్చిదిద్దితే హైదరాబాదు రూపురేఖలు ఏమిటి? మీరిచ్చే ఆర్థికపరమైన వనరులు
8.00 ఏమిటి? ఇప్పటికి హైదరాబాదు మునిసిపాలిటీలో 100 డివిజన్లు ఉన్నాయి. వీటికి
రా. ఈ 9 మునిసిపాలిటీలు కలిపితే ఎన్ని అవుతాయి. దీనిని రచ్చబండ చేయదలచుకొన్నారా బాంబే గానీ కలకత్తా గానీ తీసుకొని ఆ విధంగా చేస్తారా? వారు 3 కార్పొరేషన్లుగా విభజించారు. ఆ ఆలోచన చెప్పాము. దానికి స్పష్టంగా చెప్పకుండా మంత్రిగారు దాట వేశారు. హైకోర్టు ఆదేశం పైన కూడా ఏమీ చెప్పలేదు. 6-1-98న మీరు ఎన్నికల కమీషన్‌కు లెటర్ రాశారా లేదా? దాంట్లో ఎన్నికల తేదీ నిర్ణయించారా లేదా? దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- అధ్యక్షా, ఈ ఆర్డినెన్స్ రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అయేట్లు చేశామని మంత్రిగారు చెబుతున్నారు. ఇది ఏమి పద్ధతి? సెప్టెంబరు 30 వ తేదీతో స్పెషల్ ఆఫీసర్ గడువు ముగిసింది. ఫిబ్రవరి 24వ తేదీ వరకు చట్టబద్ధమయిన అధికారం లేకుండా ఇంత పెద్ద నగరాన్ని పరిపాలించే పద్ధతి ఏమిటి? అధికారులు నిర్వహిస్తున్నారా? గవర్నమెంట్ అన్ని చేయలేకపోవచ్చు. అధికారులు ప్రభుత్వ దృష్టికి తేవాలి.. ఎవరు ఎవరిని అడిగే పరిస్థితి లేకుండా ఆర్డినెన్స్ ముగిసి పోయినా పట్టించుకోరు. ఆ అధికారి మీద చర్య తీసుకోండి. ప్రజాస్వామ్య పరిపాలనలో చట్టపరమైన అధికారం లేకుండా ఆర్డినెన్స్ ల్యాప్స్ అయిన 5 నెలల వరకు అధికారం కొనసాగించారంటే ఏవిధంగా కొనసాగించారు. చట్టరహితంగా ఈ విధంగా పరిపాలన చేసేందుకు కారకులయిన అధికారుల మీద చర్య తీసుకోండి. రెండవది కార్పొరేషన్ ఎలక్షన్స్‌కు సంబంధించి ఒక ఛైర్మన్‌తో ట్రిబ్యునల్ ఉంది. దానిని 6 రోజులు రెగ్యులరైజ్ చేస్తే కర్నూలు కార్పొరేషన్‌కు సంబంధించిన ఎలక్షన్ జడ్జిమెంట్ వస్తుంది. చట్టరహితమైన పరిపాలన చేసిన మీరు 6 రోజులపాటు దానిని రెగ్యులరైజ్ చేయండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడినవారవుతారు. ఇప్పుడయినా సరే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు ఎనౌన్స్ చేస్తారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్‌సార్, మంత్రిగారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. గౌరవ మంత్రివర్యులను ఒక విషయం అడుగుతున్నాను. హైదరాబాద్ సికింద్రాబాద్‌లలో హైదరాబాదు 80, సికింద్రాబాదు 20 మొత్తం 100 డివిజన్లు ఉన్నాయి గ్రేటర్ హైదరాబాదులో సరౌండింగ్ మునిసిపాలిటీలు కలిపితే వాటిని 50 డివిజన్లు చేస్తారా, 100 చేస్తారా అంటే సమాధానం లేదు. కార్పొరేషన్‌లో అవకతవకలు జరిగాయి వాటిని సరిదిద్దుతారా.

అంటే సమాధానం లేదు. వోటర్ల లిస్టులో లక్ష దొంగ వోట్లు వున్నాయి. నా నియోజక వర్గంలోనే 50 వేల వరకు వుంటాయి. గుర్తింపు కార్డుల విషయంలో కోట్లు ఖర్చు చేశాము. కార్పొరేషన్ ఎలక్షన్లకు గుర్తింపు కార్డులు తెస్తారా? గ్రేటర్ హైదరాబాదు తేసుకొని రావడానికి మాపార్టీ తరపున అభ్యంతరం లేదని చెప్పాము. కానీ రంగారెడ్డి జిల్లా ప్రాంతానికి సంబంధించిన 6 పాయింట్ ఫార్ములాకు అన్యాయం జరగవద్దని చెప్పాము. దానికి ఒప్పుకున్నారు. దీనివలన రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, ధిల్లీ, కలకత్తా మాదిరిగా ఇక్కడ మారుతున్నది. దీనిని ఎ.క్లాస్ సిటీగా మార్చడానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది. ఎ. క్లాస్ సిటీగా చేయడం వలన ఉద్యోగులకు 30 శాతం హెచ్ఆర్ఏ వస్తుంది. ఈ అవకాశం అందరూ పొందవచ్చు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది కాబట్టి మేము కూడా మీతో కలిసి సహకరిస్తాము. దీనికి మీరు ప్రయత్నం చేస్తారా? ఎన్నికలు ఎప్పుడు పెడతారు? గ్రేటర్ హైదరాబాద్ రూపొందించడానికి 150 డివిజన్లా లేక 200 డివిజన్లా స్పష్టంగా చెప్పాలి.

శ్రీ సి.కృష్ణాయాదవ్:– డివిజన్ విభజనలో 9 మునిసిపాలిటీలు రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తాయి. కాబట్టి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ జిల్లా ఎం.ఎల్.ఏలను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి వారి సలహాలను తీసుకొని నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి:– గౌరవ సభ్యులు కోదండ రెడ్డిగారు మాట్లాడుతూ హైకోర్టు కేసు ఉందని చెప్పారు. వాస్తవంగా హైకోర్టులో ఎలక్షన్ల కోసం లేదు. ఎక్సెస్ వార్డ్ డివిజన్లకు వార్డులను డీలిమిటేషన్ చేయాలని చెప్పిందని తెలియ జేస్తున్నాను. ఎంఐఎం అల్రెడీ వారి డివిజన్ల కోసం కోర్టుకు వెళ్లింది. ఎలక్షన్ పోస్ట్ పోన్ అయింది కాబట్టి స్టేట్ ఎలక్షన్ కమీషన్ ఎలక్షన్లు జరపాలని వాదన చేసింది. హైకోర్టు ఆ విధంగా తీర్పు చెప్పింది. ఈ 9 మునిసిపాలిటీల యాక్ట్‌ను ఎమెండ్ చేస్తే ఈ వార్డులు పొందవచ్చు. గఫూర్‌గారు మాట్లాడుతూ కర్నూలు గురించి చెప్పారు. గతంలో 5, 6 మాసాల క్రితం కర్నూలుకు బ్రిబ్యునల్ ఉంది. బ్రిబ్యునల్ కోసం చట్టం తెస్తే కర్నూలు ఎలక్షన్లకు నెలకు 50 వేల ఖర్చు అవుతుంది. ఆ కేసు ప్రక్కన పెట్టకుండా హైకోర్టు జడ్జి ఎలక్షన్ రెట్ ఇవ్వడంకోసం అసెంబ్లీ ద్వారా ఆమోదించాము. కేసుకోసం నెలకు 50, 60 వేలు నష్టం చేసుకోవడం ఇష్టం లేక అసెంబ్లీ ఆమోదించింది. సిక్స్ పాయింట్ ఫార్ములా విషయంగా గ్రేటర్ హైదరాబాద్ వస్తే దానికి ఎటువంటి భంగం కలుగదని గౌరవసభ్యులు బాల్‌రెడ్డిగారికి తెలయజేస్తున్నాను. కార్పొరేషన్ పెరిగినప్పుడు ఆర్ అండ్ బి శాఖ పెట్టిన లిమిట్స్ ప్రకారం హెచ్ఆర్ఏ ఆటోమ్యాటిక్‌గా లభించే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. కృష్ణాయాదవ్ గారు వార్డుల గురించి చెప్పారు. వార్డులను డీలిమిటేషన్ చేసేటప్పుడు తప్పకుండా వారి అభిప్రాయాలు తెలుసుకోవడం జరుగుతుంది. నాగేందర్‌గారు మాట్లాడుతూ సత్యనారాయణ వ్రతం మాదిరిగా చెప్పారు అని అన్నారు. అది సౌభాగ్యం గురించి చేస్తారు. మనం కూడా ఇది సౌభాగ్యం కోసం చేసుకొంటే మంచిదే. నాగేందర్ గారిలాగా ప్రమాదకరమైన విషం కాదని మనవిచేస్తూ, ఈ రెండు బిల్లులు ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

8.10 | శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మేము ఎంత చెప్పినా, ఇంతమందిమి చెప్పినా ప్రభుత్వం
రా. | తన నిరంకుశ వైఖరిని మానుకోకుండా వుండడం, ఎన్నికలు పెట్టడం డేట్ ప్రకటించమంటే ప్రకటించకుండా ఉన్నందుకు పూర్తిగా నిరసన తెలియ జేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ స్పీకర్, ఒక చిన్న విషయం భారత దేశం మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కూడా సక్రమంగా స్థానిక సంస్థలకు, మునిసిపాలిటీలకు ఎలక్షన్లు జరపడంలేదనే అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీగారి అధ్వర్యంలో కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చారు.

(అంతరాయం)

అసెంబ్లీలకు, పార్లమెంటుకు ప్రతి 5 సంవత్సరాలకూ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో స్థానిక సంస్థలకు కూడా అదే విధంగా ఎన్నికలు జరగాలని నగర పాలిక బిల్లును తీసుకొచ్చారు. 1 సంవత్సరం లోపల ఎన్నికలు జరపాలనేది కాన్‌స్టిట్యూషనల్ అబ్లిగేషన్. ఈ కాన్‌స్టిట్యూషనల్ అబ్లిగేషన్‌ను కూడా గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించినంతవరకూ వయొలెట్ చేశారు. ఇంతకు ముందు మేము జరిపాము. వారు జరిపారు అనే మాట ఒదిలి పెట్టండి. జరపలేదనే అభిప్రాయంతో అమెండ్‌మెంట్ తీసుకొచ్చాము. 3 సంవత్సరాలకుపైగా డివిజన్స్ పేరుతో 9 మునిసిపాలిటీలు - అవి కూడా మీరు ఏర్పాటు చేసినవే - అప్పుడేమో హైదరాబాదు కార్పొరేషన్‌లో కలిపారు, ఇప్పుడు ఎలక్షన్లు జరపాలంటే గ్రేటర్ హైదరాబాదు అంటున్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఏ అసెంబ్లీ స్థానంలోనైనా మీరు 3వ స్థానంలో వున్నారు ఒక్క ఆసిఫ్‌నగర్ తప్ప. మీరు ఓడిపోతారేమోననే ఉద్దేశ్యంతోనే హైదరాబాదుకు ఎలక్షన్లు పోస్ట్‌పోన్ చేస్తున్నారు. ఎలక్షన్ కమీషన్‌ను కూడా ఉల్లంఘించి, ఏవో కారణాలను పెట్టి పోస్ట్‌పోన్ చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని చెప్పి నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ సివెచ్.రాజేశ్వరరావు:- మేడమ్ స్పీకర్, ప్రజాస్వామ్య ఎన్నికల విషయంలో పట్టుదలతో ప్రతిపక్షాల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించడం మంచిది కాదు. మీరు మేము కాంప్రమైజ్ చేసుకోవచ్చు. ఈ ఇబ్బందులు వచ్చాయి, కారణాలు వచ్చాయి.

ఉద్యోగస్తులు ఇంటి నెంబర్లను సర్వే చేయడానికి 6 నెలల టైమ్ పడుతుంది, 3 నెలల టైమ్ పడుతుంది, త్వరగా చేయబోతున్నాము అనే పద్ధతిలో విశ్వాశం కలిగిస్తే ఇంత రాద్ధాంతం అక్కరలేదు, చర్చ చేయనక్కరలేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయనే నమ్మకం వుంటుంది.

ఆ విషయంలో ఎంతమంది అడిగినప్పటికీ ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన, స్పష్టమైన కట్ ఆఫ్ డేట్ చెప్పడానికి సిద్ధంగా లేరు. ఆ లేక పోవడంవల్లనే సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయి. వాయిదా వేస్తారా ? చెబితే సంతోషం. చెప్పకపోతే మీ అభిప్రాయాలు సరిగా లేవని, ప్రజాస్వామ్యానికి భిన్నంగా, రాజ్యాంగ సవరణను ధిక్కరించే నేరానికి గురవుతారనే విషయాన్ని మీ దృష్టికి తేసుకువస్తున్నాను. మీ వైఖరి ఏ మాత్రం సరిగా లేదని తెలియజేస్తూ మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. సభ్యులు సభనుండి వాకౌట్ చేసారు)

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- మేడమ్ స్పీకర్, గ్రేటర్ హైదరాబాదుకు సాధించడంలేదని చెబుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండవచ్చు. కాదని అనడానికి లేదు. ఒక అనుమానం ఏమిటంటే కార్పొరేషన్‌లో నెంబర్‌లు వేయడానికి చీఫ్ సిటీ ప్లానర్‌ను పెట్టి చేస్తే నంబరింగ్ కాలేదు. రెగ్యులరైజేషన్ 3 సంవత్సరాల నుండి కాలేదు. దొంగ ఓట్లు వున్నాయని చెబితే తేసివేయలేదు. ఐడెంటిటీ కార్డులను పెట్టమంటే పెట్టరు. కార్పొరేషను అస్తవ్యస్తంగా వుంది, ప్రక్షాళన చేయమంటే పినరు. ఎ-క్లాస్ సిటీగా చేయమంటే వీటిని మీరు ప్రక్కన పెట్టేసి గ్రేటర్ హైదరాబాదు పెట్టినా, పార్లమెంటు ఎన్నికలు తరువాతనని మీరు వాగ్దానం చేశారు. కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది ఎన్నికలు పెట్టాలని. మీరు తప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మీరు డేట్ డిక్లేర్ చేస్తే మేము మనస్ఫూర్తిగా సమర్థిస్తాము. మీరు డేట్ డిక్లేర్ చేయలేదు. కాబట్టి మేము మా నిరసనను తెలియజేస్తూ సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులకు నేను నిర్మొహమాటంగా చెప్పాను. ప్రజాస్వామ్యం మీద మాకు పూర్తిగా నమ్మకం వుంది. కేంద్ర ప్రభుత్వం అమెండ్‌మెంట్ ప్రకారం మేము ఎన్నికలు జరిపాము. అమెండ్‌మెంట్ 73, 74 ప్రకారం క్యాబినెట్ వేకెన్సీస్ వచ్చినపుడు 6 మాసాలలో పూర్తి చేయాలని వుంది. ఆ ప్రకారం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ చట్టానికి మేము విరుద్ధంగా పోవడంలేదు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుండబట్టే మేము రాజమండ్రి, పిందూపూర్ కాని, తిరుపతి

కాని, రామగుండం కాని, కొత్తగూడెం కాని, ఎన్నికలకు వెళుతున్నాము. హొన్నూరు, గుంతకల్లు, కొవ్వూరు లలో కూడా ఎన్నికలకు వెళుతున్నాము. కాని ఈ హైదరాబాదుకు సంబంధించి మంచి దృక్పథంతో, మంచి ఆలోచనతో కీ।।శే।। ఎన్.టి.రామారావుగారి ఆలోచనతో, ప్రవేశపెట్టిన చట్టాన్ని ఒక పద్ధతి ప్రకారం రూపొందిన తరువాత, హైదరాబాదు నగరాన్ని ఏర్పరచిన తరువాత మేము ఎన్నికలు జరుపుతామని చెప్పినా కూడా కొన్ని ప్రతిపక్షాలు వాకౌట్ చేయడం దురదృష్టకరం. తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుందని తెలియజేస్తూ ఈ 2 బిల్లులనూ పాస్ చేయమని కోరుతున్నాను.

Chairperson:- The question is :

"That this House disapproves the Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No.2 of 1998) promulgated by the Governor on 24th February, 1998."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

Chairperson:- The question is :

"That the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1998 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 4. CLAUSE 1. ENACTING FORMULA AND LONG TITLE

Chairperson:- there are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title. The question is :

"That Clauses 2 to 4, Clause 1. Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri B.Satyanarayana Murthy:- Madam, I beg to move:

"That the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1998 be passed."

Chairperson:- Motion moved. The question is:

"That the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1998 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairperson:- The question is :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1998 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Chairperson:- there are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri B.Satyanarayana Murthy:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1998 be passed."

Chairperson:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1998 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

8·20 రా· | శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, టైం 8 గంటల 20 నిముషాలు అయింది· హౌజ్‌ను ఎడ్జర్న్‌చేయండి· ఎనిమిదింటికే క్లోజ్ చేస్తామన్నారు చీఫ్ విప్‌గారు···

శ్రీ పి·అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, శాసన సభ శాసనాలు చేస్తే కొందరికి అన్యాయం అనిపిస్తుంది, అది మా దురదృష్టం అనుకొంటాను·

4· 1998 ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (ఎల్·ఎ·బిల్లు 10/1998)·

Sri P.Ashok Gajapathi Raju:- (Deputising the Chief Minister.):-Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates Clerks' Welfare Fund (Amendment) Bill, 1998 be taken into consideration."

Chairperson:- Motion moved.

Sri P.Ashok Gajapathi Raju:- Madam, somehow, our legislators are impatient. The thing is that the welfare concept started in 1987 and two legislations were brought during 1987 and 1992. It is for advocates and advaocates clerks. The welfare fund concept is accepted in this House. The Bar Council has made certain suggestions and they have been incorporated here. Once it is passed they will be able to implement.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- మేడం స్పీకర్, నేను రెండు సజెషన్స్ ఇస్తాను. అడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండ్ అక్కు మరియు అడ్వొకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ అక్కులకు సవరణ తేవడం జరిగింది. అయితే అడ్వొకేట్స్ వెల్ఫేర్ కమిటీ సెక్రటరీగా ఎవరు వుంటారో వారికి ఆనరోరియం చెల్లించే ప్రొవిజన్ లేదు కాబట్టి ఇప్పుడు అందుకు ప్రొవిజన్ పెట్టారు. అయితే ఆనరోరియం ఎంత వుండాలన్నది ఫిక్స్ చేయలేదు. కాబట్టి ఆనరోరియం ఎంత వుండాలో ఇందులో సూచిస్తే బాగుంటుంది. గతంలో స్టాంప్ డ్యూటీ ద్వారా 8 రూపాయలు వసూలుచేయబడితే అందులో 6 రూపాయలు అడ్వొకేట్స్ వెల్ఫేర్ కొరకు, 2 రూపాయలు అడ్వొకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ కొరకు వెచ్చించడం జరుగుతుండింది. 75% of the collected amount used to be added to the advocates welfare and 25% to the advocates clerks welfare. దానిని ఇప్పుడు 12 రూపాయల చొప్పున కలక్ట్ చేయాలని ప్రతిపాదిస్తున్నారు. 12 రూపాయలు కలక్ట్‌చేసి అందులో 10 రూపాయలు అడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు, 2 రూపాయలు మాత్రం క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు జమచేసే విధంగా ప్రతిపాదించారు. It looks a little injust to the advocates clerks' association. కాబట్టి మీరు స్టాంప్ వాల్యూను 8 రూపాయలు వసూలు చేసినప్పుడు కలక్ట్ అయిన ఎమౌంట్‌లో 3/4 వ వంతు అడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు ఇచ్చి 25 పర్సెంట్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు ఇవ్వడం జరిగింది. అందువల్ల అదేరకంగా ఇప్పుడు 12 రూపాయలు కలెక్ట్ చేస్తున్నప్పుడు అందులో 3/4 వ వంతు ఎమౌంట్ అంటే 9 రూపాయలు అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్‌కు, 3 రూపాయలు అడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు జమచేస్తే సమంజసంగా వుంటుంది. ఇది రిట్నర్ అయిన వారికి సదుపాయం కల్పించే బిల్లు. కాబట్టి నేను సూచించిన విధంగా అడ్వొకేట్స్ ఫండ్‌కు 9 రూపాయలు, అడ్వొకేట్స్ క్లర్క్స్ ఫండ్‌కు 3 రూపాయలు జమచేస్తే మేమంతా ఈ బిల్లును సపోర్ట్ చేసే అవకాశం ఉంటుంది కాబట్టి అవిధంగా చేయాలని కోరుతున్నాను. అడ్వొకేట్స్ క్లర్క్స్ న్యాయవాదులు చేస్తున్న పనులలో బాధ్యతను పంచుకొనేవారు కాబట్టి వారి సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఫండ్‌కు 3 రూపాయలను జమచేసే విధంగా మీలో అఫిషియల్ ఎమెండ్‌మెంట్‌ను ప్రతిపాదించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం·ఆంజనేయులు:– అధ్యక్షా, ఇది సంక్షేమ కార్యక్రమం· ఇది అడ్వొకేట్లకు, అడ్వొకేట్ల క్లార్కులకు కూడా ఉపయోగంగా వుండేటటువంటిది· వారు రిటైర్ అయిన తరువాత వారి పత్తిని అటువేసినా కొంత మొత్తాన్ని చెల్లించే విధంగా పెట్టారు· ఈ బిల్లును తెచ్చినందుకు మా పార్టీ హర్షిస్తున్నది, దీనిని బలపరుస్తున్నాం·

శ్రీ కె·రాజగోపాల్:– అధ్యక్షా, ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాం· కాని మంత్రిగారికి మా సూచన ఏమిటంటే అడ్వొకేట్స్, అడ్వొకేట్స్ గుమాస్తాల సంక్షమ నిధి స్టాంప్ వీలువను 8 రూపాయలనుంచి 12 రూపాయలకు పెంచినా అందులోంచి గుమాస్తాల సంక్షేమ నిధికి 2 రూపాయలే ఇస్తున్నారు· అడ్వొకేట్లు బాగా వాదించడంలో, మంచి పేరు తెచ్చుకోవడంలో గుమాస్తాలు కీలకపాత్ర వహిస్తున్నారు· అయితే వారు దుర్భరమైన జీవితం గడుపుతున్నారు· అందువల్ల వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు ప్రొఫెషన్‌కు పోకుండా గుమాస్తాల సంక్షేమ నిధికి ఇచ్చే మొత్తం కనీసం 3 రూపాయలకు తక్కువ కాకుండా వుండే విధంగా అఫిషియల్ అమెండ్‌మెంట్‌ను మూవ్ చేయాలని కోరుతున్నాను· గుమాస్తాలకు అమాత్రం సెక్యూరిటీ ఇవ్వలేకపోతే ఇప్పటికే వారు కుటుంబ బాధ్యతలతో ఇబ్బందులు పడుతున్నా అనేక రకాలుగా అడ్వొకేట్లకు సహకరిస్తున్నారు కాబట్టి వారి పరిస్థితిని దృష్టిలో పెంచుకొని వారి నిధికి జమచేసే మొత్తాన్ని 3 రూపాయలకు పెంచుతూ అఫిషియల్ ఎమెండ్‌మెంట్‌ను మూవ్ చేయాలని కోరుతున్నాను· ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్ రెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లును భారతీయ జనతా పార్టీ తరపున సమర్థిస్తున్నాను· అయితే ఇందులో రెండు అంశాలను సవరించాలని కోరుతున్నాను· ఇంతకు ముందు రాజగోపాల్‌గారు చెప్పినట్లు గుమాస్తాల నిధికి ఇచ్చే మొత్తాన్ని పెంచాలి· స్టాంప్ వీలువను 12 రూపాయలకు పెంచినా అడ్వొకేట్ల ఫండ్‌కు 10 రూపాయలు ఇస్తూ క్లార్క్స్ ఫండ్‌కు 2 రూపాయలే ఇస్తున్నారు· అట్లాకాకుండా 4 రూపాయలు ఇవ్వాలి· ఎందుకంటే వారు చాలా దయనీయమైన స్థితిలో ఉన్నారు, వేరే ఆధారం వుండదు, వారు చాలా కష్టపడుతున్నారు· ఉదయం 6 గంటలనుంచి రాత్రి 12 గంటల వరకు, 2 గంటల వరకు పనిచేస్తున్నారు· వారు నిద్రపోయేది 4 గంటలే· కాబట్టి వారి నిధికి ఇచ్చే మొత్తం 4 రూపాయలు వుండాలి· ఇకపోతే 65య సంవత్సరముల పైబడిన అడ్వొకేట్లకు సభ్యత్వం నిషేధించబడింది· జడ్జిల రిటైర్‌మెంట్ వయసు 60 సంవత్సరాలు వుంది· అదే విధంగా కార్పొరేషన్లు మొదలైన వాటిలో పనిచేసి రిటైర్ అయి న్యాయవాదులుగా వున్నవారికి కూడా సభ్యత్వం నిషేధించబడింది అన్నారు· ఈ ఏజ్‌లిమిట్ ఎందుకు పెట్టారో నాకు అర్థంకావడం లేదు· వారి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి 60 ఏళ్లు, 80 ఏళ్లు, మొరార్జీ దేశాయ్‌గారి మాదిరిగా 100 ఏళ్లు బ్రతికేవారు ఉన్నారు· ఎంత కాలం ఎవరు బ్రతుకుతారో మనకు తెలియదు, భగవంతుడికి తెలుసు· అలాంటప్పుడు ఈ 65 సంవత్సరాల వయోపరిమితి

న్యాయవాదుల సంక్షేమ నిధి, ఆంధ్రప్రదేశ్
న్యాయవాదుల గుమస్తాల నిధి (సవరణ)
బిల్లు. (ఎల్.ఎ.బిల్లు 10/1998)

అన్నదానిని తొలగించండి. ఎవర్నైతే కేవలం అడ్వకేట్స్‌నైన ఆధారపడిన వారికి మీరు అవకాశం ఎందుకు కల్పించరు. ఈ రోజు మనం కోర్టుకి వెళ్ళి చూస్తే 70, 80 సంవత్సరాల పైబడిన వారు కూడా వాదిస్తున్నారు. రాంజెఠ్‌మలాని, బాబుల్‌రెడ్డిగారు తదితరులు నాకు తెలుసు. రిటైర్ అయిన వారికి పెన్షన్ ఇవ్వకండి. కంటిన్యుయేషన్‌లో ఎవర్నైతే ఉద్యోగాలు చేయకుండా న్యాయ వృత్తిలో ఉంటారో అటువంటి వారికి ఏజ్ లిమిట్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ కె.అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):– అధ్యక్షా, ఈ అడ్వకేట్స్ విషయంలో 1987 లో డిస్కస్ చేసి బార్ కౌన్సిల్ యొక్క రిక్వెస్ట్‌ని సజషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని ఆనాడు పాస్ చేశాము. తరువాత దీనిని చూసి అడ్వొకేట్ క్లార్క్స్ కూడా కావాలంటే వారికి చేయడం జరిగింది. ఒక పాయింట్‌లో ఆనరోరియం గురించి వ్రెరుధ్యం ఉంది కాబట్టి సెక్రటరీ ఇవ్వాలి. ఎందుకంటే అడ్వకేట్స్ వెల్‌ఫేర్ ఫండ్ చూసేటటువంటి సెక్రటరీలకు ఆనరోరియం ఇవ్వడం మంచిది. దీనికి అఫిషియల్ కమిటీ ఉంది. వారే డిస్కస్ చేసుకొంటారు కాబట్టి అప్పుడున్న అవసరాలను బట్టి దృష్టిలో పెట్టుకొని ఆనరోరియం ఫిక్స్ చేసుకొంటే మనం పెద్దగా ఆలోచించాల్సిన అవసరం మనకు లేదేమో అన్నది నా అభిప్రాయం. రెండవ పాయింట్‌ని మనం డిస్కస్ చేసుకొన్నాము. ఇన్ ది కేస్ ఆఫ్ రిటైర్‌మెంట్ వారికి కొంత వరకు సెక్యూరిటీ కల్పించాలి. అది ఒకటి. రెండవది ఆఫ్‌టర్ డెత్, ఫ్యామిలీ మెంబర్స్ ఫైనాన్షియల్‌గా సఫర్ అవుతారు కాబట్టి ఈ రెండూ చర్చించుకొన్నాము. ఈరోజు ఎన్‌రోల్‌మెంట్‌లో ప్రొవిజో చేస్తే కొన్ని సెక్షన్స్‌లోమనం రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని, కేంద్ర ప్రభుత్వం నుంచి కాని లేకపోతే కార్పొరేషన్ నుంచి కాని ఎవర్నైన అడ్వకేట్స్ ఈ రోజు ఎన్‌రోల్ చేసుకొనే ముందు వారు పెన్షన్ తీసుకునేప్పుడు వారికి ఎన్‌రోల్‌మెంట్ ఇవ్వకూడదనేటటువంటిది తీసుకొన్నప్పుడు వారికి సెక్యూరిటీ ఉంటుంది. కాబట్టి అబ్జక్ట్ చేయక్కరలేదు. 65 సంవత్సరాల వయస్సు ఎందుకు పెట్టారంటే ఇన్ ది కేస్ ఆఫ్ డెత్ మనం డబ్బులు ఇవ్వాలి. ఆ విషయం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయం ఆలోచించినప్పుడు బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు చేసిన సజషన్స్ దృష్ట్యా ఈ అమెండ్‌మెంట్ పెట్టుకున్నాము. మనకు సావెర్నిటీ ఉంది. గతంలో 8 రూపాయలు ఉన్నప్పుడు అడ్వకేట్స్‌కి 6 రూపాయలు, క్లార్క్స్‌కి రెండు రూపాయలు ఉండేది. ఇప్పుడు దీనిని 12 రూపాయలకు పెంచారు. ప్రభుత్వానికి సావెర్నిటీ ఉంది. సజషన్స్ ఇచ్చారు. ఇప్పుడు ఇండివిడ్యువల్‌గా యాక్ట్‌చేసి అఫిషియల్ అమెండ్‌మెంట్ తీసుకు వచ్చేప్పుడు. మనం వీకర్‌సెక్షన్‌కి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాము. కాబట్టి, అడ్వకేట్స్‌తో కంపేర్ చేసినప్పుడు క్లార్క్స్ వీకర్ సెక్షన్ వారౌతారు. కాబట్టి అశోకగజపతి రాజు గారు ఒక అఫిషియల్ అమెండ్‌మెంట్ తీసుకు వస్తే ఫర్వాలేదని నా అభిప్రాయం. ప్రపోర్షన్‌గా 9 రూపాయలు అడ్వకేట్స్‌కి, 3 రూపాయలు అడ్వకేట క్లార్క్స్‌కి పెట్టాల్సిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేస్తే వీకర్ శెక్షన్‌కి ఎక్కువ చర్యలు తీసుకొంటున్నారన్న కాన్‌ఫిడెన్స్ క్రియేట్ చేసిన వారం అవుతామని తెలియజేస్తున్నాను.

Sri Gade Venkata Reddy:- Madam, please refer to Sub-Section 1 of Section 15. Please look into that. the words "every advocate below the age of 65" were mentioned. These words were not there in the Principal Act. నేను మనవి చేసేది ఏమంటే 1987లో అడ్వకేట్స్ వెల్ఫేర్ గురించి ఈ చట్టం ఎందుకు తీసుకు వచ్చానంటే ఎవర్నైతే సడన్‌గా వనిపోతే, ఇన్‌కం లేకపోతే ఆ చనిపోయిన వ్యక్తి కుటుంబం ఇబ్బందులు పాలౌతుంది· We are unable to understand. I request the Government to withdraw this amendment. అందుకు అడ్వకేట్స్ ఎవర్నైనా ఏజ్ రిస్ట్రిక్షన్ లేకుండా అని పెట్టాము· ఇది న్యాయమైన చట్టము· ఇప్పుడు అమెండ్‌మెంట్ ఎందుకు తీసుకువచ్చారో అర్థంకావడం లేదు· I, therfore, request the Government to withdraw it. అని మనవి చేస్తున్నాను· ఈ విధంగా వెల్ఫేర్ ఫండ్ గురించి క్లర్క్స్‌కి బెనిఫిట్ చేసే విధంగానూ, 60 సంవత్సరాలు అన్న దానిని ఎలిమినేట్ చేసే విధంగా – It is not a question of prestige for the Government or for anybody. Therefore, in the interests of advocates and the advocate clerks I request the Government to withdraw this amendment.

శ్రీ పి· అశోక గజపతిరాజు:– గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు విన్నాము· ఈ ప్రతిపాదన బార్‌కౌన్సిల్ నుండి వచ్చింది· ప్రభుత్వం మార్పులు చేయలేదు· వారి ప్రతిపాదనలు తిన్నగా హౌస్‌కు తీసుకురావడం జరిగింది· Cutting across the paty lines two issues have come up. One is welfare fund fees పెంచుకున్నారు· అడ్వకేట్స్ గురించి చేస్తున్నారు కాని క్లార్క్స్ గురించి చేయడం లేదని చెప్పారు· అది నిజమే· క్లార్క్స్ అసలు అడగలేదు· అయినప్పటికీ గౌరవ సభ్యుల సెంటిమెంట్ అర్థమైనది· ఆఫీషియల్‌గా అమెండ్‌మెంట్ చేస్తాను· We will make it 9 plus 3. In fairness of things I will do it. శ్రీ గాదె వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఇనెఎలిజిబిలిటీ ఉండరాదని చెప్పడం జరిగింది· ఇన్ ఎలిజిబిలిటీ బార్ కౌన్సిల్ ప్రపోజ్ చేశారు· మేము ప్రపోజ్ చేయలేదు· They have their reasons for it. I do not think we should disagree with them there. The concept is not to create fund which can be exploited because the advocates should contribute. They should have reasonable time to contribute. Otherwise, it does not make sense. Persons who are on pension have access to this fund. It is incorrect since the Bar Association has made some proper suggestions. It is in the fitness of things. I therefore, make it 9 plus 3. This has been suggested by this House. We can pass the Bill as amended.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అడ్వకేట్స్ వెల్ఫేర్‌కి సంబంధించి ఇదివరకు బిల్లులలో 60 సంవత్సరాల లిమిట్ పెట్టుకోలేదు. ఇప్పుడు అమెండ్‌మెంట్ చేసి పెట్టడానికి అవసరం ఏమి వచ్చింది. I am not asking you to give exemption. ఏ అడ్వకేట్ అయినా కొన్ని ఆర్థిక పరిస్థితుల్లో చనిపోయినప్పుడు అడ్వకేట్స్ ఫండ్‌లోనివి నామినల్ అమౌంటు తీసి ఇస్తున్నారు. మేము ఏజ్ రిస్ట్రిక్షన్ వద్దని చెపుతున్నాము. కుటుంబ రక్షణ కోసం మనం ఇస్తున్న ఫండ్ ఇది. If some-body dies at the age of 60 years only nominal amount we are giving. Suppose somebody dies at the age of 55 or 60 or 65 years what is the benefit you are giving? A person who crosses 55 years and dies and if he is not given anything then, it is not justifiable. On humanitarian consideration I request the Government to withdraw it. I am not requesting the Government to give concession to persons who are in service and who are practising.

Sri P.Ashok Gajapathi Raju:- Madam, It is not that if you receive at what age. అదీ కాదు. The joining age is 55 years. 65 వ సంవత్సరంలో జాయిన్ అయితే How many years he practised and how to do it. అందుకోసమే They have suggested it. I do not think anybody will live upto 65 years without doing any work and join this fund.

శ్రీ బర్దం బాల్ రెడ్డి:- మేడమ్ స్పీకర్, మరల మరోసారి మంత్రిగార్ని అడుగుతున్నాను. ఏజ్ లిమిట్ .--

8.40 రా. | మేడం స్పీకర్, నేను మంత్రిగారిని కోరుతున్నది ఏమంటే ఇక్కడ యిచ్చినటువంటి ఏజ్ లిమిట్ పెట్టవద్దని. వాళ్ళు 60 సంవత్సరాల తరువాత, 65కు గాని, 70 లేక 75 సంవత్సరాలకుగాని జాయిన్ అయితే ఇందులో మనకు నష్టమేమీ లేదు. ఇంకా అడ్వకేట్స్‌కు ఒక వెసులుబాటునిస్తూ కల్పించడమే అవుతుంది. కాబట్టి ఏజ్ లిమిట్ వద్దని చెపుతున్నాను. అయినా అన్ని బార్ కౌన్సిల్ చెప్పినట్లు చేస్తున్నామా? రెండు మూడు సందర్భాలలో గవర్నమెంటు సవరణలు చేయడం కూడా చేస్తున్నాం. కాబట్టి నా మనవి ఏమంటే మంత్రి అశోక గజపతి గారు ఈ ఏజ్ లిమిట్‌ను తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీ పి·అశోక గజపతిరాజు:- అధ్యక్షా, ఏజ్ లిమిట్ ఏమీ లేదు ఇక్కడ· నాకు చాలా ఆశ్చర్యంగా వుంది· 65 సంవత్సరాలు బ్రతికిన తరువాత అప్పుడు ఎన్‌రోల్ కావాలనుకున్న వారిని నిషేధించడం జరిగిందని చెప్పడం·జరిగింది· అంటే 65 సంవత్సరాలు· I just can't come to accept the fund without contributing to it. Here the advocates have also to contribute to it.

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- గౌరవ ఫైనాన్స్ మినిష్టరుగారు చెప్పిన విషయం పూర్తిగా వాస్తవం· ఇందులో ఎటువంటి అబ్జక్షన్స్ లేవు· ఒకటి వెల్ఫేర్ ఫండ్ It is also suggested to prohibit the enrolment of the advocates to the welfare fund, who are more than 65 years. It is acceptable.

(అంతరాయం)

Sri P.Ashok Gajapathi Raju:- I request the Hon'ble Members to pass this Bill, preferably unanimously.

Chairperson:- The question is :

"That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 1998 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause 2

Sri P.Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Madan, I beg to move:

"That in clause 2 for sub-clause (2) substitute the following:

"(2) In section 12-A for the expression "value of rupees eight out of which a sum of rupees six shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund and rupees two", read the expression "value of rupees twelve out of which a sum of rupees nine shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund and rupees three."

Chairperson:- Motion moved. The question is:

"That in Clause 2 for sub-clause (2) substitute the following:

"(2) In Section 12-A for the expression "value of rupee eight out of which a sum of rupees six shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund and rupees two", read the expression "value of rupees twelve out of which a sum of nine shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund and rupees three."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairperson:- The question is :

"Clause 2 as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 2 as amended was added to the Bill.

Clause 3

Sri P.Ashok Gajapathi Raju:- Madam, I beg to move:

"That for Clause 3 substitute the following:

"3. In the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992, in section 12-A for the expression "value of rupees eight out of which a sum of rupees two shall be credited to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund and rupees six shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund", the expression "value of rupees twelve out of which a sum of rupees three shall be credited to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund and rupees nine shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund" shall be substituted."

Chairperson:- Motion moved. The question is:

"That for Clause 3 substitute the following:

"3. In the Andhar Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992, in section 12-A for the expression "value of rupees eight out of which a sum of rupees two shall be credited to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund and rupees six shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund", the expression "value of rupees twelve out of which a sum of rupees three shall be credited to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund and rupees nine shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund" shall be substituted."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairperson:- The question is:

"That Claused 3 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3 as amended was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title

Chairperson:- There are no amendments to Clause-1, Enacting Formula and Long Title. The question is:

"That Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

5. 1998, అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత (లీజుల సమాపన, క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు. (ఎల్.ఎ.బిల్లు 11/98)

Sri K.Vidyadhara Rao (Deputising the Chief Minister):- Madam, I beg to move:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 1998 be taken into consideration."

Chairperson:- Motion moved. Now salient features.

(Interruptions)

శ్రీ ఎం.కోదండ రెడ్డి:- ఒక మాట వినండి. నా సజషన్స్ వినండి. ఇది అజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో వున్న కాస్ట్లీ ల్యాండు. 1992 నుంచి ఈ విషయమ్మై శాసనసభలో నలుగుతున్నది. ఇన్ని సంవత్సరాల తరువాత మొత్తం మీద ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో సంబంధితులతో మాట్లాడిన తరువాత ఎంతో ప్రయత్నం చేసి దీనిని తీసుకు వచ్చారు. ఈ బిల్లుకు మేము సపోర్టు చేస్తున్నాము. అయితే ఇందులో కొన్ని లోపాలు వున్నాయి. ఇప్పుడు అక్కడ పరిస్థితి వేరు. అప్పుడు వున్న ఇండస్ట్రియల్ ఏరియా ...

ఛైర్మన్:– మినిస్టరుగారు ముందు సాలియంట్ ఫీచర్స్ చెప్పిన తరువాత మీరు సూచనలు, సలహాలు ఇవ్వండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అమ్మా వాస్తవం చెపుతున్నాను· అప్పుడు వున్న పరిస్థితి, ఇప్పుడు వున్న పరిస్థితి వేరు·

శ్రీ కె·విద్యాధరరావు:– కోదండ రెడ్డిగారూ, 1989లో నాడు బి·డి·పి పాస్ చేసిన బిల్లు ప్రెసిడెంట్‌కు వెళితే, అది 1992లో మీరు దానినీ ఒక బిల్లుగా ప్రవేశ పెట్టారు· దానిని మీరు, ఇది జూలై 11వ తేదీ, 1992న పోస్టపోన్‌ట్ చేశారు· Stating that it has come into force. తరువాత హైకోర్టులో వస్తే గవర్నమెంటు తరఫున కేసు నెగ్గడం జరిగింది· దానిమీద ఎస్·ఎల్·పి· సుప్రీం కోర్టులో వేస్తే అప్పుడు State Government took that stand there. The Supreme Court gave a direction.

శ్రీ ఎం·కోదండరెడ్డి:– నాకు తెలుసు·· I know it.

శ్రీ కె·విద్యాధరరావు:– మీకు తెలియవచ్చు· హౌస్‌లోని వారందరికీ తెలియాలి కదా? అందువల్ల నేను చెపుతున్నాను· As such the Government took a decision to convert all the leases into free-hold after collecting suitable market value, face value, cost of the land or premium. it is not with any malafide intention. It is done only with a good intention. The Government has introduced this amendment with good intention to set right and re-acquire and see that costly land is not misappropriated and misused.

ఇప్పుడు అజామాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండును ప్రభుత్వం ఇండస్ట్రీలకు లీజుకు ఇవ్వడం జరిగింది· ఆ నాడు నిజాము హయాంలో అంటే·1939లో లీజుకు ఇచ్చారు· కాని ఆ తరువాత కొందరు దుర్వినియోగం చేసుకుని ఇండస్ట్రియల్ ఏరియాగా కాకుండా ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తూ వుంటే, ఒక యాక్టును 1992లో తీసుకు రావడం జరిగింది· మొత్తం లీజును రద్దు చేసి తిరిగి అక్యుపేషన్‌లో వున్నవారికి ఫ్రెష్ లీజుకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది· దానిమీద అక్కడి వారు హైకోర్టుకు వెళ్ళారు· హైకోర్టులో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని చెప్పారు· అదే మళ్ళీ సుప్రీం కోర్టు కూడా చెప్పింది· అయితే సుప్రీం కోర్టు సెక్షను iii క్రింద మొత్తం అందరికీ రద్దు చేయకుండా కేస్ బై కేస్ డీల్ చేసి, అర్హులైనవారికి మార్కెట్ వాల్యూమీద పూర్తి రైట్ ఇవ్వడానికి నిర్ణయించమని చెపితే ఈనాడు ఈ సవరణ యిక్కడ తీసుకురావడం జరిగింది· అది కూడా 75% per cent.. 75 పర్సెంట్ అని క్లియర్‌గా తీసుకు

రావడం జరిగింది. ఇందులో సవరణను బట్టి అక్కడ వున్న వాల్యూనుబట్టి ఎక్కడయితే దుర్వినియోగం అవుతున్నదో, లీజ్ వయబుల్ అవుతున్నదో అక్కడ ఆ భూమిని ఎక్వైర్ చేసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి, లీజు ప్రకారం సద్వినియోగం చేసుకుంటున్నవారు కావాలంటే వారికే మార్కెట్ వాల్యూ ప్రకారం 75 శాతానికి వాళ్ళు ఒప్పుకుంటే యివ్వడం జరుగుతుంది. It is considered that it is used considerably. దీనిని తేనుకు రావడం జరిగింది. సవరణ చేయడం జరిగింది. ఇందులో చర్చించవలసిన అవసరంగానీ, శంకించవలసిన అవసరంగానీ లేదని, కనుక దీనిని మీరంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తారని, ఇది సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన బిల్లు కనుక అందరూ సహకరించి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అజామాబాద్ ఇండస్ట్రియల్ లీజు ల్యాండును రెగ్యులరైజ్ చేయడానికి మంత్రిగారు చెప్పినట్లు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఇందుకు చాలా కాలం పట్టినా ఇలా జరగడం చాలా మంచి సంగతి. ఇది చాలా మంచి విషయం. ఈ మంచి పని 8.50 మేము సహృదయంతో వెలకం చేస్తున్నాము. ఇందులో ఇప్పటికే ఆ లీజ్ దారులు రా. అంత కూడా అనేకమైన మార్పులు చేస్తున్నారు. సబ్ లీజ్‌కు ఇచ్చుకొన్నారు. బిల్డింగ్స్ కట్టుకున్నారు రకరకాల యాక్టివిటీస్ పెరిగి పోతున్నాయి. అందువల్ల చట్టంలో పోతున్నాయి. అందువల్ల చట్టంలో ఏమాత్రం లూపుహోల్స్‌లకు నాస్ లేకుండా చేయాలనేదే మా అభిమతం తప్ప మరొకటి కాదు. అజమాబాద్ ప్రాంతాన్ని నిజాంకాలంలో ఇండస్ట్రియల్ ఏరియాగా గుర్తించి ప్రభుత్వం ఆ భూమిని అంతకూడా లీజ్ దారులకు ఇచ్చి ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ చేసింది. ఇప్పటికీ ఆ ఇండస్ట్రీస్ నడుస్తున్నాయి. ఆ ఇండస్ట్రీస్ ఒరిజనల్ దారులు పోయి సబ్ లీజ్‌కి ఇచ్చారు. ప్రభుత్వం అనుమతి లేకుండానే ఇష్టం వచ్చినట్లు కనీవ్వక్షన్ చేసినారు. ఈ ఏరియా నా నియోజకవర్గంలో వుంది. నేను 1992లోనే ఇదే శాసన సభలో 304 క్రింద నోటీస్ ఇచ్చి వివరంగా చర్చించడం జరిగింది. ఈ సమస్య నల్లుతూ, నల్లుతూ ఈ రోజు ఒక రూపం దాల్చింది. ఈ మధ్యకాలంలో ఆ ప్రాంతం అంతా కూడా బాగా పొల్యూటెడ్ ఏరియాగా వచ్చింది. చాలా పరిశ్రమలు పొల్యూషన్‌ను వెదజల్లుతున్నాయి. పరిశ్రమలు మూసివేయాలని చెప్పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్ళు నోటీసు ఇచ్చారు. ఇక్కడ ఒక మాట చదివి వినిపిస్తాను: "సమర్థ పాదకాది ధరఖాస్తుదారు లీజుకు ఇవ్వబడిన ప్లాట్నును పరిశ్రమలకు కొరకు వాస్తవంగా ఉపయోగించుచున్నడనియు" అంటే పరిశ్రమ క్రింద వాడుతుంటే మళ్ళీ అతనికే మీరు ఇవ్వబోతున్నారు. అందువల్ల ఇటువంటిది మార్పిడి చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఉన్న పరిస్థితి డిపార్టుమెంటు అర్థం చేసుకోలేదు. ఇప్పటికే చాలా మందికి నోటీసు ఇచ్చారు. ఆ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలను షిప్టు చేయాలని నోటీసు ఇచ్చారు. మళ్ళీ ఇండస్ట్రీస్ క్రిందనే అవకాశం ఇస్తున్నారు. అక్కడ ఏ మాత్రం ఫర్నర్‌గా ఇండస్ట్రీస్ ఉండడానికి లేదు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. ఇంకోమాట మళ్ళీ లీజ్‌కి ఇవ్వడం అనేది మంచిది కాదు. ఇది ఖరీదు అయిన భూమి మీరు హ్యాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని సంప్రదించి అదే విధంగా

పొల్యూషన్ కంట్రోల్ బోర్డును సంప్రదించిన తరువాత వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని ఆ ప్రాంతానికి ఏవిధంగా యాక్టివిటీస్ ఇస్తే బాగుంటుందనేది ఆలోచన చేయకుండా మళ్లీ మీరు ఈ చట్టం ఆధారంగా లేఔట్‌కు లేకపోతే అమ్మకానికి కనుక ఇస్తే ఆ ప్రాంత ఇతరత్రా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఒక ప్లాన్ ప్రకారం చేయడు ఎందుకంటే ఈ బిల్లు రేపో ఎల్లుండో చర్చకు వస్తే ఈ రెండు డిపార్టుమెంట్స్‌ను కన్సల్టు చేసి చర్చకు పెడితే బాగుంటుందని మా అభిప్రాయం. అక్కడ పొల్యూషన్ వెదజల్లుతున్న పరిశ్రమలు మూతవేయాలని హైదరాబాదు కలక్టరు నోటీసు ఇచ్చారు. అక్కడ నివశిస్తున్న ప్రజలు అందరూ ఈ కాలుష్యం గురించి గగ్గోలు పెడుతున్నారు. ఈ రెండు పాయింట్సును దృష్టిలో పెట్టుకొని మీరు ఆలోచన చేయండి. మేము ఈ బిల్లుపైన వ్యతిరేకం కాదు మేము దీనిని సమర్థిస్తున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, దీనిని నిజాం కాలంలో ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా చేశారు. దీనిలో పరిశ్రమలు స్థాపించారు. లేఔట్‌కు తీసుకొన్న వాళ్లలో కొంతమంది వేరే వాళ్లకు విక్రయించారు. పరిశ్రమలు పెట్టుకొన్నవాళ్లు వేరే వాళ్లకు విక్రయించారు. తరువాత కొన్నిగోదాములు నిర్మించారు ఇది వీలుపైన భూమి నిజాం కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలు వచ్చినాయి కాని ఎవరు చట్టం చేయలేదు. మీరు చట్టం తీసుకురావడం జరిగింది. 30 సంవత్సరాల తరువాత చట్టం తీసుకొచ్చారు. నిజాం ఎప్పుడు పోయినాడు, ఎప్పుడు చట్టం తీసుకొచ్చారు? 30 సంవత్సరాల తరువాత గుర్తించి చట్టం తీసుకురావడం జరిగింది. ఆ చట్టంలో కొన్ని లోపాలవల్ల హైకోర్టులో మనకు అనుకూలంగా అయినప్పటికి కూడా సుప్రీం కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎవరైతే లేఔట్‌కు తీసుకున్నారో వారు అంతా వెళ్లిపోవడం జరిగింది. ఇది ప్రధానమైన విషయం. రాష్ట్రంలో ఎన్నో పారిశ్రామిక కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఈ చట్టం అన్నే పారిశ్రామిక కేంద్రాలకు వర్తించే విధంగా ఎమెండుమెంట్లు తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నాడు బొల్లారంలో పారిశ్రామిక కేంద్రం ఉంది గుంటూరులో ఉడా వచ్చినాయి. అజమాబాదు పారిశ్రామిక ప్రాంతం, రాష్ట్రంలో ఇతర పారిశ్రామిక ప్రాంతాలను కూడా పెట్టినట్లయితే ఒక సమగ్రంగా చట్టం తీసుకొనివస్తే, బాగుండేదని నా అభిప్రాయం. బొల్లారం ల్యాండ్సు మీద హౌస్ కమిటీ వేశారు. అక్కడ పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొన్నారు, ఇప్పుడు ప్రభుత్వానికి 7 కోట్ల రూపాయలు వస్తాయి. హౌస్ కమిటీ సలహా ఇచ్చినప్పటికి ఎమెండుమెంటు తీసుకోని రాలేదు. కాబట్టి ఇందులో ఎమెండుమెంటు తీసుకొని వస్తే బాగుంటుంది ఇది సమగ్రంగా వుంటుందని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

9.00 శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, అజామాబాదు పారిశ్రామిక ప్రాంతానికి రా. సంబంధించి లీజుల సమాపన మరియు క్రమబద్ధీకరణ చట్టం, 1992కు సవరణ తీసుకురావాలని ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నారు. ఈ అజామాబాదు 60 సంవత్సరములకు

పెద్ద ఇండస్ట్రియల్ ప్రాంతంగా ఉంది. అనాడు వ్హాదరాబాదు పట్టణానికి ఈ ప్రాంతం దూరంగా ఉంది కాబట్టి ఇది ఇండస్ట్రియల్ ఏరియాగా ఉపయోగపడింది. కాలక్రమంగా అనేక పరిశ్రమలు వచ్చాయి. ఆ ప్రాంతం నగరం పెరిగేసరికి నగరం నడిభాగానికి వచ్చింది. లీజుల విషయంలో అనేక మంది చేతులు మారాయి. వీటన్నింటి క్రమబద్ధీకరించుటకు మార్కెట్ వేల్యూ ఇచ్చి రెగ్యులరైజ్ చేయించుకోమన్నారు. అదే సమయంలో అక్కడ ఉన్న పరిస్థితులు కూడా అర్థం చేసుకోవాలి. అక్కడ కొన్ని కాలుష్య పరిశ్రమలు వచ్చాయి. లెదర్ ఇండస్ట్రీలు అక్కడ ఉన్నాయి. అటువంటి పరిశ్రమల వద్ద కూడా మార్కెట్ వేల్యూ వసూలు చేసి పరిశ్రమలు రన్ చేసుకోవటానికి పర్మిషన్ ఇస్తే కాలుష్యంవల్ల ప్రజలు ఇబ్బందిపడతారు. ఆ పరిశ్రమలు ఎత్తివేసి వినియోగంలో మార్పును తీసుకొచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. ఈ చట్టాన్ని మేము బలపరుస్తున్నాము. అయితే భూ వినియోగం, కాలుష్యం దృష్టిలో పెట్టుకొని సవరణలు తీసుకువస్తే ఈ బిల్లు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఈ బిల్లును మాత్రం మేము వ్యతిరేకించటం లేదు. అయితే ఆదరాబాదరగా ఈ బిల్లును పాస్ చేసుకోవటంవలన చాలా ఇబ్బందవుతుంది. ఎందుకంటే కోర్టుకు ఎవరైనా వెళితే ఈ బిల్లు కూడా నిలబడుతుందనే నమ్మకం కలగటం లేదు. నిజాం ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఇండస్ట్రీలు పెట్టారు. స్వాతంత్ర్యం రాకముందు నుండే ఇక్కడ ఇండస్ట్రీలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం చట్టాలు చేసుకుంటున్నాము, క్రమబద్ధీకరణ చేయాలని అనుకుంటున్నాము. నిజాం పరిపాలనా సమయంలో హక్కులు కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ స్థలంలో కొంత మంది గోడౌన్‌లు, మరికొంతమంది ఇండ్లు కట్టుకున్నారు. ఇండ్లను తొలగించగలుగుతామా కాంపెన్సేక్స్‌లను ఏమి చేయగలుగుతాము? ప్రభుత్వం వీటిని ఏమీ చేయదలచుకుంది? ఫ్యాక్టరీ వల్ల పొల్యూషన్ వస్తోందని ఒక వ్యక్తికి మీరు నోటీసు ఇస్తే అతను ఫ్యాక్టరీ బంద్ చేసి గోడౌన్ పెట్టుకుంటాను, వ్యాపారం చేసుకుంటాను అని అతడు అంటే అతని మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు? మీరు ఏమీ చేయలేరు. ఇప్పటికే అటువంటి కేసులు కోర్టులో పెండింగ్‌లో వున్నాయని మీరు చెబుతున్నారు. కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉండి కేసులలో క్లియరెన్స్ రానప్పుడు ఈ బిల్లు తీసుకురావడంవల్ల ఎటువంటి ప్రయోజనం ఉంటుంది?

శ్రీ కె.విద్యాధరరావు:– సుప్రీంకోర్టులో ఈ కేసు డిస్పోజ్ ఆఫ్ చేయడం జరిగింది. ఏ రకమైన కేసులు పెండింగ్‌లో లేవు. కేస్ టు కేస్ ఆలోచన చేసి ఎక్కడైతే ప్రభుత్వపు లీజ్ కండిషన్స్ వయొలేట్ అవ్వలేదని బుజువవుతుందో అటువంటి వాటి లీజు ఎక్స్‌టెండ్ చేయాలని, ఇతర కేసులపై తగువిధమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాము. లీజు కండీషన్స్ ప్రకారం అమలు జరుగుతుంటే వారి వాదన సాగదు, అమలుజరగకుంటే ప్రభుత్వం నిర్ణయించిన విధంగా విక్రయించటం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కొంతమంది పారిశ్రామిక వేత్తలు సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేసిన పిటిషన్స్ పెండింగ్‌లోనే ఉన్నాయి·

Sri K.Vidyadhara Rao:– In the statement of objects and reasons there is a misquote here, in the sense it says that the Special Leave Petition is before the Supreme Court and the same is pending. When the Bill was introduced it was there, but now the case is finalised.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఏదేమైనప్పటికీ వారు ఏమీ చెబుతున్నారు? ఇప్పుడు కలెక్టరుగారు అక్కడ వాల్యూషన్ ఉందని వారికి నోటీసు ఇచ్చారు· దానిపై వారు వాల్యూషన్ పెరజల్చుకున్న ఇండస్ట్రీని తీసేసి ఇండ్లు లేక కాంప్లెక్స్‌లు లేక గోడౌన్‌లు లేక ప్లాటింగ్ చేసుకుంటామని అంటారు· దానికి మీరు ఏమీ చెబుతారు? అరోజు అడవిగా ఉంది కాబట్టి ఇండస్ట్రీ వచ్చింది, అయితే ఈ రోజు టౌన్ పెరిగిపోయింది· బాలానగర్, నాచారం, పటాన్‌చెరువులలో కూడా ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి· ఉదాహరణకు పటాన్‌చెరువు విషయం తీసుకుంటే అక్కడ ప్లాటింగ్ చేసి హౌసెస్ అమ్ముకుంటున్నారు· కేవలం ఈ బిల్లు అజామాబాద్‌కు మాత్రమే సంబంధించినదా లేక రాష్ట్రం మొత్తానికి సంబంధించినదా? దీనిని రాష్ట్రవ్యాప్తంగా సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉంది· ఈ బిల్లును మేము వ్యతిరేకించటంలేదు· ఈ బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడితే 1998కి వచ్చింది· కాలయాపన ఎటూ జరిగింది కాబట్టి దీనిని చర్చించటానికి సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– మేడమ్ స్పీకర్, ఒక విషయం బాల్‌రెడ్డిగారు అర్థం చేసుకోవాలి· తెలుగుదేశం ప్రభుత్వం వాయాంలో ఎన్·టి·ఆర్·గారు ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేశారు· నవంబర్ నెలలో ప్రెసిడెంట్‌గారి ఆమోదానికి వెళ్ళి 1998లో ఇది తిరిగి వచ్చింది, హైకోర్ట్, సుప్రీంకోర్టులలో అన్ని కేసులు క్లియర్ అయ్యాయి, 1996లో సుప్రీంకోర్టు ఫైనల్ అబ్జర్వేషన్ ఇస్తూ అజామాబాద్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారు లేండ్ అమెండ్‌మెంట్ బిల్ ద్వారా చేస్తామని అంటున్నారు కాబట్టి ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు· ఇందులో లేండ్ కండీషన్స్ పెట్టినప్పుడు వారిని రెమ్యువల్ చేసి కన్సిడర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది· సొంతంగా భూమిని ఉంచుకోవాలంటే సికింద్రాబాదులో చేసినట్లు 75 శాతం కాస్ట్ ఇస్తే ఆ విధంగా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది· ప్రభుత్వం మేరు ఇచ్చిన సజెషన్స్ దృష్టిలో పెట్టుకుని లేండ్ కేన్సిల్, లేండ్ కండీషన్స్‌కు లోబడి ఆ ల్యాండ్ విక్రయించేప్పుడు తగు విధంగా విక్రయిస్తాము· బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇన్‌ఫెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వాల్యూషన్ ఉన్న ఫ్యాక్టరీలకు కేన్సిలేషన్ నోటీసు ఇచ్చారని చెబుతున్నారు· వాల్యూషన్‌గాని, ఎఫ్లాయింట్‌గాని ఎన్విరాన్‌మెంటల్ కండీషన్స్‌కు లోబడి ఉండాలి· ఇండస్ట్రీస్ మీరు ఇచ్చారు కాబట్టి ఆ

ఇండస్ట్రీస్ నుండి వచ్చే పొల్యూషన్, ఎఫ్లుయెంట్ వలన ప్రజలకు కష్టం కలుగుతుంది కాబట్టి ఈ బిల్లును కేన్సిల్ చేయమని అనటం సమంజసం కాదు. ఇండస్ట్రియల్ లీజుకు సంబంధించిన అంశంపై గతంలో శాసనసభలో కూడా చర్చించాము. ఇండస్ట్రియల్ ఏరియాలలో గోడవున్న, కాంపౌండ్స్లు కట్టుకుంటున్నారని చెబుతున్నారు. 1992 యాక్ట్ ఏమి చెబుతుందంటే లీజుకు కండిషన్స్కు లోబడి ఉండకుండా ఏవైనా కట్టడాలు వచ్చినట్లయితే సుమోటోగా ఆ లీజును కేన్సిల్ చేసి తిరిగి లీజుకు ఇవ్వమని ఉంది. లీజు కండిషన్లకు లోబడి ఉన్నవారికే తిరిగి రెన్యువల్ చేయటంగానీ, విక్రయించటంగాని చేయాలని నిర్ణయించాము. పొల్యూషన్కు సంబంధించి కూడా యాజమాన్యంవారు ఎడిషనల్ ఎక్విప్మెంట్ను దగ్గర పెట్టుకోవాలి. అయితే అవి లేవని ఇండస్ట్రీస్ను అక్కడ నుండి ఎత్తివేయమని అడగటానికి వీలులేదు. ప్రభుత్వ ఆస్థులను పరిరక్షించటానికి గౌరవసభ్యులు అనక్తితో ఉన్నారు. ఈ బిల్లును వీరందరూ అంగీకరిస్తున్నారు. కనుక దయచేసి దీనిని 9.10 ఏకగ్రీవంగా అనుమతించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇతర ఇండస్ట్రీస్ రా: గురించి కూడా చెప్పారు. వాటిని సెపరేట్గా కన్సిడర్ చేయాలి. ఇది కేవలం అజామాబాదుకు సంబంధించింది. వాటిని సెపరేట్గా కన్సిడర్ చేయవమ్ర.

శ్రీ సిపెచ్. విఠల్రెడ్డి:– ఇతర పారిశ్రామిక కేంద్రాలు కూడా ఉన్నాయి. గవర్న మెంటు ల్యాండును ఆక్రమించారు.

శ్రీ కె.విద్యాధరరావు:– అదే చెప్పాము. అధ్యక్షా, ఇది ప్రత్యేకంగా అజామాబాదు ఇండస్ట్రీకి సంబంధించింది. దీని కండిషన్స్ వేరే. 1939లో నిజాం టైంలో ఇచ్చింది. ఇతర ఇండస్ట్రీస్కు సంబంధించి తమరు ఇచ్చిన సూచనల మేరకు ఎక్కడ రూల్స్ అతిక్రమించారో ఏవిధంగా ల్యాండ్ అలాట్ చేశారో తప్పకుండా పరిశీలించి మీరిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని అవసరమైతే మిగతా ఏరియాస్కు కూడా ప్రత్యేకంగా ఒక యాక్ట్ను తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ సిపెచ్. విఠల్రెడ్డి:– హౌస్ కమిటీ నిర్ణయం చేసింది. దాని మైన వట్టం గాని, బిల్లు గాని లేదు.

శ్రీ కె.విద్యాధరరావు:– అధ్యక్షా, తమ ద్వారా పెద్దలు విఠల్రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. తమరు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. హౌస కమిటీ నివేదిక కూడా మాడడం జరుగుతుంది. మీరు చేసిన సూచనలను తప్పకుండా స్డడీ చేసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వపరంగా పరిశీలించి వేరే రకంగా చర్యలు తీసుకోగలము గాని వాటిని కూడా ఇందులో ఇన్కార్పొరేట్ చేయడానికి అవకాశం లేదు. కాబట్టి దయచేసి తమరు అంగీకరించి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని రెండు విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు విషయంలో మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. సంపూర్ణంగా దీనికి మద్దతు పలుకుతున్నాను. ఇందులో ప్రభుత్వం రెండు విషయాలను మాత్రం దృష్టిలో పెట్టుకోవాలి. అనాడు ఇండస్ట్రియల్ ఏరియా గురించి లీజుకు ఇచ్చారు. కానీ అనాడు నాన్ పొల్యూటింగ్ ఇండస్ట్రీ. ఈరోజు చాలా ఇండస్ట్రీస్ ఉన్నాయి. అక్కడ పొల్యూటింగ్ ఇండస్ట్రీస్ ఉన్నాయని చెప్పి వాటికి నోటీసులు ఇచ్చారు. మీరు చెప్పిన ప్రకారం కొత్తగా లీజ్‌కు గాని, లేకపోతే ఆ ఏరియాలలో ఉన్న రేటును బట్టి అమ్మినా గాని మళ్ళీ ఇండస్ట్రీస్‌కే ఇస్తే అభ్యంతరాలు వస్తాయి. అలా చేయాలనుకుంటే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాస్టర్‌ప్లాన్‌ను దృష్టిలో పెట్టుకుని మీరు నిర్ణయం తీసుకోవాలి. ఈ రెండు విషయాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని తప్పితే మేము ఈ బిల్లుకు వ్యతిరేకం కాదు.

శ్రీ ఎస్.నరసింహారెడ్డి:– అధ్యక్షా, కోదండరెడ్డి గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మంత్రిగారు ఆ భూమిని అమ్ముడమో లేదా లీజ్‌కు ఇవ్వాలనో చెబుతున్నారు. అక్కడ ఆరోగ్యానికి భంగం కలిగించే పరిశ్రమలున్నాయి. 60 సంవత్సరాల నుండి ఇప్పటివరకు అవి కంటిన్యూ అవుతున్నాయి. లీజుదారులు గాని, ఆక్రమణదారులు గాని అమోదించని పరిశ్రమలు పెట్టారు. వారు భూమిని కొంటామంటే మార్కెట్‌రేటులో 70 శాతానికి ఇస్తామంటున్నారు. అలా కొనుక్కున్నవారు అవే పరిశ్రమలను కొనసాగిస్తే మొత్తం 30 లక్షల జనాభాకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయి. ఆ భూమిని కొంటామన్నప్పుడు వారు ఆ పరిశ్రమలను ఎత్తివేసే కండీషన్స్ పెట్టి ఆ భూములను అలాగే డీనోట్‌చేయండి. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను క్లోజ్ చేస్తూ కేస్–బై–కేస్ పరిశీలించమని చెప్పింది. అలా పరిశీలించేటప్పుడు అక్కడున్న పరిశ్రమ ఏమిటి? దాని పరిస్థితి ఏమిటీ అనే విషయాలు దృష్టిలో పెట్టుకొని చేయండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేడమ్ స్పీకర్, ఇప్పుడు మార్కెట్ రేటు ప్రకారం అమ్ముతామంటే కొంతమంది చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకున్నవారు కొనలేని పరిస్థితి ఉంది. అక్కడ పొల్యూటింగ్ ఇండస్ట్రీస్ ఉన్నాయని, వాటిని కంట్రోల్ చేయలేమని అంటున్నారు. ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ గానీ, లేకపోతే పొల్యూషన్ కంట్రోల్ యంత్రాలుగాని లేకపోతే ఆ పిరశ్రమలను మూసి వేయమని కలెక్టరు గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ పొల్యూటింగ్ ఇండస్ట్రీస్ వారు ఆ స్థలాన్నీ కొనలేని పరిస్థితి ఉంటే అలాంటి వారికి ఇంకా ఎక్కడైనా స్థలం ఇవ్వగలుగుతారా? అలా ఇవ్వగలిగినప్పుడు ఆ చిన్న చిన్న ఇండస్ట్రీస్ వారికి మనం సహాయం చేసినవారమవుతాము. ఉదాహరణకు చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ ఉంది. ఆ ఫ్యాక్టరీ పొల్యూషన్‌ను మీరు కంట్రోల్ చేయగలుగుతారా? డబ్బున్నవాడు సబ్–లీజుకివ్వాడు, కాంపెన్సేషన్లు కట్టాడు. గోడౌన్లు కట్టాడు. అతను డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉంటాడు. ఆ రోజుల్లో చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకున్న వారు, డబ్బులేని వారు 50

శాతం ఉన్నారు. అలాంటివారికి ఆల్టర్‌నేటివ్‌గా వేరే ఇండస్ట్రియల్ ఏరియాను అలాట్ చేస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వారి డిమాండును మా ద్వారా మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. అక్కడున్న చిన్న చిన్న ఇండస్ట్రీల వారికి ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ ఇవ్వగలుగుతారా?

శ్రీ కె. విద్యాధరరావు:- మేడమ్ స్పీకర్, మిత్రులు కోదండరెడ్డి గారంటే నాకు చాలా గౌరవం. దానికి వారి వయసు ఒక కారణమయితే వారియొక్క స్వభావం రెండవది. వారు చక్కగా మాట్లాడతారు. వారిచ్చిన సూచనలు, అలాగే నరసింహారెడ్డి గారిచ్చిన సూచనలు, బాల్‌రెడ్డిగారిచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకుని తగువిధంగా చర్యలు తీసుకుంటాము. ఇప్పటికే కాలాతీతమైంది. దయచేసి దీనిని అందరూ ఏకగ్రీవంగా పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Chairperson:- The question is:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases (Amendment) Bill, 1998 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 and 3

Chairperson:- There are no amendments to clauses 2 and 3. The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the clauses 2 and 3 were added to the Bill.

Clause 4

Sri K.Vidyadhara Rao: Madam, I beg to move:

"That in sub-clause (2) of Clause 4 for the words "the competent Authority may" read "the competent authority."

Chairperson:- Motion moved. The question is:

"That in sub-clause (2) of Clause 4 for the words "the Competent Authority may" read "the competent authority."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairperson:- The question is:

"That clause 4 as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 4 as amended was added to the Bill.

Clauses 5 to 8, Clause 1, Enacting Formula and Long Title

Chairperson:- There are no amendments to Clauses 5 to 8, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 5 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 5 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Smt. K.Vidyadhara Rao:- Madam, I beg to move:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 1998 be passed."

Chairperson:- The question is:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 1998 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairperson:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, Saturday the 25th April, 1998.

(The House then adjourned at 9.17 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 25th April, 1998)

10. ప్రభుత్వ బిల్లులు: 247

2. 1998, హైదరాబాద్ నగరపాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 12/1998) ..

3. 1998, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 13/98) ..

4. 1998, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 10/1998) ..

5. 1998, అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత (లీజుల సమాపన, క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 11/98) (ఆమోదించబడినవి) ..

పేజీ నెం.

2. 2. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపుటకై సంబంధిత చట్టానికి తగు సవరణలు చేయుటకు కేంద్రప్రభుత్వమునకు సిఫారసు చేయుట గురించి. .. .. (ప్రతిపాదించబడినది)

3. తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసుకొనవలసిన చర్యల గురించి. (కొనసాగించబడినది) ..

8. ప్రభుత్వ బిల్లు: 226
1. 1998 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు. (ఎల్.ఎ.బిల్లు 5/98) (ఆమోదించబడినది) ..

9. చట్టబద్ధ తీర్మానము: 247
1998 హైదరాబాద్ నగరపాలక సంస్థల (సవరణ) ఆర్డినెన్సును నిరాకరించుట గురించి. ..

పేజీ నెం.

2. 2. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపుటకై సంబంధిత చట్టానికి తగు సవరణలు చేయుటకు కేంద్రప్రభుత్వమునకు సిఫారసు చేయుట గురించి. .. .. (ప్రతిపాదించబడినది)

3. తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసుకొనవలసిన చర్యల గురించి. (కొనసాగించబడినది) ..

8. ప్రభుత్వ బిల్లు: 226
1. 1998 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు. (ఎల్.ఎ.బిల్లు 5/98) (ఆమోదించబడినది) ..

9. చట్టబద్ధ తీర్మానము: 247
1998 హైదరాబాద్ నగరపాలక సంస్థల (సవరణ) ఆర్డినెన్సును నిరాకరించుట గురించి. ..

పేజీ నెం.

2. 2. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపుటకై సంబంధిత చట్టానికి తగు సవరణలు చేయుటకు కేంద్రప్రభుత్వమునకు సిఫారసు చేయుట గురించి. .. .. (ప్రతిపాదించబడినది)

3. తెలుగు భాషను అధికార భాషగా సమర్థవంతంగా అమలు చేయుటకు తీసుకొనవలసిన చర్యల గురించి. (కొనసాగించబడినది) ..

8. ప్రభుత్వ బిల్లు: 226
1. 1998 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు. (ఎల్.ఎ.బిల్లు 5/98) (ఆమోదించబడినది) ..

9. చట్టబద్ధ తీర్మానము: 247
1998 హైదరాబాద్ నగరపాలక సంస్థల (సవరణ) ఆర్డినెన్సును నిరాకరించుట గురించి. ..